సంపుటము II
సం. 1

25 మార్చి, 1992
బుధవారము,
(శక సం. 1914,
చైత్రం 5).

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజీ. నెం. |
|---|---|---|
| 1. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | .. | 1 |
| 2. సభా కార్యక్రమము | .. | 32 |
| 3. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యతగల విషయములు: | | |
| (1) ఎస్ ఆర్.పి. నుండి నిర్మల్ నియోజకవర్గానికి, మంథని నియోజకవర్గానికి పోవు డి 26, డి 83, ఆర్.ఎస్.డి. 4 వరకు నీరు విడుదల చేయుటను గూర్చి. | .. | 47 |
| (2) కొల్లేరు నుండి సముద్రములోకి నీరు పోవుటకు రెండవ మార్గమును గూర్చి. | .. | 53 |
| 4. సభా సమక్షములో వుంచిన పత్రములు. | .. | 67 |
| 5. సభా కమిటీ నివేదిక సమర్పణ. | .. | 67 |
| 6. 1992–93 సంవత్సరానికి బడ్జెట్ (ఓట్ ఆన్ ఎకౌంట్). | .. | 68 |



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1992

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి |
| | : శ్రీ డి. నరసయ్య |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ డి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| ఉపకార్యదర్శులు | : శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి. వి. రామారావు |
| | : శ్రీ జి. రంగారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ. డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి. శ్రీనివాసులు |
| | : శ్రీ టి. ఎస్. రామచంద్రరావు |
| | : శ్రీ ఏ. వెంకట్రావు |
| | : శ్రీ ఎస్. స్కైలాస్ |
| | : శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి |
| | : శ్రీ డి. నరసయ్య |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ డి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.డి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| ఉపకార్యదర్శులు | : శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి.వి. రామారావు |
| | : శ్రీ డి. రంగారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి. శ్రీనివాసులు |
| | : శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : శ్రీ ఏ. వెంకట్రావు |
| | : శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

పేజీ.నెం.

9. వివరణ నిమిత్తం కోరిన అంశం – శాసనసభ ఉద్యోగుల మీద ఎంక్వయిరీ గురించిన పత్రికా వార్త గురించి. .. 20

10. 1992–93 సంవత్సరమునకు బడ్జెటు (ఓట్ ఆన్ ఎకౌంట్) పై చర్చ. – (ముగిసినది) .. 20

11. 1991–92 సంవత్సరమునకు వ్యయపు అంచనాలు. – (ప్రతిపాదింపబడినది) .. 26

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి |
| | : శ్రీ డి. నరసయ్య |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ డి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| ఉపకార్యదర్శులు | : శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి. వి. రామారావు |
| | : శ్రీ జి. రంగారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ. డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి. శ్రీనివాసులు |
| | : శ్రీ టి. ఎస్. రామచంద్రరావు |
| | : శ్రీ ఏ. వెంకట్రావు |
| | : శ్రీ ఎస్. స్టెలాస్ |
| | : శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |

పేజి నెం.

(3) 1992, ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ (ఓట్ ఆన్ ఎక్కౌంట్) బిల్లు. .. 345
– (ప్రతిపాదింపబడినది).

(4) 1992, ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ బిల్లు. .. 346
– (ప్రతిపాదింపబడినది).

(5) అనధికార కార్యక్రమము: .. 346
అనధికార బిల్లు – 1990, నేర విచారణా ప్రక్రియ స్మృతి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు. (ప్రతిపాదింపబడినది). .. 347

(6) ప్రభుత్వ బిల్లు: .. 347
1992, ఆంధ్రప్రదేశ్ ధన వినియోగ బిల్లుపై చర్చ – (ఆమోదింపబడినది).

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి |
| | : శ్రీ డి. నరసయ్య |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ డి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : శ్రీ ఎ. వి. జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| ఉపకార్యదర్శులు | : శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి. వి. రామారావు |
| | : శ్రీ జి. రంగారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ. డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి. శ్రీనివాసులు |
| | : శ్రీ టి. ఎస్. రామచంద్రరావు |
| | : శ్రీ ఏ. వెంకటరావు |
| | : శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |

పేజి నెం

6. వివరణ నిమిత్తం కోరిన అంశం: .. 479

– సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిని చేసిన సంబోధనపై పత్రికా వార్త గురించి.

7. సభా సమక్షములో వుంచిన పత్రములు. .. 487

8. ప్రభుత్వ బిల్లులు: .. 489

(1) 1992, ఆంధ్రప్రదేశ్ శాఖా పరమైన దర్యాప్తుల (సాక్షులను హాజరు పరిపించుట, దస్తావేజులను దాఖలు చేయించుటలో అమలు) బిల్లు.

(2) 1992, ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసుల (క్రమశిక్షణ చర్యల ట్రిబ్యునలు) (సవరణ) బిల్లు.

(3) 1992, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల (ప్రవేశ క్రమబద్ధీకరణ మరియు కాపిటేషను రుసుము నిషేధము) (సవరణ) బిల్లు.
– (ప్రవేశపెట్టబడినది)

9. వివరణ నిమిత్తం కోరిన అంశం: .. 490

– సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిని చేసిన సంబోధనపై పత్రికా వార్త గురించి.

10. సభా కార్యక్రమము. .. 499

11. ప్రభుత్వ బిల్లులు: .. 514

(1) 1992, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు.
– (ఆమోదింపబడినది)

పేజి నెం.


(2) 1992, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల, గుమాస్తాల సంక్షేమ నిధి బిల్లు. .. 518
— (ఆమోదింపబడినది)

(3) 1992, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు. .. 527
— (ఆమోదింపబడినది)

(4) 1992, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు. .. 529
— (ఆమోదింపబడినది)

(5) 1992, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు. .. 538
— (ఆమోదింపబడినది)

(6) 1992, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (సవరణ) బిల్లు. .. 559
— (ఆమోదింపబడినది)

(7) 1990, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకముల పన్ను (సవరణ) బిల్లు. .. 565
— (ఆమోదింపబడినది)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

| ప్రధానాధికారులు | |
|---|---|
| భాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| పసభాపతి | : శ్రీ ఏ. ధర్మారావు |
| ధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి |
| | : శ్రీ డి. నరసయ్య |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ డి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| ఉపకార్యదర్శులు | : శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి.వి. రామారావు |
| | : శ్రీ జి. రంగారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి. శ్రీనివాసులు |
| | : శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : శ్రీ ఏ. వెంకటరావు |
| | : శ్రీ ఎస్. స్కైలాస్ |
| | : శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

పేజీ నెం.

9. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: ... 644

– హైదరాబాదులోని చంచల్‌గూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుంచి ఉర్దూ ఉపాధ్యాయ శిక్షణా సంస్థను సికిందరాబాదులోని నేరేడుమెట్‌కు తరలించుటను గూర్చి. .. 644

10. సభా కార్యక్రమము. .. 648

11. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యముగల విషయములు:

(1) శ్రీకాకుళం జిల్లాలోని కళింగదల, డబరుసింగి చిన్నతరహా సాగునీటి ప్రాజెక్టుల పనుల నిర్వహణను నిలిపి వేయుటను గూర్చి. .. 649

(2) ఏంజియోగ్రాఫి పరికరాలను ఉస్మానియా ఆసుపత్రి నుండి నిమ్స్‌కు తరలించుటను గూర్చి. .. 653

12. సభా సమక్షములో వుంచిన పత్రములు. .. 654

13. సభా సమక్షములో పెట్టిన పత్రము:

– చక్కెర పరిశ్రమలు నెలకొల్పుటకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ కోసం, భారత ప్రభుత్వానికి సిఫారసు చేసిన దరఖాస్తుల జాబితాను తెలుపు ప్రకటన పత్రం. .. 654

(తరువాయి 4వ కవరులో

పేజి నెం.

14. ప్రభుత్వ ప్రతిపాదన:

- శాసనసభ ఆమోదం నిమిత్తం వుద్దేశించిన పురపాలక మినిస్టీరియల్ సబార్డినేట్ సర్వీసు ముసాయిదా నియమావళి. .. 658

15. ప్రభుత్వ బిల్లులు:

- 1992, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల (ప్రవేశ క్రమబద్ధీకరణ మరియు కాపిటేషన్ రుసుము నిషేధము) (సవరణ) బిల్లు. (ఆమోదింపబడినది) .. 658

16. సభా కార్యక్రమము. .. 685

17. ప్రభుత్వ బిల్లు:

- 1992, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (సవరణ) బిల్లు. (ఆమోదింపబడినది) .. 686

18. సభా కార్యక్రమము. .. 692

19. స్వల్పవ్యవధి చర్చ:

- జనాభా పెరుగుదల నియంత్రణ మరియు కుటుంబ సంక్షేమం. .. 696

20. గనులు, భూగర్భ శాఖా మంత్రి ప్రకటన:

- పల్లవి గ్రానైట్స్ సంస్థ గురించి. .. 708

21. ప్రకటన:

- సర్వశ్రీ కె. రమాకాంత్, ఎం. వెంకటేశ్వరరావు, పి. ఇంద్రారెడ్డిగార్ల అరెస్టు తదుపరి విడుదల గురించి. .. 733

22. గనులు, భూగర్భ శాఖామంత్రి ప్రకటన:
- పల్లవి గ్రానైట్స్ సంస్థ గురించి. 734

23. ప్రకటన:
- ఆరవ సమావేశము, గణాంక వివరములు. 736

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి |
| | : శ్రీ డి. నరసయ్య |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ డి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| ఉపకార్యదర్శులు | : శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి.వి. రామారావు |
| | : శ్రీ జి. రంగారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ ఏ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి. శ్రీనివాసులు |
| | : శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : శ్రీ ఏ. వెంకటరావు |
| | : శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఆరవ సమావేశము : ఏడవ రోజు)

బుధవారము, 25 మార్చి, 1992.

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

**CERTIFICATES TO SMALL AND MARGINAL FARMERS FOR DISTRIBUTION OF FERTILIZERS**

61-

***5440-(M)-Q.-** Sarvasri Ch. Vidyasagar Rao (Metpalli) and **G. Nagi Reddy** (Dharmavaram):- **Will the Chief Minister be pleased to state:**

(a) whether it is a fact that the certificates indicating the marginal and small farmers have not been issued to farmers in the State for the purpose of distribution of fertilizers; and

(b) if so, the steps taken by the Government to provide such certificates ?

On behalf of Chief Minister, Minister for Cooperation (Sri V. Rambhupal Chowdary):- (a) Yes, Sir.

(b) It is not contemplated by Government to give Certificates to smal and marginal farmers for the purpose of fertiliser subsidy. In accordance with the guidelines of Government of India, it has been decided to pass on the benefit of fertiliser subsidy to small and marginal farmers by linking with the B. Component of crop loans given through Cooperative Credit Channels. చిన్న, సన్నకారు రైతులకు సర్టిఫికేట్స్ యివ్వడం లేదండి. సర్టిఫికేట్స్ బదులు ఫెర్టిలైజర్ సబ్సిడీ ఇచ్చే విధానంలో గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి కొన్ని గైడ్‌లైన్స్ రావడం జరిగింది. ఆ గైడ్‌లైన్స్ ప్రకారం ఫెర్టిలైజర్ సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు చాలా దురదృష్టకరమైన సమాధానం యిచ్చారు. సమగ్రంగా లేదు. కనీసం మా సప్లిమెంటరీస్‌కు అయినా సరైన సమాధానం

*An asterisk before the name indicates confirmation by the Member.

ఇవ్వాలని కోరుతున్నాను. రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్గిస్తారాయని మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం రైతు సబ్సిడీ మీద 40 శాతం కోత విధించడం వల్ల రాష్ట్రంలో ఫెర్టిలైజర్స్ ధర పెరిగిన మాట వాస్తవమేనా? రెండవదీ రైతాంగం ఉద్యమం చేయడమే కాకుండా, మన మంత్రులు కూడా దానికి మద్దతు చేశారు. దాని ఫలితంగా కేంద్ర ప్రభుత్వం తిరిగి 10 శాతం తగ్గించడంవల్ల కేవలం 30 శాతం కోత వున్న మాట వాస్తవమా? ఎందుకంటే, కేంద్రం చిన్న, సన్నకారు రైతులకు పాత ధరలకే ఫెర్టిలైజర్స్ అమ్మాలని ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవమా? నాలుగవది – చిన్న, సన్నకారు రైతుల జాబితాను గ్రామాల వారిగా యీ రాష్ట్ర ప్రభుత్వం తయారుచేయని మాట వాస్తవమా? కేంద్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రూతులకు పాత ధరలకే అమ్మాలని ఆదేశాలు ఇచ్చి నప్పటికి మన రాష్ట్ర ప్రభుత్వం సన్నకారు చిన్నకారు రైతులను గ్రామాలవారిగా నిర్దేశించ బడలేదు కాబట్టి వారు పెంచిన ధరలకు కొంటున్న మాట వాస్తవమా? కాబట్టి, యీ డబ్బును రైతులకు తిరిగి చెల్లించాలని ఆదేశించిన మాట వాస్తవమా? అయితే, ఎంత డబ్బు కేంద్ర ప్రభుత్వంనుంచి మీకు వచ్చింది? ఎప్పుడు యీ చిన్న, సన్నకారు రైతులకు మీరు సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారు? మంత్రిగారు ఏమన్నారంటే, అసలు సర్టిఫికేట్స్ ఇచ్చే అవకాశం లేదు అన్నారు. మంత్రిగారు ఆన్సర్‌ను డైవర్టు చేస్తున్నారు. ఫెర్టిలైజర్ సర్టిఫికెట్లు యివ్వాలని ఆదేశం లేదు అన్నారు. అందరికి తెలుసు – మంత్రిగారు సభాముఖంగా చెప్పనవసరం లేదు. ది బేసిక్ ఆన్సర్ యీజ్ కనఫ్యూజింగ్ ఇట్‌సెల్ఫ్. ఇట్ యీజ్ కన్‌ఫ్యూజింగ్ మెంబర్స్ ఆల్‌సో... ఇచ్చిన ఆన్సర్ – కేంద్ర ప్రభుత్వం ఏమి అన్నది అంటే, సన్నకారు, చిన్నకారు రైతులకు పెరిగిన ధరలకు కొనవలసిన అవసరం లేదని అన్నప్పుడు....

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– ది. 14.8.91న కేంద్ర ప్రభుత్వం ఫెర్టిలైజర్ ప్రైసెస్‌ను 40 పర్సెంటు నుంచి 30 పర్సెంటు డిక్రీజ్ చేస్తూ పెంచిన ధరలకు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు ప్రీ బడ్జెట్ ప్రైసెస్ ప్రకారం ఫెర్టిలైజర్ ఇవ్వవలసి వున్నదని, అంతేకాకుండా, సబ్సిడీ కంపొనెంటు ఎంటైర్ కంట్రీలో 405 కోట్లు అయితే, మన రాష్ట్రానికి ఫిక్సుడు సబ్సిడీ కాంపొనెంటు 69.27 కోట్లు ఎలకేట్ చేయడం జరిగింది. ఎలొకేట్ చేస్తూ కొన్ని గైడ్‌లైన్స్ యివ్వడం జరిగింది. వాటి ప్రకారం, మొట్టమొదట గైడ్ లైన్స్ ఏమిటంటె, క్రెడిట్ ఛానెల్స్ ద్వారా ఫెర్టిలైజర్ కంపొనెంటు ద్వారానే సబ్సిడీ యివ్వ వలసి వున్నదని అది కోపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారానే యివ్వడానికి అవకాశం వుంటుంది. కాబట్టి 'బి' కంపొనెంటు, ఫెర్టిలైజర్స్ యివ్వాలనప్పుడు మనకున్నటువంటి కోపరేటివ్ లోన్స్, క్రాప్ లోన్స్ ముఖ్యంగా, గౌరవసభ్యులు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ యొక్క జాబితా తయారుచేశారా అని అడిగారు. యీ పట్టేదారు పాసు బుక్స్ ఇష్యూ చేయడానికి ప్రాసెస్ యీజ్ గోయింగు ఆన్. ఇట్ టేక్స్ 31 మార్చి 1993. ఆ పాసు బుక్‌లను ఇష్యూ చేయడానికి రూ. 40 కోట్లు ఇన్‌వాల్వుమెంటు వుంటుంది. కాబట్టి, ముఖ్యంగా యీ స్కీమ్‌కు టు ది ఎక్స్‌టెంటు ఆఫ్ రూ. 69.27 క్రోర్స్ మనరాష్ట్రానికి ఎలొకేట్ చేసారు. పరిమితమైన నిధులను స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు క్రెడిట్ ఛానెల్స్ ద్వారా అనగా క్రాప్ లోన్స్ ఎవరు అయితే తీసుకుంటారో, కోపరేటివ్ లోన్స్ ఎవరు అయితే తీసుకుంటారో వారికి యివ్వడానికి ఆస్కారం వుంటుంది. ఫస్టు ఇన్‌స్టాల్‌మెంటు ఆల్‌రెడీ, రూ. 17.15 కోట్లు కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి రిలీజ్ చేయడం జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం దానికి సంబంధించి పి.డి. ఎకౌంటును కూడా ఓపెన్ చేసింది. అది రైతాంగానికి,

వారు తీసుకున్నటువంటి, ముఖ్యంగా ఫెర్టిలైజర్ సబ్సిడీ వారి అప్పులకు క్రెడిట్ అవుతుంది· ఈ స్కీమ్‌ను సక్సెస్‌ఫుల్‌గా ఇంప్లిమెంటు చేయడం జరుగుతోందని మీద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఒకటి క్లియర్ చేయాలి· "It is not contemplated by Government to give Certificates to small and marginal farmers for the purpose of fertiliser subsidy....." ఇది ఇంగ్లీషులో ఉన్నది· సమాధానంలో ఫెర్టిలైజర్ సబ్సిడీకి యివ్వడానికి వీలులేదన్నారు· కాబట్టి, కేంద్రం గైడ్‌లైన్స్ స్పష్టంగా వున్నాయి· చిన్న, సన్నకారు రైతులకు ఒకవేళ వారు కొన్నరసీదులను దాచిపెట్టుకుంటే తరువాత ప్రొడ్యూస్ చేసినప్పుడు రీయింబర్సు చేస్తామన్నారు· కాబట్టి సన్నకారు, చిన్నకారు రైతుల వరకూ రెలెవెంట్ కాదు· కేంద్ర 8·40
ప్రభుత్వం చెప్పింది ఒకటి· రాష్ట్ర ప్రభుత్వం చెప్పేదొకటి· సన్నకారు, చిన్నకారు ఉ·
రైతులకు పట్టేదార్ పాస్ బుక్స్ ఇవ్వాలి· దానికి రీసర్వే చేస్తున్నాము, 10 సంవత్సరాలు పడుతుంది అని రవీంద్రారెడ్డిగారు రెవిన్యూ మంత్రిగా ఉండగా చెప్పారు· రీసర్వే కాకుండా పాస్‌బుక్స్ యివ్వడం జరగదు· అంతవరకూ ఆ రసీదులు వారి వద్దనే పెట్టుకోవాలా? ముఖ్యమంత్రిగారికి పంపాలా? మంత్రిగారికి పంపాలా? లేకపోతే పి·వి· నరసింహారావుగారికి పంపాలా? అసలు గైడ్ లైన్స్ ఉండాలి కదా? సీలింగ్ చట్టం అమలుచేసిన తరువాత ప్రతి గ్రామంలో సన్నకారు, చిన్నకారు రైతులు ఎక్కువగా ఉన్నారు· ఈ కార్యక్రమం ఎప్పటికి పూర్తి చేస్తారు? రైతుల మీద కేసులు పెట్టారు· వాటిని ఉపసంహరించుకునే విషయం చెప్పాలి·

శ్రీ వి· రాంభూపాల్‌చౌదరి:– అధ్యక్షా, గౌరవ సభ్యులకు మనవిచేసేది ఏమంటే రాష్ట్రంలో దాదాపు 12 వేల మంది ఫర్టిలైజర్స్ డీలర్లు ఉన్నారు· రసీదులను ఆధారంగా చేసుకుని చిన్నకారు, సన్నకారు రైతులకు ఆ సబ్సిడీ ఇవ్వాలంటే చాలా ఇర్రెగ్యులారిటీస్ జరిగేందుకు, కన్‌ఫ్యూజన్‌కు, మిస్‌ఎప్రాప్రియేషన్‌కు అవకాశం ఉంటుంది కనుక కోఆపరేటివ్ క్రెడిట్ ఛానల్స్‌లో స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ రిజిస్టర్ అయి ఉంటారు, రికార్డెడ్ ఎవిడెన్స్ ఉంటుంది కనుక సిస్టమేటిక్‌గా, సైంటిఫిక్‌గా ఈ స్కీమును ఇంప్లిమెంట్ చేయడానికిగాను కోఆపరేటివ్ క్రాప్ లోన్స్ ఎవరు తీసుకున్నారో వారికి మాత్రం అంటే స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది·

శ్రీ జి· నాగిరెడ్డి:– అధ్యక్షా, పట్టేదారు పాస్‌బుక్స్‌కు, ధ్రువపత్రాలకు సంబంధం లేదు· ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో సన్నకారు, చిన్నకారు రైతులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలం అయింది· బినామీ పేర్లతో ఎరువులు బజారులో అమ్ముకుంటున్నారు· చిన్నకారు, సన్నకారు రైతులలో ఏ రైతుకీ కూడా ఎరువులు రాయితీ మీద అందడం లేదు· కోఆపరేటివ్ సెక్టారులో ఉండి, లోన్ తీసుకున్న వారి ప్రాతిపదిక మీద చిన్న, సన్నకారు రైతులను గుర్తించి, ఇస్తాము అనడం అసమంజసం· అందరూ కోఆపరేటివ్ పరిధిలోకి రారు· కోఆరేటివ్ సెక్టారులో కొందరే తీసుకుంటారు· తీసుకోని వారు 80 శాతం ఉన్నారు· దీని గురించి ఏమి ఆలోచిస్తారు? గత సంవత్సరం ఏ ఏ జిల్లాకు ఏ ఏ ప్రాతిపదిక మీద ఎంతెంత క్వాంటిటీ ఎరువులు కేటాయించారు? ఎరువులు పంపిణీ చేయడంలో ప్రభుత్వం ఇప్పుడు అనుసరిస్తున్న ఖచ్చితమైన విధానమేమిటి? ఎరువుల పంపిణీకి సన్నకారు, చిన్న కారు రైతులను గుర్తించడంలో ఫెయిల్ అయి, బోగస్ పేర్లతో బజార్లలో అమ్ముతున్నారనే మాట వాస్తవమేనా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– అధ్యక్షా, ప్రశ్న మీద వారికి అవగాహన లేనట్లుగా ఉంది. ముందే వివరించాను. ఏ విధంగా కూడా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ అందరినీ కూడా కవర్ చెయ్యలేము. రూ. 69.27 కోట్లు మాత్రమే సబ్సిడీగా ఇచ్చే మొత్తం ఉంది. ఇది ఫిక్స్డ్ ఎమౌంట్. మన వద్దగల లెక్కల ప్రకారంగా కూడా నేచురల్ కెలామిటీస్ వచ్చినప్పుడు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ క్లెయిం 75 శాతం వరకూకూడా పోయింది. మన అనుభవాన్ని బట్టి చూస్తే, స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ అందరికీ రూ. 69.27 కోట్లు సరిపోదు. కనుకనే స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ తీసుకున్న క్రాప్ లోన్స్‌కి, సబ్సిడీ ద్వారా ఈ మొత్తం ఇవ్వగలిగితే బాగుంటుందని అనుకోవడం జరిగింది. మన రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన రూ. 69.27 కోట్లను క్రాప్ లోన్స్ తీసుకున్న వారికి ఇచ్చేందుకు వర్తిస్తుంది. మొదటి వాయిదాగా రూ. 17.15 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. రెండవ వాయిదా రూ. 34.103 కోట్లు ఒకటి, రెండు రోజులలో వస్తుంది. మన రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకున్నట్లుగా వేరే ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత సబ్సిడీ కాంపొనెంట్ ఉపయోగించలేదు. మనకు ఎలాట్ చేసిన సబ్సిడీ మొత్తం కూడా ఉపయోగించుకోవడం గర్వించదగిన విషయం. మూడవ వాయిదా మొత్తం రూ. 17.960 కోట్ల విషయం కూడా ముఖ్యమంత్రిగారు అక్కడున్న అధికారులతో చర్చించి, త్వరలోనే వచ్చేట్లుగా చర్యలు తీసుకోవడం ప్రారంభించి, సాధించడానికి కృషి చేస్తున్నారు.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందుపూర్):– అధ్యక్షా, ఇది ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వారికుండే ఔదార్యం, వైఖరిని స్పష్టం చేసే విధానం. కేవలం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందే ఇస్తాము, అంతకంటే ఇవ్వలేము అనడం రాష్ట్ర ప్రభుత్వ దౌర్బల్యంగా భావించవలసి వస్తుంది. మన రైతులకు మన రాష్ట్ర ప్రభుత్వపరంగా చేసే విధానం ఏమిటి? పరిశ్రమలకు ఏ విధంగా ఇస్తున్నాము? రైతులు ఆపదలో ఉన్నప్పుడు వారిని ఎట్లా ఆదుకోవాలి అనేది ఆలోచించాలి. రెక్కలు ముక్కలు చేసుకుని, శ్రమకోర్చి, కూడు పెట్టే రైతులకు వారి చేతులను మనం బలం చేయాలే కానీ చేతులను నరకరాదు. కాబట్టి ఏ జిల్లాకు ఎంత ఇచ్చారు అనే విషయాలు మంత్రిగారు చెప్పాలి. ఇటువంటి సందర్భాలలో తెలుగుదేశం ప్రభుత్వం ఉండగా, గోదావరి వరదలు వంటి విపత్తులలో రూ. 2 కోట్లు అదనంగా ఇచ్చింది. రబీ పంటకు రూ. 20 కోట్లకు పైగా ఆనాడు అందించారు. అటువంటి మంచి విధానం రైతులకు ఇస్తే, అధికంగా వారికి సహాయం చేసినట్లు ఉంటుంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతుంది. దీని విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సంబంధం పెట్టుకోకుండా, రైతులపట్ల ఔదార్యంతో వ్యవహరిస్తారా? తగిన సబ్సిడీ విధానాన్ని అవలంభించి ఆహార ధాన్యాల ఉత్పత్తిని అభివృద్ధి చేస్తారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల సంక్షేమం పట్ల చాలా ఆసక్తి ఉందనేది ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల ద్వారా తెలుస్తుంది.

(ఇంటరప్షన్స్)

ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియా స్కీము. ఇది గుర్తించాలి. ఆ పర్టిక్యులర్ యాస్పెక్ట్‌లోనే డీల్ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పించే సదుపాయాల గురించి సెపరేట్ క్వశ్చన్ వేస్తే చెప్పవచ్చును. లేదా డిమాండ్ మీద మాట్లాడవచ్చును. ఈ రాష్ట్రంలో ఉన్న చిన్నకారు, మధ్యకారు రైతులకు

సబ్సిడీ ప్రకారం అదరికీ ఇవ్వాలంటే రూ. 140 కోట్లు అవసరముంటుంది. కానీ కేంద్ర ప్రభుత్వం రూ. 69.27 కోట్లు మాత్రమే ఇచ్చింది కనుక వాస్తవ పరిస్థితులలో ఇంత కంటే ఇచ్చే అవకాశం లేదు. ఎక్కువ సంఖ్యలో రైతులకు ఇవ్వలేము. జిల్లాల వారీగా వివరాలు అడిగారు. ఇది ఆన్‌గోయింగ్ స్కీము. రబీలో వారు తీసుకున్న అప్పులకు జమ కట్టడం జరుగుతుంది. కోఆపరేటివ్ సంస్థలలో క్రెడిట్ సిస్టం గురించి గౌరవ సభ్యులకు తెలిసినదే. అప్పు తీసుకున్న వారికి మాత్రం జమకట్టడం జరుగుతంది.

(ఇంటరప్షన్స్)

కోఆపరేటివ్ ఇన్స్టిట్యూషన్స్ సిస్టమ్ ఎట్లా ఉంటుందంటే బి – కాంపొనెంట్ ముఖ్యంగా ఖరీఫ్‌లో 25 శాతం, రబీలో 40 నుండి 50 శాతం ఉంటుంది. బి – కాంపొనెంట్ ఇంక్రీజ్ చేశాము. దీనిలో 60 శాతం ఫర్టిలైజర్స్‌కు కేటాయించారు. రైతులు ప్రయిమరీ కోఆపరేటివ్ సొసైటీల ద్వారా ఎరువులు తీసుకోవచ్చును. కొన్ని కోఆపరేటివ్ ప్రయిమరీ సొసైటీలు బిజినెస్ చేయ్యనప్పుడు ప్రతి మండల కేంద్రంలో ఇన్స్టిట్యూషన్ సెంటర్స్ ఉన్నాయి. వాటి ద్వారా తీసుకున్నా కూడా రైతుల ఎకౌంట్‌లో క్రెడిట్ అవుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– కేంద్ర ప్రభుత్వం గైడ్‌లైన్స్ ప్రకారంగా స్మాల్ ఫార్మర్స్, మార్జినల్ ఫార్మర్స్ మొదలే ఎరువులు తీసుకుని తరువాత బిల్స్ ప్రొడ్యూస్ చేసినట్లయితే ఎడ్జస్ట్‌మెంట్ చేయాలని ఉంది. కాని ఈ మధ్యలో ముఖ్యమంత్రిగారు అసలు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా ఇచ్చినట్లయితే స్మాల్ ఫార్మర్స్, మార్జినల్ ఫార్మర్స్ యొక్క వివరాలు తెలుస్తాయి కాబట్టి ఈ సొసైటీలకు ఎరువులు ఇచ్చినట్లయితే, స్మాల్ ఫార్మర్స్‌కు, మార్జినల్ ఫార్మర్స్‌కు కోఆపరేటివ్ సొసైటీల ద్వారా ఎరువులు లభిస్తాయని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కానీ నేను అడిగేది ఈ రూ. 69 కోట్ల సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువుల క్రింద స్మాల్ ఫార్మర్స్‌కు, మార్జినల్ ఫార్మర్స్‌కు ఇచ్చారు. కొంత భాగం ఇచ్చారు, కొంత భాగం ఇవ్వడానికి సముఖంగా ఉన్నారు. కాబట్టి వీరియొక్క వివరాలు సేకరించి కేంద్ర ప్రభుత్వానికి పంపించినట్లయితే అదనంగా సబ్సిడీ వచ్చే అవకాశం ఉంటుంది. దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుందా? రెండవది. కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీజ్ చేసిన సబ్సిడీ ఎంత ఉన్నదో ఆ సబ్సిడీ వారికి అడ్జస్ట్‌మెంట్ చేస్తారా? వారికి ఏ విధంగా ఇస్తున్నారు? 8:50 ఉ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చెప్పారు కదా.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– డబ్బు కేంద్ర ప్రభుత్వం వారు రాష్ట్రానికి ఇస్తున్నారు. ఈ సబ్సిడీ కోఆపరేటివ్ సొసైటీలకు ఎట్లా అడ్జస్ట్‌మెంట్ చేస్తారు? ఆ వివరాలు మీరు చెప్పవలసి ఉంటుంది.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ప్రకారం using credit channels as instruments, to ensure the use of fertilisers, నిర్దిష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంకా అడిషనల్‌గా సబ్సిడీ ఇవ్వమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వ్రాస్తారా? అవకాశం ఉంది అని అడుగుతున్నారు. రూ. 69 కోట్లు కాకుండా.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- కేంద్ర ప్రభుత్వం బడ్జెటులోనే రూ. 405 కోట్లు ఎలొకేట్ చేసింది. దానిలో మన రాష్ట్రానికి 69.275 కోట్లు ఇచ్చింది. ఒక్క రూపాయి కూడా అదనంగా రాదు. I expect that all our Members are happy to note that our Government is utilising that amount. I do not think any other State has utilised the entire amount in the form of subsidy. ఇప్పటికే మన రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 17.105 కోట్లు ఇవ్వడం జరిగింది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఎవరికి ఇచ్చారు?

Sri V. Rambhupal Chowdary:- I will explain to the Hon'ble Member. The State Government has received Rs. 17.105 crores and opened a P.D. Account with the State Bank of Hyderabad (Main Branch) and we are releasing that amount to APCOB and it, in its turn, to all Cooperative Central Banks. From there it will go to all Primary Cooperative Banks.

Mr. Deputy Speaker:- Next question.

శ్రీ ఏ. మాధవరెడ్డి (భోన్గిర్):- చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్ సర్. మాకు కూడా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పటికే 25 నిముషాలు తీసుకున్నాము. ఇంక లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అన్సర్ రాలేదు. ఇక్కడ క్లియర్‌గా క్లారిఫికేషన్ ఇవ్వాలి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. విద్యాసాగరరావుగారూ మన రూల్సు ప్రకారం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ అగ్రిమెంట్ ప్రకారం, ప్రాక్టీస్ ప్రకారం ఒక్కొక్క క్వశ్చన్‌కు 5 నిముషాలు అనుకున్నాము. దీనికి ఒక్క దానికే 25 నిముషాలయింది. మిగతా క్వశ్చన్స్ చేయాలా, లేదా?

(అంతరాయం)

ఇంకా బి.ఏ.సి. నిర్ణయం ఎందుకు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బేసిక్‌గా సమాధానం రాలేదు సర్.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- నా సలహా వినండి.

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Let us go to the decisions of the BAC and let us follow the rules. 10 ప్రశ్నలున్నాయి. ఒక్క ప్రశ్నకే 25 నిముషాలు తీసుకుంటే గంటలో ఇంకా 10 ప్రశ్నలు పూర్తి చేయాలి.

(అంతరాయం)

ఒక్క ప్రశ్నతోనే సరిపోతుందా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఒక సలహా వినండి సర్. ప్రశ్న వేయబోవడం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బేసికల్‌గా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. నాకు ఆన్సర్ కావాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మిగిలిన గంటలో 10 ప్రశ్నలు పూర్తి చేయాలి. దీనికి ఒక్కదానికే అరగంట అయిపోయింది. Yes Q.No. 5444.

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి)

మీరంతా అలా లేచి నిలబడడమేమిటి? Is it the disciplined way? I request Mr. Vidyadhara Rao to ask his party members to resume their seats.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- బేసికల్లీ వన్ ఇర్రెగ్యులారిటీ చెప్పి కూర్చుంటాను. మేము కట్టుబడి ఉంటాము. 9.30 కు క్వశ్చనవర్ పూర్తి చేద్దాం. బేసిక్ ఇర్రెగ్యులారిటీస్ మీ దృష్టికి తెచ్చేదేమంటే దీనిలో ప్రభుత్వం ఏ విధంగా పొరపాటు చేస్తున్నదీ ఆన్సర్ చెప్పలేదు. తప్పుదోవ పట్టిస్తున్నారు. కేవలం ఒక పార్టీ అని కాదు. శాసన సభలో దీనిని తప్పుగా చెప్పితే అది ప్రజలలోకి పోతే బాగుండదు. జరిగిన ఇర్రెగ్యులారిటీస్ పాయింటౌట్ చేస్తున్నాను. బేసిక్‌గా మంత్రిగారు చెప్పారు. రాష్ట్ర రైతాంగం దాదాపు రూ. 144 కోట్లు అదనంగా పెట్టి కొనుగోలు చేసారు. కేవలం రూ. 69.275 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది. ఇప్పుడు రిలీజ్ అయింది రూ. 17.105 కోట్లు అన్నారు. తెలుగు దేశం పార్టీ హయాములో రైతుల కొరకు ఆర్.ఓ.ఆర్ చట్టం తెచ్చారు. పట్టేదారు పాసు పుస్తకాలు రైతులకు ఇచ్చి ఉన్నట్లయితే సన్నకారు, చిన్నకారు రైతులు పెంచిన ధరకు కొనేవారు కాదు. కేంద్ర ప్రభుత్వం ఆదేశించినప్పుడు సన్న, చిన్న కారు రైతులు పాత రేటుకే కొనాలి. ఆ విధంగా నిర్దేశించినప్పుడు ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ. 144 కోట్లు చెల్లించారు. వారేమో రూ. 200 కోట్లు అంటున్నారు. అది రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యం కాదా? రైతుల దగ్గర అధికంగా తీసుకున్నది తిరిగి సవరించడానికి రైతుల కష్టం పట్టేదారు పాసు పుస్తకాలు లేవు. యావత్ భారత దేశంలో మన రాష్ట్రంలోనే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అంతా తెలుసు. మళ్ళీ చెప్పడం ఎందుకు?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- గ్రామాల వారిగా సన్న, చిన్నకారు రైతులను ఎప్పటిలోగా నిర్ధారిస్తారు? ఎప్పుడు డబ్బు తీసుకుంటారు? They are not supposed to exploit the farmers. ఇది మన రాష్ట్రంలో ప్రధానమైన సమస్య. ఇక్కడ యాజిటేషన్ అయింది. భారతదేశంలో మరే రాష్ట్రంలో రైతులు ఉద్యమించ లేదు. ఇక్కడే ఉద్యమించారు.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):- సర్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సి.ఎం.గారు ఏదో చెప్పబోతున్నారు వినండి.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- ఉపన్యాసం చేయాలని కాదు కానీ ఒక విషయం మనవిచేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సమయం అంతా దీనికే తీసుకుంటున్నారు. సి.ఎం.గారిని చెప్పనివ్వండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- వారిని చెప్పనివ్వండి. కానీ ఒక చిన్న సలహా ఇవ్వనివ్వండి.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ సలహాలతోనే రోజంతా సరిపోతుంది.

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, మనది వ్యవసాయక రాష్ట్రం. రైతాంగంలో
9.00 100 కి 80 శాతంపైన సన్నకారు, చిన్నకారు రైతులే. ఇచ్చిన రూ. 69 కోట్లు అందరికి
ఉ. పంచిపెట్టడానికి చాలదు. మరి సామాజికపరమైన న్యాయం అందరికి జరగాలి. కాబట్టి రైతులందరికి సరైన న్యాయం చేకూర్చడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. కాబట్టి వారు ఎంత చెప్పినప్పటికి కూడా సన్నకారు, చిన్నకారు రైతులను గుర్తించి, పూర్తిగా వివరాలు తీసుకుని సరైన న్యాయం అందరికి అందచేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అదనంగా మేము ఇవ్వలేమని ఆయన చెప్పారు.

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రభుత్వ అసమర్థత. ఈనాడు రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఏదయినా అనుకోండి. వారి విధానం వారు చెప్పారు.

(అంతరాయం)

శ్రీ ఎన్.టి. రామారావు:- వారు పండించే ధాన్యం తింటున్నాము. వారికి మాత్రం ఏమీ సహాయం చేయము. ఇదేమి న్యాయం. అందరికి సరైన న్యాయం కలుగచేయాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా,....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేయబోతున్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, వెంకటేశ్వరరావుగారిని మాట్లాడనియ్యండి. నేను తరువాత చెబుతాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- గౌరవనీయ ముఖ్యమంత్రిగారు స్పందించారు. చాలా సంతోషం. ఈ సమస్య పైన సభ్యుల ఆసక్తి గమనించాలి. దీని మీద చర్చకు వాయిదా

వేయండి. చర్చ జరగడానికి ఒక రోజు పెట్టారు. కాబట్టి రేపు కానీ, ఎల్లుండి కాని ఒక అర్థ గంట చర్చకు అవకాశం కలుగచేయండి. ఎందుకంటే దీని తీవ్రతను తమరు గుర్తించాలి. బి.ఎ.సి.లో అనుకున్నట్లు మన కార్యక్రమాలు కొనసాగాలి. అందులో మినహాయింపు లేదు. వాయిదా వేయమని నేను సలహా ఇస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, సబ్సిడీ కోసం రూ. 69.275 కోట్లు మనకు ఇచ్చారు అన్నారు. ఈ డబ్బు రాష్ట్రంలో వున్న సన్నకారు, చిన్నకారు రైతులందరికి సరిపోతుందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చాలదని చెప్పారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- సరే చాలదు. సరిపోకపోతే ఇందులో ఎవరికి ఇస్తారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోఆపరేటివ్ లోన్స్ వచ్చిన వారికి ఇస్తాము అన్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అది తెలుసండి. ఆ కోఆపరేటివ్‌రంగంలో కూడా అప్పులు ఇచ్చే వారు ఉన్నారు గదా. ఈ సబ్సిడీ కూడా సరిపోయినంత మేరకు వాళ్ళకు అప్పులు మంజూరు చేస్తారా? అంతకంటే ఎక్కువ అప్పులు మంజూరు కావచ్చు. కేవలం ఈ సబ్సిడీ సరిపోయింది హద్దు వరకే. కోఆపరేటివ్ సంఘాలలో సన్న, చిన్నకారు రైతులందరినీ అప్పులు మంజూరు చేసేది లేదు గదా. అందులో ఎవరికి ఇస్తారు? ఈ కోఆపరేటివ్ సంఘాలే గాకుండా కమర్షియల్ బ్యాంకులు కూడా సన్నకారు, చిన్నకారు రైతులకు అప్పులు ఇస్తున్నారు. వారికి ఇచ్చే పద్ధతి ఏమయినా ఆలోచిస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేదని చెప్పారు. 5 శాతం వడ్డీ రిబేట్ కోఆపరేటివ్ వాళ్ళకే ఇస్తున్నాం తక్కిన వాళ్ళకు ఇవ్వలేదు. ఇది కూడా అలాగే తక్కిన వాళ్ళకు యివ్వ లేమని గవర్నమెంటు చెప్పింది గదా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కోత విధించడం వలన ఈ ఎరువుల ధర పెరిగిందనే సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. ప్రీ బడ్జెట్ రేటుకు సన్నకారు, చిన్నకారు రైతులకు మాత్రమే యివ్వమని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో సన్నకారు, చిన్నకారు 30 శాతం వుంటారని నిర్ణయించారు. అందుకని ఆ 30 శాతం సబ్సిడీ మనకు రూ. 69 కోట్ల చిల్లర నిర్ణయించడం జరిగింది. దానిలో నాలుగవ వంతు రూ. 17 కోట్ల చిల్లర విడుదల చేశారు. అది మార్చి 31వ తేదీ లోపల మనం ఎక్స్‌పెండిచర్ చేయలేకపోతామో ఏమో అనే అనుమానంతో ఫెర్టిలైజర్ ఫండ్ అని సెపరేట్ ఫండ్ ఒకటి క్రియేట్ చేసి దానికి ట్రాన్స్‌ఫర్ చేశారు. అందువలన నిధులు ఎక్కడికీ పోవు. అందువలన - Regarding second and third instalments, just now I have received information that an amount of Rs. 34 crores has been released to-day. ఇక నాలుగవ ఇన్‌స్టాల్‌మెంట్ విషయంలో వాళ్ళ గైడ్‌లైన్స్ క్లియర్‌గా సన్న, చిన్నకారు రైతులకు మీ ఇష్టం మీరు ఏ విధంగా ఇస్తారో ఇచ్చు కోండన్నారు. తరువాత తిరిగి క్రెడిట్ ఛానల్స్ ద్వారానే ఇది ఇవ్వాలి అన్నారు. గౌరవ సభ్యులు విద్యాసాగరరావుగారు ఆర్.ఒ.ఆర్. చట్టం గురించి చెప్పారు. 1989వ సంవత్స రంలో తుఫాను వస్తే ఈ సన్నకారు రైతులకు ఆనాడు ప్రభుత్వం సహాయం చేయాలంటే

వున్న భూమిలో 30 శాతం ఈ సన్నకారు రైతులకు వుండాలని నిర్ణయించింది. ఆంధ్ర రాష్ట్రంలో 78 శాతం సన్నకారు రైతులుగా నమోదు అయింది. కాబట్టి అది సరైన రికార్డు కాదని తెలుస్తున్నది. 78 శాతం లేరని నేను హామీ ఇస్తున్నాను. అది బోగస్ లెక్క. దానిని అదుపు చేయగల శక్తి లేకుండా పోయింది. ఎవరు ఏమీ చెప్పలేము. ఎవ్వరిని ఏమి అనలేము. అందుకని ఈ ఫండ్‌ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ రంగంకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్‌రంగాన్ని అడిగాము. ఎక్కడయితే ఎరువుల గురించి రైతులకు లోన్ కాంపొనెంట్ ఇచ్చారో వాళ్ళలో సన్న, చిన్నకారు రైతులు వుంటారు. వారికి త్వరితగతిన యివ్వమని చెప్పడం జరిగింది. అందువలన ఆ విధంగా యివ్వడం జరుగుతుంది. విఠల్‌రెడ్డిగారు అడిగినట్లు ఇంకా అదనంగా కావాలన్నా అడగ డానికి మేము సిద్ధంగా వున్నాము. వారు ఇస్తారనే నమ్మకం లేదు. కానీ Every effort will be made to get more subsidy to meet the demand.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రిగారు, క్రెడిట్ ఛానల్స్ అంటే కమర్షియల్ బ్యాంక్స్ కూడా ఇందులోకేనా అని అడుగుతున్నారు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– నేను క్లారిఫై చేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):– నాది ఒక సబ్‌మిషన్ సర్. దయచేసి వినండి. గత సంవత్సరం కోఆపరేటివ్ సొసైటీలకు ఓవర్ డ్యూస్ వుండడంవలన అసలు అప్పులు యివ్వలేదు. రెండవది సొసైటీలలో 10 శాతం కూడా ఎరువుల వ్యాపారం జరగలేదు. అందు వలన సొసైటీల దగ్గర ఎరువులు తీసుకునే ప్రసక్తి రావడం లేదు. సన్నకారు రైతులు 30 శాతంలో 10 శాతం పాత సంవత్సరం క్రెడిట్ తీసుకోలేదు. దీనిని బట్టి కోఆపరేటివ్ సొసైటీ ద్వారా ఇస్తామని అంటే అది ఇచ్చాము, కట్టినాము అని మీరు చెబుతున్నారు. అసలు అప్పు ఎప్పుడో సంవత్సరాల నాడు తీసుకున్నారు గనుక వాళ్ళకు ఇచ్చారు. కట్టే ప్రశ్న లేదు. అందుకని దయచేసి పోయిన సంవత్సరం వరకు రసీదుల ద్వారా యివ్వండి. వచ్చే సంవత్సరం నుంచి కోఆపరేటివ్ సొసైటీ సిస్టం పెట్టినా ఫరవా లేదు. ఉన్న రైతులలో అందరు కోఆపరేటివ్‌రంగంలో లేరు. అది ఒక భాగం. మంత్రిగారు చెప్పిన అంచనా మేరకు మొత్తం రైతులకు యివ్వాలంటే రూ. 140 కోట్లు కావాలని అన్నారు. అంటే సగము కేంద్ర ప్రభుత్వము ఇస్తున్నప్పుడు అందరు రైతులకు వారు యివ్వగలిగితే సగమే యివ్వండి. ఎందుకంటే వాళ్ళు కూడా ఫిక్స్ చేసినారు గనుక సగమే యివ్వండి. ఆ విధంగా ఇచ్చే ఏర్పాటు చేసి అందరికి చెందే విధంగా చేయాలి. కొందరికి ఇచ్చి, కొందరికి లేదనడం అంత సమంజసంగా వుండదు. దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

9-10 శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, అసలు లెక్కల్లోనే భేదాలు వున్నాయి. సన్న
ఉ. కాదు, చిన్నకారు రైతులు మొత్తం 70 శాతందాకా వున్నారు. అధికార యంత్రాంగం వుంది. దీనిని నిర్ణయించవచ్చు. ఇది నెంబర్ వన్. రెండవది కొంతమందికి ఎరువులు దొరకక, వేరే ఎరువులు కొనుక్కొన్న రసీదులు వారి దగ్గర వున్నాయి. అవి ప్రొడ్యూస్ చేసినంత మాత్రాన మీరు కంపెనీవారికి తిరిగి యిస్తున్నారా అని తమద్వారా నేను అడుగు తున్నాను. ఎందుకంటే సహకార సంఘాలలో ఎరువులు యివ్వడంలేదు. సరైన స్టాక్ లేదు. లేనప్పుడు సమస్య నెత్తిమీద పడడంవలన తప్పనిసరిగా ఎరువుల దుకాణంలో కొనుక్కున్నారు.

రసీదులు వుంటే, వున్నవారికి తిరిగి ముదరా యిస్తామన్నారు. యివ్వడంలో తప్పేమిటి? వారికి న్యాయం చేయడంలో తప్పేమిటి అని అడుగుతున్నాను.

Sri V. Rambhupal Chowdary:- Sir, I have already answered that question but again I am going to reply Mr. Speaker Sir, గ్రామీణ బ్యాంకులకు కమర్షియల్ బ్యాంకులకు ఇది అనువర్తిస్తుంది అన్నారు విఠల్ రెడ్డిగారు. అసలు సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ప్రకారం 'బి. కాంపొనెంట్' అనే దానికి ఎరువులు అని క్లియర్‌గా వుంది. కమర్షియల్ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులలో బి. కాంపొనెంట్ అనేది లేదు కాబట్టి వాటికి ఇది అనువర్తించదు, సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ప్రకారంగా. ఇప్పుడు కొన్ని సొసైటీలు ఫెర్టిలైజర్ వ్యాపారం చేయడంలేదు ఏ విధంగా మీరు యివ్వగలుగుతారు అంటారు. సొసైటీలో అప్పుతీసుకున్న, క్రాప్‌లోన్ తీసుకున్న చిన్నకారు, సన్నకారు రైతాంగానికి, సొసైటీ ఫెర్టిలైజర్ బిజినెస్ చేయనప్పటికి.... We have tied up with our institutional agencies like MARKFED and AGROS - ప్రతి మండల....

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆ రసీదులు ఎక్కడ పెట్టుకోవాలి సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, అందరికీ యివడంలేదు అని అంటున్నారు. డబ్బు చాలడంలేదని చెబుతున్నారు కాబట్టి సమాధానం క్లియర్‌గా వచ్చింది.

Sri V. Rambhupal Chowdary:- Let me answer. I will reply to the Members Sir. Let me complete my answer.

శ్రీ ఎన్.టి. రామారావు:- పేదరైతులకు న్యాయం చేయకూడదాండీ? మన రైతులకు అర్హత లేదండీ? ఏమిటి ఇది అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఆ రసీదులను తీసుకోమనండి. రైతులకు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామారావుగారూ దీనికి ఆన్సర్ చెప్పనివ్వండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఈనాడు వారు పండించే పంట ఎందుకు తీసుకుంటున్నారు? రసీదులు ఉంచమన్నారు మీరు. వారు దాచుకున్నారు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- గౌరవనీయులు, ప్రతిపక్ష నాయకులు రామారావుగారికి బాగా తెలుసు. 12 వేల ఫెర్టిలైజర్ డీలర్స్ ఉన్నప్పుడు రసీదులు ప్రతిడీలరు ఇవ్వగలుగుతున్నారు. మిస్ అప్రాప్రియేషన్ జరుగకూడదని ఈ సిస్టం ప్రవేశపెట్టాము. రసీదుల సిస్టం లేకుండా కోపరేటివ్ సొసైటీలకు కోపరేటివ్ లోన్సు....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మధ్యలో ఆన్సర్ ఏమిటండీ? మీరు కోరిన రిప్లై యివ్వరండి. వారి దగ్గర వున్న రిప్లై యిస్తారుగానీ, ఆయనను పూర్తిగా సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కొందరు రసీదులు దాచిపెట్టుకున్నారు.

(అంతరాయం)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- వాయిదా వేయమని రిక్వెస్టు చేశాము. వాయిదావేసే పరిస్థితిలో లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వాయిదావేసే పరిస్థితే లేదండీ. Now I will go for another issue. The Government is very clear on their stand. There is nothing for postponing or to adjourn. The Government has bade it clear in its stand. I cannot go back to the question again. You have spent more than half an hour for that.

Sri Ch. Vidyasagara Rao:- Sir, we are going out by mentioning. Permit us only for one minute.

Mr. Deputy Speaker:- You may declare and go out. If you want to make a declaration you may make. If you want to make it, kindly make it. Otherwise, you may kindly resume your seat. No further reply and no further discussion. It will not go on record.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మేము ఒక్కటొక్కటి అడుగుతున్నాము.

Mr. Deputy Speaker:- Please make your declaration.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కేంద్ర ప్రభుత్వం రైతులకు తమ దగ్గర దాచి పెట్టమంటే, రైతులు ఆ రసీదులు దాచిపెట్టుకుంటే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఏమి మాట్లాడినా అది రికార్డులలోకి పోదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, రాష్ట్రప్రభుత్వ వైఖరికి, దానికి నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తుంది. ఎన్నో అంశాల గురించి స్పష్టంగా చెప్పలేదు. రసీదుల గురించి కూడా చెప్పలేదు. 200 కోట్ల రూపాయలు రైతుల దగ్గరనుండి పిండిముకున్న ఈ ప్రభుత్వానికి పట్టేదారు పాసు పుస్తకాలు యివ్వడంలో ధైర్యంలేదు. వ్యవస్థ లేదు. కాబట్టి మా పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి.కి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.టి. రామారావు:- రైతుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వాళ్లకు న్యాయం చేయడం లేదు. కాబట్టి మా పార్టీ కూడా వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, గత శాసనసభ సమావేశాలలో రసీదులు మీదగ్గర పెట్టుకుంటే సన్న, చిన్నకారు రైతులకు వాపసు యిస్తామని చెప్పారండీ. దానికి

భిన్నంగా ఇప్పుడు చెబుతున్నారు కాబట్టి, నిరసనగా మాపార్టీ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.కి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమయిన వైఖరి ప్రదర్శించడంలేదు.

Sri N. Janardhana Reddy:- Sir, I want to place it on record, that certain opposition parties wanted to exploit the situation, but this Government is committed for the Weaker Sections and agricultural farming community. చిన్న, సన్నకారు రైతులకు శ్రేయోభిలాషులుగా ఉండాలనే ప్రయత్నం చేస్తున్నాము. కేంద్రం యిచ్చిన గైడ్‌లైన్స్ అధిగమించకుండా ఎంతవరకు అయినాసరే సహాయం చేయడానికి ఉన్నాము. దీనిని రాజకీయం చేయాలని ఎవరయినా ప్రయత్నం చేస్తే కూడా దానిని ఖాతరు చేయకుండా దీనికి కట్టుబడి వుండి ఈ విధానాన్ని కొనసాగిస్తామని చెప్పి తమద్వారా I want to put on record.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- కేంద్ర విధానమే లోపభూయిష్టంగా ఉంటే దానికి తోడు రాష్ట్రప్రభుత్వ అవకతవకలకు సరైన రికార్డు లేదు. మన సొసైటీలు డ్యూలో వున్నాయి. అప్పులు యివ్వడం కూడా రెగ్యులర్‌గా జరగడంలేదు. అవకతవకలు వున్నమాట వాస్తవం. దీనిమీద ముఖ్యమంత్రిగారు సమర్థించుకుంటూ మాట్లాడటం న్యాయం కాదు. ప్రభుత్వ విధానంతో నేను పూర్తిగా విభేదిస్తున్నాను. కానీ క్వశ్చన్ అవర్ కాబట్టి వాకౌట్ చేయడంలేదు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చెప్పిన విధానం కూడా స్పష్టంగా లేదు. ఇది కేవలం రైతులకు ద్రోహం....

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి:- రైతులకు కేటాయించిన టైమ్‌లో సభనుండి వాకౌట్ చేయడం ఏమిటండీ?

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అందుకని ఇది కేవలం సన్నకారు, మధ్యతరగతి రైతులకు ద్రోహం చేయడం తప్ప మరొకటి కాదని చెప్పి నేను సభనుండి వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎన్.వి. కృష్ణయ్య వాకౌట్ చేసారు)

## VACANT POSTS OF DEPUTY DIRECTORS, SUB-ASSISTANTS ETC., IN AGRICULTURE DEPARTMENT

62

*5444-(J)-Q.- Sarvasri M. Raghuma Reddy (Nalgonda), G. Muddukrishnama Naidu (Puttur), P. Indra Reddy (Chevella), K. Kala Venkata Rao (Vunukuru) and G. Nagi Reddy:- Will the Chief Minister be pleased to state:

(a) the number of vacancies of Deputy Directors, Asst. Directors and Agricultural Officers, Sub-Assistants existing in Agriculture Department at present;

(b) the time from which these vacancies are existing together with the reasons therefor;

(c) whether there is any proposal before the Government to streamline the Agriculture Department; and

(d) if so, the time by which it will be completed ?

Sri V. Rambhupal Chowdary:- (a) Two posts of Deputy Directors of Agriculture 33 posts of Assistant Directors of Agriculture, 260 posts of Agricultural Officers and 122 posts of Sub-Assistants are vacant.

(b) Two posts of Deputy Directors of Agriculture are kept vacant as per the direction of the Andhra Pradesh Administrative Tribunal. The posts of Assistant Directors of Agricultural and other posts are vacant since 1990-91 on administrative grounds.

(c) & (d) The proposals are under examination.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- సర్, ఈ ఆన్సర్‌నుండే తెలుస్తుంది విషయం, దాదాపు రెండువందల అగ్రికల్చర్ ఆఫీసర్స్, 122 మంది సబ్ అసిస్టెంట్లు, 33 మంది అసిస్టెంట్ డైరెక్టర్స్, రెండయితే డెప్యూటీ డైరెక్టర్స్, ట్రిబ్యునల్ అన్నారు. మిగిలినవి ఎడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ అన్నారు. ఈ రాష్ట్రంలో దాదాపు 4 వేల మంది అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులై వుండి 260 పోస్టులను అదేవిధంగా వేకెంట్‌గా పెట్టడం - ఈవెన్ అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లు సబ్-అసిస్టెంట్ పోస్టు చేయానికి సంసిద్ధత వ్యక్తంచేసిన తరుణంలో, 122 పోస్టులు 1990-91 నుండి, రెండు సంవత్సరాలు నుండి వేకెంట్‌గా పెట్టడానికి ఈ ప్రభుత్వం చూపిన ఎడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్ ఏమిటి అని తమద్వారా నేను కోరుతున్నాను.

రెండవ ప్రశ్న డిపార్ట్‌మెంట్ స్ట్రీమ్‌లైన్ చేయడానికి మీరు ఏమేమి చర్యలు తీసుకోవాలని అనుకుంటున్నారు? గత తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల సంక్షేమం కొరకు కర్షక పరిషత్‌ను ఏర్పాటుచేసి మార్కెటింగ్, అగ్రికల్చర్‌ను కలిపి డిపార్ట్‌మెంటును స్ట్రీమ్‌లైన్, రైతు సంక్షేమం కోసం రైతులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో...

(అంతరాయం)

9.20 ఉ. ఈ స్ట్రీమ్‌లైన్ ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ప్రపోజల్ తీసుకున్నది. అధ్యక్షా, దాదాపు 260 వ్యవసాయశాఖ అధికారుల పదవులు 122 సబ్-అసిస్టెంటు పదవులు, 33 వ్యవసాయ అసిస్టెంటు డైరెక్టర్ల పదవులు, రెండు వ్యవసాయ శాఖ డెప్యూటీ డైరెక్టర్ల పదవులు అని చెప్పి మిగతావి ఏవి చెప్పకుండా ఆన్ ఎడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ అన్నారు. ఈ రాష్ట్రంలో దాదాపు 4 వేలమంది ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా ఉంటే 260 పోస్టులను అదే విధంగా వేకెంటు పెట్టడం, ఎగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ సబ్-అసిస్టెంటు పోస్టులు చేయడానికి సంసిద్ధత వ్యక్తంచేసిన తరుణంలో అది కూడా 122 పోస్టులు 1991 నుంచి దాదాపు రెండు సంవత్సరాల నుంచి ఖాళీగా పెట్టడానికి ఈ ప్రభుత్వం చెప్పిన ఎడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ ఏమిటి? డిపార్టుమెంటును స్ట్రీమ్‌లైన్

చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారని నేను మీ ద్వారా అడుగుతున్నాను· గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు రైతు సంక్షేమం కొరకు కర్షకపరిషత్తు ఏర్పాటుచేసి మార్కెటింగ్‌ను ఎగ్రికల్చర్ కలిపి ఈ డిపార్టుమెంటును స్ట్రీమ్‌లైన్‌చేసి రైతుకు క్షేమంగా ఉండేటందుకు రైతులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంగా····

(ఇంటర్షన్స్)

Mr. Deputy Speaker:- No disturbance please. What is your question ?

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- అందరికి అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దింది· అప్పటి వ్యవసాయ మంత్రి ప్రస్తుత ముఖ్యమంత్రి కర్షకపరిషత్తు చాలా బ్రహ్మాండంగా ఉంది, మంచిగా పనిచేస్తుంది అని అప్పుడు ఎన్నో ప్రెస్ స్టేట్‌మెంట్‌లు యిచ్చారు· యిప్పుడు కర్షకపరిషత్తు రద్దుచేశారు· అది మీ ప్రభుత్వంయొక్క విధానం· యిప్పుడు కర్షకపరిషత్తు లేకుండా వ్యవసాయశాఖ ఎక్కడ ఉంది అంటే గాలిపటంలా తిరుగుతుంది· మీరు డిపార్టుమెంటును ఏమి చేయదలచుకొన్నారు· ఎగ్రికల్చర్ ఆఫీసర్సు ఎగ్రికల్చర్ సెక్టారు రీఆర్గనైజేషన్, డిపార్టుమెంటును ఏవిధంగా ఉపయోగిస్తారు· వాళ్ళు మండలాలలో లేరు· ఒక్కొక్క పోస్టులో మీరు ఒకరు చెబుతూ ఉంటే·····

(ఇంటరప్షన్స్)

ఈ డిపార్టుమెంటును ఏవిధంగా రీఆర్గనైజు చేస్తున్నారు? ఎందుకంటే ఒక్కొక్క పోస్టులో 4 అసిస్టెంటు డైరక్టరు ఆఫ్ అగ్రికల్చర్‌ను పెట్టడం డి·డి·లను డివిజన్ లెవెల్లో పెట్టకుండా ఒక్కొక్క దగ్గర 4 ఎగ్రికల్చర్ అసిస్టెంటు డైరక్టర్లను పెట్టారు· వాళ్ళకు పనిలేదు· ఎగ్రికల్చర్ ఆఫీసర్సు ఎవరి కంట్రోల్లో పనిచేయాలో తెలియడంలేదు· కాబట్టి ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ఈ డిపార్టుమెంటును ఎప్పటిలోపల ఏ ప్రాతిపదికగా అందుబాటులో ఉండే విధంగా రీఆర్గనైజ్ చేస్తారు? ఏ టైములో ఏమెథడాలజీ ప్రకారం ఏగైడు లైన్స్ ప్రకారం మీరు స్ట్రీమ్‌లైన్ చేస్తారు? ఈ పోస్టులను ఏటైమ్ లోపల ఫిలప్ చేస్తారు? తెలుపవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

Sri V. Rambhupal Chowdary:- Regarding Dy. Directors, only two posts are vacant that too on the direction from the Andhra Pradesh Administrative Tribunal, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికి రాయడం జరిగింది· తరువాత 262 పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది· As far as the Assistant Director of Agriculture Officers, 33 posts are vacant. For the last so many years, direct recruitment is not there. త్వరలో 122 పోస్టులు కూడా ఫిలప్ చేయడం జరుగుతుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యిప్పుడు స్ట్రీమ్‌లైన్ చేయాలని అడుగుతున్నారు· మినిస్టరుగారూ! మీకు ఏమైనా స్ట్రీమ్‌లైన్‌చేసే ఆలోచన ఉందా! అవసరం ఉందా! Is there any proposal for streamlining ? Is there any need ? Are you going to do it ? Is there any proposal ?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- రీఆర్గనైజేషన్ గురించి గవర్నమెంటు ఎగ్జామి నేషన్‌లో ఉంది. యాక్చువల్‌గా యిప్పుడు ఉన్న సిస్టములో మరి ఎఫెక్టివ్‌గా ఫంక్షన్ చేసే ఉద్దేశ్యంతో గవర్నమెంటు కొన్ని ప్రతిపాదనలతో ఫ్లర్కొటు చేసింది. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో డెప్యూటీ డైరెక్టరు ఇన్‌చార్జి కొన్ని జిల్లాలో అసిస్టెంటు డైరెక్టరు ఇన్‌చార్జి ఉన్నారు. యూనిఫారం సిస్టమ్ తీసుకురావాలనే ఉద్దేశ్యంతో గవర్నమెంటు యాక్టివ్ కన్‌సడరేషన్‌లో ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు కర్షకపరిషత్తు రద్దుచేసిన మీదట డిపార్టు మెంటు ఎంతో ప్యాథటిక్ కండిషనల్‌లో ఉంది. రీఆర్గనైషషన్ గురించి అడుగుతున్నారు ఆయన.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- గవర్నమెంటు ఫైనల్ డెసిషన్ తీసుకోవాలి. నేను చేస్తానని ఎట్లాచెప్పాలి? అధ్యక్షా, యాక్టివ్ కన్సిడరేషన్ అని చెప్పాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- గౌరవ సభ్యులు అన్నారు వ్యవసాయశాఖలో చాలా ఖాళీలు ఉన్నాయని. సదరు ప్రభుత్వం పోయేనాటికి 381 ఖాళీలు ఉన్నాయి ఈ రాష్ట్రంలో. నేను వ్యవసాయమంత్రిగా 381 మందిని రిక్రూట్ చేసాను. అందులో 233 మంది చేరినారు. యింకా 260 ఖాళీలు ఉన్నాయి. క్రాష్ ప్రోగ్రాము క్రింద రెండు లేక మూడు నెలలలో రిక్రూట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఫలితంగా మేము చర్యలు తీసు కొంటుంటే.... దయచేసి

(ఇంటరప్షన్స్)

I don't want any comments when I am speaking. The Agriculture Department is taking all the steps to fill up the vacancies at an early date.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ ప్రశ్నలో రీఆర్గనైజేషన్ ఎక్కడ ఉందండి? ఈ ప్రశ్నలో రీఆర్గనైజేషన్ ఎక్కడాలేదు. Reorganisation of the Department is not the pertinent question. It is not there in the question. Let us not waste the time, please.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఈ కర్షకపరిషత్తు పెట్టినప్పుడు ఈ ఎగ్రికల్చర్ ఆఫీసర్లు అందరు కర్షకపరిషత్తు ఆధీనంలోకి వచ్చారు. దాని తరువాత కర్షక పరిషత్తును రద్దుచేశారు. యింతకుముందు పంచాయతీ సమితుల క్రింద ఈ యొక్క వ్యవసాయ శాఖ ఉండేది. యిప్పుడు మీరు మండలాల క్రింద పెడతారా, లేకపోతే గవర్న మెంటు డైరక్టుగా ఈ యొక్క డెప్యూటీ డైరక్టర్లు, జాయింట్ డైరక్టర్లు క్రింద ఈ ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు పెడతారా? దాని తరువాత ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు ఏ విధంగా రీఆర్గనైజేషన్ చేస్తారు? ఏ విధంగా వాళ్లను కంట్రోలు చేస్తారు? ఎవరి ఆధిపత్యం క్రింద పెడతారు? ఏ విధంగా వాళ్లు అన్సరబుల్ టుది పబ్లిక్? గవర్నమెంటు చెప్పాలి. యిప్పుడు దాదాపు 415 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అని మంత్రిగారు చెబుతున్నారు. ముఖ్య మంత్రిగారు 250 పోస్టులు ఖాళీగా ఉన్నాయి అన్నారు దీనిని బట్టి ఈ పోస్టులే కాకుండా మరికొన్ని పోస్టులు మీరు చెప్పారు. ఎగ్రికల్చర్ డిపార్టుమెంటులో దాదాపు 1000 ఖాళీగా ఉన్నాయి. ఇతరత్రా పోస్టులు కూడా ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? ఈ యొక్క ఎగ్రికల్చర్ డిపార్టుమెంటులో బి.టెక్. అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్‌నుంచి ఈ మధ్య అప్లికేషన్స్ పిలిచారు. ఆ పోస్టులు ఎప్పుడు ఫిలప్ చేస్తారు?

Sri V. Rambhupal Chowdary:- Already the Hon'ble Chief Minister has replied. There is nothing to say.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, కర్షకపరిషత్తు రద్దు అయ్యాక ఈ ఎగ్రికల్చర్ ఆఫీసర్లు మండల స్థాయిలో ప్రతి మండలంలో ఒక అసిస్టెంటు ఎగ్రికల్చర్ ఆఫీసరు ఉన్నారు. ఎవరికి జవాబుదారి? He is not attached to the Mandals. మీటింగుకు అటెండు కావడంలేదు. ఎలెక్టెడ్ బాడికి జవాబు చెప్పే మనిషి ఎవరు? ఆ మండలంలో వ్యవసాయం గురించి వివరాలు తెలుసుకోవాలన్నా ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు తెలయచేయలన్నా ఎవరు చెప్పాలి? మీరు కర్షకపరిషత్తును రద్దుచేసారు కాబట్టి గత సమితులలో ఏవిధంగా అన్సరబుల్గా ఉన్నారో అనుబంధ సంస్థలుగా ఉన్నారో ఏ విధంగా లింకప్ చేస్తారో అది కొంచెము క్లియరుగా చెపుతారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మండలాలకు లింకప్ చేస్తారా? జిల్లా హెడ్స్ క్రింద పెడుతారా అని అడుగుతున్నారు. 9.30 ఉ.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- కర్షకపరిషత్తు క్రింద వచ్చిన వెకన్సీస్ ఎప్పుడు ఫిలప్ చేస్తారు అన్నారు, దానికి జవాబు చెప్పాము. అగ్రికల్చర్ డిపార్టుమెంటు గురించి అంతా డిమాండులో అడుగుతే చెబుతాము. This is not the way. We cannot answer. We are not going to answer.

Sri M. Raghuma Reddy:- Let him see the question - whether there any proposal before the Government to streamline the Agriculture Department, if so the time by which it will be considered ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆ విషయం ఆలోచిస్తామని చెప్పారు మంత్రిగారు.

Sri K. Vidyadhara Rao:- There is no answer.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రీఆర్గనైజేషను చేయడం గురించి ఆలోచన చేస్తామని చెప్పారు. That is under consideration.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రములో మూడు వేల మంది అగ్రికల్చర్ బి.యస్.సి. పాసు అయి ఎంప్లాయ్మెంటు ఎక్స్చేంజిలలో ఎన్రోల్ చేసుకొని వున్నారు. దానితోపాటు బి.టెక్. అగ్రికల్చర్ పాసైన వారు కూడ అనెంప్లాయ్డ్గా వున్నారు. మెథడ్ ఆఫ్ రిక్రూట్మెంటు ఏవిధంగా జరుగుతున్నది? ఆ విషయం మంత్రిగారు చెబితే బాగుంటుంది. ఎందుకంటే ఒకసారి అడ్వర్టయిజ్మెంటు చేశారు, ఒకసారి కమిటీని కానిస్టిట్యూట్ చేసారు. దీనిలో అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉంది. మెథడ్ ఆఫ్ ఎంప్లాయిమెంటు ఏవిధంగా వుంటుందో మంత్రిగారిని చెప్పమనండి. ఎంప్లాయ్మెంటు ఎక్స్చేంజీల నుండి నేరుగా తీసుకుంటారా లేకపోతే కమిటీని కానిస్టిట్యూట్ చేసి దాని ద్వారా తీసుకుంటారా? ఎస్.సి., ఎస్టిలకు సంబంధించి రిజర్వేషను వుంది, రోస్టర్ను మేంటేన్ చేయవలసి వుంటుంది. ఏ విధంగా చేస్తారో చెప్పమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఏ కేటగిరీ ఆఫీసర్సుకు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అసిస్టెంటు అగ్రికల్చర్ ఆఫీసర్స్ బి.టెక్. (అగ్రికల్చర్) చేసిన వారిని కూడా రికగ్నయిజు చేయాలి. మెథడ్ ఆఫ్ రిక్రూట్‌మెంటు ఏమిటో చెప్ప మనండి.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- అగ్రికల్చర్ యింజనీరింగు గ్రాడ్యుయేట్స్‌ను అల్రెడీ రిక్రూట్ చేసుకోవడం జరిగింది. 40 పోస్టులలో రిక్రూట్‌మెంటు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించేస్తే 30 పోస్టులకు అభ్యర్థులు రావడం జరిగింది, ఆ 30 పోస్టులకు రిక్రూట్‌మెంటు జరిగింది. రూలు ఆఫ్ రిజర్వేషను పాటించడం జరిగింది. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీల ద్వారా వారిని యింటర్వ్యూకు కాల్‌ఫర్ చేయడం జరిగింది. స్ట్రిక్ట్‌గా మెరిట్ ఫాలో కావడం జరిగింది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- 40 పోస్టులు వుంటే 30 మంది వచ్చారన్నారు. 250 మంది బి.టెక్. చేసిన వారు వున్నారు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలకు వ్రాసి వారిని పిలిపించుకోవలసిన అవసరం వుందని చెబుతున్నాను.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- అగ్రికల్చర్ యింజనీరింగు గ్రాడ్యుయేట్స్ ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులు రాలేదు. జనరల్ కేటగరీకి సంబంధించిన పోస్టులన్నింటికి అభ్యర్థులు వచ్చారు. జనరల్ కేటగరీలో వున్న 30 పోస్టులకు రిక్రూట్‌మెంటు చేయడం జరిగింది. 10 పోస్టులు రిజర్వేషను క్రింద వున్నవి గాబట్టి అట్లాగే వుంచడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో కేసు పెండింగ్‌లో వుండడం బట్టి డెప్యూటీ డైరక్టరు పోస్ట్స్ నియామకం చేయలేదన్నారు. Is it because common seniority list ? ప్రిపేరు చేయకపోవడంవల్ల, వారు ఆవేదన చెంది కోర్టుకు వెళ్లిన మాట వాస్తవమా? జోన్స్ 2 అండ్ 3లో 15, 20 సంవత్స రాలకు ముందు ఎపాయింటు అయిన వారికి కూడ ప్రమోషను లేకపోతే 20 సంవత్సరాల అనంతరం ఎపాయింటు అయిన వారు జోన్ 6లో డెప్యూటీ డైరక్టర్స్ అయినే విషయం మీ దృష్టికి వచ్చిందా? 1975లో ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి అయిన చొక్కారావుగారు జోన్ 6 లో ఆడ్‌హాక్ ప్రమోషన్స్ యిచ్చి రెగ్యులరైజేషను చేసిన మాట వాస్తవమా? దీనివల్ల యితర జోన్స్ వారికి అన్యాయం జరిగిందనే విషయం మీ దృష్టికి వచ్చిందా? దీని మీద సమగ్రమైన దర్యాప్తుచేసి న్యాయం చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? కావాలంటే వివరాలు యిస్తాను.

Sri V. Rambhupal Chowdary:- I don't have the information. I will pass on the information to the Hon. Member.

Sri K. Vidyadhara Rao:- Are you prepared to consider the injustice done in other zones ? అది కూడ సమాధానం చెప్పకపోతే ఎట్లా? ఇంజస్టిస్ జరిగితే ఆలోచిస్తామని, కన్సిడర్ చేస్తామని కూడ చెప్పకపోతే ఎట్లా?

Sri V. Rambhupal Chowdary:- We will defenitely consider.

Mr. Deputy Speaker:- Answers to the rest of the questions will be supplied to the concerned Hon. Members. Time is over.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు):- పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. నిన్న రెండుగంటల వరకు సమయం యిచ్చి క్వశ్చన్ అవర్ పూర్తి చేశారు. ఈ రోజు నా క్వశ్చన్ ఏడవది. అందులో ముఖ్యమంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు అయిదున్నర శాతం సబ్సిడీ విషయం - ఇక యివ్వము, యిచ్చిన స్మాల్ ఫార్మర్స్‌కు యిచ్చి అది తీసివేస్తాం అన్నారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్ అవర్‌లో పాయింటు ఆఫ్ ఆర్డరు లేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- ఇప్పుడు నా క్వశ్చన్‌కు ఆన్సర్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు రిప్లయి వస్తుంది. మీ క్వశ్చన్‌కు రిప్లయి పంపిస్తారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- నో, నిన్న మొన్న ఎలా చేశారు, మీరు ఎలా చేయకపోతే - కాంట్రాడిక్షను వుంది ఛీఫ్ మినిస్టర్‌గారి స్టేటుమెంటు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాగేశ్వరరావుగారు, బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో తీసుకున్న డిసిషన్ ఏమిటి?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- బి.ఎ.సి.లో తీసుకున్న నిర్ణయం నిన్న మొన్న ఏమైంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎక్సెప్షనల్‌గా - In exceptional circumstances the Speaker may some times allow it. According to Rules Question Hour is only for one hour. That is also the decision of BAC.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- మీరు నన్ను ఎలా చేయాలి. ముఖ్యమంత్రిగారి స్టేటుమెంటు వుంది. నా క్వశ్చన్‌కు ఆన్సర్ చేయాలి. రెండు క్వశ్చన్స్‌తో....

Mr. Deputy Speaker:- You cannot dictate to the House.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- నా క్వశ్చన్‌కు ఆన్సర్ చేయాలి. నా క్వశ్చన్‌కు ఆన్సర్ చేయకపోతే నేను యిక్కడే సత్యాగ్రహం చేస్తాను. నేను యిక్కడనే కూర్చుంటాను.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తమ స్థానం నుండి లేచి వెళ్ళి వెల్ లో కూర్చున్నారు)

శ్రీ ఎన్.టి. రామారావు:- అధ్యక్షా, తీవ్ర పరిణామాలకు దారితీసే సమస్య - యిది యీ ప్రభుత్వానికి రైతులపట్ల వున్న నిర్లక్ష్య భావాన్ని వ్యక్తం చేస్తున్నది. గౌరవ సభ్యులు అడిగారు. అయిదున్నర శాతం వడ్డీ ముదరా యివ్వడం లేదు. ఎందుకు ఇవ్వడం లేదు. కాబట్టి దీని విషయంలో సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. పేద రైతుల సంగతి ఆలోచించండి, లేకపోతే ఎందుకు యీ విధాన సభ?

Mr. Deputy Speaker:- Your speech is irrelevant. This is not the occasion.

శ్రీ ఎన్.టి. రామారావు:– రైతుల గురించి చెప్పాలి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– నేను ఒక సజెషను యిస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సభా బిజినెస్ ప్రొసీడ్ అయ్యేదానికి సలహాలు ఇస్తే ఇవ్వండి. కన్వెషన్స్ ప్రకారం I will have to act upon. If you want deviation, I have to take the consensus of the entire House.

శ్రీ పి. నాగేశ్వరరావు:– I want to give a suggestion. ఇప్పుడు 9.30 అయింది. బి.ఎ.సి.లో డిస్కస్ చేశాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– డిస్కస్ చేశారు, ఖచ్చితమైనటువంటి నిర్ణయాలకు వచ్చారు – 9.30 గంటలకు క్లోజ్ చేయాలని క్వశ్చన్ అవర్....

శ్రీ పి. నాగేశ్వరరావు:– యస్. తరువాత యింకొక నిర్ణయం కూడ వచ్చింది. ఏమంటే ఒకవేళ ఏమైనా ఒకటి రెండు ప్రశ్నలు మిగిలిపోయి వుంటే....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఒకటి, రెండు కాదు. 8 మిగిలి వున్నవి.

Sri P. Nageswar Rao:- This also we came to a decision - only one supplementary will be allowed to a question.అని. అందు కని అట్లా ఎలౌ చేయండి. ఈ డెడ్ లాక్ నుండి మనం బయటపడాలి. ఇది నేను హౌస్ నడవడానికి కావలసిన సలహాగా భావిస్తున్నాను. దయచేసి వినాలని కోరుతున్నాను. ఒక్కొక్క సప్లిమెంటరీ ఎలౌ చేయండి.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, హౌస్ ఆర్డరులో లేదు. గౌరవనీయులైనటు వంటి సభ్యులు యిక్కడ కూర్చున్నారు. హౌస్ ఆర్డరులో లేనప్పుడు బిజినెస్ కండక్టు చేయ డానికి వీలు లేదు. హౌస్‌ను ఆర్డరులో పెట్టండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఆర్డరులో పెట్టడానికి తమరు కోఆపరేట్ చేయండి. డిస్ ఆర్డరు ఎంకరేజ్ చేయబోకండి దయచేసి. All the parties agree for one supplementary, then I will proceed.

న్యాయశాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):– అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులందరు బి.ఎ.సి.కి వచ్చారు. విద్యాధరరావుగారు, రఘుమారెడ్డిగారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు, బోడెపూడిగారు, విద్యాసాగరరావుగారు, అమానుల్లాఖాన్‌గారు వీరందరు అటువైపు నుండి వచ్చారు. ఈ విషయాన్ని గురించి బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో దీర్ఘంగా చర్చించారు. చర్చించి తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి సభను జరుపుకుంటే బాగుంటుంది. మనం ఏమి అనుకున్నాము? ఇంతకుముందు వున్న పద్ధతి ప్రకారం బాగా నడవడం లేదు గాబట్టి స్ట్రిక్ట్‌గా పార్లమెంటులో ఏ పద్ధతి అవలంబిస్తున్నారో ఆ పద్ధతి అవలంబించాలని, 9.30 కాగానే మిగతా ప్రశ్నలకు జవాబులు టేబుల్ మీద పెట్టేసి We will go ahead with the regular other business. అని అనుకున్నాము. ఆ నిర్ణయం బి.ఎ.సి.లో జరిగింది. కాదని చెప్పమనండి. ఆ ప్రకారం నడుచుకుంటేనే సభ

నడుస్తుందిగాని యిది ఎలా? అక్కడ ఒకటి మాట్లాడి యిక్కడ ఒకటి మాట్లాడితే పద్ధతి కాదు· కనుక మొదటి ప్రశ్నకు దాదాపు 45 నిముషములు, 50 నిముషములు తీసుకున్నారు· 9·40 వాస్తవానికి ఆ రోజున అనుకున్నాము 10 నిమిషములలో అయిపోవాలని· మనం టైమును ఉ· ఎడ్‌హేర్ కాకపోతే చాలా కష్టం· అధ్యక్షా, తమరు స్ట్రిక్టుగా బి·ఎ·సి· నిర్ణయం ప్రకారం చేస్తే బాగుంటుంది·

Mr. Deputy Speaker:- I request Sri Srinivasul Reddy to go to his seat so that we can come to some conclusion in consultation with the Leaders of all parties. I appeal to Sri Srinivasul Reddy. Let the House come to order, please.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, శ్రీ సమరసింహారెడ్డిగారు వెల్‌లో కూర్చున్న సందర్భాలు ఉన్నాయి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎవరైనా కూర్చుంటారు·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, నేను మనవిచేస్తున్నాను· శ్రీ విద్యాధర రావుగారూ – మనమందరం కలసి సమిష్టిగా తీసుకున్న నిర్ణయాన్ని నేను గౌరవ సభ ముందు ఉటంకిస్తున్నాను తప్ప మరేది కాదండి·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, బి·ఎ·సి·లో తీసుకున్న మాట వాస్తవమే· కాని వారు మరిచిపోతున్నారు· ప్రతిపక్షాలవారం లేవనెత్తాము· అయ్యా – దయచేసి ప్రశ్నకు నేరుగా సమాధానం చెప్పండి అని చెప్పాము· కావాలని వారే మొదటి ప్రశ్నకు ఇంత టైం తీసుకొని ఈవేళ మేము ఏదో నేరం చేసామని మాట్లాడటం న్యాయం కాదు· స్పీకరుగారు నిన్న, మొన్న ఉదార భావంతో ప్రశ్నలయొక్క అవసరాన్ని గుర్తించి దాదాపు 45 నిముషములు అదనంగా ప్రశ్నోత్తరాల సమయం గడిపారు· అది కాకుండా 9·30 అయిన తరువాత ఒక సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వాలని అనుకున్నాము· అది అయినా అవకాశం కలుగచేయండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 9·30 తరువాత కంప్లీటుగా క్లోజే అని అనుకున్నాను·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నా రిఫరెన్సు వచ్చింది – మంత్రిగారు చెప్పిన మాటలలో, బి·ఎ·సి· చర్చలలో నేను కూడా ఉన్నాను· అది కూడా వారు చెప్పాలి· స్పీకరుగారు 5 నిముషములకన్నా మాగ్జిమం పోనీయకూడదు, కట్ చేయాలి అనుకున్నాము· 45 నిముషములకు మేము మాత్రం బాధ్యులం కాము· 5 నిముషములు దాటితే కట్ చేయాలని అన్నాము, అది పాటించబడలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పాటించబడలేదని అంటే ఎట్లాగ?

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, తమరు మా హక్కులను కాపాడాలి· 9·30 తరువాత ఒక్కొక్క సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వాలని చెప్పాము· ఇవన్నీ పాటించబడటం లేదు· అవి తప్పకుండా పాటించబడాలి· అదంతా వదలిపెట్టి ఆ నింద మామీద వేసే వైఖరి

సరైనది కాదు· ఈ మాట కూడా మేము అన్నాము· అది వాస్తవం· ఇప్పుడు ఒక్కొక్క సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండని నేను మనవిచేస్తున్నాను·

Mr. Deputy Speaker:- Let us not waste the time further. Budget discussion is there. I want to give ample time to you in that.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, శ్రీ సమరసింహారెడ్డిగారు అన్నట్లు బి·ఎ·సి·లో నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమే· బి·ఎ·సి· నిర్ణయాలు మాత్రమే శ్రీ సమరసింహారెడ్డిగారు వాస్తవంగా చెబుతారు మిగిలినవి వదలిపెట్టి· ఏమైనప్పటికీ దీని మీద చర్చించి టైం వృధా చేసుకోవడం మంచి పద్ధతి కాదు· అధ్యక్షా, మీరు ఆనాడు బి·ఎ·సి·లో లేరు· గౌరవనీయులైన శ్రీపాదరావుగారు ఉన్నారు· నిన్న శ్రీపాదరావుగారు అధ్యక్ష స్థానంలో ఉండి 9·30 అయిన తరువాత కూడ ప్రతి ప్రశ్నకు ఒక్కొక్క అనుబంధ ప్రశ్నను ఎలా చేసారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- లేదండి, నిన్న మొత్తం అన్నీ పూర్తిచేయడానికి సమయం దొరికింది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- నిన్న, మొన్న 9·30 తరువాత అదనంగా ఒక్కొక్క సప్లిమెంటరీకి అవకాశం ఇచ్చారు· అది ప్రిసిడెంటు అయిపోయింది· మనం మళ్ళీ బి·ఎ·సి·లో కూర్చోవచ్చు, మళ్ళీ నిర్ణయం చేసుకోవచ్చు· మొన్న జర్మనీ డెలిగేషను వచ్చిందని ఒక సప్లిమెంటరీకి అవకాశం ఇచ్చారు· ఈవేళ శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డిగారు వెల్‌లో కూర్చున్నారు· వారు సామాన్యంగా పోరు· కనుక దీనిని మళ్ళీ బి·ఎ·సి·లో నిర్ణయం చేసుకోవచ్చు· ఇప్పుడు ఒక్కొక్క సప్లిమెంటరీకి అవకాశం ఇవ్వండి· వారి ప్రశ్న కూడా అయిపోతుంది·

Mr. Deputy Speaker:- Only one supplementary. If all the Parties agree, there will be only one supplementary. I request Sri Srinivasul Reddi to go to his seat so that we can have one supplementary to each question.

**MISAPPROPRIATION OF FUNDS BY MENAI INVESTMENT AND SALAES CORPORATION, BARKATPURA, HYDERABAD**

63-

*5448-(V)-Q.- Sarvasri Syed Sajjad (Asifnagar), M. Omkar, N.V. Krishnaih and Md. Rajab Ali (Sujathanagar):- Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that Menai Investment & Sales Corporation, Barkatpura, Hyderabad has misappropriated the public amount invested in the said Corporation and this has been happening for the past three years;

(b) whether it is also a fact that the Management of the Said Corporation is evading to return the amount to the public; and

(c) the steps proposed to be taken by the Government in this regard ?

Minister for Home (Dr. M.V. Mysoora Reddy):- (a) (b) and (c) In the year 1989, there were representations from Investors Action Committee of Menai Sales Consortium represented by one Sri Khaja Moinuddin against "Menai Sales Consortium". Two cases in Cr.No.308/88 & 309/88, u/s 417, 420 IPC r/w 156(3) Cr. P.C. were registered at Police Station Kachiguda. The complainents are 1) Sri Mohd. Attar Hussain Khan S/o Gulam Hussain Khan, aged 36 years, Occupation Teacher, r/o 13-4-75, Panipura, Hyderabad and Smt. Safia Begum W/o Masood Ali, aged 26 years, r/o 13-4-1149, Mustaidpura, Hyderabad against Sri Razak Menai of Menai Sales Consortium. Both these cases were closed in 20.9.1989 as action dropped as the matter is pending in the Civil Court. Thus the matter is Subjudice.

శ్రీ ఎమ్. ఓంకార్:– అధ్యక్షా, మొన్న తపోవనం లాంటి భాగవతమే దీనిది కూడా. ఈ మినెయి సేల్సు కన్సార్టియం అనేటువంటిది ఒక బోగస్ సంస్థ. కోర్టులో కేసు ఉన్నటువంటిది – ఇద్దరు, ముగ్గురిది మాత్రమే. ఇందులో వందలమంది సభ్యులు ఉన్నారు, కోట్ల రూపాయలు నష్టపోయారు. ఈ పరిస్థితులలో సి.బి.సి.ఐ.డి. చేత మొత్తం విషయాన్ని ఎంక్వయిరీ చేయిస్తారా? దీనికి కేసు అడ్డం రాదు. అది ఇద్దరు, ముగ్గురు మీదే. ఇది మొత్తం ఇనిస్టిట్యూషను మీద. ఇది మొదటి ప్రశ్న. రెండవ ప్రశ్న ఏమిటంటే – ఈ తపోవనం ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఇటువంటి బోగస్ సంస్థలను అదుపులో పెట్టడానికి వారిమీద కఠిన చర్యలు తీసుకొనడానికి చట్టాన్ని సమగ్రంగా సవరిస్తామని అన్నారు. వచ్చే బడ్జెటు సమావేశాల లోపల అయినా దానిని తీసుకొని వస్తారా?

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:– అధ్యక్షా, ఈ సంస్థవారు షేర్సు మాదిరి ఇన్వెస్టర్సు నుంచి ఒక కోటి 65 లక్షలు వసూలు చేశారు. అయితే కొంతకాలం మాత్రం పే చేసారు. తరువాత ఈ సంస్థవారు 1989లో requested the sub-partners and investors to postpone the withdrawal for periods ranging from 3 years to 12 months. అందువల్ల అందరికి అనుమానంవచ్చి కోర్టుకువెళ్లారు. కోర్టువారు డైరెక్షను ఇచ్చారు. అందువల్ల సి.ఆర్.పి.సి. 156 క్రింద కేసు పెట్టడం జరిగింది. ఇది సివిల్ లిటిగేషను అనిచెప్పి క్లోజ్ చేయడం జరిగింది. అది కోర్టులో పెండింగు ఉంది. శ్రీనివాసరావు అనే అడ్వకేటును అఫీషియల్ రిసీవరుగా కోర్టు వేసింది. ఇప్పుడు ఇన్‌సాల్వెంటు అన్నీ డిక్లేర్ చేసారు. 28.2.1992* Chief Judge, Small Causes court. దీని విలువ 12 లక్షలు అని ఇన్‌సాల్వెంటు డిక్లేర్ చేసారు. ఇది సివిల్ కేసు. గౌరవసభ్యుడు చెప్పినట్లు తపోవన్ కేసు మాదిరి ఇది కూడా చీటింగు కేసు క్రింద బుక్ చేయాలి. సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేసినా కూడా ఈ ఆస్థి రికవరీ చేయడానికి వీలులేదు. ఆస్థులు ఉంటే రికవరీ చేయవచ్చు. అధ్యక్షా, మీకు కూడా తెలుసు. మీరు కూడా న్యాయవాదులు. ఆస్థులు లేవు కనుక కేవలం ఉన్నది 12 లక్షలు ఇన్‌సాల్వెంటు అని డిక్లేర్ చేసారు. సి.ఐ.డి. వేసినా పెద్ద లాభం లేదు. సభ్యుల ఆందోళన నాకు విదితం అవుతున్నది. కాని 420 క్రింద బుక్ చేయవలసి వస్తుంది. సి.ఐ.డి. వేయడంవల్ల లాభం ఉండదు. కాంప్రిహెన్సీవ్ బిల్లు తీసుకొని వచ్చి ఇటువంటి సంస్థల

9.50 ఆటకట్టు కట్టిస్తే తప్ప న్యాయం జరగదు. శాసనసభ్యులు చెప్పినట్లుగా – ఈ సంస్థలు
ఉ. అమాయక ప్రజలను మోసము చేస్తున్నటువంటిది వాస్తవమే. చట్టములో ఉన్న కొన్నిలోపాల వలన వీరు చట్టాలనుంచి తప్పించుకుని సమాజాన్ని మోసము చేస్తున్నటువంటి మాట వాస్తవమే. వీరు ఆటకట్టించేందుకు వచ్చే సమావేశములో సమగ్రమైన బిల్లును ప్రవేశ పెట్టేందుకు నా ప్రయత్నం నేను చేస్తానని మనవిచేస్తున్నాను.

## మార్కెటు యార్డులలో గిడ్డంగులు

64–

*5847– శ్రీ ఆవుల మోహన్‌రెడ్డి (మదనపల్లి):– మార్కెటింగు శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఇప్పటివరకు ఎన్ని మార్కెటింగు యార్డులలో గిడ్డంగులను నిర్మించినారు;

(ఆ) రాష్ట్రంలోని మార్కెటు యార్డులన్నింటిలో గిడ్డంగులను ఎప్పటికి నిర్మించెదరు?

మార్కెటింగు గిడ్డంగులు శాఖామాత్యులు (శ్రీ కె. రామ్‌రెడ్డి):– (అ) ఇప్పటివరకు 270 మార్కెటు యార్డులలో 270 గిడ్డంగులను నిర్మించడం అయింది.

(ఆ) స్థలాలు లభ్యంగావున్న 460 కేంద్రాలకు గాను, 270 మార్కెటు కేంద్రాలలో గిడ్డంగులు వున్నాయి. 52 మార్కెటు కేంద్రాల విషయంలో, గిడ్డంగుల నిర్మాణం వివిధ దశలలో పూర్తికావస్తున్నది. మిగిలిన 138 మార్కెటు కేంద్రాలలో స్థలాలు లభ్యంగా వున్న చోట్ల ప్రతి మార్కెటు కేంద్రం స్వయం భరణ శక్తిని మదింపుచేసిన తరువాత గిడ్డంగులు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి:– కోట్ల రూపాయలు వెచ్చించి మార్కెట్ యార్డులలో గిడ్డంగులు నిర్మించారు. యింతవరకు పని చేయకుండా ఐడిల్‌గా ఉన్నటువంటి మార్కెట్ యార్డులు ఎన్ని ఉన్నాయి? ఎన్ని కట్టినారు? ఉదాహారణకు కావాలంటే నా దగ్గర సమాచారం ఉంది. చెప్పమంటే చెబుతాను. ఎన్ని ఐడిల్‌గా ఉన్నాయి?

శ్రీ కె. రామ్‌రెడ్డి:– ఐడిల్‌గా లేవు. రైతులు సరుకు అమ్ముడుకాకపోతే సరుకు దాచుకుంటున్నారు.

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి:– మార్కెట్ యార్డులు ఫంక్షను చేయనివి చాలా ఉన్నాయి.

శ్రీ కె. రామ్‌రెడ్డి:– అటువంటివి ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకునివస్తే – చూస్తాను.

## రాష్ట్ర రహదారుల అధ్వాన్న పరిస్థితి

65–

*6347– సర్వశ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు), జి. నాగిరెడ్డి:– రోడ్లు భవనముల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని రాష్ట్ర రహదార్లు చాలా అధ్వాన్న పరిస్థితిలోనున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ వర్తమాన సంవత్సరంలో వాటిని మరమ్మతు చేయుటకు ప్రభుత్వం ఎంత సొమ్ము కేటాయించింది;

(ఇ) పనులు ఎప్పటికి పూర్తి చేస్తారు?

రోడ్లు, భవనాల శాఖామాత్యులు (శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి):– (అ) రాష్ట్ర రహదార్ల పరిస్థితి మేము ఆశించినంతమేరకు లేదు.

(ఆ) 1991–92లో రాష్ట్ర రహదార్లు, పెద్ద తరహా జిల్లా రోడ్ల నిర్వహణ, మరమ్మత్తుల కోసం రూ. 109.80 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది.

(ఇ) లభ్యమయ్యే గ్రాంట్లతో చేపట్టిన పనులను దశలవారీగా పూర్తి చేయడ మయింది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు:– ప్రతి రోజు 10 స్టార్డు క్వశ్చన్సు వేస్తారు. ప్రతి పక్షాలు ప్రశ్నలే మొదట్లో 6 ప్రశ్నలువరకు ఉంటాయి. మా ప్రశ్నలు చివరలో ఉంటాయి. అడగడానికి టైము యివ్వరు. మాకొటివారము ఎప్పుడో సంవత్సరానికి ఒకసారి వస్తుంది ప్రశ్న వేయడానికి. అటువంటి వారికి కొంచెము అవకాశం యివ్వండి...... జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత రోడ్ల అభివృద్ధి నిమిత్తం 109 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేయడం జరిగింది. స్టేటు హైవేస్ చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయి. వీటికి వీలైనంత ఎక్కువ మొత్తాలు కేటాయించి తొందరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తారా? ప్రభుత్వము యిందుకు ఏదైనా ప్రోత్సాహం యిస్తుందా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, నేను సమాధానములోనే చెప్పాను. ఆశించి నంతగా రహదారులు లేని మాట నిజమే. దురదృష్ట వశాత్తూ – గతములో రోడ్ల విషయంలో కొంత నిర్లక్ష్యము చేయడం జరిగింది. గత ప్రభుత్వాలు ఎలాట్‌మెంట్స్ విషయంలో చాలా నిర్లక్ష్యం చేయడం జరిగింది. మేము అధికారంలోనికి వచ్చాక గత సంవత్సరము 109 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేసినాము. యీ సంవత్సరము 122 కోట్ల రూపాయలు మా శక్తిమేరకు ఎలాట్ చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

## రంగారెడ్డి జిల్లా, మలేరియా అధికారిచే బేసిక్ హెల్త్ వర్కర్ల నియామకం

66–

*5520– సర్వశ్రీ పి. ఇంద్రారెడ్డి, ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్), ఎన్. ఆంజ నేయులు (ఎల్లారెడ్డి), టి. జనార్దన్ (చెన్నూరు), ఎ. మాధవరెడ్డి, కె. రాములు (ఇబ్రహీంపట్నం), టి. వెంకటేశ్వరరావు, ఎన్. రాఘవరెడ్డి, పి. రామయ్య (నిడుమోలు):– ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి జిల్లా, మలేరియా అధికారి బి.హెచ్. డబ్ల్యుల (బేసిక్ హెల్త్ వర్కర్లు) పదవులను, నిబంధనలకు వ్యతిరేకంగా భర్తీచేసిన విషయం వాస్తవమేనా;

(అ) సదరు పదవులను భర్తీచేయుటకు ఎస్.ఐ.టి.సి (శానిటరీ ఇన్స్‌పెక్టరుల కోర్సు) అర్హత అవసరమా;

(ఇ) కుల సంబంధ రోస్టరు పాటింపబడిందా;

(ఈ) రంగారెడ్డి జిల్లాలోని డి.ఎమ్. అండ్ హెచ్.ఓ. కార్యాలయంలో దాదాపు 50 మెస్థాయి ఫీల్డు వర్కర్లు దినసరివేతనంపై పనిచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఉ) అయినచో, ఏ ప్రాతిపదికపై వారి నియామకం జరిగింది?

వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు (శ్రీ కె. రోశయ్య):– (అ) కాదండి, కాని రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి 15 మంది సర్వేలెన్సు వర్కర్లను నియమించారు.

(ఆ) అవునండీ.

(ఇ) అవునండీ.

(ఈ) అవునండీ.

(ఉ) మలేరియా నిర్మూలన కార్యక్రమంలో స్ప్రేయింగ్ పనులు సీజనల్‌గా జరుగు నాయి. అందువలన దినసరి వేతనంపై వర్కర్లను నియమించటం జరిగింది.

శ్రీ ఎ. చంద్రశేఖర్:– పూర్తిగా పొరపాటు. దీనికి సంబంధించిన జి.ఓ. మా దగ్గర ఉంది. G.O.Ms.No. 2058, H & M Dept., dt. 25.10.1990. This is regarding filling up of posts. Ban on direct recruitment is lifted. దాని ప్రకారంగా సర్‌ప్లస్ స్టాఫ్‌ను తీసుకోవాలి. 15 మందిని పోస్టు చేసినారు. ఆర్డరు ఉంది. వారికి ఎట్లాంటి రోష్టరు మెయిన్‌టెయిన్ చేయలేదు. ఒ.సి.లకు 15 మందికి యిచ్చినారు. ఫ్రెష్ రిక్రూట్‌మెంటు చేస్తున్నారు. ఆల్‌రెడీ టెంపరరీ బేసిస్ మీద చేస్తున్నారు. పర్మనెంట్ చేయబోతున్నారు. యిందులో మంత్రుల పిల్లలు, ఎం.ఎల్.ఏల పిల్లలు ఉన్నారు. ఆ లిస్టును ఆపుచేసి ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజ్ నుంచి తీసుకుంటారా?

శ్రీ కె. రోశయ్య:– వారు వేసిన ప్రశ్న చూడండి. రంగారెడ్డి జిల్లా మలేరియా అధికారి బేసిక్ హెల్త్ వర్కర్ల పదవులను నిబంధనలకు వ్యతిరేకంగా భర్తీచేసిన విషయం నిజమేనా అని ప్రశ్న ఉంటే నా సమాధానంలో – కాదండీ, కాని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి 15 మంది సర్వేలెన్సు వర్కర్లను నియమించారు అని చెప్పాను. నేను లేదు అని అనలేదు. వారు చెప్పినటువంటి మాట నిజమే. డైలీ వేజెస్ మీద 58 మందిని తీసుకున్న వర్కర్సుతో 15 మందిని శానిటరీ వర్కర్సుగా నియమించారు. వారికి సరియైన క్వాలిఫికేషను లేకుండా తీసుకున్నారు. వారు ఎస్.ఐ.టి.సి. చదవకుండానే, ప్రభుత్వము నుంచి కావలసినటువంటి రెగ్యులరైజేషన్ కోసం చేయవలసినటువంటి విధానం చేయకుండా వారు తీసుకున్న మాట నిజమే. యిది జరిగి రెండు ఏండ్లు అయింది. ఆ అధికారి రిటైరు అయినాడు. యిది ఆధారము చేసుకొని మమ్ముల్ని రెగ్యులరైజ్ చేయమని మిగతా జిల్లాల నుంచి అడుగుతున్నారట. రెగ్యులరైజేషను విషయంలో ఒక జిల్లాలో ఒక శాఖలో పొరపాటు జరిగితే అది అందరికి వర్తించాలనడం సాధ్యం కాదు. మిగతా వారి విషయంలో జరిగిన

దానికి ఈరోజు ఉత్తర్వులు యిస్తూ నిలుపుదల చేస్తున్నాము. పొరపాటు జరిగింది. కాని ఆ అధికారి రిటైరు అయినాడు.

శ్రీ ఎ. చంద్రశేఖర్:- దీనికి సంబంధించి అధికారులు యింకా ఉన్నారు. వారి మీద చర్యలు తీసుకోండి.

శ్రీ కె. రోశయ్య:- ఎపాయింట్‌మెంట్ విషయంలో పాత్రవహించిన వారు ఆ శాఖలో ఎవరైనా ఉంటే విచారణ చేయింపుతాను అని మనవిచేస్తున్నాను.

## INTEREST SUBSIDY ON CO-OPERATIVE LOANS

67-

*4221-Q.- Sri Nallapareddy Sreenivasul Reddy:- Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the State Government is giving interest subsidy (on Co-operative Societies loans) to the persons who repay the loans with the stipulated time; and

(b) if it is discontinued, the reasons therefor ?

Sri V. Rambhupal Chowdary:- (a) Yes, Sir.

(b) Does not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- ముఖ్యమంత్రిగారు ఒక బహిరంగ ప్రకటన చేశారు. దానికి విరుద్ధంగా వుంది ఈ ఆన్సర్. ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన ఏమంటే, ఇకమీదట స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు తప్ప మరెవరికీ సబ్సిడీ ఇవ్వమని, వీలైనంత త్వరలో ఆ స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు కూడా వడ్డీ సబ్సిడీ రద్దు చేస్తామని బహిరంగ సభలో చెప్పారు. దీన్ని డినై చేస్తారా? స్టేట్‌మెంటుకు, ఇప్పుడిచ్చిన ఆన్సర్ కాంట్రడిక్టుగా వుంది. ముఖ్యమంత్రిగారు క్యాబినెట్ కన్సల్టు చేయకుండా కూడా పాలసీ డెసిషన్‌ను ఎనౌన్స్ చేశారు. ఐదున్నర శాతం సబ్సిడీకి సంబంధించి ఇప్పటివరకు, ఇవ్వవలసిందిగా కూడా రిలీజ్ చేయలేదు ఈ ప్రభుత్వము. (డిస్ట్రిక్టు కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు). ఇక ఈ ఐదున్నర శాతం రద్దుచేస్తే షేక్స్‌పియర్ డ్రామా Merchant of venice లో వుండే షైలాక్ పాత్రకి ఈ రైతాంగాన్ని తీసుకొని పోయి అప్పజెప్పినట్లవుతుందా కాదా? తరువాత, హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకున్ని తీసుకొనిపోయి, రైతులను అప్పజెప్పి నట్లు కాదా? 10-00 ఉ.

(ఇంటరప్షన్స్)

నేను మాట్లాడితే సి.వి. శేషారెడ్డిగారు లేచి ఏదో మాట్లాడుతున్నారు. ఆయన ప్రభుత్వ విప్ అనేది మరచిపోతున్నారు. ఆయన (సి.ఎం.) అనుచరుడిగా ఇక్కడ మాట్లాడుతున్నారా? జవాబు చెప్పమనండి ఈ సమాధానము కాంట్రడిక్షన్‌గా వుందా లేదా? సి.ఎం. ఎనౌన్స్ చేశారా లేదా? మీరు దాన్ని డినయ్ చేస్తారా చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారు హౌస్‌లో చెబితే అది కరెక్టు. స్టాండర్డ్ వన్...

(ఇంటరప్షన్స్)

If the statement is made outside the House we need not depend on it.

Sri Nallapareddi Sreenivasul Reddy:- Let him deny that, Sir. The Chief Minister is the Head of the Cabinet.

Mr. Deputy Speaker:- The House is more important.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- సి·ఎం·గారి స్టేట్‌మెంట్‌ను డినయ్ చేయమనండి· C.M. is the Head of the Cabinet. He is also the head of the elected Government. Let him deny that.

Sri V. Rambhupal Chowdary:- Sir, first, let me read the question. 'Whether the State Government is giving interest subsidy to the persons who repay the loans within the stipulated time?' గౌరవనీయ ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన ఏమిటంటే టోటల్‌గా సబ్సిడీ ఇవ్వడం లేదని ఎక్కడా చెప్పలేదు· Our Government is committed and we are going to give subsidy. But, with regard to how much subsidy Government will have to take decision. ఎంత శాతం అనేది ప్రభుత్వము డెసిషన్ తీసుకోవలసి ఉంది· 1990-91కు గవర్నమెంటు ఐదున్నర శాతంకు కమిట్ చేసింది· బడ్జెటు ప్రపోజల్ ఎమౌంటు ఎలొకేట్ చేశారు· That amount will be allocated to Andhra Pradesh Co-operative Bank. 1991-92 కి, సంబంధించి సబ్సిడీ కాంపొనెంట్ ఐదున్నర శాతం వడ్డీ రిబేటు కాంపొనెంట్‌పై ప్రభుత్వము నిర్ణయం తీసుకోవలసి వుంది· తొందరలో ఈ ప్రభుత్వము నిర్ణయం తీసుకొంటుంది· వడ్డీ రిబేటు ఇవ్వడం జరుగుతుంది· ఎంత శాతం అనేది ఆలోచనచేసి నిర్ణయం తీసుకొంటుంది·

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- నేను కోరిన దానికి జవాబు రాలేదు సి·ఎం·గారి కాటగారికల్ స్టేట్‌మెంట్ ప్రకారం ఇకమీదట స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు తప్ప, మరెవరికీ ఐదున్నర శాతం సబ్సిడీ ఇవ్వమని, ఆ స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు కూడా అతి తొందరగా అదికూడా సమాప్తం చేస్తామని బహిరంగ ప్రకటన చేశారు· He is the Head of the elected State Government. He has announced a policy statement. Are you going to deny that?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారు చెప్పింది ప్రభుత్వ పాలసీ· That statement of the Chief Minister is not before the House. Whatever the Chief Minister has announced is outside the House. The House is the final.

(ఇంటరప్షన్స్)

I stand by you. I give protection to the person who is putting the question.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- సి.ఎం.గారి క్యాబినెట్‌లో మీరు వున్నారా? మీ క్యాబినెట్‌లో సి.ఎం.గారు వున్నారా? సి.ఎం.గారి కాబినెట్‌లో మీరుంటూ, వారిచ్చిన పాలసీ స్టేట్‌మెంటును మీరు ఖండిస్తున్నారా?

Mr. Deputy Speaker:- Please resume your seat. The House is the final.

Sri Nallapureddi Srinivasul Reddi:- He has announced a policy.

## అనంతపూర్ - బళ్ళారి రహదారిపై దోపిడి

68-

*5445-(డబ్ల్యు)- సర్వశ్రీ సి. విఠల్‌రెడ్డి, పి.నాగేశ్వరరావు, ఎం.బి.చౌహాన్ (దేవరకొండ):- హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనంతపూర్ జిల్లా, ఉరవకొండ మండలం, కోనాపురం వద్ద, అనంతపూర్ - బళ్ళారి రహదారిపై 1991 సెప్టెంబరు 2వ తేదీ సోమవారం తెల్లవారు ఝామున 5 బస్సులు, 30 లారీలు, 4 కార్లు, 3 జీపులు, 1 పర్యాటకుల బస్సు నుండి 15 లక్షల రూపాయల విలువగల ఆస్తులను దోచుకున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో, దోపిడి దొంగలను పట్టుకొనుటకు తీసికొన్న చర్యలేవి?

హోంశాఖ మంత్రి (డా. ఎం.వి.మైసూరారెడ్డి):- (అ) దోపిడీ జరిగిన మాట వాస్తవమే. అయితే, దోచుకోబడిన పైకం సుమారు 50 వేల రూపాయలు మాత్రమే. 15 లక్షల రూపాయలు కాదు.

(ఆ) ఉరవకొండలో ఐ.పి.సి. 395 సెక్షను క్రింద నేరం నెం. 65/91గా ఒక కేసును నమోదు చేయడం జరిగింది. 12 మంది నిందితులలో 8 మంది నిందితులను 5-11-91, 13-11-91 తేదీలలో అరెస్టుచేసి, జుడీషియల్ కస్టడీకి పంపడమయింది. 50 వేల రూపాయల విలువగల ఆస్తులను స్వాధీనం చేసుకోవడమయింది. ఈ కేసును 13-12-91 తేదీన చార్జి చేయడమయింది. మిగిలిన నిందితులను అరెస్టు చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఈ 12 మంది దారిదోపిడి దొంగలున్నారు; అని అన్నారు. వీరు స్థానికులా లేక ఇతర రాష్ట్రాల నుండి వచ్చినవారా? ఈ 12 మంది.... దారిదోపిడి దొంగలు వీళ్ళు స్థానికులా లేక ఇతర రాష్ట్రాల నుండి వచ్చారా వివరాలు తెలియచేయాలి. వారి పేర్లు చదువుతారా? ఎన్ని దారిదోపిడి దొంగతనాలతో వీళ్ళకు సంబంధం వుంది? వీళ్ళకు ఏ రాజకీయ పార్టీతోనైనా సంబంధముందా?

డా.ఎం.వి. మైసూరారెడ్డి:- వీళ్ళు అంతార్రాష్ట్రీయ ముఠాలకు సంబంధించిన వాళ్ళు కారు. లోకల్ క్రిమినల్స్. ఈ వివరాలు ఇప్పుడు నా దగ్గర లేవు. కావాలంటే సప్లయి చేస్తాను.

. శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– సమాధానము అసంపూర్ణంగా వుంది. మీ దగ్గరే ఫయిల్ వుంది. పేర్లు లేవని అంటే గోచరంగా వుంది. 12 మందివి లేకున్నా, 8 మందిని కష్టడీకి పంపారు కదా. వారి పేర్లు చెప్పవచ్చు కదా? ఎన్ని దారిదోపిడీ దొంగతనాలకు సంబంధముందో చెప్పవచ్చు కదా? ఏ రాజకీయపార్టీతో సంబంధముందో చెప్పవచ్చు కదా? దయచేసి చెప్పండి.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– ఒకతూరి మీరు వేసిన ప్రశ్ననే చూడండి. ప్రశ్నలో లేనిది చెప్పాలంటే ... అయినా పేర్లు కావాలంటున్నారు. చదువుతాను.

షేక్ పాపాసాబ్ సన్నాఫ్ పెద్దపాపా సాబ్ 20 సం. లు తాడిపత్రి టవున్.
మరాటి రామమూర్తి సన్నాఫ్ నారాయణరావు, 22 సం. లు ఓబులాపురం గ్రామం, యాడికి మండల్.
కాకర్ల దస్తగిరి సన్నాఫ్ కాశిమ్, 27 సం. లు తాడిపత్రి టవున్.
చప్పిడి మోహన్‌రెడ్డి, సన్నాఫ్ నారాయణరెడ్డి, 28 సం. లు, పులివెందుల, తాడిపత్రిలో నివశిస్తున్నాడు.
షేక్ ఇస్మాయిల్ సన్నాఫ్ పెద్ద హాజీపీరా, 22 సం. లు, గుత్తి, కొత్తపేట, తాడిపత్రిలో నివశిస్తున్నాడు.
తలారి సూరుడు ఏలియాస్ గొల్లోడు సన్నాఫ్ అశ్వర్థ 19 సం. లు, పెద్దపప్పూరు గ్రామం, తాడిపత్రి టవున్.
అచ్చుకట్ల అబ్దుల్లా సన్నాఫ్ ఖాదర్‌సాబ్ 28 సం. లు తాడిపత్రి టవున్.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అసలిది రాలేదండి.
మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– వాళ్లు ఏ రాజకీయ పార్టీకైనా సంబంధమున్న వాళ్ళా అని అంటున్నారు?

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– వాళ్లు ఏ రాజకీయ పార్టీకి చెందినవాళ్ళో ఆ రాజకీయ పార్టీల సభ్యత్వం బుక్కులు మా దగ్గర లేవు. వాళ్ల పార్టీల వాళ్లకే తెలిసి వుండాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– సి. బి. సి. ఐ. డి. తో ఎంక్వయిరీ చేయిస్తారా?

డా. ఎం. వి. మైసూరారెడ్డి:– ఇందులో ఏముంది సార్ ఎంక్వయిరీ చేయించడానికి. పరిశీలన చేశాము. కొందరిని అరెస్టు చేశాము. ఇంకా నలుగురు వున్నారు. వారిని పట్టుకోడానికి ప్రయత్నము చేస్తున్నాము. ఇందులో సి. ఐ. డి. చేయగలిగింది ఏముందో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– వారు ఇందులో ఏమి ఉంది అంటున్నారు. కావాలని దొంగ తనాలు చేయించే రాజకీయ ముఠా ఒకటి ఉంది; రాజకీయ ముఠా. అందుకని ఎంక్వయిరీ చేయించండి అంటున్నాము. అది మేము ప్రూవ్ చేస్తాము. లేకపోతే హౌసు కమిటీ వేయించండి, లేకపోతే సి. బి. సి. ఐ. డి. వేయించండి.

Mr. Deputy Speaker:- Investigation is going on now.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఎంక్వయిరీ వేయించండి.

Mr. Deputy Speaker:- All right. 10. ఉ

ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేటురంగానికి అప్పగించుట

69-

*5032- సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, పి. రామయ్య, కె. రాములు, ఎన్. రాఘవరెడ్డి, డి. రాజగోపాల్ (ఆచంట), జి. నాగిరెడ్డి:- వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వ బోధనా ఆసుపత్రులను ప్రైవేటురంగానికి అప్పగించే ప్రతిపాదన ఏదైనా వున్నదా; అయినచో, అందుకు సంబంధించిన వివరములేవి;

(ఆ) ఈ బోధనా ఆసుపత్రులను వారి అధీనము నుండి ఒకసారి తొలగించిన యెడల ఐ.సి.ఎం.ఆర్. డిగ్రీలకు గుర్తింపులేకుండా చేస్తుందా?

శ్రీ కె. రోశయ్య:- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఈ ప్రభుత్వము బోధన హాస్పటల్సును ప్రయివేటు రంగానికి అప్పగించే ప్రతిపాదన ఏమైనా ఉందా అని మా ప్రశ్న. సరే మరి పత్రికలలో వస్తున్నటువంటి ఆధారములేదు అంటున్నారు. తమకే చెప్పవచ్చు ఆ మాట. మేము దాదాపు ఈ హాస్పటల్సుని ప్రైవేటీకరణ చేసే పరిస్థితి ఉంది అని అన్నారు, ఇప్పుడు లేదు అని అంటున్నారు. సంతోషం అది. వాస్తవమేనా? గట్టిగా ధృవపరుస్తున్నారా మంత్రిగారు?

శ్రీ కె. రోశయ్య:- ఏ పత్రికలలో ఏమి వచ్చిందో నాకు తెలియదు. ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి సమాచారం ప్రకారంగా ఖరారుగా చెబుతున్నాను. అలాంటి ప్రశ్నకు తావు కూడ లేదు. అలాంటి ఆలోచన లేదు.

**FAILURE OF SINGLE WINDOW SYSTEM**

70-

*5435-Q.- Sarvasri G. Venkata Reddy (Duggirala), Ch. Govardhan Reddy (Bapatla) and K.P. Konda Reddy (Markapur):- Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the Government are aware of the fact that the single window system has failed to properly serve the farming community despite the fact that the NABARD is giving massive assistance for Agricultural development; and

(b) if so, the steps taken to effect structural and institutional changes in the Co-operative field in the State so as to serve the farming community better ?

Sri V. Rambhupal Chowdary:- (a) It is not correct to say that the Single Window System in Andhra Pradesh has failed.

(b) Does not arise.

శ్రీ కె.వి. కొండారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో సింగిల్ విన్‌డో పద్ధతి పూర్తిగా విఫలం అయినందువల్ల రైతులకు మరియు సభ్యులకు సత్ఫలితాలు రానందువలన ఈ సహకారరంగ చట్టములో ఎన్నో లోపాలు ఉన్నాయి. సమగ్ర సహకార చట్టము ప్రభుత్వము శాసనసభలో ప్రవేశ పెట్టుతోందా? లేదా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- అధ్యక్షా, సింగిల్ విన్డో సిస్టమ్ ఎఫెక్టివ్‌గా ఫన్‌క్షన్ చేస్తున్నది. ఈవేళ క్రెడిట్‌లో చూసుకున్నప్పటికి బిఫోర్ సింగిల్ విండో ఆఫ్టర్ సింగిల్ విండో సిస్టమ్‌కి రెండూ కంపేర్‌చేస్తే క్రెడిట్ డబుల్ అయింది. సింగిల్ విండోకి ముందు ఉదాహరణకు 1986-87 షార్టు టరమ్‌లో 158.5. కోట్లు అయితే సింగిల్ విండో తరువాత 1987-88కి క్రెడిట్ 286.31 కోట్లకు పోయింది అంటే దగ్గర దగ్గరగా రెట్టింపు. అదే విధంగా 1988-89లో 339.61 చూసినా కూడ not only giving credit to the farmers even regarding the recoveries, before Single Window కన్న సింగిల్ విండో తరువాత రికవరీ పొజిషన్ కూడ షార్టు టరమ్ లాంగు టరమ్‌లో ఎక్కువ అయింది. సింగిల్ విండో ముందు 1985-86లో 42 పర్సంటు షార్టు టరమ్ లోన్సులో ఉంటే సింగిల్ విండో తరువాత 63.2 పర్సంటు అయింది అధ్యక్షా, లాంగుటరములో కూడ. 1985-86లో 53.4 పర్సంటు ఉంటే సింగిల్ విండో తరువాత 1986-87 70 పర్సంటు రికవరీ కూడ జరిగింది. చివరికి నాబార్డ్ నుంచి రీఫైనాన్సు కూడ సింగిల్ విండోకి ముందు ఒక ఉదాహరణ తీసుకుందాము 1986-87 షార్టు టరములో 140.50 క్రోర్సు అయితే సింగిల్ విండో తరువాత 1987-88 అది 222.97కి పోయింది. Similarly in 1988-89 it has gone up to Rs. 308.20 crores. In 1989-90 it has gone to even Rs. 396.15 crores. It cleary shows that Single Window System is effectively functioning. There is nothing to think about Single Window System. సింగిల్ విండో సిస్టమ్ స్ట్రెన్‌దెన్ చేసే దాని కోసం సి.ఎస్. శాస్త్రిగారిని రిటైర్డు సెక్రటరీ, అగ్రికల్చర్ గవర్నమెంటాఫ్ ఇండియాను అపాయింటు చేయడం జరిగింది. సింగిల్ విండో సిస్టమ్‌ని సమగ్రంగా వారు పరిశీలించి సింగిల్ విండో సిస్టాన్ని స్ట్రెన్‌దెన్ చేసే దానికి సలహాలు ఇవ్వమని. వారు రిపోర్టు ఈ మధ్యనే ప్రభుత్వానికి ఇచ్చారు. ఆ రిపోర్టు కన్సిడరేషన్‌లో ఉంది అధ్యక్షా. The report is under consideration.

## సభా కార్యక్రమము

శ్రీ వి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, నేను రెయిజుచేసేది మున్సిపాలిటీకి సంబంధించి అండి. మనందరికి సంబంధించిన అంశం అండి. ఎందుకంటె మన మున్సిపల్ శాఖామాత్యులు నరసింహారెడ్డిగారి దగ్గరికి మేము అఖిలపక్ష ప్రతినిధివర్గం విజయవాడ నుంచి వస్తే అన్ని పార్టీలవారి, నేను బోడేపూడి వెంకటేశ్వరరావుగారు వెళ్లి వారికి రిప్రజెంటు చేశాము. ఇప్పుడు టాక్సెస్ పెంచేది, తరువాత వ్లీనరీ ఏరియా, జోనల్ ఏరియా ఇవి అన్ని స్టడీచేసి అక్టోబరు ఫస్టునుంచి అమలు జరుపుతాము, ఇప్పుడు అమలు జరపము అని డిఫర్ చేస్తున్నామని మాకు వాగ్దానం చేశారు. మరి దానికి భిన్నంగా చీఫ్ మినిస్టరుగారు ఏప్రిల్ ఫస్టునుంచి చేస్తున్నాము అంటున్నారు. మాకు ఇచ్చిన వాగ్దానం

ఏమి అయిపోయింది? ఛీఫ్ మినిస్టరుగారి మాట కరెక్టా, నరసింహారెడ్డిగారు మాట నిల నిలబడుతున్నారా? అసలు ఈ మంత్రివర్గంలో ఒకరికి ఒకరికి కోఆపరేషన్ ఉందా, లేదా, కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉందా, లేదా, మాకు ఇచ్చిన వాగ్దానం సంగతి ఏమిటో మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాలి అని కోరుతున్నాను. మాకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలుజరపమని కోరుతున్నాను. లేకపోతే మున్సిపాలిటీలలో చాల ... వస్తుంది. మీకు కూడ తెనాలిలో అనుభవం ఉంది. మీకు మీ మున్సిపాలిటీలో ... ప్రజలు చాల చెప్పుకోవాలి అనుకుంటున్నారు, వారికి అవకాశాలు ఇవ్వాలి ... మాకు ఇచ్చిన వాగ్దానాలు నిలుపుకోమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

పురపాలక శాఖ మంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):- మేము సవరించుకుంటాము. ముఖ్యమంత్రిగారితో మాట్లాడుతాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు హామీ ఇచ్చారు. లేకపోతే, ఆందోళన ఆపుతారు, 22వ తారీఖునాడు సదస్సు పెట్టుకుని, ఇప్పుడు బోడేపూడి వెంకటేశ్వరరావుగారు నేను అయినా రిజైను చేయాలి, లేకపోతే మంత్రిగారు అయినా రిజైను చేయాల్సిన పరిస్థితి. అటువంటి పరిస్థితి లేకుండా చూడాలి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- నేను ఆ పరిస్థితి రాకుండా చూసుకుంటాను.

Sri P. Nageswara Rao:- Thank you, Sir.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగాలేదు అనేప్పటికి ప్రతిసారి లోటు బడ్జెటు మనం ప్రవేశపెడుతూ ఉన్నాము. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు మనం డబ్బులు వెచ్చించే పరిస్థితిలో లేము. రాష్ట్ర ప్రభుత్వముగాని కేంద్ర ప్రభుత్వముగాని ఈవేళ ఉన్న రోజులలో మరి ... పరిస్థితిని ఎదుర్కొంటున్నాము. విదేశాలనుంచి కూడ అప్పు తీసుకుంటూ ఉన్నాము. ... దేశంలో ఆర్థిక వనరులు సరిగా లేవని చెప్పి ప్రజలందరు ఏ రకమైన పరిస్థితులకు ... కూడ సిద్ధముగా ఉండాలని చెప్పి కేంద్రంలో గాని రాష్ట్రంలోగాని విదేశాలనుంచి ... అప్పు తెచ్చుకుంటూ ఉన్నాము. అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగారు కూడ ఇప్పుడు ఉండాలి. వారు వినాలి. ప్రజలు ఏరకమైన త్యాగాలకైనా కూడ సిద్ధముగా ఉండాలని చెప్పి వార్నింగ్స్ వస్తూ ఉన్నాయి. రెడ్ సిగ్నల్సు ... ఉన్నాయి. ఈ పరిస్థితిలో చేయవలసిన అవసరం ఉంది. ఇక్కడ ప్రభుత్వము సొమ్ముగాని లేకపోతే ప్రజల సొమ్ముకాని మనందరము కలిసి సమిష్టిగా బాధ్యత వహించవలసి ఉంది. ఈ రకమైన పరిస్థితిలో ఒక డిపార్టుమెంటునుంచి ఒక కంట్రాక్టరుకి అదనంగా ఒక కోటి 30 లక్షలు రూపాయలు ఎప్పుడో 12 ఏళ్ల క్రిందట అంటే 1982లో కాంట్రాక్టు ... ఒక పెద్ద కాంట్రాక్టరుకి ఎలక్ట్రిసిటీ బోర్డులో 1.30 లక్షల రూపాయలు చెల్లించాలని ఇప్పుడు బోర్డు నిర్ణయించినట్టుగా వస్తే ఈ రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి ఏ రకంగా ఉంటుంది? ఎప్పుడో పది సంవత్సరాల క్రిందటి సర్. 1982లో ఆయన 220, 32... లైన్సు టవర్సు వేయడానికొరకు 50 లక్షల రూపాయలు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ తరువాత దానిని రివైజుచేసి ఒక కోటి రూపాయలు చెల్లించడం జరిగింది. ఆ ... మళ్ళీ ఇప్పుడు ఆయన పెటిషన్ ఇచ్చినాడు. పెటిషన్ ఇచ్చి మళ్ళీ క్లెయిము చేసినాడు ... సర్, మళ్ళీ కోటి రూపాయలు మళ్ళీ నేను ఎక్స్‌ట్రా వర్కు చేసినాను అంటూ ...

అనుమతి లేకుండా బోర్డు అనుమతి లేకుండా ఎక్కువ పనిచేసినట్టుగా ఆ ఎక్కువ పనికి కోటి రూపాయలకు మళ్ళీ ఇప్పుడు వడ్డీ కట్టి కోటి ముప్పై లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన క్లెయిమ్‌చేస్తే, ఆ క్లెయిమును, క్లెయిము ఆయన చేసినాడు, దానిమీద ఎలక్ట్రిసిటీ బోర్డు పెద్ద మనుషులకు ఆర్బిట్రేటరుకి రిఫర్ చేసినారు. ఇప్పుడు ఆర్బిట్రేషన్ మీద యివ్వాలా వద్దా అనే సమస్య ఉన్నది. ఇక్కడ క్రూషియల్ పాయింటు ఏమిటంటే కోర్టుకు పోవాలని బోర్డు నిర్ణయం ఉంది. ఈరోజు పరిస్థితులు దృష్టిలో పెట్టుకుని, మారిన ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కోర్టుకు పోవాలని అనుకొన్నా, 1,25 లక్షల రూపాయలు కాంట్రాక్టరుకు యివ్వాలని నిర్ణయం చేసినట్లు తెలుస్తున్నది. కేవలం 15 రోజులలో యీ ఫైలు అంతా కదలి యీ విధంగా పేమెంటు యివ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ కాంట్రాక్టరు పేరు కూడా నేను చెప్పగలను ఇపుడు ఎం.పి. *** ఆయన కేంద్ర ప్రభుత్వమును యిప్పటి పరిస్థితులలో ఆదుకున్నందుకుగాను ఆయనకు బహుమతి యివ్వాలని ప్రభుత్వంతో లాలూచీపడి ఆయనకు యీ విధంగా మేలు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను యీ విధంగా నాశనం చేస్తున్నపుడు....

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, సభ్యులు సభలో లేని వారి పేర్లు యిక్కడకు ప్రస్తావన చేయకూడదు కాబట్టి ఆ మాటలను ఎక్స్‌పెంజ్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కొండారెడ్డిగారు ఆయన స్థానంలోనికి వెళ్ళాలని చెబుతున్నాను. సభ్యులు నిశ్శబ్దంగా ఉండాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా యీ సభలో లేనివారి పేర్లు ప్రస్తావన చేయడం మంచిది కాదు. కాబట్టి ఆ పదములను రికార్డులనుంచి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ టి. రాజేశ్వరరావు:- ఇపుడు యీ కోటి 25 లక్షల రూపాయల పేమెంటు జరగకుండా చూడాలని కోరుతున్నాను.

Sri T. Jeevan Reddy (Jagtyal):- Sir, I am on a point of order.

Mr. Deputy Speaker:- There is no use of repetition and continuing the speech. The Zero Hour is meant for only short speech. You have very well elaborated. It does not require any repetition. No. repetition is needed.

(ప్రతిపక్ష సభ్యులు ఒకేసారి లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభ్యులు సభలో అందరూ ఒకేసారి లేవకుండా You know the propreity of Zero Hour. సభ్యులు రిపిటిషన్ చేస్తున్నారు. అందువల్ల టైము కలిసిరావాలంటే సభ్యులు రిపీట్ చేయకుండా పాయింట్లు చెబితే బాగుంటుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము యిక్కడ ఆందోళన పడేది ఏమిటంటే ఆ కాంట్రాక్టరుకు పేమెంటు కాకుండా చూడాలని.

---

***Expunged as ordered by the Chair.

Mr. Deputy Speaker:- The entire subject mentioned by him is relevant and correct. But the name is not proper. That name portion I am deleting from the record. Except the name the rest of the mention will be there on the record.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు ఇచ్చిన రూలింగును మేము అర్థము చేసుకొని కూర్చుంటాము. పేర్లు ప్రస్తావనకు తీసుకొనిరాకూడదని ఎక్స్‌పంక్షన్ చేసారు. పేర్లు పెట్టడం యిక్కడ ప్రాముఖ్యత కాదు. We are bound by the ruling. ఇపుడు ఆ కాంట్రాక్టరుకు యీ డబ్బు పేమెంటు కాకుండా చూస్తారా? Not as a Member of Parliament, but we are mentioning him as a contractor.

Mr. Deputy Speaker:- The subject is very much discussed. He has discussed it very elaborately. If they want me to give any ruling....

Sri D.K. Samarasimha Reddy:- I am sorry, I came just now. I did not follow. If it is put in a nutshell, I will be able to say.

Mr. Deputy Speaker:- All right, I will put it. For a contractor, by the Electricity Board a sum of Rs. 1 crore 30 lakhs is going to be paid. Withdrawing the dispute against him, the Board decided to pay a sum of Rs. 1 crore and 30 lakhs. That is the allegation.

Sri D.K. Samarasimha Reddy:- If they have mentioned about it, we will look into it. What is about it ? We cannot reply to a question basing upon some illusory thing.

Mr. Deputy Speaker:- The subject is now before the Government and the Member has mentioned it.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఆయన ఇల్యూజివ్ అంటున్నారు. కాని మేము కాంక్రీట్‌గా చెబుతున్నాము.

Sri D.K. Samarasimha Reddy:- You have raised the issue in Zero Hour. We will look into it. There is nothing to say about it.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- జీరో అవర్ అయితేనేమి, మరి ఏది అయితేనేమి కోటి 30 లక్షల రూపాయలు వ్యవహారం. దానిని రక్షించాలి. The file must be in your custody because he has created some confusion now. This is a question of....

Mr. Deputy Speaker:- You come by your notice. We will act upon it. In the Zero Hour you have mentioned. It is for the Government to reply.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, యీ విషయంలో జీరో అవర్‌లో వచ్చినమాట వాస్తవమే. కాని దీనికి గవర్నమెంటు అయినా ఆన్సర్ చెప్పాలి. ఎందుకంటే ఒక కాంట్రాక్టరుకు 12 సంవత్సరముల క్రితము ఎలక్ట్రిసిటీ బోర్డు పనులు చేయడం కోసము కోటి రూపాయలు చెల్లించారు. అది అవసరంలేదని ఎలక్ట్రిసిటీ బోర్డు చెప్పింది.

Mr. Deputy Speaker:- The Zero Hour purpose is over.

Sri Ch. Vidyasagar Rao:- That is over. But what about the file ? The problem of the file is not over.

Mr. Deputy Speaker:- You have got other methods to protect the interests of the people. You come by those methods.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- ఇపుడు మేము దీనిమీద నోటీసు కూడా యిచ్చాము· కాని యిపుడు యీ పేమెంటు కాకుండా ఆపవలసిన పరిస్థితి ఉంది కాబట్టి యీ విధంగా చెబుతున్నాను· ఇపుడు జీరో అవర్‌లో యిది వచ్చినా యిక్కడ ఖచ్చితంగా చూడవలసిన విషయం ఏమిటంటే ఒక కాంట్రాక్టరుకు 12 సంవత్సరాల క్రితము ఎలక్ట్రిసిటీ బోర్డు పని కొరకు ఒక కోటి రూపాయలు డబ్బు చెల్లించారు· తరువాత ఆయనకే ఒక కోటి రూపాయలు అదే పనిమీద అదనంగా కావాలంటే ఆర్బిట్రేటర్ లేకుండా కోర్టువారి ఆర్డర్స్ లేకుండా 1 కోటి 25 లక్షల రూపాయలు పే చేయబోతున్నారు·

Mr. Deputy Speaker:- No repetition is needed. He has followed the subject. Mr. Rajagopal, do you want to avail or not. I want Rajagopal to speak.

(ఇంటరప్షన్స్)

సభ్యులు ఊరికే గొడవచేసి లాభంలేదు· I have allowed it to be mentioned. It is noted by the Government. The purpose is over. That is all the scope of Zero Hour.

Sri N.T. Rama Rao:- The purpose is not over. Zero Hour is ours.

Mr. Deputy Speaker:- If you are really interested in it, you come by notice.

(Interruptions)

Mr. Deputy Speaker:- You have utilised the Zero Hour to the maximum extent. I have given an opportunity to utilise the Zero Hour. The purpose is over. Mr. Rajagopal, do you want to avail or not ?

శ్రీ డి· రాజ్‌గోపాల్:- అధ్యక్షా, నేను ఒక ముఖ్యమైన విషయం చెప్పవలసి ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను ఎవరినీ ఎలౌ చేయడంలేదు· ఒక యీ విషయంలో ఎవరైనా మాట్లాడితే వారికి మైక్ యివ్వవద్దు· Whatever others speak will not go on record except Mr. Rajagopal. I allowed only Mr. Rajagopal, but not others.

శ్రీ డి· రాజగోపాల్:- అధ్యక్షా,····

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఫైల్ మీ దగ్గర పెట్టించండి·

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Mr. Rajagopal....

శ్రీ డి· రాజగోపాల్:- అధ్యక్షా····

Mr. Deputy Speaker:- Mr. Sivarama Krishna Rao.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి· రాజగోపాల్:- అధ్యక్షా, మత్స్య శాఖామాత్యులు····

Mr. Deputy Speaker:- All right.

శ్రీ డి· రాజగోపాల్:- కృష్ణా జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, నెల్లూరు జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలలో వేలాది హెక్టార్స్ భూమి ప్రభుత్వానిది అనాధర్వైజ్డ్‌గా అనేకమంది ప్రైవేటు వ్యక్తులు ఆకుపై చేసి····

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Whatever others speak will not go on records, except, Mr. Rajagopal's mention. Mr. Rajagopal.

(Interruption)

I allowed only Mr. Rajagopal, but not others.

శ్రీ డి· రాజగోపాల్:- కృష్ణా జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, నెల్లూరు జిల్లా, తూర్పు గోదావరి జిల్లాలలో వేలాది హెక్టార్ల ప్రభుత్వ భూములను అనాథర్వైజ్డ్‌గా ఫిషరీస్ సొసైటీస్ పేరు మీద బోగస్ పేరులతో ఈనాడు ప్రైవేటు వ్యక్తులు ఆకుపై చేసారు· ప్రభుత్వ రెవిన్యూ అధికారులు దొంగ రసీదులు ఇచ్చి, లీజులకు ఇచ్చి ఈనాడు కొన్ని వేల హెక్టార్ల భూమిని····

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Except Rajagopal....

శ్రీ డి· రాజగోపాల్:- కాబట్టి ఈనాడు ఫిషరీష్ డిపార్ట్‌మెంట్ ప్రభుత్వానిది 5 వేల హెక్టార్స్ లాండ్····

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామారావుగారు ఈరోజు తమరు బడ్జెట్ మీద మాట్లాడ వలసి ఉన్నది· ఇంపార్టెంట్ ఇస్యూస్ అన్నీ బడ్జెట్ మీద తమరు మాట్లాడవచ్చు· డిజార్డర్‌ను ఎంకరేజ్ చేయబోకుండా దయచేసి మీరు బడ్జెట్ మీద మాట్లాడవచ్చు ఈ విషయాలు అన్నీ····

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఏమిటండి ఈ పద్ధతి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బడ్జెట్ మీద డిస్కషన్ ఉంది, మీరు మాట్లాడవచ్చు.

(ఇంటరప్షన్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అయ్యా బోడేపూడి వారు ఇదేనా పద్ధతి మీరు చెప్పండి. What is this ? Is it the way to behave ?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.టి. రామారావు:- ఆ ఫైలు తెప్పించండి అంటున్నాము. ఆ మాత్రం కూడా చెప్పలేరా మీరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామారావుగారూ! ఆ సబ్జక్టు అంత ఇంపార్టెంటు ఆ ఫైలు ఇంపార్టెంటు అయి ఉంటే అంత ఇంటరెస్టు ఉంటే ఒక నోటీసు ఇవ్వడానికి ఏమి కష్టమయింది. నోటీసు ఇవ్వకుండా జీరో అవర్‌లో డిస్టర్బ్ చేయడం న్యాయమా? ఇది ప్రొసీజరా, ఇది పద్ధతా? Is it not wasting valuable time of the House ?

శ్రీ ఎన్.టి. రామారావు:- మీరు ఫైలు తెప్పించాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు నోటీసు ఇవ్వండి, ఏక్షన్ చేస్తాము.

శ్రీ ఎన్.టి. రామారావు:- నోటీసు ఇచ్చామండి మీకు. It was already given.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటీసు ఇస్తే దాని ప్రకారం జరుగుతుంది.

Sri N.T. Rama Rao:- No, I am sorry.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటీసు ఇస్తే మాత్రం జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. జీరో అవర్‌కి ఇవ్వవలసిన అవకాశం ఇచ్చాము. నోటీసు మీద నోటీసు ప్రకారం తీసుకోవలసిన చర్య తీసుకుంటాము.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఈ సమావేశాలు 10 రోజులలో ముగిస్తారా, ముఖ్యమంత్రిగారు మాట్లాడరా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అంతేకాని - అల్లరి చేద్దామనే ఉద్దేశం అయితే we cannot help it. If you are bent upon wasting the time of the House and disturbing the proceedings, I cannot help.

శ్రీ ఎన్.టి. రామారావు:- సమావేశాలు 10 రోజులలో ముగించి మూటపెడతారా? ముఖ్యమైనా విషయాలు మాట్లాడరు, పేద ప్రజలకు న్యాయం చేయరు, ఎందుకండీ ఈ సభ, ఏమిటండీ ఈ అన్యాయం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభ ముందు ఉన్న ఎజెండా అంతా ముఖ్యమైనదే·

Sri N.T. Rama Rao:- No....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామారావుగారు మీరు బడ్జెట్ మీద మాట్లాడవలసింది - మీరు మాట్లాడడం ఇంపార్టెంట్ అని నేను అనుకుంటున్నాను· అది అప్రస్తుతం అని ప్రాముఖ్యత లేదని మీ స్పీచ్ అని నేను అనుకోవడం లేదు దీని విషయంలో ఇతర విషయాలు వేస్ట్ చేయకుండా I want to preserve time and give you an opportunity to speak on the budget.

Sri N.T. Rama Rao:- I am sorry, అది ఎట్లాగూ మాట్లాడతాము· అది తప్పకుండా ఇస్తారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది అనింపార్టెంట్ అని నేను అనుకోవడం లేదు·

శ్రీ ఎన్·టి· రామారావు:- ఇప్పుడు మీరు ఫైల్ తెప్పించుకొని మీ దగ్గర పెట్టుకుంటే అది సరయిన న్యాయం· అది కూడా చేయకపోతే విధానసభ గౌరవం పోతుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది ప్రొసీజర్ కాదు, పద్ధతి కాదు, అవసరం లేదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- నేను 304 నిబంధన క్రింద నోటీసు ఇచ్చాను· నేను మంత్రిగారిని కోరేది, మేము ఆరోపణ చేయాలని కాదు, అదనముగా రూ· 1·25 కోట్లు చెల్లించవలసిన అవసరం లేదు· దయచేసి ఫైలు మీ దగ్గర పెట్టించండి· తెప్పించడని అంటున్నారు· నేను నిన్న నోటీసు ఇచ్చాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటీసు ఇచ్చి ఉంటే అది యూజవల్‌గా వస్తుంది, డిస్కషన్‌కి అవకాశం ఇస్తాము· దాని మీద రూల్స్ ప్రకారం ఏక్షన్ జరుగుతుంది·

శ్రీ ఎమ్· రఘుమారెడ్డి:- ఈరోజు ఇవ్వలేదు, రేపు ఇస్తారా చెప్పండి?

(ఇంటరప్షన్స్)

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- రేపటికి వాయిదా వేస్తారా?

Mr. Deputy Speaker:- If you want to postpone it for tomorrow, I have no objection. వాయిదా వేయడానికి ఇస్యూ ఏమి ఉంది ఇప్పుడు· ఆ సబ్జక్ట్ డిస్కషన్‌కి లేదు·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- 304 క్రింద నిన్న ఇచ్చాను· రేపటికి దానిని వేయించండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 క్రింద నోటీసు ఇచ్చి ఉంటే పోస్ట్ చేస్తాము· మీరు ఏది పోస్ట్ చేయమంటే అదే చేస్తున్నాము మా డిస్క్రిషన్ వదిలేసి· మీరు చెప్పిన దానికే ఇస్తున్నాము· If you so desire that notice is important, we will give priority to that. It does not require any ruling. If you desire to post it for tomorrow giving priority, we will give priority and post it for tomorrow.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- తమరి రూలింగ్ నేను అంగీకరిస్తున్నాను.

Mr. Deputy Speaker:- It does not require any ruling.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నేను ఇప్పుడే ఇవ్వమనడం లేదు. దానిని దయచేసి పరిశీలించండి ప్రభుత్వానికి సుమారుగా నష్టం వస్తోంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇంకా ఏమింటండి, మీరు ఇచ్చిన నోటీసు రేపటికి పోస్ట్ చేస్తాను అన్నాను కదా! ఇంకా ఉపన్యాసం ఎందుకు? వన్ వే తప్ప రెండో వే వినడం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, ముఖ్యమైన విషయం....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమైనది అంటే మీ వరస వచ్చువరకు ఆగాలి మీరు, మధ్యలో వీలు లేదు.

శ్రీ డి. రాజగోపాల్:- ఈనాడు రాష్ట్రములో కృష్ణా జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, నెల్లూరు జిల్లా, తూర్పు గోదావరి జిల్లాలలో మరి ఫిషరీష్‌కి ఉన్నటువంటి సుమారు 5 వేల హెక్టార్స్ భూమిని అనాథరైజ్డ్‌గా ఈనాడు ఫిషరీస్ సొసైటీస్ పేరు మీద అనేకమంది రాజకీయ నాయకులు కాడినుంచి ప్రైవేటు కంట్రాక్టర్స్ ఆకుపై చేసి ఉన్నారు. మరి ఈనాడు నర్సాపురం ఏరియాలోని లంకలో కొన్ని వేల హెక్టార్స్ భూమిని అనాథరైజ్డ్‌గా ప్రభుత్వ రెవిన్యూ అధికారులు దొంగ లీజ్ పట్టాలు ఇచ్చి వారికి కట్టపెట్టారు. కృష్ణా జిల్లాలో కొన్ని వేల హెక్టార్స్‌లో కూడా రెవిన్యూ, అనేక సంబంధిత అధికారులు దొంగ పట్టాలు ఇచ్చి, లీజ్ పట్టాలు ఇచ్చి ఈనాడు ప్రభుత్వానికి నష్టం చేస్తున్నారు. నేను మత్స్యశాఖ మంత్రిగారిని కోరేది ఏమిటంటే మీరు స్పెషల్ ఆక్టు చేయకుండా నోటీసులు ఇచ్చినా వారు కోర్టులకు వెళ్లి స్టేలు పట్టుకు వస్తారు. లాండ్ గ్రాబింగ్ ఆక్టు క్రింద, వేరే స్పెషల్ ఆక్టు ఎనాక్ట్ చేసి ఎవరైతే అనాథరైజ్డ్ ఆక్యుపేషన్‌లో ఉన్నారో – ఎవరైతే 5 వేల హెక్టార్స్ భూమి ఆక్యుపై చేసారో వారందరిని బయటకు గెంటి, రెవిన్యూ అధికారులు ఎవరతే దొంగ లీజు పట్టాలు, సర్టిఫికేట్స్ ఇచ్చారో వారి మీద చర్య తీసుకోవాలి. ఈ నాలుగు జిల్లాలలో సుమారుగా ఉన్న 5 వేల హెక్టార్స్ భూమి ఫిషరీష్ డిపార్ట్‌మెంటుకి వచ్చే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు వరల్డ్ బ్యాంకు సహాయంతోటి గ్రామాలలో మత్స్యకారుల సొసైటీలకు ఇచ్చి రొయ్యల పెంపకం చేపడతామన్నారు...

Mr. Deputy Speaker:- Hon'ble Minister for Fisheries may please note it.

శ్రీ డి. రాజగోపాల్:- ఈ సందర్భముగా మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు సీరియస్‌గా ఈ విషయములో ఆలోచించి ఎక్కడయితే ఈ 5 వేల హెక్టార్స్ భూమి అనాథరైజ్డ్‌గా ఆకుపై చేశారో వారిని తొగించి – దీనికి స్పెషల్ ఆక్టు చేయకపోతే వారు ఆ భూములు ప్రభుత్వానికి ఇవ్వరు. రెవిన్యూ అధికారులు దొంగ లీజులు ఇచ్చి వారిని కాపాడుతూ ఉన్నారు. జిల్లాల్లో అడ్మినిస్ట్రేషన్ – కలక్టర్స్ కాడి నుంచి రెవిన్యూ

అధికారులు అందరూ వారిని కాపాడుతూ ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా – మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు దీనిని సీరియస్‌గా ఆలోచించి చర్య తీసుకోవాలి.

Mr. Deputy Speaker:- You have sufficiently elaborated it.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, 'జీరో అవర్'ను ఈ రకంగా దుర్వినియోగం చేయడం మంచిదికాదు. రాజకీయ కుంభకోణాలను, రంకులగురించి మాట్లాడేందుకు ప్రత్యేక ఎజెండా పెట్టండి, మాకు అభ్యంతరం లేదు. కాని 'జీరో అవర్'లో మాత్రం ఇలాంటివి ఎలౌచేయడం మంచిదికాదు. నేను ముఖ్యమైన విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను. దీనిగురించి ఆరోగ్యశాఖ మంత్రిగారే కాకుండా సభ మొత్తం ఆలోచించవలసిన అంశం ఇది. నిన్నటి రోజున 'ఉదయం' దిన పత్రికలోని ఏడవ పేజీలో 'కరీంనగర్ జిల్లాలో ఎయిడ్స్ రోగి' అన్న శీర్షికన ఒక వార్త వచ్చింది, దానిని చదువుతాను. కరీంనరగ్ జిల్లా, సైదాపూర్ మండలం, ఆకునూరుగూడెం గ్రామంలో ఎయిడ్స్ రోగి ఉన్నట్టు డాక్టర్లు నిర్ధారించారు. ఈ వ్యాధి గ్రస్థుడి పేరు మిట్టపల్లి పోచయ్య. ఇతనికి భార్య, ఐదుగురు పిల్లలు ఉన్నారు. పోచయ్య తాపీ పనిచేసి జీవిస్తున్నాడు. జీవనోపాధి వెతుకుతూ 'ఓమన్' వెళ్లిన పోచయ్య అక్కడ డాక్టర్లు జరిపిన రక్త పరీక్షలో ఎయిడ్స్ లక్షణాలు కనిపించాయి.... 10.40 ఉ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు సబ్జెక్ట్‌ను మెన్షన్‌చేయండి, చాలు.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- ఈ రోగం ఇతరులకు వ్యాపించి చనిపోతున్నారు. ముఖ్యమంత్రిగారుగానీ లేక ఆరోగ్యశాఖ మంత్రిగారు గానీ అక్కడికి వెంటనే ఎవరైనా బాధ్యులైన వారిని పంపించి కరీంనగర్ జిల్లాను ఎయిడ్స్ రోగం నుంచి కాపాడడానికి వెంటనే చర్య తీసుకోవాలి.

Mr. Deputy Speaker:- Hon'ble Minister for Health may kindly note it.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారి ఆవేదనను అర్థం చేసుకొన్నాను. వారిని నేను అభినందిస్తున్నాను, ఎందుకంటే కనీసం ఒక లెజిస్లేటర్ అయినా ఈ రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధిని గురించి పట్టించుకొని ప్రమాదంగా ఉందని చెప్పినందుకు ప్రభుత్వం వైపునుంచి అభినందిస్తున్నాను. మేము ప్రభుత్వం తరఫున ప్రజల్లో ఎవేర్‌నెస్‌ను క్రియేట్ చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నాం. ఇది ఒక మహమ్మారిలాగా వ్యాపిస్తోంది. రాబోయే కాలంలో ఇది చాలా ప్రమాదకారిగా రూపుదాల్చబోతున్నది. ఇది వచ్చాక నివారించడం కష్టం, ఎందుకంటే దీనికి ఇంతవరకూ మందులూ, మాకులూ లేవు. అందువల్ల ఈ రోగం సోకడానికి ఫలానా కారణాలు ఉన్నాయి కాబట్టి కొంచెం జాగ్రత్తగా ఉండండి అని ప్రజల్లో ప్రచారం చేయడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. ఈ ప్రచార కార్యక్రమంలో సహకరించండి అని శాసన సభ్యులను కూడా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎట్లా సోకుతుందో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- విద్యాసాగరరావుగారికి ఎయిడ్స్ వ్యాధి ఎట్లా సోకుతుందో తెలియక కాదు, అయినా నన్ను అడుగుతున్నారు. ఎయిడ్స్ వ్యాధి ప్రధానంగా మూడు

కారణాలవల్ల నోకే ప్రమాదం ఉంది. ఆ మూడు కూడా ఆయన విడిగా తెలుసుకొంటాడు. ఆ జాగ్రత్త పడమని చెపుతున్నాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- పోచయ్య కుటుంబాన్ని వెంటనే సెగ్రిగేట్‌చేసి ఇతర ప్రజలను రక్షించండి.

శ్రీ కె. రోశయ్య:- ఎక్కడయినా ఎయిడ్ వ్యాధిగ్రస్థుడు ఉన్నట్టు తెలిస్తే అతన్ని ఇసొలేషన్‌లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాం; సర్వేలెన్స్‌లో పెడుతున్నాం. మేము కేర్ తీసుకొంటాం. వారి దగ్గర ఇంకేమైనా అదనపు సమాచారం ఉండి మాకు రైటింగులో ఇస్తే నేను అవసరమైన ప్రికాషన్స్ తీసుకొంటాను.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు (బద్వేల్):- అధ్యక్షా, కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని 23.3.92 న అంటే మొన్న సోమవారం మధ్యాహ్నం 1, 2 గంటల మధ్యన గ్రామం మొత్తం అగ్నిప్రమాదానికి ధ్వంసమై గ్రామంలో వున్న మొత్తం 250 ఇళ్ళు కాలిపోయాయి. ఇది హోం మినిస్టరుగారికి మరియు హౌసింగ్ మినిస్టర్‌గారికి సంబంధించిన అంశం. అక్కడ చాలా మంది పేదవారు నిరాశ్రయులై గత రెండు రోజులుగా చెట్లక్రింద, పుట్లక్రింద విశ్రమిస్తున్న పరిస్థితి ఉంది. గత సంవత్సరం ఆ గ్రామం కాలిపోయినప్పుడు ఇక్కడ చెప్పాం, మళ్ళీ ఈ సంవత్సరం కాలిపోయింది. హోం మినిస్టరుగారికి ఎందుకు చెపుతున్నానంటే అక్కడ ఫైర్ స్టేషన్ ఏర్పాటుచేయమని గతంలో కూడా మేము అడిగితే 22 ప్రాంతాల పేర్లు చెప్పారు. కాని అక్కడ ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా వెంటనే అక్కడ ఒక ఫైర్ స్టేషన్‌ను శాంక్షన్ చేయాలి. ఇక ఇళ్ళు కాలిపోయిన వారికి వెంటనే 250 ఇళ్ళు మంజూరుచేయాలని హౌజింగ్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- Housing Minister and Home Minister may kindly note it.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్నతో నాకు సంబంధంలేదు, ఫైర్ యాక్సిడెంట్స్ గురించి ఇదివరకే రిప్లయి ఇచ్చాను.

డాక్టర్ వి. శివరామకృష్ణారావు:- ఊరికే మీ దృష్టికి తెచ్చాను, రిప్లయ్‌కోసం కాదు. ఇక హౌసింగ్ మినిస్టరుగారు ఇళ్ళు శాంక్షన్ చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కోళ్ల అప్పలనాయుడు (ఉత్తరపల్లి):- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. ఇప్పుడు విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలలోని రైతాంగం తమ హక్కుల్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్ణయంచేసిన ప్రకారం శారదా నది నీటిని రైతులకు ఇవ్వాలని, అదేవిధంగా గోస్థనీ నీటిని రైతులకు ఇవ్వాలని రైవాడ, తాటిపూడి రిజర్వాయర్లను శాంక్షన్ చేయడం జరిగింది. పోలవరం ప్రాజెక్టు వస్తే విశాఖపట్టణానికి మంచినీళ్ళు వస్తాయని, అప్పుడు తాటిపూడి, రైవాడ నీటిని పూర్తిగా పంటలకు ఇవ్వవచ్చునని నిర్ణయం చేశారు. రైవాడ ప్రాజెక్టును నిర్మాణం చేశారు. విశాఖ పట్టణం స్టీల్ ప్లాంట్‌కోసం, నగర ప్రజల మంచినీటి అవసరాల కోసం ఈ ప్రాజెక్టులు వేసబడ్డాయి. ఏలేరు రిజర్వాయరును మొన్ననే ముఖ్యమంత్రిగారు జాతికి అంకితం

చేసినట్లు పేపర్లలో మాశాం, చాలా సంతోషించాం. కాని ఇప్పుడు విచారకరమైన విషయం ఏమిటంటే ఏలేరు రిజర్వాయర్ ఫిఫ్త్ రీచ్‌లో లీకేజ్ వచ్చి కొన్ని వందల ఎకరాల భూమి ముంపుకు వచ్చింది, పరిస్థితి అలాగే కొనసాగితే కొన్ని గ్రామాలు కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి, ఈ రకమైన పరిస్థితే ఏర్పడితే అక్కడి రైతాంగానికే కాదు, స్టీల్ ప్లాంట్ కూడా చాలా ఇబ్బందిపడే పరిస్థితి వస్తుంది కాబట్టి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొని ఏలేరు రిజర్వాయరులో ఉన్న లోటుపాట్లను సరిదిద్ది, రైవాడ ప్రాజెక్టు నీటిని పూర్తిగా రైతులకు ఇచ్చే ప్రయత్నం చేయాలి. అలాగే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి తాటిపూడి నీటిని పూర్తిగా విజయనగరం జిల్లాలోని రైతాంగానికి ఇవ్వాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మినిస్టరుగారు ఇక్కడే ఉన్నారు, అది నోట్‌చేసు కొంటారు. Hon'ble Minister for Irrigation may kindly note it.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఇది లేబర్ మినిస్టర్‌గారికి మరియు మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరుగారికి సంబంధించిన సమస్య. మెదక్ జిల్లాలోని పఠాన్‌చెరువు వద్దగల ఇస్నాపూర్‌లో ఉన్న రాశి సిరమిక్ ఫ్యాక్టరీలో దాదాపు 250 మంది పర్మనెంట్ వర్కర్స్, 50 మంది టెంపరరీ వర్కర్స్ ఉన్నారు. ఆ ఫ్యాక్టరీ మూసివేయబడడంతో దాదాపు ఆరు నెలలుగా అందులో పనిచేసిన వర్కర్స్ జీతాలు లేకుండా నానా అవస్థలు పడుతున్నారు. ఫ్యాక్టరీ మూతపడడానికి కార్మికుల పొరపాటు ఏమీలేదు. మేనేజ్‌మెంట్ వారి వైఖరివల్ల ఈ దుస్థితి ఏర్పడింది. లేబర్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలను కూడా వారు ధిక్కరించడం జరుగుతుంది. వారి పెట్టుబడులు, షేర్లు ఏరకంగా మార్చుకొంటున్నారో, ఇవి ఎక్కడికి తరలించబడుతున్నాయో తెలియదుకాని ఫ్యాక్టరీని మాత్రం చట్టవిరుద్ధంగా క్లోజ్‌చేసారు. చట్టవిరుద్ధంగా ఈ పనిచేసినందుకు మేనేజ్‌మెంట్ వారిని ప్రాసిక్యూట్ చేయాలని లేబర్ ఆఫీసర్ నిర్ణయించినా వారిని ప్రాసిక్యూట్‌చేసే దిక్కులేదు; వర్కర్స్‌కు పనిమాపే దిక్కులేదు. ఆరు నెలలుగా జీతాలు లేని 250 మంది వర్కర్ల సమస్య ఇది. అందువల్ల, వెంటనే లేబర్ మినిస్టర్‌గారు, మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరుగారు దీనిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతూ కార్మికులు ఇచ్చిన పిటీషన్‌ను మీద్వారా వారికి పంపుతున్నాను. (ఈ సందర్భంగా కార్మికులు అందచేసిన పిటీషన్‌ను శ్రీ ఎం. ఓంకార్‌గారు మేజర్ ఇండస్ట్రీస్ మినిస్టరుగారికి పంపించారు).

భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):- అధ్యక్షా, రాశి సిరమిక్ ఇండస్ట్రీ మూతపడిన మాట వాస్తవమే. అది క్లోజ్‌చేయడానికి కారణం ఏమిటంటే సెరమిక్ ఇండస్ట్రీపైన అంటే సేనిటరీ ఫిట్టింగ్స్‌ను ఉత్పత్తిచేసే పెద్ద ఫ్యాక్టరీలపైన కేంద్ర ప్రభుత్వం 40 శాతం ఎక్సయిజ్ డ్యూటీ విధించింది. స్మాల్ స్కేల్ సెక్టార్‌లో ఎక్సయిజ్ డ్యూటీని తీసివేశారు. దీని ఫలితంగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌వారు వారి ప్రొడక్ట్స్‌ను బజార్లలో చవకగా అమ్మగలుగుతున్నారు, వాటికే డిమాండ్ పెరిగే సరికి పెద్ద ఫ్యాక్టరీల వారు తయారుచేసే వాటి మార్కెటింగ్ దెబ్బతిన్నది. మేజర్ సెరమిక్ ఇండస్ట్రీస్ వారంతా కలిసి కేంద్ర ప్రభుత్వానికి రిప్రజెంట్ చేసినా కేంద్ర ప్రభుత్వం ఎక్సయిజ్ డ్యూటీని తీసివేయడానికి ఒప్పుకోలేదు. ఇలా సెంట్రల్ ఎక్సయిజ్ వేరియేషన్ వున్నంతకాలం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ వారి ప్రొడక్ట్స్ ఎక్కువ అమ్ముడు పోతాయి, మేజర్ ఇండస్ట్రీస్ వారి ప్రొడక్ట్స్ తక్కువ అమ్ముడుపోతాయి. పోతే అక్కడ లేబర్ లా ప్రకారం ఏమి చర్యలు తీసుకోవాలో తప్పకుండా 10.5.. తీసుకుంటాం. మేనేజ్‌మెంటు వారికి చెప్పుతాము. వారికి యింకా ఇండస్ట్రీస్ ఉన్నాయి.

రాశి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్. ఇక్కడకాకున్నా ఇంకొకచోట అయినా రిహాబిలిటేట్ చేయాలని సలహా ఇస్తాము. ప్రస్తుతం సిక్‌కు సంబంధించి నా దగ్గర మెటీరియల్ ఉన్నది. కాని, కార్మికులను ఎక్కడైనా రిహాబిలిటేట్ చేయాలని చర్చించి, లేబరు మినిస్టరుగారితో చర్చించి పర్సనల్‌గా మేము కన్వే చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:- సకాలంలో స్పందించి చెప్పినందుకు థాంక్స అండి....

شری سید سجاد: — سرکاری ملازمین کو رمضان کی عید کے لئے قرضہ مسلم ملازمین کو نہیں دیا جارہا ہے۔ جس طریقہ سے دیوالی، دسہرہ اور ہولی کے تہواروں میں فیسٹیول اڈوانس دیا جاتا ہے اسی طریقہ سے رمضان کی عید کے لئے بھی مسلم ملازمین کو قرضہ دیا جائے۔ میں آپ کی توسط سے وزیر فینانس سے گذارش کرتا ہوں کہ مسلمانوں کو بھی فیسٹیول اڈوانس دیا جائے۔

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రంజాన్ పండుగ ఎడ్వాన్సు ఇవ్వాలని అడుగుతున్నారు, నోట్ చేసుకోండి....

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- ఇది రెవిన్యూ మినిస్టరుగారికి సంబంధించినది. అదిలాబాదులో తీవ్ర దుర్భిక్షం, కరువు కాటకాలు గల జిల్లా. ప్రభుత్వం ప్రకటించింది కూడా. ప్రజలకు ఉపాధి లేకుండా, మంచినీరు లేకుండా పశుగ్రాసం లేకుండా జిల్లాలో అల్లకల్లోల పరిస్థితి వున్నది. దీన్ని గమనించి అతిత్వరలో చర్య తీసుకోకుంటె, అదిలాబాదులోని ప్రజలు ప్రక్క రాష్ట్రాలకు తలసపోతున్నారు. పశువులను అమ్ముకుంటున్నారు. మంచినీరు లేక ఎన్నో గ్రామాలలో 4, 5 కి.మీ. దూరం పోతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఇవన్నీ గమనించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మంచి నీరు కోసం, పశుగ్రాసంకోసం ఉపాధి కల్పించడానికి రూ. 5 కోట్లు విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటు చేసుకున్నారా?....

రెవిన్యూ శాఖా మంత్రి (శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి):- అధ్యక్షా, నిన్ననే యీ విషయం మా దృష్టికి వచ్చింది. తప్పకుండా డబ్బులు రిలీజ్ చేస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఈ జీరో అవర్‌లో మేము అంతా అరణ్య రోదనే చేసినట్లు వున్నది. నిన్న మొన్న నేను మాట్లాడడం మానుకున్నాను - లాభం లేదని. రోశయ్యగారు సమాధానం చెప్పితే ఉత్సాహంతో - సరె, చెప్పేవారు వున్నారు కదాయని వారికి సంబంధించిన విషయం చెపుతున్నాను. హైదరాబాదు సికిందరాబాదు పట్టణంలో దోమలు మమ్మల్ని బ్రతకనివ్వడం లేదు. రాత్రింపగలు పీక్కుని తింటున్నాయి; రక్తాన్ని పీలుస్తున్నాయి. అనారోగ్యానికి కారకులై మలేరియా విపరీతంగా వ్యాపించుతున్నది సిటీలో. ఆరోగ్య శాఖామాత్యులు ఏమైనా చర్య తీసుకని యీ బెడద నుంచి తప్పిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దోమలు నాలాంటి వారి జోలికి రావడం లేదు. నర్సిరెడ్డిగారి రక్తం బాగా తియ్యగా వుంటుందని ఆయన వెనుకబడుతున్నాయి. ఏమైనా

సీజనల్‌గా తీసుకునే చర్య – మలేరియా స్పాట్స్ ఐడెంటిఫైచేసి ప్రత్యేకంగా అంతా స్ప్రేయింగ్ చేస్తారు. వారు చెప్పిన ఏరియాలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని చేయాలని చెప్పుతాను.

శ్రీ ఎల్.బి. దుక్కు (శృంగవరపుకోట):– విశాఖపట్నం, గిరిజన సహకార సంస్థ యొక్క ఎం.డి.;గారు సంస్థయొక్క నిధులను దుర్వినియోగం చేస్తూ, అవకతవకలు చేస్తున్నాడని ఉద్యోగస్తులు ఒక పిటిషన్‌ను దాఖలు చేశారు. తమకు పంపిస్తున్నాను. వెంటనే మంత్రిగారు దర్యాప్తుచేసి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటిషన్ డిప్యూటీ స్పీకర్‌గారికి పంపుతారు.)

శ్రీ కె. నూకరాజు (పాయకరావుపేట):– పాయకరావుపేట రైతాంగం 6వ తారీఖు నుండి రైతుల తాలూకు సమస్యల మీద నిరాహారదీక్ష చేస్తున్నారు. ప్రభుత్వం ఇంతవరకూ కూడా వారి తాలూకు స్థితిగతులను పట్టించుకోలేదు. 1990 మేలో సంభవించిన పెను తుఫాను వల్ల తీవ్రమైన నష్టం జరిగింది. చెరువు, కుంటలను రిపేర్ చేయలేదు. దీనివల్ల రైతాంగం ఆందోళనతో వున్నారు. ముఖ్యంగా 8 సంవత్సరాల నుంచి శిస్తును కూడా వసూలు చేయరాదని డిమాండు చేస్తున్నారు. రైతాంగం కట్టలేని పరిస్థితుల్లో వున్నది. త్రాగే మంచినీరు చాలా ఇబ్బందిగా వున్నది. అక్కడి రైతాంగం సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా, అక్కడ పాయకరావుపేట తునికి సంబంధించిన వంతెన కూలిపోయింది. దానివల్ల వేలాది మంది జనం మార్కెట్ సెంటరుకు పొద్దున పోవలసి వుంటుంది. వర్షాకాలం ఏరు ఎక్కువ ఉధృతం కావడంవల్ల చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అందుచేత, వెంటనే వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. గోదావరి నుంచి తాండవ నీటిలో మళ్లిస్తే పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి సత్వర చర్య తీసుకుని, వారి నిరాహార దీక్షను విరమింప చేయాలని కోరుతున్నాను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– పిటిషన్ పంపించండి?

(పిటిషన్ పంపించారు.)

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):– తమకు ఒక పిటిషన్‌ను అందిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ న్యాయ సంస్థల్లో అన్యాయం జరుగుతుందని ఒక వింత వార్త. న్యాయాధిపతులు కూడా తమ వద్ద వుండే నాలుగవ తరగతి ఉద్యోగులను విపరీతమైన చిత్రహింసలపాలు చేస్తున్నారు. ఆ చిత్రహింసలపాలు చేస్తున్నదానికి వ్యతిరేకంగా వారు తమయొక్క అభిప్రాయాలను వ్యక్తం చేసుకున్నారు. పిటిషన్ ఇచ్చారు. దానిపై న్యాయం జరపాలి. ట్రాన్స్‌ఫర్లు చేసి నానా ఇబ్బందుల పెడుతున్నారనే విషయాన్ని వారి రిప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో సమ్మె చేయబోతున్నారు. అటువంటి అన్యాయం జరగకుండా వారికి న్యాయం జరిగేటట్లు చూడవలసిందిగా పిటిషన్‌ను అందిస్తున్నాను. వారి అభిప్రాయాలు కూడా వున్నాయి దీంట్లో.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:– పిటిషన్‌ను సమర్పించండి.

(పిటిషన్ అందజేశారు.)

శ్రీ ఎం. ఓంకార్:- ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించినది. ఇది రాష్ట్రంలో వున్నటువంటి 55 వేల మంది గ్రామ సేవకులు, గ్రామ తలారీలు, కావలివారు అనేక పేర్లతో వీరిని పిలుస్తారు. వారు తమకువున్న ఇబ్బందుల మీద 15 డిమాండ్లతో ఒక విన్నపమును పెట్టుకున్నారు. ఈ విషయాలు యిడివరకు రెవిన్యూ మినిష్టరుగారి దృష్టికి తీసుకురావడం, ప్రత్యేకంగా వెళ్లి కలవడం, చర్చించడం జరిగింది. ఏడు నెలలు గడచినా ఇంతవరకు ఏమీ ఎక్షన్ తీసుకోలేదు. తమద్వారా రెవిన్యూ మినిష్టరుగారికి మెమోరాండం ఇస్తున్నాను. వారి జీతాలు, పెన్షన్, ఇతర భద్రత గురించి అనేక సమస్యలు వున్నాయి. దయచేసి వీటిని త్వరగా పరిష్కరించాలని కోరుతున్నాను. మినిష్టరుగారు యిక్కడే వున్నారు. చర్చించాము కాబట్టి, ఏదైనా ఒకమాట చెప్పితే బాగుంటుంది.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- నోట్ చేసుకున్నాను. రేపు దీనికి సంబంధించి ప్రశ్న కూడా వున్నది.

డా. ఎస్. వేణుగోపాలచారి (నిర్మల్):- 3 వేల మంది యీ వర్కింగు లెప్రసీ ప్రోగ్రామ్‌కి సంబంధించినవారు ఇంతకు ముందు మినిష్టరుగారికి, సెక్రటరీగారికి రిప్రజెంటేషన్ ఇచ్చారు. మీ ద్వారా మెడికల్ అండ్ హెల్తు మినిష్టరుగారికి పంపిస్తున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, ఈ సభలో క్వాలిఫైడ్ అన్ ఎంప్లాయిడ్ టీచర్స్ గురించి చాలా సార్లు ప్రస్తావించడం జరిగింది. విద్యాశాఖ మంత్రిగారు ప్రస్తుతం సభలో లేరు. వారు కూడా మూడు, నాలుగు సార్లు ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి చర్చించారు. 1983-85 సంవత్సరాలలో జరిగిన డి.ఎస్.సి.లో పాల్గొని, క్వాలిఫై అయిన వారందరినీ ఉద్యోగాలలోకి తీసుకున్నారు. తిరిగి డి.ఎస్.సి. 1989లో పెట్టారు. అందులో క్వాలిఫై అయిన వారిలో కొందరిని మాత్రమే తీసుకుని మిగతా వారిని గాలికి వదిలేశారు. రాష్ట్ర వ్యాపితంగా చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. క్వాలిఫై అయిన వారు అట్లాగే ఉన్నారు. ఖాళీలు అట్లాగే ఉన్నాయి. డి.ఎస్.సి. ఈ మధ్యలో జరగలేదు. క్వాలిఫై అయిన వారిలో చాలా మందికి ఏజ్ బార్ అయిపోయే ప్రమాదం ఉంది. ఎన్నిసార్లు చర్చించినా ఫలితం లేదు. సుమారు 4 వేల మంది ఉన్నారు త్వరగా ఈ సమస్యలను పరిష్కారం చేసి, నిరుద్యోగులను కాపాడాలి. పిటిషన్ మీకు పంపుతున్నాను. మంత్రిగారు సభలో లేరు. ఈ సమస్యను పరిష్కరించాలని మనవి.

(ఉపసభాపతి పిటిషన్ అందజేశారు.)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీ ఛేంబరులోకి పిలిపించి మాట్లాడండి.

శ్రీ జె.కె. రెడ్డి:- ఈ రోజో, రేపో ఒక సమావేశం ఏర్పాటుచేసి పరిష్కార మార్గం చూడాల్సిన అవసరం ఉంది. చాలా మంది బాధపడుతున్నారు. వారు రెండు సంవత్సరాలుగా నిరాహారదీక్ష చేస్తున్నారు.

గనులు, భూగర్భశాఖమంత్రి (శ్రీ ఎం. జ్ఞానకిరాం):- అధ్యక్షా, రెండు రోజుల క్రితం ప్రతిపక్ష నాయకులంతా ఇసుకవల్ల గవర్నమెంటుకు వచ్చే ఆదాయం తగ్గుతోందని, ఎవరో పార్టీకి టెలిగ్రాం ఇచ్చారనీ సభలో చెప్పారు. నాగేశ్వరరావుగారు, రామారావుగారు కూడా మాట్లాడారు. నేను సభలో లేను. 50 శాతం ఎక్సెస్ ఇచ్చేవారు ఎవరయినా ఉంటే వారు కానీ వారు చెప్పిన వారికి కానీ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. To do away with the auctions.

ఆల్టర్‌నేటివ్ పాలసీ డిస్కైడ్‌చేసే వరకూ మధ్యకాలంలో ఇవ్వడానికి 'విచ్‌ఎవర్ ఈజ్ ఎర్లియర్' అని ఆర్డర్ ఇచ్చాము· గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాలలో ఎవరికీ ఇవ్వలేదు· ఆందోళన చెందనవసరంలేదు· ప్రతిపక్షాల వారు చెప్పిన వారికి కానీ ఎవరికయినా 50 శాతం ఎక్సెస్ ఇస్తామంటే వెంటనే ఈ రోజే వచ్చి నన్ను ఆఫీసులో కలుసుకోవచ్చు· ఎవరో టెలిగ్రాం ఇచ్చినంత మాత్రాన మాట్లాడే అవసరం లేదు· ఆందోళన అవసరం లేదు· 50 శాతం ఎక్సెస్ ఇచ్చినట్లయితే ఎవరికయినా రాష్ట్రం మొత్తంమీద ఇవ్వడానికి ప్రభుత్వం తరఫున ఆఫర్ చేస్తున్నాను· దీని గురించి ప్రత్యేకమయిన అనుమానాలు అవసరం లేదు· ఎగ్జిస్టింగ్ కాంట్రాక్టర్స్ నదుల కన్‌సర్వేషన్ గురించి ఆలోచిస్తున్నప్పుడు 'మాకు ఇవ్వండి 10 శాతం ఎక్సెస్ ఇస్తాము' అంటే అంగీకరించాము· If there is better offer, the Government will give to them. Any amount of area will be given any where except one or two mandals in rural areas. There is no need to have any mis-apprehensions in this House, about this. I thank the Hon. Leaders of the Opposition for their concern to raise the resources of the Government.

శ్రీ పి· నాగేశ్వరరావు:- నేను కూడా వారికి థాంక్స్ చెబుతున్నాను· వారు చాలా గౌరవంగా సమాధానం చెప్పారు· హరిగోపాల్ అనే కంపెనీవారు 50 శాతం ఎక్సెస్ ఇస్తాము గోదావరి, శారదలకు అని అన్నారు· కన్‌సల్టేషనే కాదు, పేమెంట్ చేస్తారు· ఆఫీసుకు వెళ్లి కన్‌సల్ట్ చెయ్యమన్నారు· I will ask them to approach the Minister.

Sri M. Janakiram:- Nobody has come to me or to the Secretary or to the Director.

Sri P. Nagaeswara Rao:- Today, I will ask that person to approach the Minister concerned to raise the revenue of the Government. I am thankful to the Minister for replying

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాల్ అటెన్షన్ తీసుకుందాము·

**ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యతగల విషయములు**

**(1) ఎస్·ఆర్·ఎస్·పి· నుండి నిర్మల్ నియోజకవర్గానికి, మంథని నియోజకవర్గానికి పోవు డి 26, డి 83, ఆర్·ఎస్·డి· 4 వరకు నీరు విడుదల చేయుటను గూర్చి·**

ముఖ్యమంత్రి తరఫున వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ కె· రోశయ్య):- సరస్వతి కాలువ మూసివేసిన కాలంలో 5 రోజులపాటు ఆ కాలువలోకి 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం 7-3-1992 తేదీ మెమో·నెం· 11190/ ఎస్·ఆర్·ఎస్·పి·(1)/92-2 లో ఉత్తరువులు జారీ చేసింది· ప్రభుత్వ ఉత్తరువుల

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యతగల విషయములు:
(1) ఎస్.ఆర్.ఎస్.పి. నుండి నిర్మల్ నియోజక వర్గానికి, మంథని నియోజక వర్గానికి పోవు డి 26, డి 83, ఆర్.ఎస్.డి 4 వరకు నీరు విడుదల చేయుటను గూర్చి.

ప్రకారం 9-3-1992 తేదీ సాయంత్రం 6.00 గంటల నుండి సరస్వతీ కాలువలోకి 300 కూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగింది. కాలువ మూసివేత కాలం ముగిసిన తరువాత 17-3-1992 తేదీన 100 క్యూసెక్కుల నీటిని రెగ్యులరుగా తిరిగి వదలడం ప్రారంభ మయింది. అయితే, శ్రీరాంసాగరు రిజర్వాయరు నీటి మట్టం 20-3-1992 తేదీన 1049.40 కు తగ్గిపోయినందున 20-3-1992 తేదీ ఉదయం 8.00 గంటల నుండి సరస్వతీకాలువ నీరు పొందే స్థితిలో లేదు. అందువల్ల సరస్వతి కాలువ ద్వారా నీటిని తీసుకోవడానికి వీలులేదు. కాకతీయ కాలువ హెడ్ రెగ్యులేటరు దిగువన ఉన్న ఎస్కేప్ రెగ్యులేటరు నుండి 20-3-1992 తేదీ సాయంత్రం 6.00 గంటల లగాయతూ నాలుగు రోజులపాటు 1000 స్యూసెక్కుల నీటిని విడుదల చేయడానికి 20-3-1992 తేదీ మెమో నెం.16605/ఎస్.ఆర్.ఎస్.పి. (1)/92-1లో ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. నదిలో నీటి ప్రవాహం లేనందున నేలమీద ఉన్న పైరులకు నీరు అందించడానిక్కి ఖానాపూరు కాలువ నీరు సరఫరా చేసే నిమిత్తం శ్రీరాంసాగరు ప్రాజెక్టు డాం స్థలం దిగువన సుమారు 30 కి.మీటర్ల దూరంలో ఉన్న సదర్ఘాట్ ఆనకట్ట వద్ద ఈ నీటిని తీసుకోవడం జరుగు తుంది. అత్యవసర చర్యగాను, ప్రత్యేక సందర్భంగాను ఈ నీటిని విడుదల చేయడమయింది. ఖానాపూరు కాలువ క్రింద ఆయకట్టును శ్రీరాంసాగరు ప్రాజెక్టు క్రింద స్థిరీకరించలేదు.

శాసన సభ్యుల విజ్ఞప్తులను పురస్కరించుకొని 17-3-1992 తేదీన ప్రభుత్వం, సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి శాఖలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కాకతీయ కాలువను 16-3-1992 తేదీన మూసివేసినందున ఆ సమావేశంలో తీసుకొన్న నిర్ణయాల ఆధారంగా 3,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడానికి 17-3-1992 తేదీ సాయంత్రం 5.30 గంటల నుండి కాకతీయ కాలువను తిరిగి తెరవవలసిందిగా జగిత్యాల ఓ.యం. సర్కిలు-1 సూపరింటెండింగు ఇంజనీరును కోరడం జరిగింది. పైన పేర్కొన్న 3,300 క్యూసెక్కుల నీటిలో డి/83 కోసం 450 క్యూసెక్కుల నీటిని కేటాయించడమయింది. ఇందులో మంథని నియోజక వర్గంలోని డి/83 చిట్టచివరి భూములకు పారుదల చేయడానికి ఉద్దేశించిన నీరు కూడా చేరి ఉన్నది. డి/83 చిట్టచివరి భూములకు నీటిని అందించడానికి జగిత్యాల ఓ.యం. సర్కిలు 11 సూపరింటెండింగు ఇంజనీరు, పెద్దపల్లిలోని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కృషి చేస్తున్నారు.

డా. ఎస్. వేణుగోపాలాచారి:- అధ్యక్షా, దాదాపు మూడు నెలలుగా ఈ సమస్య ఉంది. దీని గురించి మంత్రిగారు చెప్పిన సమాచారం ప్రకారం 29-11-91న జి.ఓ.ఆర్.టి. నెం. 829లో చెప్పిన విధంగా సరస్వతీ కాలువకు 6920 ఎకరాలకు ఐ.డి. క్రాప్కు నీరు వదలాలని ఉంది. రేడియోలో ప్రకటించారు. నీరు ఇస్తామని చెప్పారు. అక్కడి రైతులు ఐ.డి. క్రాప్స్ వేసుకున్నారు. 6920 ఎకరాలకు గాను 3140 ఎకరాలకు మాత్రమే నీరు పారుతుందని సంబంధిత అధికారులు జగిత్యాల ఆఫీసువారికి క్లియర్గా ఇన్స్ట్రక్షన్స్

(1) ఎస్.ఆర్.ఎస్.పి. నుండి నిర్మల్ నియోజక వర్గానికి, మంథని నియోజక వర్గానికి పోవు డి 26, డి 83, ఆర్.ఎస్.డి 4 వరకు నీరు విడుదల చేయుటను గూర్చి.

ఇచ్చారు. దానిపై రిమైనింగ్ వాటర్ కూడా రిలీజ్ చేయాలని రిప్రజెంట్ చేశారు. జి.వో. ఆర్.టి.నెం. 29, తేదీ జనవరి 13న మరొక జి.వో. ప్రభుత్వం ఇచ్చింది. డిస్ట్రిబ్యూటరీ నెం. 17 వరకూ 15-4-92 వరకూ నీరు ఇవ్వాలని చెప్పడం జరిగింది.

దీనికి ముందే 6920 ఎకరాలు పారకం కావడంలేదు. మళ్లీ రైతుల కోరిక మేరకు 11.00
15 వరకూ కెనాల్ ఇచ్చారు. ఫస్ట్ నుంచీ ఉన్న సమస్య ఏమంటే డి. 26 వరకూ ఉ. ఇవ్వలేదు. ఎందుకంటే పోయిన సంవత్సరం అక్కడ బాబాపూర్ ఆనకట్ట క్రింద కాలువ తెగిపోవడంవల్ల కొన్ని వేల, లక్షల రూపాయల పంట నష్టపోయారు. దానివల్ల ఈ సంవత్సరం పంటకు ఇవ్వలేదని విజ్ఞప్తి చేస్తే ప్రభుత్వంవారు ఆ మేరకు జీ.ఓ.లు ఇచ్చినప్పటికి కూడా సంబంధిత అధికారులు వాటర్ రిలీజ్ చేయకుండా ఉన్నందువల్ల లక్షల రూపాయల పంట నష్టపోయే పరిస్థితి ఉంది. దీనిని గురించి సంబంధిత మైనర్ ఇరిగేషన్ శాఖా మాత్యులకు, మీడియం ఇరిగేషన్ శాఖామాత్యులకు రిప్రజెంటేషన్ ఇచ్చాము. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా నెం. 53/ఇరిగేషన్/ఎల్/92, తేదీ 13-2-92 నాడు మాధవ రావుగారి ద్వారా ఇరిగేషన్ సెక్రటరీకి మోర్ వాటర్ ఇవ్వమని డి. 27 వరకూ ఇవ్వమని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ఇవన్నీ ఉన్నప్పటికి కూడా మంత్రిగారు చెప్పినట్లు 7-3-92 నాడు ఒక మెమో ఇచ్చారు. 300 క్యూసెక్స్ వాటర్ సరస్వతి కెనాల్‌కు ఇవ్వమని చెప్పారు. వీళ్లు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తే అక్కడ ఒక్కటే గ్రామానికి 300 క్యూసెక్స్ నీరు సరఫరా చేయడం జరిగింది. డి-1 నుంచి డి-27 వరకు కాలువ మొత్తం బంద్‌పెట్టి పోలీసులను పెట్టారు. మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఆ ఒక్కగ్రామానికే ఇచ్చారు. మిగతా వాటికి వద్దు అనడం జరిగింది. అక్కడున్న నాయకులు ఎవరో కానీ హైదరాబాదులో తిష్టవేసుకుని ఒక్కటే గ్రామానికి 300 క్యూసెక్స్ తీసుకుపోవడం వల్ల డి-1 టు డి-26 వరకూ మా కాన్‌స్టిట్యుయన్సీలో ఇవ్వలేదు. అదే విధంగా 100 సంవత్సరాల చరిత్రగల మంత్రిగారి కాన్‌స్టిట్యుయన్సీలో కూడా రైపేరియన్ రైట్స్ ఉన్న సబర్బన్ కెనాల్ కూడా మొన్న 1000 క్యూసెక్స్ వాటర్ ఇచ్చారు. 1000 క్యూసెక్స్ వాటర్ త్రూఅవుట్ డి-1 టు డి-26 వరకూ ఇవ్వకుండా క్రింద ఆయకట్ ఏదయితే ఉన్నదో అంతమేరకు పంట నష్టపోయే పరిస్థితి ఉంది. వాటర్ లేదని అధికారులు చెబుతున్నారు. రైతులంతా ఆందోళనగా ఉన్నారు. 3 సంవత్సరాల నుంచీ పంటలు లేవు. దీనికి ప్రభుత్వం ఏమీ ఆలోచిస్తారు? నీళ్లు లేని మాకు శాస్త్రం అని అధికారులు చెప్పినప్పటికీ నీళ్లు ధవళేశ్వరం తీసుకు పోతారా? నీళ్లు ఇచ్చే పంటవరకూ ఉంచుతారా? డి. 26 వరకూ పంట నష్టపోయారు కాబట్టి రైతులకు మినిమమ్ నష్టపరిహారం ప్రభుత్వం నుంచీ రావాలి. మంత్రిగారు చెప్పినట్లు మంతెన కాన్‌స్టిట్యుయన్సీలో డి. 83 ఆర్.ఎస్.డి. 4 క్రింద ఫిబ్రవరిలో ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. ప్రభుత్వంవారు జి.ఓ. ఇచ్చారు. కాని ఇప్పటివరకూ ఒక్క ట్యాంకు కూడా నిండలేదు. ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చిన జి.ఓ.లు మీకు పంపుతున్నాను.

---

(అందించడమయినది.)

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యతగల విషయములు:
(1) ఎస్.ఆర్.ఎస్.పి. నుండి నిర్మల్ నియోజక వర్గానికి, మంథని నియోజకవర్గానికి పోవు డి 26, డి 83, ఆర్.ఎస్.డి 4 వరకు నీరు విడుదల చేయుటను గూర్చి.

జి.ఓ.లు ఇచ్చినా కూడా ఒక్క ట్యాంక్ కూడా నింపలేదు. మంత్రిగారిని అక్కడ అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారు. మా కాన్స్టిట్యుయన్సీలో కూడా 300 క్యూసెక్స్ కావాలని మొదటి నుంచీ అడిగితే అక్కడ అధికారులు సరస్వతి కెనాల్ క్రింద 300 క్యూసెక్స్ అవుతాయా వాటర్ వేస్టవుతుందని చెప్పారు. అక్కడ కెనాల్ రీ మోడల్ చేయక, లైనింగ్ లేక 125 క్యూసెక్స్ వేస్టవుతాయని, సీపేజ్ అవుతాయని అంటున్నారు. ఎంతో బాధపడు తున్నప్పటికి కూడా అక్కడి అధికారులు వినడం లేదు. చాలాసార్లు మంత్రి వద్దకు డైరెక్టుగా పోయినా కూడా చర్యలు తీసుకోలేదు. డి. 1 టు డి. 27 వరకూ పంట నష్ట పోయింది. వాటర్ ఉండే 4, 5 రోజులు 200 క్యూసెక్స్ ఇచ్చి పంటలను కాపాడాలని మీద్వారా కోరుతున్నాను. పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో రైతాంగానికి ఉన్న ఏకైక నీటిపారుదల సౌకర్యం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అన్న విషయం తెలియనిది కాదు. వాస్తవంగా పంట చివరివరకూ నీరు ఇవ్వాలని, ఏప్రిల్ 15 వరకూ నీరు ఇవ్వవలసిన అవసరం ఉండగా కూడా కాలువ సిమెంట్ లైను చేయాలనే నెపంతో 29-2-92 నాటి వరకూ నీటిని ఇస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. కానీ ఇది కాంట్రాక్టర్ పొరపాటువల్ల లైనింగ్ కార్యక్రమం రద్దు కావడంతో గౌరవ ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లా రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకుని నీటిని విడుదల చేయడానికి నిర్ణయం తీసుకోవడం నిజానికి హర్షించ దగిన విషయం. కానీ ఇప్పుడు మంత్రిగారు చెప్పారు. 300 క్యూసెక్స్ రిలీజ్ చేయడం జరుగుతోందని మనవి చేసారు. వాస్తవంగా పేపర్పైన ఏదయితే ఉన్నదో అది రిలీజ్ చేస్తున్నాము అంటున్నారు కానీ కాలువ చివరి ప్రాంతం వరకూ ఇవ్వడంలేదు. ఈ నీరు కావాలని మేము ఇప్పుడే కోరడంలేదు. గత మూడు నెలల నుంచీ 1/3 ఆఫ్ ది ఏరియా అండర్ ది శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కెనాల్ మీకు పేపర్ మీద ఉన్న ఇరిగేట్ అవుతుందని రిపోర్టు ఉన్న ప్రాంతాలకు నీరు రాలేదని మనవి చేస్తున్నాను. మీరు నీరు ఇవ్వడం కాదు. ఎన్స్యూర్ చేయండి. కాలువ చివరి ప్రాంతాలకు నీరు పోయే విధంగా చేయమని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం కూడా ముఖ్యంగా జగిత్యాల ప్రాంతంలో వడగళ్లవాన రావడంతో పంట ఇంటికి వచ్చే లోపల మొత్తం ఊడ్చుకుపోయింది. ఇప్పుడు కూడా మళ్లీ పంట ఇంటికి వచ్చే సమయం ఉంది. మంత్రిగారు ప్రభుత్వం తరఫు నుంచీ నీరు విడుదల చేస్తామంటున్నారు. మేము కోరేది ఒక్కటే. ఏప్రిల్ 15 వరకూ మీరు నీరు ఇస్తేనే కానీ మాకు పంట ఇంటికి వచ్చే అవకాశం లేదు. అదిలాబాదు సమస్య వేరే ఉంది. మా సమస్య వేరే ఉంది. సరస్వతి కెనాల్‌కు నీరు పోయే అవకాశం లేదు. కాకతీయ కెనాల్ డౌన్‌లో ఉండడం మూలాన ప్రాజెక్టులో ఉండే వాటర్ కాకతీయ కెనాల్‌కు ప్రవహించే అవకాశం ఉంది. ఇప్పుడు ఇచ్చే మూడువేల క్యూసెక్స్ ఇవ్వడంకాదు ఏప్రిల్ 15 వరకూ ఇస్తూ కాలువ చివరి వరకూ నీరు తీసుకు రావాలని కోరుతున్నాను. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద కీలకమయిన శాఖలలో సి.ఇ., ఎస్.ఇ., ఇ.ఇ. పోస్టులన్నీ ఇన్‌ఛార్జ్ ఆఫీసర్లతో

నడిపిస్తున్నారు. ఈ పక్షపాతం ఎందుకో నాకు తెలియడంలేదు. నేను శాసన సభ్యునిగా ఎన్నికయి 2 1/2 సంవత్సరాలు అయింది. కనీసం ఉద్యోగులు ఛర్జ్ కాలేదు. రోశయ్యగారికి విషయం తెలియంది కాదు. 15 ఏప్రిల్ వరకూనీరు ఇచ్చే నిర్ణయం తీసుకుని కాలువ చివరి ప్రాంతం వరకూ నీరు తీసుకు వెళ్ళేలా చూడాలని కోరుతున్నాను. వారు ఒకటి చెప్పారు. డి. 83 ఏదయితే ఉన్నదో 300 క్యూసెక్కుల వాటర్ ఇస్తున్నామని; వారు అస్యూరెన్సు ఇస్తున్నారు. అదేవిధంగా మా దగ్గరకూడా డి-53, 61, 65 ఈ కాలువలో కూడా సరిపోయేంత వాటర్ ఉంది. అది ఇవ్వాలని హౌసుకి అస్యూరెన్సు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రత్యేక పరిస్థితి ఏమంటే కరీంనగర్ జిల్లాలో వర్షాలు లేక చెరువులు కుంటలలో నీళ్ళు లేక పశువులకు చాలా కష్టంగా ఉంది. మనుషులకు త్రాగే నీటి గురించి ప్రక్కన పెట్టండి. ఎక్కడికయినా వలస పోయి నీళ్ళు త్రాగ గలుగుతాడు. దయచేసి ఏప్రిల్ వరకూ నీరు ఇవ్వడానికి ప్రభుత్వం ఒప్పుకున్నట్లుగా ఉంది. చెరువులు, కుంటలు నింపడానికి నిర్ణయం తీసుకున్నట్లయితే ఈ ప్రభుత్వాన్ని ప్రజలంతా అభినందిస్తారు.

శ్రీ కె. రోశయ్య:- ఈ సమస్య తీవ్రమయిన స్వరూపం దాల్చడానికి కారణం ఎస్.ఆర్.ఎస్.పి. రిజర్వాయర్‌లో సరయిన నీటి మట్టం లేదు. గత సంవత్సరం ఈ రోజున 1080 అడగుల లోతు ఉంది. దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం 1047 అడుగుల లోతు నీరు మాత్రం రిజర్వాయర్‌లో ఉంది. అందుచేత ఈ సమస్య ఉత్పన్నం అవుతుందనే ప్రభుత్వం అక్కడి రైతులను వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని జి.ఓ.లు ఇవ్వడం జరిగింది. ఆ జి.ఓ.లు అమలు చేయడం లేదని వేణుగోపాలాచారిగారు చెప్పారు. నేను అవసరం అయితే మళ్ళీ సి.ఇ.కి చెప్పి ఆ జి.ఓ.లో ఎంతమేరకు ఆలోచన చేసామో అంతా ఇప్పించడానికి ప్రయత్నం చేస్తాను. పంటలకు ఇబ్బంది కలుగుతున్న మాట నిజమే కానీ రిజర్వాయర్‌లో నీరు ఉండి గవర్నమెంటు కన్సర్వేటివ్‌గా ఉండి నీరు ఇవ్వకపోవడం కాదు. ఇప్పటికే ఎస్.ఆర్.ఎస్.సి. వర్క్సు చాలా డిలే అయిన మాట మిత్రులు జీవనరెడ్డిగారికి మిగిలిన గౌరవనీయ శాసనసభ్యులు అనేకమందికి తెలుసు. ఏమయినా కూడా అక్కడి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దీనిని జాగ్రత్తగా చూచి ఏ మేరకయితే నీటిని ఇస్తామని చెప్పామో ఆ నీరు లభ్యం అయ్యేదానికి, చూచేదానికి ప్రయత్నం చేస్తాను; జీవనరెడ్డిగారు మనవి చేస్తాను. దానిని ఇప్పించేదానికి అవసరం అయితే కలక్టరుగారితో కూడా జాగ్రత్తగా చర్యలు తీసుకోమని చెబుతాను.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- అధ్యక్షా,

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు పాయింట్స్ స్ట్రెస్ చేసారు. దానిపైన గవర్నమెంట్ ప్రాపర్‌గా రియాక్టయింది.

ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యతగల విషయములు:
(1) ఎస్.ఆర్.ఎస్.పి. నుండి నిర్మల్ నియోజక వర్గానికి, మంథని నియోజకవర్గానికి పోవు డి 26, డి 83, ఆర్.ఎస్.డి 4 వరకు నీరు విడుదల చేయుటను గూర్చి.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- మిత్రులు జీవనరెడ్డిగారు మాట్లాడుతూ అదిలాబాదు జిల్లా వేరు. కరీంనగర్ జిల్లా వేరన్నారు. అక్కడ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు మీటింగులకు అక్కడున్న డిస్ట్రిక్టు ఎం.ఎల్.ఏ.లు నానఫిషియల్స్ అందరూ వస్తారు. వచ్చి కలెక్టరుకు రిప్రజెంట్ చేసుకుంటారు. ఐ.డి.బి. మినిట్స్ దృష్టిలో పెట్టుకోకుంటే ఎలా? కాడా బోర్డు మీటింగు ఒక్కసారే పెట్టారు. రెండుసార్లు పోస్ట్‌పోన్ చేసారు. మొన్న 14వ తేదీన కాడా బోర్డు మీటింగు జరిగి ఉంటే అక్కడి రైతులందరూ ఆఫీసర్లను దేహశుద్ధిచేసి పంపేవారు. ఆ భయంతో కూడా మీటింగ్ పోస్ట్‌పోన్ చేసారు. అధికారులు జి.ఓ. ప్రకారం చేయకుండా - దేవుడు వరం ఇచ్చినా పూజారి వరం ఇవ్వడన్నట్లుగా - ఉన్నారు. 15వ తేదీ వరకూ నీళ్ళు ఇవ్వమంటే వాటర్ లేదంటున్నారు. సీపేజ్ అంటారు. ఇంతకు ముందు రెండు నెలలు ఈ ప్రాబ్లమ్ ఉంది. అందుకొరకు నష్ట పరిహారం ఇవ్వండి. అదిలాబాద్ జిల్లా మొదలే రిమోట్ ఏరియా. కరువు తీవ్రంగా ఉంది. దుర్భిక్ష పరిస్థితులు నెలకొని ఉన్నాయి. గత సంవత్సరం కూడా ఆనకట్ట తెగిపోవడంవల్ల కొన్ని లక్షల రూపాయాలపంట నష్టం అయింది. కనుక ప్రత్యేక పరిస్థితులలో డి-1, డి-27 వరకూ నీరు ఇవ్వమని చెప్పాము. రైతులకు నీళ్ళు ఇవ్వండి. లేకపోతే నష్ట పరిహారం ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవనరెడ్డి:- ఏప్రిల్ 15 వరకూ నీళ్ళు ఇస్తే కానీ రైతులకు పంట ఇంటికి వచ్చే అవకాశం లేదు. స్పెసిఫిక్‌గా చెప్పాను. కాకతీయ కెనాల్ డౌన్‌లో ఉంది. కాబట్టి ప్రాజెక్టులో ఉండే నీరు ప్రవహించే అవకాశం ఉంది. దయచేసి జి.ఓ. అని కాకుండా ఏప్రిల్ 15 వరకూ నీరు ఇస్తామని చెరువులు, కుంటలు నింపుకోవడానికి అవకాశం ఇస్తామని మంత్రిగారు హామీ ఇవ్వాలని, తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- ఇటీజ్ ఏ టెక్నికల్ ప్రాబ్లమ్. నేను సంబంధిత అధికారులతో మాట్లాడి వారు కోరుకున్న మేరకు ఇవ్వడానికి ఏ మాత్రం అవకాశం ఉందో అడగగలను కానీ నేను ఉన్న పళంగా హామీ ఇచ్చి ఆ హామీని నెరవేర్చలేని పరిస్థితి కలగడం మంచిది కాదు. ఒకటి మాత్రం మనవి చేయాలి. ఈ డిజైన్డ్ మినిమమ్ డ్రాన్‌డౌన్ లెవల్ 1064 అడుగులు. ఇప్పటికి దురదృష్టవశాత్తు 1047 అడుగులకు దిగిపోయింది. నార్మల్‌గా సిస్టం ఏదయితే డిజైన్ చేసారో 1064 అడుగుల నుంచే నీరు డ్రా చేయడానికి వీలుగా
11.20 పెట్టారు. దీనికంటే దిగిపోయింది. అంటే దాని కంటే దిగిపోయింది. వున్న పరిస్థితి ఇది.
ఉ. పంటలు దెబ్బతినకుండా కాపాడడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నాము. వారు చెప్పినట్లు 15వ తారీకు వరకు ఏమయినా అవకాశం వున్నదా అనేది ఎగ్జామిన్ చేయమని చెబుతాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అగ్రికల్చర్ ప్రొడక్షన్‌కు వచ్చింది. ప్రొడక్షన్ ఆగిపోతుంది. రైతుకు పంట ఇంటికి వచ్చే అవకాశంలేదు. కోట్ల రూపాయల విలువచేసే పంట నష్టపోయే అవకాశం వున్నది. నీరు వచ్చే అవకాశం వున్నదని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. చీఫ్ ఇంజనీర్‌గారు ఇక్కడ వున్నారు. కాకతీయ కెనాల్ డౌన్‌లో వున్నది. వేణుగోపాలాచారిగారి

సమస్య సరస్వతీ కెనాల్‌ది. అందులో నీరు పోయే అవకాశంలేదు. కాకతీయ కెనాల్ నీరు ప్రవహించే అవకాశం వున్నది కాబట్టి నేను మంత్రివర్యులను పదే, పదే రిక్వస్టు చేయడం జరుగుతున్నది.

Mr. Deputy Speaker:- The Government is prepared to come to your rescue to the maximum extent.

డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి:- పత్రికలలో, టి.వి.లో, రేడియోలలో క్లియర్‌గా ఇచ్చారు. అన్నీ ఐ.డి. క్రాప్సే. ఇవన్నీ చూసుకొని రైతులు పంట వేశారు. పత్రికలలో, టి.వి.లలో చెప్పకపోతే రైతులు పంటలు వేయకపోయేవారు. అక్కడ వేరే సోర్స్ లేదు. కోట్లాది రూపాయలు నష్టపోతున్నారు. 200 క్యూసెక్స్ వరకు నీటిని వదలమని చెప్పాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక వదిలెయ్యండి.

శ్రీ కె. రోశయ్య:- నేను ఇందాకే చెప్పాను. ఇచ్చిన జి.ఓ.లను యధాతథంగా అమలుపరిచే దానికి కావలసిన చర్యలు తీసుకొంటాము. రైతుకు పంట నష్టం కలుగుతుందనే అవేదన వారితోపాటుగా నాకు కూడా వున్నది. కానీ మనం కాంపెన్‌జేషన్ యివ్వాలి అని అంటే ఎంత మేరకు సాధ్యం అవుతుంది. ఇది వరకు లాస్టు 5, 6 సంవత్సరాలలో ఇలా పంటలు పోయినప్పుడు ఎప్పుడయినా కాంపెన్‌జేషన్ ఇచ్చిన జి.ఓ.లు వుంటే తీసుకువస్తే ఎగ్జామిన్ చేస్తాము. అది అంత తేలిక అయిన మాట కాదు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇక కాలింగ్ అటెన్షన్ తీసుకుందాము.

## (2) కొల్లేరు నుండి సముద్రములోకి నీరు పోవుటకు రెండవ మార్గమును గూర్చి.

ముఖ్యమంత్రి తరఫున (శ్రీ కె. రోశయ్య):- తుఫాను అత్యవసర పునర్నిర్మాణ ప్రాజెక్టు క్రింద రాష్ట్రప్రభుత్వం, ప్రపంచబ్యాంకు, కొల్లేరు సరస్సు నుండి సముద్రం వరకు రెండవ ఔట్‌లెట్ ఏర్పాటుచేసే ప్రతిపాదనను మంజూరు చేయడంగాని, ఆమోదించడం గాని జరగలేదు.

కొల్లేరు నుండి ఉప్పుటేరు ఒక్కటే సముద్రంలోకి ప్రవహిస్తుందా. అది 39/6-330వ మైలువద్ద సముద్రంలో కలుస్తుంది. మిత్రా సంఘం నివేదిక ప్రకారం కొల్లేరు నుండి సముద్రంలోకి నీటి ప్రవాహపు విడుదలను మెరుగు పరచడానికిగాను 29/0వ మైలువద్ద ఒక స్ట్రెయిట్‌కట్‌ను త్రవ్వడం జరిగింది. అది చక్కగా పని చేస్తున్నది. అయితే, యెనమదుర్రు మురుగు కాలువకు వరదలు ఉధృతంగా వచ్చినప్పుడు ఈ మురుగు కాలువ నీరు ఉప్పుటేరు ద్వారా ప్రవహించడానికి బదులు అది నేరుగా స్ట్రెయిట్ కట్‌లోనికి ప్రవేశిస్తుంది. ఇందువల్ల ఉప్పుటేరు ద్వారా కొల్లేరు నుండి వచ్చే నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది. మిత్రా సంఘం సలహా మేరకు యెనమదుర్రు మురుగు కాలువను బాగుచేసే పనిని అమలుపరచనందువల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతున్నది.

(2) కొల్లేరు నుండి సముద్రములోకి నీరు పోవుటకు రెండవ మార్గమును గూర్చి.

తుఫాను అత్యవసర పునర్నిర్మాణ ప్రాజెక్టు క్రింద ప్రపంచ బ్యాంకు సహాయం కోసం మురుగు నీటిపారుదల అభివృద్ధి ప్రతిపాదనలను సమర్పిస్తూ భారీ సాగునీటి శాఖ చీఫ్ ఇంజనీరు పాత ఉప్పుటేరు మార్గానికి అభివృద్ధి పనులు చేయడానికి అదనంగా రెండవ స్ట్రెయిట్ కట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సముద్రంలోనికి 10,000 క్యూసెక్కుల నీటిని వదలడానికి రెండవ స్ట్రెయిట్ కట్‌ను ఏర్పాటుచేసే ఈ ప్రతిపాదనను యనమదుర్రు వరద నీరు త్వరితంగా ప్రవహించేటట్లు చూడటానికి సమర్పించడం జరిగింది. తుఫాను అత్యవసర పునర్నిర్మాణ ప్రాజెక్టులో ఈ ప్రతిపాదనను చేర్పించిన తరువాత సాంకేతిక పరిశీలన సంఘం నుండి ఒక సవివరమైన సాంకేతిక విశ్లేషణ నివేదికను కోరడం జరిగింది. ఉప్పుటేరుకు రెండవ స్ట్రెయిట్ కట్‌ను ఏర్పాటు చేయడంవల్ల ప్రయోజనం ఏదీ ఉండకపోగా, అది వాంఛనీయం కాదని కూడా ఆ సంఘం అభిప్రాయపడింది. సంఘం ఇంకా ఈ క్రింద తెలియజేసిన అభిప్రాయాలను కూడా వెల్లడించింది.

(1) 18,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేసే సామర్థ్యంగల యనమదుర్రు కాలువ 29/2వ మైలువద్ద ఉప్పుటేరులో కలుస్తుంది. ఈ ప్రదేశం సముద్రానికి 10 మైళ్ళ కంటే ఎక్కువ దూరంలో వుంది. బాగా పల్లంగా వుండడంవల్ల ఈ కాలువ నేరుగా మొదటి స్ట్రెయిట్ కట్‌లోకి ప్రవహిస్తుంది ఈ స్ట్రెయిట్ కట్ ఉప్పుటేరులో కలిసే ప్రదేశానికి ఎగువ భాగంలో సమారు 0.2 మైళ్ళ దూరంలో వుంది.

మొదటి స్ట్రెయిట్ కట్ ఎగువ భాగంలో ఉప్పుటేరులో నీటి ప్రవాహం వచ్చి చేరి కొల్లేరు ప్రాంతాన్ని ముంపుకు గురి చేస్తుంది. దీనివల్ల ఉప్పుటేరు దిగువ భాగంలో 29/2వ మైలు వద్ద సహజ సిద్ధమయిన నదీ ప్రవాహానికి అంతరాయం కలుగుతుంది. అందువల్ల గత కొన్ని సంవత్సరాలుగా విపరీతంగా ఒండ్రు పేరుకుపోయి, నౌకాయానానికి అంతరాయం ఏర్పడుతున్నది.

అందుచేత సంఘం ఈ క్రింది అభిప్రాయాలు వెలియిచ్చింది.

(ఎ) యనమదుర్రు కాలువ ఉప్పుటేరును 29/8వ మైలు వద్ద కలిసే విధంగా దానిని పటిష్టపరచాలి. ఈ పనిని మిత్రా సంఘం తమ నివేదికలో ఇదివరకే పేర్కొన్నప్పటికి ఇంతవరకు అమలు పరచలేదు. యనమదుర్రు కాలువ ఉప్పుటేరులో కలిసే ప్రదేశం వద్ద ఒక అడ్డుకట్టను నిర్మించాలి. దానివల్ల యనమదుర్రు కాలువలోని నీరు ఉప్పుటేరులోనికి నిరాటంకంగా ప్రవహించి సముద్రంలో కలిసేందుకు వీలవుతుంది.

(బి) రెండవ స్ట్రెయిట్ కట్‌వల్ల దాని దిగువ భాగంలో ఉప్పుటేరులో నీటి ప్రవాహం తగ్గిపోవడమే కాకుండా చిన్నగొల్లపాలెం దీవి చుట్టూ సుడిగుండాలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. అందువల్ల యనమదుర్రు కాలువను పటిష్టపరచిన తరువాత అది సముద్రంలో కలిసేంతవరకు ఉప్పుటేరు పాత మార్గంలో ప్రవహించేటట్లు చూడాలని సాంకేతిక సంఘం అభిప్రాయపడింది. ఇందుమూలంగా నౌకాయానం పునరుద్ధరించబడి, ఆ ప్రాంతంలోని ప్రజల జీవనోపాధి మెరుగు కాగలదు. ఆ ప్రాంతంలోని ప్రజలకు జీవనాధారంగా ఉన్న ఈ నది, వారి జీవన పరిస్థితులను మెరుగుపరచడమే కాకుండా, పర్యావరణాన్ని కాపాడుతూ సహజ సిద్ధంగా ప్రవహించగలదు.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- గౌరవ మంత్రిగారు ఇచ్చిన రిప్లయిలోనే ఈ రెండవ ఔట్‌లెట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను మంజూరు చేయడం కానీ, ఆమోదించడం కానీ జరగలేదు అని సెలవు యిచ్చారు. అలాగే ఇక్కడ చీఫ్ ఇంజనీర్ యెనమదుర్రు వరద నీరు త్వరితంగా ప్రవహించేటట్లు చూడడానికి సమర్పించడం జరిగింది. తుఫాను అత్యవసర పునర్నిర్మాణ ప్రాజెక్టులో ఈ ప్రతిపాదనను ఛేర్చించిన తరువాత సాంకేతిక పరిశీలన సంఘం నుంచి ఒక సాంకేతిక పరిశీలన సంఘాన్ని అప్పాయింట్‌చేసి దానిని తొలగించినట్లుగా అర్థం వచ్చేటట్లుగా చిత్రీకరించి ఇక్కడ స్టేట్‌మెంట్ ఇచ్చారు. It is a clear breach of privilege against the then Hon'ble Minister. అధ్యక్షా ఈ నోటు ఒకటి తయారుచేసి మరి ఆ నాడు చెన్నారెడ్డిగారు డెల్టా ప్రాంత శాసన సభ్యులందరిని పిలిచి ఈ వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ ప్రత్యేకంగా నా కృషి వల్ల వచ్చిందన్నారు. దాని మూలంగా ఈ డ్రైనేజ్ సిస్టం అంతా బాగు చేయవచ్చు. మరి వరల్డ్ బ్యాంక్ వారు వీరు కలసి ఏ, ఏ పనులు చేపట్టాలో అంతా తయారుచేసి మా ముందు పెడుతున్నాం అని చెప్పారు. అప్పుడు నేను అన్నాను. అయ్యా అంతా తయారుచేసి మా ముందు వుంచుతున్నాం అని అంటున్నారు, తయారుచేయక ముందే మా సలహా మేరకు తయారుచేసి వుంటే బాగుండేది. పోస్ట్‌మార్టమ్ చేసే పద్ధతి ఇప్పుడు ఎందుకు? ఆ సమయంలో మంత్రిగారు కూడా గుంటూరు జిల్లా నుంచి వచ్చి వున్నారు. మా సలహా మేరకు చేసి వుంటే బాగుండేదని నేను అన్నప్పుడు అవకాశం లేకపోయింది, వరల్డ్ బ్యాంక్ వారు తొందర పెట్టడంవలన వెంటనే నిర్ణయం తీసుకోవలసి వచ్చినందువలన ఫైనలైజ్ చేయడం జరిగిందని చెప్పి ఒక నోటు తయారుచేసి ఆ నోటు గౌరవనీయులైన చెన్నారెడ్డిగారు సమర్పించారు. నిజానికి అధ్యక్షా, ఈవేళ సి.ఆర్.పి. ప్రాజెక్ట్ వర్క్స్ చాలా బాగా జరుగుతున్నాయి. నేను ఒకరోజు 16 కిలో మీటర్లు, డ్రయిన్‌లో నడిచి పర్యటన చేశాను. ఒకరోజు 15 కిలోమీటర్లు, ఒకరోజు 5 కిలోమీటర్లు, నేను చూచినమేరకు వరల్డ్ బ్యాంక్ చేస్తున్న పనులు చాలా సంతృప్తికరంగా వున్నాయి అని రైతులు సంతోషం వ్యక్తపరిచారు. దీనికి సంబంధించిన అధికారులు ఎంతో స్పిరిట్యుయల్‌గా చేస్తూ, రైతులకు ఉపయోగకరంగా ఉందని తెలుపుతున్నారు. కానీ దీనిని ఎలా డైవర్ట్ చేసారంటే, సాంకేతిక సంఘం అపాయింట్ చేయడంలోనే రాజకీయం ఉంది. ఎవరో అభ్యంతరం చెప్పడంవలన దీనిని అపాయింట్ చేసి ఈ సెకండ్ స్ట్రెచ్ కట్‌ను లేకుండా చేయడం కోసమే ఈ ప్రయత్నం జరిగిందని నేను నిక్కచ్చిగా చెబుతున్నాను. అందుకే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అంటున్నాను. అంటే దీనిని ఎస్టాబ్లిష్ చేయడానికి మీరు కొంత సమయం ఎక్కువగా యివ్వాలి.

11.30 ఉ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాల్ ఎటెన్షన్ కదా. తొందరగా ముగించండి.

Sri D. Sivarama Raju:- Accordingly, the World Bank mission toured the 9 districts of Andhra Pradesh in the last week of June, 1990 and held discussions with the State Officials in July, 1990 to formulate various schemes. The Irrigation Department also formulated schemes to improve the system in these areas, proposals were finalised amounting to Rs. 458.3 crores for the Drainage Department."

"Out of the above, an amount of Rs. 46.66 crores for minor irrigation, Rs. 58.61 crores for major and medium irrigation and 124.75 crores for Drainage was considered by the World Bank Mission and cleared. అలాగే మేజర్ ఇరిగేషన్, అలాగే మీడియం ఇరిగేషన్ నేను చెబితే అధ్యక్షా, "The World Bank Mission after holding detailed dicussions with the officials and others have cleared the following amounts under each sector for loan assistance." క్లియర్ కూడా చేసింది. చేసిన తరువాత అధ్యక్షా, Out of the total assistance of Rs. 255.74 crores for irrigation section (Including Minor Irrigation under Panchayati Raj) and the sectoral break up given above, the following is the detailed break-up of drainage works.... 1. Improvement to major drains: East Godavari, West Godavari, Krishna, Guntur and Prakasam: Rs. 55.78 crores. Kondaveeti Vagu diversion into Krishna: Rs. 2.25 crores. Out fall sluice Kaza, Nakkala, West Kuklaleru and Bonteru: Rs. 1.50 crores. Second straight cut of Upputeru Rs. 19.20 crores. అంటే బ్రేకప్‌కు కూడా యాక్సెప్ట్ చేసింది. చేసిన తరువాత మొదటిది డిస్ట్రిక్ట్‌వైజ్ బ్రేకప్ తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం అని పాయింట్ నెం. 1లో చెప్పింది. ఆయన చెప్పారు. మేము చాలా తీవ్రంగా దీని ఇంపార్టెన్స్ గురించి, ఈ సబ్జెక్ట తీసుకువచ్చాము. ఇంతకంటే నగ్నసత్యం ఏమిటంటే అధ్యక్షా, "The following works are programmed to be taken up in the next three years i.e., 1991, 1992 and 1993 in each district. Major works like diversion of 1. Kondaveeti vagu, 2. Second straight cut to sea from Upputeru and 3. Tidal Banks and Flood Banks and Major Drains like Pedalanka Drain require three working seasons." ఈ 91, 92, 93 లలో ఈ వర్క్ కాదు కాబట్టి, ఈ సంవత్సరాలలో ఇప్పుడు చెప్పినవన్నీ పనిచేయాలనే Such works are shown in the year during which they are started. అని యిచ్చింది అధ్యక్షా, తూర్పు గోదావరి బ్రేకప్ యిస్తే, ఈ వెస్ట్ గోదావరి బ్రేకప్ 1990-91 నుండి స్టార్ట్ కావాల్సిన వర్క్స్ రాములేరు, పేదవాడు, వట్లూరు అంటూ వరుసగా సెకండ్ స్టేజ్‌లో ఐటమ్ నెం. 15 లో సెకండ్ స్టేజ్‌లో....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోర్టులో ఆర్గ్యూ చేసినట్లు చేస్తున్నారు.

శ్రీ డి. శివరామరాజు:- అయ్యా, అంతేమరి. లేకపోతే ఇది బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ కదా. ఐటమ్ నెం. 15 లో సెకండ్ స్టేజ్‌కి అది ఫైనలైజ్ అయింది. ఈ కన్‌క్లూజన్‌లోకూడా

ఏమి చెబుతారంటే The execution and improvement to Medium and Minor Drains is not included in the above programme.అని చెప్పారు. ఇవన్నీ ఒప్పుకొని ఈ మీడియం, మైనర్ వేరే స్కీమ్ అని కూడా ఆనాడు వాగ్దానం చేశారు. చేసిన తరువాత ఇప్పుడు మరి మంత్రిగారు సెలవిచ్చింది ఖచ్చితమయిన రాజకీయం. ఎందు కంటే ఖచ్చితంగా దీనికి ఎవరో కృష్ణా డిస్ట్రిక్ట్ చినగొల్లపాలెం, ఇది కృష్ణా బోర్డరు. దీనికోసం అభ్యంతరం చెప్పాలనే దానికోసం కమిటీ అపాయింట్ చేశారు. తరువాత వర్క్స ఎందుకు చేయలేదు? లేదనిపించడం కోసం అపాయింట్ చేయవలసిన అవసరం వచ్చిందే తప్ప వేరే ఏమీ లేదు. వర్క్ టేకప్ జరుగుతుంది నేను చెబుతున్నాను. ఈ అవుట్‌లెట్ పైనుండి త్రవ్వుకొని వస్తున్నారు. ఇది సముద్రంలోకి పోకుండా వుంటే వూళ్ళు మొత్తం మునిగి పోయే ప్రమాదం ఉంది. పశ్చిమగోదావరి వాళ్ళు పార్టీరహితంగా ఆలోచించాలి. సముద్రంలోకి పోయేదానికి అడ్డుకట్ట వేసి, మిగిలింది త్రవ్వినట్లు కనిపిస్తుంది. కాబట్టి నేను తమద్వారా ఈ ప్రభుత్వ దృష్టికి తెచ్చేది ఏమిటంటే, అందువలన గత కొన్ని సంవత్స రాలుగా విపరీతమయిన ఒండ్రు పేరుకుపోయి నౌకాయానానికి అంతరాయం ఏర్పడుతుందని మిత్రా కమిటీ ఏదో చెప్పిందనిపనిలేదు. ఇది పనిచేయకుండా ఈ నీరు అడ్డుకట్ట వేసి ఓల్డ్‌కోర్స్ మళ్ళీ ఓల్డ్‌కోర్సు నుండి ప్రవహింపచేస్తాము ఈ యనమదుర్రునుండి అని ఈ కవి హృదయం. అధ్యక్షా, కొల్లేరు నుండి వచ్చే ఉప్పుటేరు లెంగ్త్ 39/6 + 30 అని సెలవిచ్చారు. కానీ 290 దగ్గర ఫస్ట్ స్ట్రెయిట్ కట్ త్రవ్వారు. ఎనమదుర్రు నుండి డ్రెయిన్ వచ్చి ఉప్పుటేరులో పడుతుంది. ఇది కాకుండా స్ట్రెయిట్ కట్‌లోకి వెళ్ళిపోతుంది. అందుకోసం కొల్లేరు నుండి వచ్చే నీరు అబ్‌స్ట్రక్ట్ కాబడుతుంది. నిజం కూడా అంతే. మేము కూడా ఒప్పుకుంటాము. మమ్మల్ని సాటిస్ఫై చేయడంకోసం అడ్డుకట్ట వేసి 29/2 దగ్గర ఈ ఎనమదుర్రు వెళ్ళి ఉప్పుటేరులో కలుస్తుంది. రెండు ఫర్లాంగులు వెళ్ళి స్ట్రెయిట్ కట్‌గా వెళ్ళిపోతుంది. అలాకాకుండా 29/8 దగ్గర 29/2 ఇవతల కలిసే బదులు 8 ఫర్లాంగులు క్రిందకు దింపి ఉప్పుటేరు కలిపి అడ్డుకట్ట వేసి సముద్రంలో కలుపుదామని ఈ కవిహృదయం. అయ్యా, మేము మన లెజిస్లేటర్లం, ఎం.పి.లు అందరం ఒక లాంచి తీసుకొని మొత్తం ట్రావెల్‌చేశాము. ఆ కోర్సు పాడైపోయింది. దీనిక్రింద విచిత్రంగా ఒకటి రాస్తున్నారు. ఎనమదుర్రు డ్రెయిన్ త్రవ్వడం మూలాన లాభం జరుగుతుంది అని. మీ వాళ్ళు కూడా అంగీకరించారు. ఎనమదుర్రు డ్రెయిన్ త్రవ్వితే ఎక్కువ నీరు వస్తుంది. త్రవ్వకముందే ఈ ప్రమాదం వస్తే త్రవ్వితే ఎంత ప్రమాదం వస్తుంది? దీనికన్నా మూడు రెట్లు ప్రమాదం ఎక్కువయ్యే అవకాశం ఉంది. మమ్మల్ని చినగొల్లపాలెం వాళ్ళను కూర్చోబెట్టి ఎవరికీ నష్టంలేని పద్ధతిగా, ఫస్ట్ స్ట్రెయిట్ కట్‌కు బాగానే ఫండ్స్ ఎలాట్ చేశారు. మరి రెండు ఫర్లాంగులు వెళ్ళి కలిసేదానికి యివతల స్ట్రెయిట్ కట్ సముద్రానికి యిస్తే ఈ వరల్డ్ బ్యాంక్ నుండి వచ్చిన ఎయిడ్ అంతా సద్వినియోగం కావడానికి అవకాశం ఉంది. మిత్రా కమీషన్ రికమండేషన్స్, అందరికీ అందులో ఉపయోగాలు వున్నాయి. వారి అభ్యంతరాల మేరకు మమ్మల్ని, మా జిల్లాను ప్రత్యేకించి ఇది ముంపు జిల్లాగా తయారుచేసేదానికి మాత్రమే ఈ నోట్ తయారుచేశారు. ఇది న్యాయం కాదు. ధర్మం కాదు. మా జిల్లా ధాన్యాగారంగా పిలువబడుతున్న జిల్లా. దీనికి ఇంత ముప్పు తీసుకు వస్తే ఆ జిల్లావాసులు క్షమించరు కాబట్టి ఈ సెకండ్ స్ట్రెయిట్‌కట్ ప్రతిపాదన తీసివేయ

11 30 ఉ. దానికి వీలులేదు. ఇప్పుడు ఉన్న స్ట్రెయిటకట్ ప్రక్కన ఇంకో స్ట్రెయిట్ కట్ ప్రత్యేకంగా యిచ్చినట్లైతే అనుకొన్నప్రకారం మా జిల్లా ప్రజలు సంతోషిస్తారు. ఇప్పుడు దానిని మాడిఫై చేసి, స్టేట్‌మెంటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):— అధ్యక్షా, మొట్టమొదట మిత్రా కమిటీ సిఫార్సు ప్రకారం స్ట్రెయిట్‌కట్ రావడం జరిగింది. 1983 నుంచి ప్రతి సంవత్సరం కూడా ఎనమదుర్రు కాలువవల్ల మొత్తం జిల్లాలో సగం ప్రాంతం మునిగిపోతున్నది. అప్పుడు ఎనముదుర్రు కాలువ వరద తగ్గించడానికికోసం 1975లో శ్రీ వెంగళరావుగారు మిత్రా కమిటీ సిఫార్సు ప్రకారం దీనిని ఏవిధంగా అరికట్టాలనే ఉద్దేశంతో ఎర్రకాలువ ప్రాజెక్టు శాంక్షన్ చేశారు. దాని మీద పది కోట్లో 12 కోట్లో ఖర్చు పెట్టారు. అయితే ప్రతి సంవత్సరం వరదలు వస్తున్నాయి. మా జిల్లా శాసనసభ్యులు జిల్లా ప్రజలు కూడా ఎన్.టి. రామారావుగారిని ఈ ప్రాజెక్టు పూర్తిచేయకపోతే ఈ మొత్తం జిల్లా మునిగి పోతుంది అని మొత్తం జిల్లా కోరడం జరిగింది. ఆయన మూడు కోట్ల రూపాయలు శాంక్షన్ చేసి ఆ ప్రాజెక్టును ఒక సంవత్సరంలో పూర్తిచేసే ఉద్దేశ్యంతో దానిని పూర్తి చేయడం జరిగింది. అయితే 1987లో మళ్లా వర్షాలు కురిసినాయి. ప్రాజెక్టు పూర్తి అయినా సరే మళ్లీ ఎనమదుర్రు కాలువకు పూర్తిగా వరదలు వచ్చి మళ్లీ జిల్లాలో ఆ ప్రాంతం మునిగిపోవడం జరిగింది. అప్పుడు మళ్లీ దీనిని ఏరకంగా అరికట్టాలి ఈ జిల్లా ప్రతి సంవత్సరం మునిగిపోతుందని చెప్పి రిక్వెస్టు చేశారు. శ్రీ ఎన్.టి. రామారావుగారు శ్రీ శివరామకృష్ణయ్యను వరదలనుంచి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజలను ఎలా కాపాడాలి అని పరిశీలించి డిటేల్డుగా ఇన్‌వెస్టిగేషన్ చేసి రిపోర్టు యివ్వమని అడిగారు. ఆయన కూడా డిటేల్డుగా ఇన్వెస్టిగేషన్ చేసి రెండవ స్ట్రెయిట్‌కట్ కంపల్‌సరిగా ఉండాలి. రెండవ స్ట్రెయిట్‌కట్ లేకుండా ఈ జిల్లాను కాపాడలేము. 200 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది. అందుచేత రెండవ స్ట్రెయిట్‌కట్ శాంక్షన్ చేయాలి అని చెప్పి ఆయన ఇన్వెస్టి గేషన్ రిపోర్టులో తెలియచేయడం జరిగింది. అంతలోకి 1990లో సైక్లోన్ రావడం శ్రీ. చెన్నారెడ్డిగారు ప్రయత్నంచేసి ప్రపంచ బ్యాంకు నుంచి రుణసహాయం తీసుకురావడం జరిగింది. అప్పుడు ప్రత్యేకంగా మరి పశ్చిమ గోదావరి జిల్లాను ముంపునుండి కాపాడాలనే ఉద్దేశ్యంతో ఆయన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరిగింది. మేము అందరం కూడా చాలా సంతోషించాము. పశ్చిమగోదావరి జిల్లా వాసులం ముంపు నివారణ పోయింది అనుకొన్నాము. అప్పుడు డిపార్టుమెంటును కన్‌సల్టుచేసి శాసనసభ్యులను వారు సంప్రదించక ఎంతో కంగారుగా చేశారు. అన్నీ శాంక్షన్ చేశారు. రెండవ స్ట్రెయిట్‌కట్ చేశారు. ఓల్డు కోర్సు శాంక్షన్ చేశారు. మురుగు కాలువలు అన్నీ శాంక్షన్ చేయడం జరిగింది. తరువాత అబ్‌జెక్షన్ వచ్చింది ఏమిటంటే సెకండు స్ట్రెయిట్‌కట్‌ను మొట్టమొదట స్ట్రెయిట్‌కట్‌ను దగ్గర ప్రక్కన పెట్టకుండా దూరంగా వెళ్లి చిన్నగొల్లపాలెం దగ్గర ఊరు ప్రక్కనపెట్టారు. న్యాయంగా స్ట్రెయిట్‌కట్ తవ్వితే అధికారులు నిర్ణయించిన ప్రకారం స్ట్రెయిట్‌కట్‌ను త్రవ్వితే చిలగొల్లపాలెం పోయే మాట నిజం. అందుచేత కృష్ణా జిల్లా వాళ్లు అబ్‌జెక్షన్ చెప్పారు. మాకోరిక ఏమిటంటే మీరు పైనుంచి తీసుకువచ్చిన నీరును మీరు క్రిందకు

ఏరకంగా పంపుతారు? మాకు చినగొల్లపాలెం దగ్గర సెకండు స్ట్రెయిట్‌కట్ తవ్వాలని మా జిల్లా ప్రజలకు కూడా కోరిక లేదు. ఎందుచేత అంటే మా నీరు క్రిందకు పంపించడానికి మీరు ఏవిధమైన చర్యలు తీసుకొంటున్నారు. శ్రీ జనార్ధనరెడ్డిగారు వచ్చిన తరువాత ఒక మాట అన్నారు ఆలోచించి దీనివలన నష్టం లేకుండా చేస్తామని చెప్పారు. మొత్తం జిల్లా మునిగిపోతుంది 200 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది ప్రతి సంవత్సరం. అప్పుడు శ్రీ జనార్ధనరెడ్డిగారిని కోరాము. కోరితే వారు ఏమిఅన్నారు అంటే టెక్నికల్ కమిటీ చేశాము ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఆలోచించి ఆ నీటిని ఏరకంగా పంపించాలని ఆలోచిస్తామని చెప్పారు. మేము అందరం అంగీకరించాము. అయితే యిప్పటివరకు ఓల్డు కోర్సు క్రింద 10 కోట్లు శాంక్షన్ చేశారు. ఎనమదుర్రు ఓల్డు కోర్సుకు పంపించి ఓల్డు కోర్సు నుంచి ఒరిజనలుగా పూర్వం దారినుండి పంపించాలని పదికోట్లు శాంక్షన్ చేశారు. అయితే యిప్పటికే పనికూడా ప్రారంభించలేదు. తరువాత ఏమి చేశారంటే ఎనుమదుర్రు కాలువను ఫస్టు స్ట్రెయిట్‌కట్ కాలువ కాకుండా ముందు డైవర్షన్‌చేసి దాంట్లోకి పంపాలని చెప్పి పంపించి అప్పుడు ఓల్డు కోర్సు రివైజ్ చేస్తామని చెప్పారు. టెక్నికల్ కమిటీ ప్రభుత్వముయొక్క నిర్ణయం ప్రకారం రిపోర్టు తీసుకువచ్చారు. ఎనమదుర్రు కాలువ ఒరిజనల్‌గా అనుకొన్నది కూడా మొత్తం పశ్చిమ గోదావరి మునిగేటటువంటి పరిస్థితి. దానిని డైవర్షన్ యివ్వడానికి వీలులేదు. దానిని ఒరిజనల్‌గా ఎక్కడైతే పంపించాలని కాని అవసరమైతే సెకండ్ స్ట్రెయిట్‌కట్ ఫస్టు స్ట్రెయిట్‌కట్ ప్రక్కనే వారు యివ్వడం కాని ఫస్టు స్ట్రెయిట్‌కట్ రెట్టింపు వెడల్పు చేసి దానిని సముద్రములోకి నిదానంగా పంపించాలని కాని డైవర్షన్ యిస్తే మాత్రం ముంచేస్తుంది పైవరకు కూడా. ప్రపోజ్ చేసినటువంటి ఫస్టు స్ట్రెయిట్‌కట్ 30 మీటర్ల వెడల్పు 10 మీటర్ల లోతులో తవ్వారు. అయితే అప్పుడు సముద్రానికి బాగా వచ్చి అవనిగడ్డ మునిగిపోయింది. అప్పుడు వచ్చి దీనిని కొట్టేసింది. కొట్టేసిన తరువాత మరొకప్పుడు తొందరగా వచ్చింది. అప్పుడు ఎనుమదుర్రు కాలువకు వరద వచ్చింది. 30-మీటర్లు వెడల్పు చేసిన ఫస్టు స్ట్రెయిట్‌కట్ 120 మీటర్లు చేసింది. లోతు 30 మీటర్లు చేసింది. అందుచేత ఎనమదుర్రు కాలువను ఎక్కడ అడ్డుకొన్న మొత్తం పశ్చిమగోదావరి జిల్లా ముంచేసేటటువంటి పరిస్థితి అధ్యక్షా. అందుచేత మీరు ఈవేళ పైనుంచి 13 మురుగు కాలువలు మాత్రం పశ్చిమ గోదావరి జిల్లాలో నుంచి కొల్లేరులోకి తవ్వారు. ఈవేళ డైరక్టుగా అప్ ల్యాండ్ నుంచి వచ్చేటటువంటి మురుగు కాలవ ఎనమదుర్రు మురుగు కాలువనీటిని ఉప్పుటేరులోకి తీసుకువస్తారు ప్రపంచ బ్యాంకు నిధులతో తవ్వుతున్నారు. జిల్లాలో అందరు రైతులు సంతోషిస్తున్నారు. అయితే దీనిని సముద్రంలోకి పంపేటటువంటి మార్గంలేకపోతే మొత్తం మళ్ళీ జిల్లా మునిగిపోయేటటువంటి పరిస్థితి ఉంది. ఎందుచేత అంటే 1975లో శ్రీ జలగం వెంగళరావుగారు ఈ ఎర్రకాలువ ప్రాజెక్టు కట్టేనాటికి ఇవ్వాల్టికి కూడా మీరు కరెంటు సబ్సిడీ యివ్వినందువల్ల పైన అప్‌ల్యాండ్ ఈవేళ డెల్టా అయిపోయింది. మాకు పైనుంచి విపరీతముగా రెట్టింపు నీరు వస్తుంది. అందుచేత ఔటులెట్‌ను సరిగా పంపించకపోతే పశ్చిమగోదావరి జిల్లా యింతవరకు నెల రోజులలో మునిగిపోయేది రెండు రోజులలోనే మునిగిపోయే పరిస్థితి ఉంది. ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే మీరు ఏదో కమిటీ వేసి ఏదో చేశాము అనే పరిస్థితి కాకుండా యదార్థపరిస్థితి పైనుంచి ఎంతనీరు వస్తుంది ఉప్పుటేరునుంచి ఎంత నీరు

వస్తుంది ఎనమదుర్రు నుంచి ఎంత నీరు వస్తుంది గొంతేరు నుంచి ఎంత నీరు వస్తుంది లేకపోతే బొంటారుకాలువ నుంచి ఎంత నీరు వస్తుంది అనేటటువంటి ఇన్‌వెస్టిగేషన్ చేసి ఆ నీటిని క్రిందకు ఎలా పంపించాలి అనేది న్యాయమైనటువంటి నిర్ణయం తీసుకోవాలి. కాని కమిటీ పంపించిన రిపోర్టు ప్రకారంగా చేస్తామని అంటే ఉన్న వందల కోట్ల రూపాయలు కూడా మీరు ప్రత్యేకంగా జిల్లాలో ఉండేటటువంటి రైతులను జిల్లాలోని గ్రామాలను ముంచడానికి ప్రయత్నం జరుగుతున్నది కాని యదార్థంగా నీరు క్రిందకు వెళ్ళడానికి జరగదు. మీరు యిప్పటికైనా మిత్రా కమిటీ రిపోర్టు చూడండి శ్రీ శివరామకృష్ణయ్యగారి రిపోర్టు చూడండి దానినిబట్టి న్యాయమైన నిర్ణయం తీసుకోండి. చినగొల్లపాలెం ముంచేయమని మేము చెప్పలేదు. పోనీ వారికి అభ్యంతరము వస్తే యింకో రకంగా దానిని పంపించే ఏర్పాటుచేయండి. ఏర్పాటుచేయడం అంటే మీరు నీరు సముద్రంలోకి ఎక్కడా ముంపులేకుండా పంపించాలి అనేదే మా కోరిక.

శ్రీ డి. రాజగోపాల్:- అధ్యక్షా ఈ సమస్య చాలా సున్నితమైన సమస్య చాలా ముఖ్యమైన సమస్య రెండవ స్ట్రెయిట్‌కట్ ఒక జిల్లాకు సంబంధించిన విషయం కాదు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన విషయము ఇది. రాష్ట్ర అభివృద్ధిలో ఒక భాగం. కాని మొదట వరల్డ్ బ్యాంకు యిచ్చిన లిస్టులో ఈ సెకండు స్ట్రెయిట్‌కట్‌కు ఆల్‌రెడీ మనీ గ్రాంటుచేసి లిస్టులో పెడితే కేవలం కృష్ణా జిల్లా వాళ్ళు ఒత్తిడిచేయడం టెక్నికల్ కమిటీ పేరు మీద రెండవ స్ట్రెయిట్‌కట్ వల్ల చినగొల్లపాలెం నష్టపోతుంది కాబట్టి అక్కడ ఆపు చేయాలని వారు అడ్డుపెట్టడం కూడా జరిగింది. అంతే కాని వారికి తెలుసు మాకు తెలుసు అది వాస్తవం కూడా. రెండవ స్ట్రెయిట్‌కట్ తవ్వడంవల్ల చినగొల్లపాలెం చాలా నష్టపోతుంది అందులో సమస్యలేదు. అది మేము కూడా ఒప్పుకొంటున్నాము. అదే సందర్భంగా ఏది అయితే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈనాడు వరల్డ్ బ్యాంక్ నిధులతో చక్కటి డ్రైనేజి వర్కు చేపడుతున్నారో రైతులకు పేద ప్రజలకు నష్టం జరగకుండా సవ్యంగా జరగాలంటే ఖచ్చితంగా స్పిల్ నుంచి వచ్చిన నీరును సముద్రంలోకి పంపించాలి. ఆ సముద్రంలోకి పంపించాలంటే యిందుకు ఫస్టు స్ట్రెయిట్‌కట్ ఉంది అది పనిచేస్తుంది. రెండవ స్ట్రెయిట్‌కట్ కాకుండా ఓల్డ్‌కోర్సు ఉంది కాబట్టి ఓల్డుకోర్సు నుంచి డ్రా చేస్తే మంచిది అని సలహా యివ్వడం జరిగింది. మాజిల్లా కాంగ్రెసు పార్టీ సి.పి.ఎమ్., టి.డి.పి. ఎం.ఎల్.ఏలు, కలెక్టరు సంబంధిత ఇంజనీరింగు అధికారులు అందరం కలసి వెళ్ళాము. వారు చెప్పింది ఏమిటంటే ఫస్టు స్ట్రెయిట్‌కట్ 30 అడుగులలోతు వుంది యిప్పుడు ప్రస్తుతానికి 30 అడుగులు లోతున్నటువంటి సందర్భంగానే వాటర్ లాగ లేక పోతున్నది. కాని ఓల్డుకోర్సు ఈనాడు ఆలోతు కాంపెన్‌సేషన్ చేస్తే 10 అడుగులు మాత్రమే
11.50 లోతు ఉంది. అంటే ఒక లాంచీ కూడా ఓల్డ్ కోర్సులో పోయే పరిస్థితి లేదు. అలాంటిది,
మ. ఫస్ట్ స్ట్రెయిట్ కట్ మాదిరిగా ఓల్డు కోర్సు గనుక వాటరు లాగాలంటే సముద్రములోకి 30 అడుగులపైన లోతు త్రవ్వాలి. 30 అడుగులపైన యీ ఓల్డ్ కోర్సు త్రవ్వాలంటే కొన్ని వందల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అక్కడ యింజనీర్లు చెప్పడం జరిగింది. ఆ టెక్నికల్ పాయింట్సును తీసుకోకుండా - వాస్తవంగా వారు ఏమి చెప్పారంటే రెండవ స్ట్రెయిట్ కట్ త్రవ్వడం వల్ల చిన్న గొల్లపాలెం సరిగ్గా వూరు మధ్యలో పోతుంది,

వంద, వంద యాభై ఎకరాలు ఆ వూరు నష్టపోతుంది అని – మేము కూడా చూశాము, కొబ్బరి మొక్కలు కొట్టి తీసివేయాలి – కాని వాస్తవంగా ఏదైతే యీనాడు రాష్ట్ర ప్రభుత్వం ఆశించి రెండవ స్ట్రెయిట్ కట్ వరల్డ్ బ్యాంకు సహాయముతో చేస్తుందో అది సఫలీకృతం కావాలంటే ఖచ్చితంగా పైనుండి వచ్చిన వాటరును సముద్రములోకి పంపించాలి. పంపించాలంటే ఏమి చేయాలనేది సీరియస్‌గా ఆలోచించి, అవసరమైతే అటు వెస్ట్ గోదావరి ఎం.ఎల్.ఏ.లతో యిటు కృష్ణా జిల్లా ఎం.ఎల్.ఏ.లతో – కొంత వాస్తవ దృష్టితో ఆలోచించే వారితో – మీటింగు పెట్టి యింజనీరింగు అధికారులను మరలా కూర్చోబెట్టి సామరస్యంగా చేయడానికి చూడాలి. ఇది రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన విషయము. కేవలం వెస్ట్ గోదావరి సమస్య కాదు, కృష్ణా జిల్లా సమస్య కాదు, కొల్లేరు సమస్య కాదు. రాష్ట్రాభివృద్ధిలో యిదొక భాగం. అంతేగాని కృష్ణా జిల్లా వారు వద్దు అని వెస్ట్ గోదావరి జిల్లా వారు కావాలనే ధోరణితో పోకూడదు. ముఖ్యమంత్రిగారికి మంత్రిగారికి చెప్పేదేమంటే – సెకండ్ స్ట్రెయిట్‌కట్ కావాలా వద్దా? వచ్చినటువంటి వాటరును ఎట్లా మళ్లించాలి? రైతుల శ్రేయస్సును దృష్టిలోపెట్టుకోవాలి, రైతులకు నష్టం జరుగకుండా వుండేందుకు యిప్పటికైనా మరలా కృష్ణా జిల్లా శాసనసభ్యులతో, వెస్ట్ గోదావరి జిల్లా శాసనసభ్యులతో ఒక మీటింగు పెట్టండి, యింజనీరింగు అధికారులను పిలవండి, టెక్నికల్ ఎక్స్‌పర్టును పిలవండి. ముఖ్యమంత్రిగారి సమక్షములో పెట్టండి. అవసరమైతే మీరు రండి; యీ అసెంబ్లీ అయిన తరువాత, చూపిస్తాము, అక్కడ వున్న యిబ్బందులు చెబుతాము. ఇప్పుడు యిచ్చినటువంటి రిపోర్టు ప్రకారము పనులు చేస్తే ఎన్ని వందల కోట్లు ఖర్చు పెట్టినా వృథా తప్ప వాస్తవంగా వచ్చినటువంటి కొల్లేరు వాటరు వల్ల గాని ఉప్పుటేరు వాటరు వల్ల గాని మా కొల్లేరు మునుగుతుంది. కృష్ణా జిల్లా వాటరు వచ్చి కొల్లేరు వాటరుతో పోవాలంటే ఏమి చేయాలి? సముద్రములోకి మళ్లించాలి. మీ జిల్లాను మీరు కాపాడుకుంటున్నారు. ఈనాడు పశ్చిమ గోదావరి జిల్లా 225 కోట్లు సంవత్సరానికి వ్యవసాయం ద్వారా మీకు ఆదాయం యిస్తూ వుంటే కేవలం కృష్ణా జిల్లా అనే ఫీలింగుతో గాకుండా మరలా మీరు అవసరం అయితే అసెంబ్లీ అయిన తరువాత మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు, మమ్ములను పిలువండి, డైరక్ట్‌గా మనమందరం ప్రయాణం చేద్దాము. అక్కడ మీకు ఎక్స్‌ప్లేన్ చేస్తాము. అప్పుడు వాస్తవంగా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవడం సరైనది తప్ప యిప్పుడు యీ నోటీసు ప్రకారము తెలిపినట్లు సెకండ్ స్ట్రెయిట్ కట్ వద్దు అని ఆలోచించడం తప్పు. రెండవ విషయం ఏమంటే, చిన్న గొల్లపాలెంకు నష్టం జరుగుతుంది. చిన్న గొల్లపాలెంకు నష్టం జరుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయండి. వరల్డ్ బ్యాంకు నిధులు వస్తాయి – అవసరమైతే ఎంత నష్టం అయినా చెల్లించి వేరే చోట ప్రత్యామ్నాయంగా వారికి యిండ్లు కట్టవలసిన అవసరం కూడ వుంది. మూడవ విషయం. ఈనాడు వెస్ట్ గోదావరి మరియు కృష్ణా జిల్లాల రైతులు ఎవరు కూడ ముంపుకు గురి గాకుండా పంటలను కాపాడుకోవాలంటే ఖచ్చితంగా యీ వాటరును క్రింద సముద్రంలోకి తీసుకుపోవాలి, అట్లా తీసుకుపోవాలంటే రెండవ స్ట్రెయిట్‌కట్ అవసరం వుందని అంతకు ముందు యింజనీర్లు చెప్పి వున్నారు. మళ్లీ యీ టెక్నికల్ కమిటీని వేసిన తరువాత వారు నిర్ణయం మార్చుకున్నారు. మరొకసారి మా అపీలు ఏమంటే – ప్రభుత్వం యీ

విషయములో సర్కైన విధంగా చేయకపోతే రైతులకు నష్టం జరుగుతుంది. వెస్ట్ గోదావరిలో, కృష్ణా జిల్లాలో నష్టం జరిగితే దానికి యీ రాష్ట్ర ప్రభుత్వం, యీ ముఖ్య మంత్రిగారు, మంత్రివర్గం బాధ్యత వహించవలసిన అవసరం వుంటుంది. ఇప్పటికైనా మరొకసారి రెండు జిల్లాల శాసనసభ్యుల మీటింగు పెట్టండి, మీరు రండి, మీరు స్పష్టంగా చూడండి అని చెబుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నాకు టెక్నికల్ నాలెడ్జి లేకపోయినప్పటికి కూడ నా వద్ద వున్న సమాచారమును ఆధారము చేసుకొని కొన్ని విషయాలు సభలో మనవిచేయాలి. మొట్టమొదటి మాట ఏమంటే – ప్రతీది రాజకీయ దృక్పథముతో చూచి యిదేదో కృష్ణా జిల్లా వారు వత్తిడి తెస్తే యిలా చేసారంటే – ఉదాహరణకు రాజగోపాల్‌గారు గాని శివరామ రాజుగారు గాని చెప్పినట్లుగా దానిని మార్చి సెకండ్ స్ట్రెయిట్‌కట్ మంచిదే అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే సర్కైన పరిశీలన చేసిన తరువాత, కృష్ణా జిల్లా వారు వచ్చి మీరు వెస్ట్ గోదావరి వారు వత్తిడి చేస్తే లొంగిపోయారంటే అది సబబు కాదు. రాష్ట్ర ప్రభుత్వం వారి వత్తిడికి లొంగడం లేదు, వీరి వత్తిడికి లొంగడం లేదు. వత్తిడులకు అతీతంగా టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ తీసుకొని బహుళ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని మాత్రమే నిర్ణయాలు చేస్తాము. మరోరకంగా చేయము; అని స్పష్టంగా మనవి చేస్తున్నాను. నేను వివరాల్లోకి వెళ్లబోయే ముందు ఒక మాట చెబుతాను. బహుశ: వారికి గుర్తు వుండి వుంటుంది. లాస్ట్ క్వార్టర్ ఆఫ్ 1991 లో ముఖ్యమంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి వీరందరితో కూడ చర్చలు చేసి ఒక హామీ కూడ యిచ్చారు. యిప్పుడు యీ రకంగా చేద్దాము, ఒక సంవత్సరం వాచ్ చేద్దాము, అది పర్పస్ సర్వ్ చేయడములో టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు ఒపీనియన్ సవ్యంగా లేదు, మనం ఆశించిన ఫలితం రావడం లేదంటే తప్పకుండా స్ట్రెయిట్ కట్ విషయం ఆలోచిద్దామనే మాట చెప్పివారు హామీ కూడ యివ్వడం జరిగింది. అందువల్ల ప్రభుత్వం ఓపెన్‌గానే వుంది. ఎవరివైపు మొగ్గడం గాని ఎవరికి అన్యాయం చేయడం గాని కానే కాదు. బ్రహ్మాండమైన పంటలు పండించే వెస్ట్ గోదావరికి అన్యాయం చేసే దురుద్దేశం గాని చెడు తలంపుగాని యీ రాష్ట్ర ప్రభుత్వానికి కాదు ఎవరికి కూడ వుండడానికి వీలులేదు. అలాగే మిగిలిన ప్రాంతాలకు కూడ. దీనిలో వున్న సబ్జెక్ట్ ఒకటే. రాజుగారు ఒక మాట అన్నారు. టెక్నికల్ మానిటరింగ్ కమిటీ అనేది యీ ఒక్క వర్కు కొరకే వేశారని – దయచేసి అది వారి మనస్సు నుండి తీసి వేయాలని కోరుతున్నాను. ఈ ఒక్క వర్కు కొరకే కాదు – అలాంటి అనేకమైనటువంటి వర్కుస వారు ఎగ్జామిన్ చేయడానికి వుంది – ఇటీజ్ టూ, ఛీఫ్ ఇంజనీరుగారు మొట్ట మొదట ప్రపోజలు పంపించారు. ఆనాడు ప్రభుత్వం మనకు యీ శాసనసభలో అందచేసిన నివేదికలో యిలాంటి ప్రతిపాదన వుంది, ముందుకు తీసుకుపోతున్నాము, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడ యివ్వడం జరిగిందని చెప్పారు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన తరువాత వర్కును టెక్నికల్ ఎక్స్‌పర్ట్సుకు రెఫర్ చేయడములో అశాస్త్రీయంగాని తప్పు గాని మరొకటి గాని కాదు. అయితే టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు కమిటీలో వున్నవారు రాజకీయాలతో సంబంధం వున్నవారు కాదు. హైలీ క్వాలిఫైడ్ పీపుల్ వున్నారు. వారు యిచ్చిన నివేదికను ఒకసారి చదివి వినిపిస్తాను. వారి సెకండ్ రిపోర్టులో అనేక వర్కుస మిగతావి కూడ వున్నవి. వాటి

గురించి కూడ యిచ్చారు. కావాలంటే దయచేసి చూడండి. ఈ ఒక్క వర్కు కాదు. ఉప్పుటేరు గురించి ఏమన్నారంటే – ఉప్పుటేరు స్ట్రెయిట్‌కట్ – The Experts felt that the second straight cut to Upputeru would not help and it is not desirable. Streamlining of Yenamadurru drain down-stream may have to be studies further. This is in the Second Report. అలాగే వారు మరొక ఫోర్త్ రిపోర్టు యిచ్చారు. దానిలో ఏమన్నారంటే The Chief Engineer has proposed the second straight cut from so and so mile to.... with Upputeru course with a view to pass the Yenamadurru drain waters into the sea without entering into the existing first straight cut. The proposed straight second straight cut passes through Chinnagollupalem village. The Chief Engineer has further proposed the streamlining of the Yenamadurru line drain and also deepening Upputeru, the old course from mile 29/0 to Mile 39/6 plus 330. The cost of the above proposals is estimated at Rs. 19 crores and 23 lakhs. నేను మనవిచేసేది – ఈ ఎక్స్‌పర్ట్సు కమిటీ కేవలం దానిని ఉద్దేశించి మార్చడానికి గాని సెకండ్ స్ట్రెయిట్ కట్ లేకుండా చేయాలనే దురుద్దేశముతో గాని ఏర్పాటు అయిందనే భావన తమకు వుండకూడదు. వారి ద్వారా సభ్యులకు కలగడం బయటి వారికి కలగడం న్యాయం కాదు. That is not correct. ఈ ఎక్స్‌పర్ట్సు కమిటీ అనేది అనేకమైనటువంటి వర్కు్సు రెవ్యూ చేయడానికి ఏర్పాటు అయింది. వారు ఏమన్నారంటే, యిది నా మాట కాదు. వారు చెప్పింది ఏమంటే, సెకండ్ స్ట్రెయిట్ కట్ లేకుండా వున్నందువలన కొన్ని అదనమైనటువంటి ప్రయోజనాలు వుంటాయని – ల్యాండ్ ఎక్విజిషన్ పని వుండదని చెప్పారు. It is better - because the same objective will be achieved. వారి రిపోర్టు ప్రకారము. అంతేకాకుండా it will not aggrevate the erosion of Chinnagollupalem. It will help navigation and also establishes the old course after flow of Upputeru. వారి టెక్నికల్ ఒపీనియన్ చెప్పిన మాట చెబుతున్నాను. ఏమైనప్పటికీ మరొకసారి మనవిచేసేది – యీ ప్రభుత్వానికి ఎటువంటి దురుద్దేశం లేదు, ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆ ప్రాంతం రైతాంగం అందరికి కూడ – కొల్లేరు ప్రాంతములో వున్నటువంటి వారికి – కొల్లేరు కూడ ఒక జిల్లాకు పరిమితం అయినటువంటిది కాదు. వెస్టు గోదావరి, కృష్ణా జిల్లాల మధ్యన వుంది అనుసంధానముగా వుంది. టు థర్డ్స్ వెస్టు గోదావరి అయితే వన్ థర్డ్ కృష్ణా జిల్లాలో వుంది. కొల్లేరు ముంపు వస్తే అందరికి నష్టం వస్తుంది. అందుకని అందరికి శాశ్వతమైనటువంటి ప్రయోజనం కలిగించాలి. ఏమైనా ఒక నిర్ణయం తీసుకుంటే దానికి రాజకీయాలను ముడిపెట్టి, ఆపాదించి నిందించడానికి ప్రయత్నం చేయడం న్యాయం కాదు. ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిగారికి గాని యీ ప్రభుత్వానికి గాని కృష్ణా జిల్లా వారికి ఏదో సహాయం చేయాలని, వెస్టు గోదావరికి అన్యాయం చేయాలని గాని, వెస్టు గోదావరి వారు, శివరామరాజుగారి లాంటి వారు గట్టిగా అరిస్తే కృష్ణా జిల్లాకు అన్యాయం చేయాలనే

తలంపుగాని లేదు. అందరికి న్యాయం చేయడం అనేది టెక్నికల్ ఒపీనియన్ బేస్ చేసుకొని చేస్తున్నాము. ఏమైనా మా ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. There is no ambiguity - ఇలా చేద్దాము, అది వాచ్ చేసిన తరువాత అది ప్రయోజనకరంగా లేదంటే అవసరం అనుకుంటే We will consider second thought about straight cut అనే మాట కూడ చెప్పారు. దయచేసి ఇంతటితో వదిలివేయాలని మనవిచేస్తున్నాను.

12 00 మ. శ్రీ డి. శివరామరాజు:- శ్రీ రోశయ్యగారు లేనిది ఉన్నట్లుగాను, ఉన్నది లేనట్లుగాను చెప్పడంలో ఆయన సామర్థ్యం మనకందరికీ తెలుసు. ఆయన చెప్పిన దానిలో మేము ప్రభుత్వానికి ఏదో ఆపాదిస్తున్నామని, కృష్ణా జిల్లాకు, పశ్చిమ గోదావరి జిల్లాకు తగవు పెడుతున్నట్లుగా చెప్పారు. ఇది చాలా అన్యాయం.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మా స్నేహితుడు ఒకటి అంటున్నాడు. ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగాను చెప్పాలని అంటే ఆయనకన్నా నేను ఎక్స్‌పర్టును కాను. నన్ను ఎక్స్‌పర్టు అని అంగీకరిస్తే సంతోషమే కాని ఆయన ఏమి చెప్పాడో రికార్డులో చూడండి. ఆయన స్పష్టంగా చెప్పాడు. కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి బడా వారికి లొంగి పోయాను అని చెప్పారు. అలాగే శ్రీ డి. రాజగోపాల్‌గారు అన్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే - అయ్యా, వారికి లొంగే పని లేదు, అవసరం లేదు. మీకు లొంగే పని లేదు.. లొంగడమనేది కాదు, రాజకీయాలు ఆపాదించవద్దు దయచేసి. టెక్నికల్ ఒపీనియను తీసుకొని ఆ ప్రాంతంలో ఉన్నటువంటి బహుళమైన రైతులకు ప్రయోజనం కలిగించే పద్ధతి అనుసరిద్దామని చెప్పాను. రాజకీయాలు వద్దు అన్నానే కాని మరొక మాట అనలేదు.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, తమరు ఆలోచించండి. గౌరవనీయులైన మంత్రిగారి సమాధానంలో ఒక సంవత్సరం లాటరీ వేద్దాము, ఏమైనా కొట్టుకొనిపోతే కళ్లారా చూసిన తరువాత మళ్లీ టేకప్ చేద్దామని అన్నారా లేదా? ఒక సంవత్సరం తుడుచు కొని కొట్టుకొనిపోతే దానివల్ల వచ్చే నష్టం, లాభం చూసుకున్న తరువత చేస్తామని అన్నారు. టెక్నికల్ కమిటీ రిపోర్టు ఇచ్చింది. దానిలో ఒక సంవత్సరం అని చెప్పలేదు. ఓల్డు కోర్సే రైటు, డైరెక్టుగా ఎనమదుర్రును ఓల్డు కోర్సుగా పెట్టి మొత్తం కొల్లేరును స్ట్రెయిట్ కట్‌కు మళ్లింపు అనే దానిని వారు ఇచ్చిన సమాధానం. దీనిలో మీకు చిత్తశుద్ధి ఉంటే రాజకీయాలు అక్కర లేదు. నిజంగా ఏది ఉపయోగం అయితే అదే చేద్దాము, మీరు రండి. అంతా కలిసి వెళదాము. ఈ ఓల్డు కోర్సు సరిగా డైవర్టు అయి నీలో పడేచోట మెట్టు వేసి మళ్లీ 3 కిలో మీటర్లు సముద్రం ప్రక్కంపట్లా ట్రావెల్‌చేసి కలిసింది. ఇప్పుడు పేపరు వర్కు కాదు. ప్రాక్టికల్‌గా ఈ ఓల్డు కోర్సు 39/6 + 330 అని అన్నారే ఆ పాయింటును చెక్ చేయండి. మీరు టెక్నికల్ రిపోర్టు అంటున్నారు. శ్రీ శివరామ కృష్ణయ్య ఎక్స్‌పర్టు ఇంజనీరు. ఆయన ఎందుకు చెప్పాడు? ఇంకొక దాని కోసం ఇంకొక ముగ్గురు రిటైర్డు ఇంజనీర్లను కలిపి ఇది ఎక్స్‌పర్టు కమిటీ అని మీరు నిర్ణయించారు. శ్రీ శివరామ కృష్ణయ్యగారు కూడా అంత సామర్థ్యంగల వారే. ఒక కోర్టు అలాగ చెప్పి ఇంకొక కోర్టు ఇలాగ చెప్పి - ఇందులోకావలసినది సాపకాశాలు కాదు, న్యాయం. మేము ప్రతిపాదించడం దీనిని అల్లరిపాలు చేయడం కాదు. శ్రీ డి. రాజ గోపాల్‌గారు చెప్పారు. చిన్నగొల్లపాలెం నుంచి పోకుండా, పశ్చిమగోదావరి జిల్లాకు

ఇన్‌టోటో ఎటువంటి నష్టం కలుగకుండా చేద్దామని అన్నారు. మీరు రండి. అప్పుడు ఎక్స్‌పర్ట్సును తీసుకొని వెళదాము. మనం – ఆ జిల్లా, ఈ జిల్లా ఎమ్.ఎల్.ఏ.లు టూర్ చేద్దాము, మీరు రండి, ఒకసారి చూడండి, ఏది న్యాయం అయితే అదే టేకప్ చేద్దాము. ఈ ఓల్డు కోర్సు 29/8 నుంచి 39/6 + 330 వరకు ఎంత లోతు త్రవ్వినా సముద్రంలో పడే పాయింటుకు ఆ సీ పేవ్‌లో మేట వేస్తున్న మాట వాస్తవం. అది కలెక్టరుగారు, మేము డిస్కస్ చేసుకున్నాము. ఆ మేట వేయడంవల్ల సముద్రానికి పేరలల్‌గా 2 కిలో మీటర్లు వెళ్ళి నీరు సముద్రంలో పడుతుంది. ఇంజనీర్లను చెప్పమనండి.2 కిలో మీటర్లు పేరలల్‌గా ట్రావెల్ చేయనక్కరలేదు. ఎందుకు చేస్తున్నది? అక్కడ సీ స్వభావం అది. అక్కడ మేట తీసుకుని వెళ్ళి ఇక్కడ వేస్తున్నది. ఆ స్వభావంవల్ల అక్కడ మేట వేసే పరిస్థితులు ఉన్నాయి. కనుక ఆ టెక్నికల్ రిపోర్ట్సు కూడా పరిశీలించాలి. అందువల్ల ఒక్కసారి అసెంబ్లీ అయిన వెంటనే ఏప్రిల్ మొదటి వారంలో అందరం వెళదాము. ఏది బాగుంటే అది, ఏది న్యాయం అయితే అది చేద్దాము. ఆ టెక్నికల్ ఎక్స్‌పర్ట్సును, శ్రీ శివరామ కృష్ణయ్యగారిని కూడా రప్పిద్దాం, అంతా ఆలోచిద్దాము. మీరు, మేము పొలిటికల్‌గా ప్రెషర్ వేయకుండా క్లియర్ కట్‌గా న్యాయం జరిగేట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, ఈ సమస్య సఫలీకృతమై అందరికీ ఉపయోగపడే విధంగా పరిష్కారం కావాలంటే అసెంబ్లీ అయిన తరువాత మనం వెళ్ళి చూసి రావడం మంచిది. వారు చెప్పినట్లు మేట వేసింది. అది 30 అడుగులు త్రవ్వాలంటే 100 కోట్లు అయ్యే అవకాశం ఉంది. సమస్య పరిష్కారం కావాలంటే, వాస్తవ పరిస్థితులు అర్థం చేసుకోవాలంటే మీరు టెక్నికల్ పర్సన్సును తీసుకొని రండి, మీరు కూడా రండి, కృష్ణా జిల్లా ఎమ్.ఎల్.ఏ.లు, మేము కలిసి టూర్ చేద్దాము, వాస్తవాలు చూసి ఎట్లాగ ఉంటే అట్లాగ చేద్దాము. ఆ హామీని ఇమ్మని చెప్పండి అధ్యక్షా, మేము ఒప్పుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– శ్రీ రోశయ్యగారూ – ఫర్దర్ ఎగ్జామిన్ చేయడానికి ఏమైనా అవకాశం ఉందా?

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, శ్రీ శివరామరాజుగారు మాట్లాడుతూ శ్రీ శివరామ కృష్ణయ్యగారు చాలా ఎక్స్‌పర్టు, ఆయన ఒపీనియన్ కూడా ఎక్స్‌పర్టు ఒపీనియన్ అని అన్నారు. మేము కాదంటే కదా? వారు వ్రాసి ఇచ్చిన నివేదికలోని ఒక మాట చదువుతాను. మళ్ళీ దానిని నలుపును, తెలుపు, తెలుపును ఎరుపు చేయడం కాదు కదా? వారు ఏమి వ్రాసారంటే – "To avoid all these undesirable developments, Yenamadurru drain should be let into the Bay of Bengal through another straight cut - for which the proposals were already drawn up - or otherwise Yenamadurru drain should be started from the Upputeru straight cut by forming a bund constructing a navigation loch అధ్యక్షా, తమరు చూడండి. శ్రీ రాజుగారిని కూడా చెప్పమనండి. దీని అర్థం ఏమిటో చెప్పమనండి. గవర్నమెంటు ఏదో ఒక పద్ధతి కమిట్ అయి ఉండి కాదనడం కాదు. నేను మొదట్లో చెప్పాను. నేను టెక్నికల్ ఎక్స్‌పర్ట్సును కాదు. నాదగ్గర,

ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి సమాచారం ఆధారం చేసుకొని నేను చెబుతున్నాను. ఏ టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు కమిటీవారు అయితే చెప్పారో వారి మాటలు, అలాగ మరొక టెక్నికల్ ఎక్స్‌పర్టు అయిన శ్రీ శివరామకృష్ణయ్యగారు చెప్పిన మాటలు చెబుతున్నాను. According to the Hon'ble Chief Minister's assurance itself, the issue is not closed. ఆయన చెప్పారు. మీరందరూ కూర్చొని ఆలోచన చేసిన తరువాత, మీ మాటలు కూడా విని ఇది బాగుచేద్దాము, ఇది బాగుచేసి కాకపోతే మరల చేద్దామని అంటే వారు ఏమంటున్నారు ఒక ఏడు లాటరీ వేయండని అంటున్నారు. ఏమి చెప్పమంటారు?

శ్రీ డి. శివరామరాజు:— ఒకసారి మనం వెళదాము.

శ్రీ కె. రోశయ్య:— నీవు అన్నావా లేదా లాటరీ అని. అధ్యక్షా, ఆయన రమ్మన్న చోటకల్లా నేను ఎక్కడికి పరుగెడతానండి. కావలసిన చోటకు వెళతాను కాని నీవు రమ్మన్న చోట కల్లా వస్తానా?

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, మిత్రులు — ఏడు సంవత్సరాలు వారి మాట నెగ్గే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. ఒక ఏడాది ఆగమంటే కొంప మునిగిపోతుందా? లాటరీ అన్నాడని నన్ను అంటున్నాడే. మేము వారిని తిరిగి ప్రశ్న వేయడం కాదు, సలహాగా అడుగుతున్నాను. అయ్యా, మహానుభావా — ఏడు సంవత్సరాలు నీ మాట బాగా చెల్లే రోజులలో ఎందుకు చేయించ లేదు, ఎవరు వద్దన్నారు? ఎవరైనా అడ్డం వచ్చారా? మేము ఏమైనా కాదన్నామా? ఏడు సంవత్సరాలు పట్టించుకోకుండా ఉన్న మహానుభావుడివి ఈవేళ వచ్చి ఏదో గుడ్డ కాల్చి మా నెత్తిన వేస్తే ఎట్లాగ? ఇప్పటికైనా నేను మనవిచేస్తున్నాను. Government's mind is very open క్లోజుడ్ మైండుగా లేము. ఒకరికి అన్యాయం చేసే తలంపు లేదు. శ్రీ కనుమూరి బాపిరాజుగారు ఉన్నారు. శ్రీ బాపిరాజుగారు పుట్టింటి పశ్చిమగోదావరి జిల్లా. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నది కృష్ణా జిల్లా. కనుక ఎవరికి అన్యాయం చేసినా ఆయన ఊరుకుంటారా? అన్యాయం చేసే తలంపే లేదు. గవర్నమెంటు ఓపెన్ మైండుతో ఉంది. శ్రీరాజగోపాల్‌గారు ఒక మాట చెప్పారు. మీరు రెండు జిల్లాల వారిని కూర్చోబెట్టి ఆలోచన చేయండనే మాట చెప్పారు. నా వరకు నాకు ఆ సూచన బాగానే ఉంది. But I must consult the Hon'ble Chief Minister. I must talk to him. అటువంటి సమావేశం గురించి శ్రీ రాజగోపాల్‌గారు చెప్పారు. ఆ సూచన నాకు కూడా బాగానే ఉందని ముఖ్యమంత్రిగారికి ఈ సమస్య గురించి వివాదం లేకుండా రెండు జిల్లాల ప్రజా ప్రతినిధులను కూర్చోబెట్టి ఇంకొక డిస్కషను చేయండనే మాట చెప్పడానికి నా వరకు నాకు అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ప్రజా ప్రతినిధులు ప్లస్ ఎక్స్‌పర్ట్స్ వెళ్ళుతారు....

శ్రీ డి. శివరామరాజు:— మంత్రిగారిని రమ్మనమనండి — ఎక్స్‌పర్ట్స్ కమిటీని రమ్మనమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవసరమైతే ఇన్స్పెక్ట్ చేస్తారా.

## సభాసమక్షములో వుంచిన పత్రములు

Mr. Deputy Speaker:- All the papers included in the agenda are deemed to have been laid.

1. re: Annual Report of A.P.S.T.C. Ltd.

A copy of the 21st Annual Report of Andhra Pradesh State Trading Corporation Ltd., for the year 1990-91, together with the Audit Report and comments of Comptroller and Auditor General of India, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

2. re: Notifications under A.P. Municipalities Act, 1965 and Hyderabad Municipal Corporation Act, 1955.

A copy in each of the following notifications as required under Sub-section (4) of Section 326 of Andhra Pradesh Municipalities Act. 1965 and Sub-section (3) of Section 585 of Hyderabad Municipal Corporation Act, 1955.

| Sl. No. | G.O.No. and date |
|---|---|
| 1. | G.O.Ms.No. 438, M.A. dt. 29.10.1990 |
| 2. | G.O.Ms.No. 439, M.A. dt. 29.10.1990 |
| 3. | G.O.Ms.No. 539, M.A. dt. 08.11.1991 |
| 4. | G.O.Ms.No. 540, M.A. dt. 08.11.1991 |

3. re: Notifications under A.P. M.P.Ps., Z.P.Ps., and P.Z.A.S.Ms., Act, 1986.

A copy in each of the following notifications with which certain rules have been made as required under sub-section (2) of Section 92 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Pranalika and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1986 and sub-section (5) of Section 217 of the A.P. Gram Panchayats Act, 1964.

| Sl. No. | G.O.No. and date |
|---|---|
| 1. | G.O.Ms.No. 408, PR & RD (Mandal-I) Dept., dt. 27.07.1991 |
| 2. | G.O.Ms.No. 516, PR & RD (Mandal-I) Dept., dt. 14.10.1991 |
| 3. | G.O.Ms.No. 518, PR & RD (Mandal-I) Dept., dt. 14.10.1991 |
| 4. | G.O.Ms.No. 623, PR & RD (Mandal-I) Dept., dt. 07.12.1991 |
| 5. | G.O.Ms.No. 508, PR & RD (Mandal-I) Dept., dt. 09.10.1991 |
| 6. | G.O.Ms.No. 725, PR & RD (Panchayats-III) Dept., dt. 16.12.88 |

## సభా కమిటీ నివేదిక సమర్పణ

Sri J. Ratnakar Rao:- Sir, I beg to move:

"I beg to present the Report of the House Committee to enquire into the matter relating to the false/Non-declaration

of lands under Land Ceilings Act in certain villages of Medak District."

Mr. Deputy Speaker:- Report represented.

Now the House is adjourned for ten minutes for tea break.

(Then the House adjourned at 12.11 p.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12.25 గం. లకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

**(1992–93 సం. నికి బడ్జెట్ (ఓట్ ఆన్ ఎక్కౌంట్)**

శ్రీ ఎన్. టి. రామారావు:– అధ్యక్షా, రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ప్రజాస్వామ్య విధానాలను తృణీకరిస్తూ, మంత్రి మండలి సభ్యులు ఇచ్చే విలువైన సూచనలు గానీ, అభిప్రాయాలను గానీ సేకరించే అవకాశం ఏమీ లేకుండా, రాష్ట్ర గవర్నరుగారి అభిప్రాయానికి నివేదించేముందరే బడ్జెట్ పత్రాలను అచ్చువేసి, శాసనసభకు విరామం ఇచ్చి, ఉదయం 10.30 గంటలకు 11 గంటలకు మధ్య కాలంలో తయారుచేసి, అందరిచేత తగుననిపించి ఏకోన్ముఖంగా ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ ఎక్కౌంట్ బడ్జెటుగా, ఇది ఒకరి నిర్ణయం మీదనే జరిగిన నిర్ణయంగా దీన్ని నేను అభివర్ణిస్తున్నాను. ఈ ఓట్ ఆన్ ఎక్కౌంట్ బడ్జెటు ప్రవేశ పెట్టడం తొలిసారి కాదు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయిన తరువాత, 1990–91, 1991–92, 1992–93 ఈ 3 సంవత్సరాలు కూడా ఫుల్ బడ్జెటు ప్రవేశపెట్టకుండా గౌరవ నీయ ముఖ్యమంత్రిగారే చెప్పారు. ఈ తడవ ఫుల్ బడ్జెట్ ప్రవేశపెడతామని, అన్నారు. ప్రజలందరూ ఎంతో ఆదుర్దాగా ఎదురు చూస్తున్నారు – ఏమి రాయితీలు ఇస్తారోనని, ఏమి సంక్షేమ విధానాలు అమలు చేస్తారోనని, ఏవిధంగా పేదవారికి, వారి పేదరికాన్ని నిర్మూలిస్తారు? ఏవిధంగా వారికి కృషి చేస్తారు ఏవిధమైన వారికి రాయితీలు ఇస్తారు అనే ఆలోచనలోపడి ఏదో వస్తుందని పేద ప్రజానీకం అనుకొంటున్న సందర్భంలోనే ఈ సంవత్సరం కూడా గత రెండు సంవత్సరాలలో వలెనే ఓట్ ఆన్ ఎక్కౌంట్ బడ్జెటును ప్రవేశ పెట్టడం జరిగింది. ఎంతో హృదయవిదారకమైన విషయంగా నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే ప్రభుత్వ ఆదాయ వ్యయ పట్టికలు ఏమి చెప్పబోతున్నాయో, ఏమి చేయ బోతున్నాయో ప్రజలకు తెలియదు. ఇదమిద్ధంగా లేనటువంటి ఈ ఆర్థిక విధానంలో వారి జీవితాలతో చెలగాటాలు ఆడేటటువంటి ఈ ప్రభుత్వ విధానాలు అందరూ గ్రహించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పైగా ఎప్పటికప్పుడు వారు చేసే విధానాలను ఏ మాత్రం గుర్తించకుండా, అసలు ఇప్పుడు, ఇదివరకటి 7 సంవత్సరాల కాలంలో వ్యవహరించిన ప్రభుత్వము ఆర్థిక విధానంగా రాష్ట్రానికి చెడు చేసిందని, రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిందని ఆరోపణలు కూడా చేశారు.

ఈ సందర్భంగా గౌరవసభ్యులకు ఒకసారి మనవిచేస్తున్నాను. యూనియన్ ప్రభుత్వము 42 సంవత్సరాలలో సుమారు 3 సంవత్సరాలు తప్పితే, మిగిలిన కాలమంతా కాంగ్రెస్ పరిపాలించింది. అదేవిధంగా రాష్ట్రములో తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలన 7 సంవత్సరాలు మినహాయిస్తే

(బెల్)

మిగిలిన కాలమంతా కూడా కాంగ్రెసు వారే పరిపాలించారని అనడంలో ఏమీ అనుమానం లేదు. అది ప్రత్యక్ష నిదర్శనంగా మీకు సవినయంగా మనవిచేస్తున్నాను. వారు చేపట్టి అమలుచేసిన తప్పుడు విధానాలు ఎవరో చెప్పినట్లుగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వము అన్ని. సరిచేస్తూ, దేశాన్ని ఆర్థిక ఊబి నుండి బయటికి లాగబోతున్నది, దేశాన్ని ఉద్ధరించ బోతున్నదని చెప్పడం ఎంతో హాస్యాస్పదంగా వుందని మనవిచేస్తున్నాను.

ఇప్పుడు రాష్ట్రములో, కేంద్రములో వున్న పెద్ద మనుషులు ఈనాటి వారు కాదు. ఎప్పటినుండో మంత్రి మండలిలో సభ్యులుగా వున్నారు. ఎన్నో బాధ్యతలు నిర్వహించారు. నాయకులుగా వారియొక్క విధానాలను ఎప్పటికప్పుడు వారి పార్టీపరంగా అమలుచేస్తూ వచ్చారు. అయితే ఇవన్నీ విస్మరించి, కేవలం ప్రజలంటే అమాయకులు, మేము చెప్పింది నమ్ముతారు అని వారిని మభ్యపెట్టడం ఎంతో దురదృష్టకరమైన విధానముగా మనవి చేస్తున్నాను. ఒక నియంత్రణ, సామర్థ్యము లేకుండా వారిష్టము వచ్చినట్లు పంచవర్ష ప్రణాళికలను రచించారు. 7 పంచవర్ష ప్రణాళికలు అయిపోయాయి. 8వ పంచవర్ష ప్రణాళికలో కాలుపెడుతున్నాము. మనకు ఋణము పెరిగిందా? లేకపోతే దేశం అభివృద్ధి పెరిగిందా ఒకసారి చూస్తే ఏవిధంగా దేశానికి అన్యాయం జరిగిందో కాంగ్రెసు పాలనలోనే అది జరిగింది. ఒకసారి దీన్ని స్ఫురణకు తెచ్చుకోమని సవినయంగా మనవిచేస్తున్నాను. మనము మిగిలింది కట్టబెట్టింది, దేశానికి ఇచ్చింది డెట్‌ట్రాప్‌లోకి లాగివేయడం, 12-30 పుట్టబోయే బిడ్డకు కూడా ఈ ఋణభారం పంచిపెట్టారు. ఇపుడు మనదేశంలో సర్వైన మ. అభివృద్ధి జరగాలంటే పారిశ్రామిక విధానం అవలంబించాలి. మన దేశం యీ విధమైన ఆర్థిక దుస్థితిలో ఉండడానికి కారణం యిక్కడ అందరికీ తెలుసు, ఇపుడు యీ బడ్జెటును ప్రవేశపెడుతూ గౌరవనీయులైన ఆర్థికశాఖామాత్యులు తాము తీసుకున్న చర్యలు ఏమిటో చదివి వినిపించారు. ఈనాడు మనం ఒకసారి ఆలోచన చేస్తే, ముందుగా యీ తెలుగుదేశం ప్రభుత్వం చెప్పినది, ఆచరణలో పెట్టినది, యీ కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్నదా? ఇదివరకు యీ స్వాతంత్ర్య ఉద్యమానికి కాంగ్రెసుకు, యీ దేశానికి గాంధీగారు నాయకత్వము వహించారు. ఆయన విదేశీ వస్తువులను బహిష్కరిస్తే మీరు ఆ విదేశీ వస్తువులను స్వీకరిస్తున్నారు. ఇపుడు ఏ విధానాన్ని అనుసరిస్తున్నా ఏ పార్టీవారు ఏలుతున్నా వారు నైతిక విలువలు పాటించాలి. వారు యీ దేశాన్ని ముందుకు తీసుకు పోయేందుకు దేశాన్ని అభివృద్ధి పథంలోకి ఏ విధానాన్ని అనుసరించాలి అనేది చూసుకొని దానిని అమలుచేయాలి తప్ప ఏదో కాంగ్రెసు పార్టీవారికి అధికారము వచ్చింది కదా అని చెప్పి యీ దేశాన్ని యీ విధంగా అప్పుల పాలు చేయడం మంచిది కాదు. ఇపుడు భారత ప్రభుత్వం అయితేనేమీ, యీ రాష్ట్ర ప్రభుత్వము అయితేనేమీ విదేశీ పెట్టుబడులను ఆహ్వా నిస్తున్నారు. కాని యీ భారత మాత, పాద కమలాలకు పారాణిపూసి ఆమెను మనము పూజించుకున్న పవిత్రమైన చరిత్ర మనకు ఉంది. అటువంటి భారత మాతకు ముద్దుబిడ్డలై మీరు 100 కు 100 పాళ్ళు విదేశీ పెట్టుబడులు యీ దేశానికి తీసుకొని వచ్చి యీ దేశాన్ని యితర దేశానికి అంటకట్టే సిగ్గుమాలిన పని మేము చేయలేదు. మేము కూడా విదేశీ పెట్టుబడులను ఆహ్వానించాము కాని యీ విధంగా వారు పెట్టిన షరతులకు అంగీకరించి వారిని ఆహ్వానించలేదు.

(టి.డి.పి. గౌ. సభ్యుల నుండి హర్షం)

ఈరోజున మనకు ఉన్న ఆర్థిక పరిస్థితులను చూసుకుంటే మనం వేదాశాలతో పోటీబడి విదేశాలలో వారికి ఉన్న టెక్నికల్ నోహౌ తో పోటీబడి ఉత్పత్తులు చేయలేము. కాబట్టి

మనము స్వయం ఉపాధిని కల్పించి శ్రామిక శక్తిని సంఘటితపరచి మన ఆర్థిక విధానాన్ని పటిష్టం చేసుకొని మనకు కావలసిన వస్తువులను మనము తయారుచేసుకునే విధంగా చేస్తేనే గాని మనం యీ అప్పులనుండి బయటపడలేము. ఈ విధంగా సిగ్గుమాలిన విధానాలు అవలంబించి మన దేశాన్ని యితర దేశాలకు అమ్ముడుపోయేట్లు చేయవద్దని మనవి చేస్తున్నాను. ఇవన్నీ జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. అప్రస్తుతమైన విషయాలమీద మన ప్రభుత్వం ఆలోచనను కేంద్రీకృతంచేసి వారి కాలాన్ని వృథా చేసుకున్నారు. ఇప్పుడు యీ గోల్డు కంట్రోలు ఆర్డరును తెచ్చారు. అటువంటి విధానం అవలంబించడంవల్ల ఏమి జరిగింది. మనకున్న బంగారం మనకు దక్కకుండా బస్తాలతో యిప్పుడు మనం విదేశాలకు విమానాలలో పంపించవలసిన దుర్గతి పట్టించారు. తరువాత ఇతరదేశాలనుంచి ఎవరైనా మనదేశం వస్తూ ఉంటే 5 కె.జీ.ల బంగారం తెచ్చుకోవచ్చని అంటున్నారు. ఈ బంగారం ఎవరివద్ద ఉంటుంది? సంపన్నుల వద్ద మాత్రమే ఉంటుంది. అటువంటి సంపన్నులకు మీరు బంగారం తెచ్చుకునే సదుపాయం కలుగజేస్తున్నారంటే గొప్పవారిని మరింత గొప్పవారిని ధనవంతులను చేస్తున్నారని దీనిని బట్టి తెలుస్తున్నది. మీ సిద్ధాంతాల అర్థం ఏమిటో ఎవరికీ అంతుపట్టడంలేదు. ఇప్పుడు యీ బంగారం అంతాకూడా బడాబాబుల చేతులలో ఉంది. అటువంటప్పుడు యీ విధంగా ఉత్తర్వులు జారీచేస్తూ డబ్బు ఉన్నవారికి మరల డబ్బు కట్టపెట్టే విధానాలు మీరు అవలంబిస్తున్నారు. కాబట్టి యివన్నీ ఆలోచన చేయని విధంగా ఉండి మనలను అధోగతిపాలు చేసే యీ బడ్జెటును నేను వ్యతిరేకిస్తున్నాను. జాతి అభివృద్ధిలేదు. ఆర్థిక అభివృద్ధిలేదు. నైతిక విలువలు లేవు. విధానాలు లేవు. దేశం అంతాకూడా సంపన్నుల చేతిలో పెట్టి వారు యీ బీదప్రజలను యింకా దోచుకునే విధానాలు యీ ప్రభుత్వం స్వయంగా అవలంబిస్తున్నది. ఇపుడు పారిశ్రామిక విధానంలో టెక్నోక్రాట్స్‌ను తయారుచేసుకొని పారిశ్రామికంగా మనంతట మనం అభివృద్ధి చెందాలంటే మనకు డబ్బులేదు. విద్యావంతులైన యువకులు డబ్బులేక ఉపాధి కల్పించుకోలేక తిండిలేక రోడ్లపై తిరుగుతున్నారు. ఈ విధంగా ముందుకూడా కొనసాగితే మన బిడ్డలకు నైతిక విలువలు అంటే ఏమిటో అర్థమే తెలియకుండా పోతుంది. మన బిడ్డల పురోభివృద్ధిపట్ల మనమే నిర్లక్ష్యం చేస్తున్నాము. ఇపుడు ఒక తల్లిగాని తండ్రిగాని చెల్లెలుగాని వారు జీవనోపాధిలేక బాధపడకూడదు. మనం చేస్తున్న యీ రుణాలు చూస్తూ ఉంటే మన బిడ్డలు, మన మనుమలు కూడా తీర్చుకునే పరిస్థితిని మనం కల్పిస్తున్నామని మనం అర్థము చేసుకోవాలి. ఈనాటి యీ కాంగ్రెసు విధానంవల్ల యువకులు, యువతులు ఎంతో బాధలకు గురి అవుతున్నారు. కాంగ్రెసువారు తమ మేనిఫెస్టోలో ఏమి వ్రాసుకున్నారంటే మూడు రోజులలో యీ ఆర్థిక విధానాన్ని మెరుగుపరుస్తామని కంట్రోలులో పెడతామని అన్నారు. ఈ విధంగా ప్రజలను ఎందుకు మోసము చేస్తారు? ఇదేనా మన రాజకీయం. ఈ విధంగా దగాపడ్డ తమ్ముళ్ళలా ప్రజలు మోసపోయి ఊరుకోరు. వారు యీ నైతిక విలువలు పోగొట్టిన రాజకీయ వాదులను తప్పక త్రిప్పికొడతారు. ఇప్పుడు మనదేశము ప్రధానంగా వ్యవసాయ దేశము. అందువల్ల మనము వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత యిస్తూ కేటాయింపులు చేయాలి. అట్లాగ కాకుండా మన ఆర్థిక విధానం రోజురోజుకు దిగజారి వ్యవసాయరంగంకు ఏ మాత్రమూ కేటాయింపులు చేయడంలేదు. ఇందువల్ల మన నిత్యావసర వస్తువులు సైతం మన ఉత్పత్తులు మన అవసరాలకు చాలక బియ్యము, గోధుమలు, చక్కెర మనం యితర దేశాలనుండి దిగుమతి చేసుకోవలసి వస్తున్నది. మన గాంధీగారు చెప్పారు. దేశానికి వెన్నెముక యీ రైతులే అన్నారు. అటువంటి రైతన్నకు మన బడాభూస్వాములు ఏమి

చేస్తున్నారు? ముఖ్యంగా కాంగ్రెసు వాదులమంటూ వీరు యీ రైతులకు చేసే మేలు 12.40
ఏమిటి? వారు పండించే పంటలకు కావలసిన ఎరువులు సబ్సిడీలేదు. ఎలక్ట్రిసిటీ రాయితీలు మ.
లేవు. సంపన్నవర్గాలు కావాలి. ప్రజాస్వామ్య విధానమా యిది? కేవలం, మా యిష్టం వచ్చినట్లు నడిపిస్తామని అంటె, ప్రజలు అంగీకరించరని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. సేల్స్ టాక్సు రిబేట్ ఇస్తున్నాము; విద్యుచ్ఛక్తి రిబేట్ ఇస్తున్నాము; డెఫర్డ్ పేమెంట్స్ మీద సేల్స్ టాక్సు కట్టడానికి అనుమతి ఇస్తున్నాము. అన్ని అనుమతులు యిచ్చి కేవలం తినడానికి తిండి పండించే రైతును ఎందుకు యీ విధంగా నిర్లక్ష్యం చేస్తున్నాము. ఒకసారి ఆలోచించాలి అందరు. It is not criticising anybody. It is not a thing to be discussed and thought over by everybody present here? అందరు ఆలోచించవలసిన విషయం – సభ్యులందరు కూడా నిర్ణయించాలని తమద్వారా మనవిచేస్తున్నాను. ఇదివరకు జరిపిన ప్రభుత్వం రైతుకు ఏమి ఇచ్చింది – 50 రూపాయలకు కరెంటు యిచ్చింది. తల్లిని ఏవిధంగా గౌరవిస్తున్నాము; తండ్రిని ఏవిధంగా గౌరవిస్తున్నాం. అమ్మ నాకు అన్నం పెట్టిమంటె, పళ్ళెంలో పెడుతుంది; ఎంత పవిత్రంగా చూస్తున్నాము. అటువంటి రైతును ఏమాత్రం కూడా గౌరవాన్ని గుర్తించకుండా వున్నారు. కేవలం వారికి 50 రూపాయలకు హార్స్‌పవర్‌కు తెలుగుదేశం ప్రభుత్వం కల్పించింది. ఈనాడు ఆదాయం పేరిట రాష్ట్రం కుంటుపడుతోందని, కుంటుపడుతోందని, కుంటిసాకుతో ఈనాడు ఏదో మారుమూల వున్న పేద రైతుల పొట్ట పోసుకుంటూ బ్రతికే రైతుల మీద ఆంక్షలు పెడుతున్నాము. ఎప్పటికప్పుడు పరిమితులు అని, అన్ని పరిమితులను, రైతు జీవితం పరిమితం, బ్రతుకు పరిమితం తిండి పరిమితం; రైతు పరిమితం చేస్తున్నాము. అటువంటి వ్యవసాయరంగాన్ని, వ్యవసాయ దేశమని చెప్పుకుంటూ ఈ రాష్ట్రంలో యీ రైతుకు తగిన గౌరవం లేనటువంటి విధానాన్ని, నిరంకుశ శాసనాన్ని విధించి వారి ఉసురుపోసుకుంటున్నాము. వారి చెమట తాగుతామండి? ఈనాడు దురవస్థలు ఎన్నెన్ని పెట్టారో అది ఒకసారి గుర్తించాలని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. తెలుగుదేశం హయంలో వారు వాడుకునే వాటికి పంపులకు ఒక లక్ష కనెక్షన్స్ ఇచ్చాము. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చెన్నారెడ్డిగారు చెప్పారు – 'మేము ఇస్తామన్నారు' ఎన్ని ఇచ్చారు? 4, 5 వేలు ఇచ్చారు; ఎందుకు ప్రజలను దగా చేయడం, మోసంచేయడం? ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులకు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు సబ్సిడీ ధరలకే ఇచ్చాము. ఈనాడు మీరు ఏమి యివ్వగలుగుతున్నారు? ఈనాడు ఫెర్టిలైజర్ 40 శాతం పెంచారు. పైగా రశీదులు చూపండి డబ్బు ఇస్తామన్నారు. ఈనాడు రసీదులు చూపిస్తే డబ్బు యివ్వలేదు. రూ. 67 కోట్లు తప్ప యివ్వలేము అన్నారు. ఏమిటిది, కేంద్రం చేతుల్లో ఒక బొమ్మగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు రైతులు కార్మికులు ఎవరు వున్నారో వారందరి సంక్షేమాన్ని చూసి మన ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలనే బాధతో సమస్యలను చెప్తున్నాను. లేకపోతే, కేవలం బ్రాంచి ఆఫీసుగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ విధమైన నిరంకుశ శాసనాలు విధిస్తున్నారు. వారే ఓట్లు ఇచ్చారు అందరికి. అతి ముఖ్యంగా పేదవాడు వింటున్నాడు, ఆచరణలో చూస్తున్నారు; సమయం వచ్చినప్పుడు తగు విధంగా బుద్ధి చెప్పుతారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించుకుంటారు. అది మాత్రం మరిచిపోవద్దని మీద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను. ఈనాడు నీటి సమస్యలున్నాయి; కృష్ణా వివాదం, జల సమస్యపై బచావత్ కమీషన్ అవార్డు ఇచ్చారు. తెలుగుదేశం హయాంలో కూడా చెప్పాను. ఎన్నో ప్రాజెక్టులు ఏర్పరచుకున్నాం. ముఖ్యంగా తెలుగుదేశం

మేధస్సులో ఆవిర్భవించిన ప్రాజెక్టు తెలుగుగంగ, శ్రీశైలం ఎడమ కాలువ, నల్లగొండ జిల్లాకు జీవనాధారం కల్పించి అక్కడ వుండే ప్రజలకు ఆదరణ కలిగించేటటువంటి ప్రాజెక్టులను ఏర్పరచుకున్నాము. జూరాల, భీమా యివన్నీ కూడా ఏర్పరచుకున్నాము. కుడికాలువ పొడిగింపు చేశాము, యివన్నీ కూడా ప్రజాసంక్షేమం కొరకు చేయబడ్డాయి; పులిచింతల రిజర్వాయరు ఏర్పరచుకుని యీనాడు కూడా వీటి గురించి ఒక్క మాట చెప్పడం లేదు. ఎవరు ఏమీ అనవద్దు; ప్రజలందరు గుర్తించాలి. రెండువేల సంవత్సరంలోగా పూర్తి చేసుకోవాలి. రెండువేల సంవత్సరంలో పూర్తి చేయకపోతే దాంట్లో ఒక్క చుక్క కూడా ముట్టుకోవడానికి వీలులేదు. ఎందుకంటె, మనది ఆంధ్రప్రదేశ్ ఆఖరి స్టేట్. కృష్ణా నదిలో 2000 సంవత్సరం వరకే బచావత్ అవార్డు ఇచ్చారు. అంటే, 800 టి.ఎం.సి. ఆంధ్ర ప్రదేశ్ వాడుకోవాలని, 700 టి.ఎం.సి.లు కర్నాటకకు, 560 టి.ఎం.సి.లు మహారాష్ట్ర వాడుకోవాలని వారు నిర్ణయించారు. అప్పుడే 75 పర్సెంట్ డిపెండెబిలిటి మీద పైన అనావృష్టి వల్ల నీరు సరిగా రాకపోతే ఆఖరి రాష్ట్రంగా వున్న ఆంధ్రప్రదేశ్ నష్టపోవలసి వుంటుంది కాబట్టి, దానికి ఆ హక్కు కల్పిస్తున్నాం అన్నారు. వృధాగా సముద్రంలో కలిసి పోతున్నది. 2000 సంవత్సరాల వరకు యిది వాడుకోకపోతే లాభంలేదు. ఈనాడు కేవలం, పార్టీ విధానంలేదు, ప్రజా శ్రేయస్సును, సంక్షేమాన్ని తాకట్టు పెట్టి దురవస్థ మన జాతికి గాని, రాజకీయ నాయకులకు గాని కోరుకోకూడదని అంటున్నాను. రామరావుగారు డిస్కషన్‌లోకి వెళ్ళలేదు. ఎందుకు వెళ్ళలేదు; అది కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమీషన్.

(Interruptions)

Mr. Deputy Speaker:- No Comments, please. It is not a good manner to make running comments, please. Particularly, when the Leader of the House or the Leader of the Opposition is speaking you are expected to maintain perfect silence in the House.

శ్రీ ఎన్.టి. రామారావు:- సర్, వారు నివేదిక యిచ్చారు. నివేదిక యిచ్చినప్పుడు తిరిగి దాని మీద చర్చలు జరగడానికి వీలులేదు. మాకు అధికారాన్ని యివ్వండి అన్నాను. అందుకని సమావేశానికి వెళ్ళను అని కూడా చెప్పడం జరిగింది. యీనాడు ఏమి చేస్తున్నారు? అయ్యా, యీ హౌసులో, ఏ పార్టీ వారు అయినాసరే, వారికి నమస్కారం - అందరికి అప్పీలు చేస్తున్నాను. ఇవాళ 1992లో వున్నాము. ఇక 7 సంవత్సరాల కాలం మాత్రమే మన కళ్ళ ముందు వున్నది. ప్రాజెక్టులను అన్నీ తెచ్చుకుంటామా? ప్రభుత్వం ప్రాజెక్టులను ఏర్పరచి ప్రజలకు ఇస్తుందా? నీరు, గ్రాసెడు మంచినీరు దొరకని పరిస్థితి ఈ రాష్ట్రంలో వుందని నేను మీకు మనవిచేస్తున్నాను - విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది ప్రజా ప్రభుత్వమా? ఆరున్నర కోట్ల ప్రజలు కూడా ప్రత్యేకంగా ఇచ్చిన ప్రజా ప్రాతినిధ్యం వున్నది. ఈనాడు ఏమి చేస్తున్నారు? వారి నోటిలో మట్టి కొడతారా? నీరులేకుండా చంపుతారా? ఇది మా బాధ్యత, ఇది ప్రొవైడ్ చేస్తామనే మాట బడ్జెట్‌లో చెప్పలేదు ఎందుకో.... 2000 ఎ.డి. చెప్పాను; పూర్తిచేస్తామని హామీ ఇవ్వగలరా? చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుందాయని నేను డిమాండు చేస్తున్నాను - తమద్వారా ఇప్పటికైనా మించి పోయింది లేదు, చెప్పవలసిన బాధ్యత వున్నది: మీ సంగతి మీరు ఆలోచించుకోండని నేను మనవిచేస్తున్నాను. ఈనాడు దురదృష్టకరమైన విధానం కళ్ళ ముందు జరుగుతున్నది. ఎన్నో వందల కోట్లు ఖర్చుచేశాం. ఎన్నో ఆశలు చూపాము. మేము, వారు వీరు ఎవరు చేసినా, ఏ పార్టీచేసినా, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని చేశాము. ప్రజలకు

ఏమిటో చెప్పండి? హామీ యివ్వాలని అడుగుతున్నాను. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం వున్నట్లు లేదు. ప్రజల బ్రతుకు మీద ఏ మాత్రం కూడా నమ్మకం వున్నట్లు లేదని యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. అటువంటిది ఏమీకూడా మసలుకునే విధానం లేకుండా బడ్జెట్‌లో చెప్పకుండా, కేటాయింపులు పెంచకుండా, కేవలం ఓటాన్ ఎకౌంటు పెట్టుకుని, పబ్బం గడుపుకోవడానికి సమర్పించిన బడ్జెట్ తప్ప దీనివల్ల ఏమి కూడా జనానికి, రాష్ట్రానికి మేలు జరగడం లేదు. కేవలం ప్రభుత్వం కేంద్ర బ్రాంచి ఆఫీసుగా వ్యవహ రిస్తున్నది. ఏమాత్రం తెలుగువారి ఆత్మగౌరవాన్ని, తెలుగువారి అభివృద్ధిని కోరడం లేదని, ఇది ప్రత్యక్ష నిదర్శనము. I am challenging it on the Floor of the House. Let them come out. రెండు వేల ఎ.డి. వరకు టైమ్ ఉన్నది. ఏమి చేయ గలరు? వందలాది, వేలాది కోట్లు కూడా 'బూడిదలో పోసిన పన్నీరు' లాగా దిగజార్చు కుంటారా? ప్రజల ఆశలన్నీ నట్టేట్లో ముంచుతారాయని యీ సందర్భంగా కోరుతున్నాను. మన రూపాయి విలువ పడిపోయింది. అయ్యా, యీ విధంగా వుంటె, అప్పు ఇస్తామన్నారు అక్కడ – గతి లేక అప్పు చేసుకోవడం జరుగుతున్నది. మన రూపాయిని డివాల్యుయేషన్ చేయడం జరిగింది. దానివల్ల ఎంత అనర్థం వచ్చింది అధ్యక్షా, ఆర్థిక నిపుణులున్నారు; అన్నిటికంటె తెలివిగలవారు వున్నారు. అప్పు ఏదో దొరికింది; అంకెలు వున్నాయి, ఈ డివాల్యుయేషన్ ప్రోగ్రామ్ ఏ విధంగా మారిపోతున్నది? 209 కోట్లు లోటు వుంటుందని కాబట్టి, అంకెలను బట్టి చూస్తే ఈ రూపాయి విలువ డివాల్యుయేషన్ చూస్తే 2,000 500; 600 కోట్లు అవుతుందని మిమ్మల్ని అడుగుతున్నాను. దయచేసి చెప్పండి? ఎట్లా పూర్తి చేస్తారు. పన్నులు ఏవిధంగా విధిస్తారు? నోరు లేనివారిని ఏవిధంగా చంపుతారు? అసలు తిండి లేక అనాథలు, పేదలు, వారు ఏవిధంగా బ్రతుకుతారు? నట్టేటిలో ముంచు తారాయని యీ సందర్భంగా అడుగుతున్నాను. ఏమిటి డివాల్యుయేషన్? గతి లేకనే చేస్తున్న నిర్ణయాలు – దీనికి అంగీకరిస్తున్నామంటున్నారా? మాకు ఆత్మ గౌరవం వున్నది. ఏవిధంగా ఐనాసరే, తలవంచడం మా చేత కాదు. చెప్పడం మా ధర్మం అని చెపుతున్నాను. ఒక రీజన్‌తో చెప్పుతున్నాను. ఆత్మవంచన వుంటె, చిత్తశుద్ధి వుంటె, రాజకీయం మాకు కాదు, ప్రజాస్వామ్యం కోసం – మంచి వెంటె, స్వీకరించండి? దీనికి బదులు సమాధానం చెప్పండి? రెండువేల ఎ.డి. వరకు పరిష్కారం చేస్తామా? రూపాయి విలువ తగ్గింపువల్ల ప్రాజెక్టు అంచనా పెరుగుతుంది. ధరలకు కారణం ఏమిటి? రూపాయి విలువ తగ్గడం కాదా? 100 రోజుల్లో తగ్గిస్తామని అన్నారు. 100 రెట్లు పెరిగాయి. సామాన్య ప్రజలు ఏవిధంగా బ్రతుకుతారు? దయచేసి ఒకసారి పరిశీలించాలని యీ తప్పుడు ఆర్థిక విధానాల వల్ల ఏవిధంగా ధరలు తగ్గుతాయి? పేదవారిని నట్టేట్లో ముంచే బదులు ఒకసారి అందరూ ఆలోచించాలని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, అంతకంటె దురదృష్టకరమైన 12.50
విషయం రాజకీయ దుశ్చర్యలు ఏమండి రాజకీయం ఎందుకండి, ప్రజల కోసం కదండి. మ.
మరి మొన్ననే కదండి ప్రజల దగ్గరకు వెళ్ళాము ఓట్లు ఇవ్వండి అన్నామే, మా తెలుగు దేశం తరపున కూడా అభ్యర్థులు నుంచున్నారే, మరి ప్రజలు పాపం అమాయకులు ఓట్లు వేశారే తెలుగుదేశం మీద విశ్వాసముతో. ఏమండి ఈ కాంగ్రెస్ వారితో కుమ్మక్కయి ఈనాడు ఈ రాజకీయ దుర్విధానాన్ని నడిపి వారికి ఆశలు చూపి, మెరమెచ్చులు చూపి వారిని తప్పుడు దోవ పట్టించి రాజకీయాన్నే భ్రష్టం చేస్తారా అని అడుగుతున్నాను. ఎందుకంటె నా దగ్గర ఆధారాలు ఉన్నాయి, మీకు పంపిస్తాను.

(కొన్ని కాగితాలు ఉపసభాపతికి పంపించారు)

వచ్చిన మహానుభావులు అన్నారు, చిదంబరం సలహా తీసుకున్నాము అన్నారు. ఇంకొకరు అన్నారు, రెడ్డెయ్యగారికి కోటికి పైగా పరిహారం అన్నారు. ఏమిటి అధ్యక్షా, ఇది.

(తెలుగుదేశం పార్టీసభ్యులు షేమ్ షేమ్ అని అరిచారు)

ఎవరిది ఈదేశం, ఎవరిది ఆ డబ్బు? కేవలం పేదవాడిది కాదా? అన్నము లేక గతిలేక ఆకలి చావుతో చచ్చేవాడిది కాదా? మనము చేనేత కార్మికులు చస్తున్నారు అంటే అంగీకరించము, రైతుల సమస్యలు ఏమీ మాట్లాడుకోము. కాని మా పార్టీలోకి వచ్చి ఎక్కడికక్కడ మీ అధికారాన్ని మాత్రము పెంపొందించేటటువంటి వారికి కోట్ల రూపాయలు కట్టిపెడతాము అనేటటువంటి దుర్విధానములో ఈ దేశాన్ని అమ్ముకుతిన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు అంగీకరిస్తారని నేను మీకు సవినయముగా మనవిచేస్తున్నాను. This is logic. There is no emotion. I am talking very straight, in an emotional way. నేను ఏమీ ఆవేశపడడం లేదు. చెప్పడములో గట్టిగా చెప్పి ఉండవచ్చును కాని ఆవేశం కాదు ఇది. నా ఆవేదన, నాలో రగులుతున్నటువంటి బాధ – ఎన్నాళ్లో మిమ్ముకలను నమ్మారే, ఏ విధంగా దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారో, ఏ విధంగా రాజకీయాన్ని దగా చేస్తున్నారో ఒకసారి ఆలోచించమని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఎందుకు ఈ గతి మీకు పట్టింది? మాకు అధికారం లేకపోతే మేము అపోజిషన్ బెంచెస్‌లోనే కూర్చుంటాము ప్రజలకు సేవ చేస్తాము అన్నాము. అదే విధంగా మరి ఆ మాత్రం త్యాగం మీలో ఎందుకు లేకపోయింది? కేవలం అధికారం కోసం మీ పదవుల కోసం ఈనాడు దేశాన్ని తాకట్టు పెడతారా, నీతిని తాకట్టు పెడతారా, నియమాన్ని తాకట్టు పెడతారా, ఇదేనా మరి రాజకీయ సిద్ధాంతము. ఇదేనా కాంగ్రెస్ విధానమని కూడా నేను మీకు సవినయంగా మనవి చేస్తున్నాను. ఇకపోతే, ఇంకోటి మీకు తెలుసు – రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చాము – అసలు సిద్ధాంతమే అర్థం చేసుకోలేదు. అన్నీ తప్పుడు విధానాలే 1:1:1 – సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారు ఉన్నారో లేదోవారికి నేను చెపుతాను. Telugu Desam Government followed 1:1:1 Formula. మీరు కనుక ఫుడ్ కార్పొరేషన్ ఆఫ ఇండియాకు ఒక వంతు ఇచ్చినట్లయితే, ఒక వంతు ఓపెన్ మార్కెట్లో ఉండాలి, ఒక వంతు బయటకు రవాణా చేసుకోడానికి ఇవ్వాలి. ఇది మేము అనుసరించిన విధానం. ఎందుకంటే ఓపెన్ మార్కెట్లో ఉంటే ధరలు పెరగకుండా ఉంటాయి, అందరికి బియ్యం అందుబాటులో ఉంటుందని మేము చెప్పాము. మరి ఈనాడు 1:1 అన్నారు. ఒకటి మీకు ఇస్తే ఒకటి అమ్ముకోవచ్చునని అంటే ఇంక దేశములో మిగిలేది ఏమిటి మట్టిగడ్డలు. అందుకే ఈరోజున బియ్యం కిలో రూ. 10 లకు అమ్ముతున్నందంటే పూర్తిగా ఈ ప్రభుత్వం, దాని యొక్క ఫెయిల్యూర్ – ఈ సిద్ధాంతాలు ఏవిధంగా వమ్ము చేయబడ్డాయి, ఏ విధంగా ప్రజలు ద్రోహము చేయబడ్డారో వారికి తిండికి కూడా ఇవ్వలేనటువంటి దురదృష్టకరమైన విధానములో ఈనాడు ప్రభుత్వం వ్యవహరిస్తోంది అంటే ఏవిధమైనటు వంటి బాధ మా మనస్సులో ఉందో అన్ని త్యాగాలు చేసి వచ్చామే, పదవుల కోసం కాదు, నీతి తప్పి వ్యవహరించడానికి కాదు, కుళ్లిపోయిన రాజకీయాలు నడపడానికి కాదు. మరి అటువంటి ఆశలు చెప్పి వచ్చిన మేము ఏవిధంగా కృంగిపోతున్నామో, ఈ కాంగ్రెస్ చేస్తున్నటువంటి ఈ దుర్విధానాల వల్ల అని ఒకసారి తమకు నేను కన్నీళ్లతో మనవి చేస్తున్నాను. మనము తిన్నాము, ఎ.సి. హాలులో కూర్చున్నాము, దర్జాగా మాట్లాడు కుంటున్నాము. పాపం బయట ఆలోచించండి, మండుటెండలో డొక్క మాడి చచ్చిపోతున్నటు వంటి ఆ పేద కార్మికుల సంగతి ఒకసారి దయచేసి ఆలోచించండి. వాడు ఏమైనా

తిండున్నాడా? ఏమండీ వాడికి కిలో రూ· 2 బియ్యం ఇస్తే తప్పాండి? అసలు ఒకటి అడుగుతున్నాను· ఈ ప్రపంచ దేశాలలో ఏదైనా నాగరికత ఉన్నది అంటే ఎక్కడ ఉంది నాగరికత, లేనివాడికి ఇంత పెట్టడమే నాగరికత· అది లేకుండా కేవలం స్వార్థముతో కోట్లకు కోట్లు పెంచుకుంటూ కేవలం ఏమాత్రం కూడా అభిమానము లేకుండా, స్వాభిమానం లేకుండా, ఆత్మగౌరవం లేకుండా అవినీతికి తొత్తులుగా బ్రతికేటటువంటి రాజకీయములో ఏమాత్రం నీతి ఉందని నేను అడుగుతున్నాను· మరి ఈరోజు ఈవిధంగా బలిచేయబడేటటువంటిది మరి ఏమిటి ఈ దురదృష్టకరమైన విధానం· ఒక ప్రక్కన వారందరు కూడా లేక బాధపడుతూ ఉంటే ఇది మీకు న్యాయంగా ఉందా అని మనవిచేస్తున్నాను· ఇది రాజకీయం – ప్రజల కోసం మనము వ్యవహరిస్తున్నటువంటి విధానం కాని మరొక విధానం కాదని కూడా ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను· మనము కిలో రెండు రూపాయలకు పేదప్రజలకు, తమ్ముళ్ళకు ఏమి ఇవ్వలేము, భోజనం పెట్టలేము, ఆ మాత్రం త్యాగం చేయలేము, రైతులకు సబ్సిడీ ఇవ్వలేము, కనీసం మరి ఎందుకు ఉపయోగపడుతున్నాము ఈరోజున? వృద్ధులకు పెన్సన్ష్ ఇవ్వలేము, ఆడబిడ్డలకు ఏమాత్రం కరుణ చూపలేము, పేద గర్భిణీ· ఆడపడుచులకు త్రాగడానికి ఇన్ని పాలు కూడా ఇచ్చే ఆస్కారం కలిగించమే – ఇదేనా మన రాజకీయం? ఒక ప్రక్కన ఈ విధంగా ప్రజల కోసం It is for the people and by the people. I am telling it to you, the democracy means it is for the people and by the people. ప్రజల కోసం ప్రజలచే నిర్వహించబడేటటువంటి రాజకీయ విధానమే రాజకీయం· అటువంటిది పోయి ఈనాడు మీకు ఉన్నటువంటి పదవులు, అధికారం కేవలం మీ పార్టీ ప్రాబల్యానికి వాడుకుంటున్నారే ఇది ఎంత అవమానకరమైన విషయం? ఏమి మీ పార్టీకి డబ్బు లేదా? ఏమి కోటానుకోట్లు ఇచ్చేటటువంటి మహానుభావులు అందరు మీకు వత్తాసు పలుకుతున్నారే, పెద్ద పెద్ద వారందరూ మీరు కోరితే బిల్డింగ్స్ కట్టిస్తారే, కోట్లు ఇస్తారే, మరి ఈనాడు ప్రజల నోళ్ళు ఎందుకు కొడుతున్నారు మీ ప్లీనరీ సమావేశాలకు అని నేను అడుగుతున్నాను· ఈనాడు తిరుపతిలో రూ· 25 కోట్లు ఖర్చు పెడతారటండి, ప్రభుత్వ యంత్రాంగము అక్కడే ఉందిటండి, చిత్తూరు జిల్లా కలక్టరుగారు ప్రత్యేకంగా దానికి ఛైర్మన్‌టండి· పైగా అధికారులు అంతా కూడా అక్కడే ఉన్నారుటండి·

(తెలుగుదేశం పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అని అరిచారు)

43 బుల్‌డోజర్స్ అక్కడ ఉన్నాయి· 43 బుల్‌డోజర్స్‌తో మరి కలక్టర్‌గారి ఆధ్వర్యములో, హౌసింగ్ బోర్డు – అది ప్లీనరీ సామావేశమో లేకపోతే ప్రజల సమావేశమో నాకు తెలియడం లేదు· అక్కడ వారి కోసం తారు రోడ్డు కావాలట, మరి కాంక్రీటు రోడ్డు కావాలట·

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Finance Minister will give reply. No comments.

శ్రీ ఎన్·టి· రామారావు:- రాయి రప్ప ఏమీ లేకుండా నున్నగా, చక్కగా సరిచేయబడాలట, పూర్తిగా దానికి బిల్డింగు కూడా కట్టాలట వేలుగా ఉంటే· బడా బడా ఆర్టిస్టులు, సినిమాలో ఉండేటటువంటి ఆర్ట్ డైరక్టర్స్ వారందరిని మద్రాసు నుంచి రప్పించారు, ముఖద్వారాలు పూర్తిగా అలంకరించండి, మన వైభవం చాటండని· ఎవరిది అని చాటుతారు·

వేరు గతిలేక ప్రజల డబ్బు కాదా అని నేను అడుగుతున్నాను. ఆ స్థలం ఎవరిదని అడుగు తున్నాను. అక్కడ ఉండే చెరువును పూర్తిగా ప్రజలకు త్రాగడానికి నీళ్ళకైనా ఉపయోగపడే దానిని మీరు కనీసం త్యాగముతో ఇస్తే పేదవారికి 80 గజాలు స్థలం ఇవ్వండి ఇల్లు లేక చచ్చేవాడికి ఇంత నీడ కల్పించండి, అది పోయి కేవలం మీ పార్టీ కోసం మీకు అధికారం ఉంది కదాని మదోన్మత్తంతో ఈ విధంగా వ్యవహరిస్తారా, ఇదేనా కాంగ్రెస్ విధానం అని చెప్పి కేంద్రాన్ని కూడా అడుగుతున్నాను. Let the Prime Minister answer me. He is the A.I.C.C. President ఆయన ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్. ఆయన నీతి ఇదేనా అని నేను అడుగుతున్నాను ఈ సభా సందర్భముగా. నిజాయితీతో మాట్లాడే వాడిని నేను, ఎవరికీ జంకడం లేదు. నేను భారతీయుడిని, ఇది నిజం, సత్యం మీ ముందు పెడతున్నాను. మీరు ఆలోచించండి దయచేసి. మీరు సలహాలు చెప్పండి మీ వారికి ఇదేనా మన విధానం అని. ఇది చరిత్రలో శాశ్వతంగా మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి దుర్విధానం చిరస్థాయిగా లిఖించబడుతుంది, సిగ్గుతో తలవంచుకోవాలి మీరందరూ కూడా. ప్రజలకు కూడు పెట్టలేని వాళ్ళం....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రొసీడ్ కానివ్వండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- ఆయన ప్రధాన మంత్రి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సమరసింహారెడ్డిగారు నేను చెప్పేది వినండి. వారు మాట్లాడే దానిలో....

(ఇంటరప్షన్స్)

I have to give reply to him and make him sit. ఇప్పుడు వారు మాట్లాడే దానిలో ఇర్రెలవెంట్ ఏమైనా మాట్లాడి ఉండవచ్చు కాని అన్‌పార్లమెంటరీ లేదు. మీ ఫైనాన్స్ మినిస్టర్‌గారు అన్నిటికి రిప్లయ్ చెపుతారు. ఇప్పుడు రిలవెన్సీ స్ట్రిక్ట్‌గా ఫాలో అయి కండక్ట్ చేసుకోవడం కొంచెం కష్టం మరి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- వారు ప్రధానమంత్రి పేరు తీసుకొని మాట్లాడు తున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు, ప్రధాన మంత్రి కాదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నారు.

(ఇంటరప్షన్స్)

Please resume your seats.

శ్రీ కె. లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- అధ్యక్షా, ప్రధాన మంత్రి అని మాట్లాడడం....

Mr. Deputy Speaker:- Lakshminarayana Garu, please resume your seat.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- సమరసింహారెడ్డిగారూ, ఫైనాన్స్ మినిష్టరుగారు రిప్లయి ఇచ్చే అవకాశం ఉంది.

(శ్రీ డి.కె. సమరసింహారెడ్డి, శ్రీ కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడేందుకు ప్రయత్నించారు)

Scope of the Budget relating to the finance and administration of this State అండీ. కొంచెం ఇర్రెలవెంట్ ఉన్నా అందులో అన్‌పార్లమెంటరీ ఏమీలేదు. Let the House go on peacefully. Finance Minister is there to reply.

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, whenever the Leader of the Opposition speaks or initiates a debate on the Budget, it has been a practice and courtesy in this House for the Leader of the House also to be present. Sir, today we do not see the Leader of the House. I request you, I cannot demand you, but I request you to kindly send word for him and ask him to extend courtesy, ordinary and simple courtesy that had been extended in the past, Sir.

(అంతరాయము)

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- కిష్టారెడ్డిగారూ, వెంకయ్యగారూ, దయచేసి కూర్చోండి. వారు మాట్లాడేటప్పుడు ఇర్రెలవెంట్ ఫ్యాక్ట్స్ కొన్ని అటూ ఇటూ వస్తే రావచ్చు తప్ప అంతమాత్రాన హడావిడి అక్కరలేదు. దయచేసి కూర్చోండి.

(అంతరాయము)

రత్నబోస్‌గారూ, కూర్చోండి, ఏమీ రికార్డులోకి పోదు. వారు చెప్పేవి ఇన్‌కరెక్టు అయితే ఫైనాన్స్ మినిస్టరుగారు రిప్లయిలో చెపుతారు, మీరు కాదు చెప్పవలసింది. దయచేసి కూర్చోండి.

డాక్టర్ టి. వెంకయ్య (తాడికొండ):- దానిని రిమూవ్ చేయాలి.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- ప్రధానమంత్రిగారు అనలేదు; కాంగ్రెస్ ప్రెసిడెంట్ అని అన్నారు. అందువల్ల దానిని రిమూవ్ చేయవలసిన అవసరంలేదు. ఏమైనా బేడ్ టేస్ట్‌తో వైడ్ ఎలిగేషన్స్ చేయడం సభా మర్యాదకు మంచిదికాదు. ఒక్కొక్కరు ఒక్కొక్క పద్ధతిలో మాట్లాడుతుంటారు. ఎవరికి ఉండే స్టైల్‌తో వారు మాట్లాడుతుంటారు. ఎవరు ఏ కాయిన్‌లో మాట్లాడితే వారికి ఆ కాయిన్‌లోనే రిప్లయి ఇస్తారు. ఏంచేస్తాం?

Sri N.T. Rama Rao:- I have not referred to him as Prime Minister of India, I have referred to him as President of All India Congress Party.. All India Congress Party President....

అధ్యక్షా, ఇక ధరల సూచిక విషయంలో మనవిచేస్తున్నాను. ఎగ్రికల్చరల్ కమడిటీస్ హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ మార్చి 1991 నాటికి 441.6 పాయింట్లు ఉంటే నవంబరుకు 621.9 పాయింట్లుకు వచ్చింది; అంటే మన రాష్ట్రంలో 29.1 శాతం పెరుగుదల ఉందని మనవిచేస్తున్నాను. అదే ఆల్ ఇండియా లెవల్లో 505.6 పాయింట్ల నుంచి 583.8 పాయింట్లకు పెరిగింది అంటే కేవలం 15.5 శాతం మాత్రమే పెరుగుదల ఉందన్న విషయం గమనించాలి. అట్లాగే కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ మార్చి 91 నాటికి 959 పాయింట్లు ఉంటే డిసెంబర్ 91 నాటికి 1104 పాయింట్లకు పెరిగింది. అంటే పెరుగుదల 15.1 శాతం. కాని ఆల్ ఇండియా లెవల్లో 991 నుంచి 1109 వరకు పెరిగింది, ఇది గమనించవలసిన విషయం. అంటే పెరుగుదల 11.9 శాతం మాత్రమే. మన రాష్ట్రంలో ఈ విధమైన పెరుగుదల ఎందుకు ఉంది? పెరుగుదలను అరికట్టేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్య లేమిటి? అన్ని రాష్ట్రాలతో పోల్చిచూస్తే మన రాష్ట్ర ప్రభుత్వం ధరలను ఎందుకు అదుపులో పెట్టలేకపోయింది? ఇది తలవంచుకోవలసిన విషయమని మనవిచేస్తున్నాను. ఇకపోతే మన రాష్ట్రంలో మార్చి 91లో 675 వుంటే నవంబరు 91 నాటికి 813కు అనగా 20.4 పర్సెంట్ పెరుగుదల అవుతే ఆల్ ఇండియా లెవల్లో 850 నుంచి 991కి అంటే కేవలం 16.4 శాతం మాత్రమే పెరుగుదల ఉంది, ఇది గమనించాలి. ఇందులో రాజకీయం ఏమీలేదు. ఆల్ ఇండియా లెవల్లో పోలిస్తే మన రాష్ట్రంలో ఈ రకమైన ధరల పెరుగుదల ఎందుకు ఉందో ఒక్కసారి గమనించాలని మనవి చేస్తున్నాను. ఈ విధంగామనం ధరల పెరుగుదలను అరికట్టలేకపోతే ఏ విధంగా పేద ప్రజానీకం కడుపుమంటతో దహించుకుపోతారో ఒక్కసారి దయచేసి ఆలోచించాలని సవినయంగా మనవిచేస్తున్నాను. పోతే మనం ఒకరి చెప్పుచేతల్లో నడిచేవాళ్ళమే తప్ప మనకు స్వాతంత్ర్యం అంటూ ఎప్పుడో పోయింది. మన డెఫిసిట్ బడ్జెట్ 209 కోట్లు అయినా ఈనాడు రుపీ డీవాల్యుయేషన్ ప్రకారం అది 500 కోట్లు అవుతుందో, 600 కోట్లు అవుతుందో చెప్పలేని పరిస్థితి, ఏ విధంగా మనం దేశాన్ని అధోగతిపాలుచేసి తాకట్టుపెట్టి బ్రతుకుతున్నామో ఒక్కసారి గమనించాలని మనవిచేస్తున్నాను. ఈ 5, 6 వందల కోట్ల రూపాయల లోటును ప్రభుత్వం ఏ విధంగా భర్తీచేయబోతోంది? మూడున్నర రూపాయలకు కిలో బియ్యం కూడా ఇవ్వరా? బియ్యం ధర ఐదు రూపాయలుచేస్తారా, ఆరు రూపాయలు చేస్తారా అది కూడా చెప్పండి. అన్నీ తేసివేశాం. మనకు పేద ఆడపడుచులు అక్కరలేదు, గ్రామలలోని పేద ముసలివాళ్ళు అక్కరలేదు, వ్యవసాయ కూలీలు అక్కరలేదు, కావాలసిందల్లా మనమూ, మన పొట్టే. ఈవిధంగా చేస్తే పేదలగతి ఏమవుతుందో ఒక్కసారి గమనించాలని మనవిచేస్తున్నాను. ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఏమీ ప్రస్తావించబడలేదు, కేవలం ఏదో పబ్బంగడుపుకొనేట్టుగా దీనిని ప్రవేశ పెట్టారు. ఇందులో వారి సిద్ధాంతాలను ఆచరించినట్లుగాని, వారి హామీలను నెరవేర్చినట్లు గాని ఎక్కడా లేదు. 'మాకు అధికారం ఇచ్చారు, ఇక నోరు మూసుకోండి, మీ నెత్తిన పెద్దమ్మల్లా మేము తైతక్కలాడతాం' అన్న నిరంకుశ విధానమే తప్ప ప్రజా సంక్షేమం ఏమాత్రం గుర్తించబడలేదని సవినయంగా మనవిచేస్తున్నాను. అసలు ఈ దుస్థితికి కారణం ఏమిటి? నిత్యలక్ష్మిగా తాండవించిన మన రాష్ట్రం, అన్నదాతగా, అన్నపూర్ణగా పేరుపొందిన మన రాష్ట్రానికి ఈనాడు పట్టిన దుర్గతి ఏమిటో ఒక్కసారి ఆలోచించండి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం వుండగా షుమారు 200 కోట్ల రూపాయలమేరకు వున్న ఎక్సయిజ్ ఆదాయం తెలుగుదేశం ప్రభుత్వ హయాములో 740 కోట్ల రూపాయలకు పెరగడం జరిగింది. కాని ఈనాటి పరిస్థితి ఏమిటో చెప్పమనండి,

అంకెలు ఇవ్వమనండి సంతోషిస్తాం; ప్రజలు కూడా సంతోషిస్తారు· మేము ఓట్లువేసిన ప్రభుత్వం ఈనాడు ఆదాయాన్ని పెంచుకొందని ప్రజలు ఆనందిస్తారు; ఎక్సయిజ్ ఆదాయం ఎంత ఉందో దయచేసి చెప్పమనండి· అదేవిధంగా ఈనాడు సేల్స్‌టాక్స్ పరిస్థితి ఏమిటి? ఈనాడు సిమెంట్ కంపెనీలకు కూడా సేల్స్‌టాక్స్, మినీప్లాంట్స్‌కు కూడా సేల్స్‌టాక్స్ వేసే ఖర్మ ఎందుకు పట్టింది? 50 రూపాయలు వున్న సిమెంట్ బస్తాను ఈనాడు బజార్లలో 91 రూపాయలకు అమ్ముతున్నారు· ఈనాడు కోట్లు కోట్లు సంపాదించుకొంటున్న బడా బాబులకు తొత్తులుగా బ్రతకవలసిన అవసరం ఈ రాజకీయానికి ఎందుకు పట్టింది స్వామీ అని అడుగుతున్నాను· కేవలం రాయితీలు అంటే వారికేనా? ఈనాడు రాళ్లు కొట్టుకొని బ్రతికేవారు, చేనేత కార్మికులు, అహర్నిశలు మేడిపట్టి పడవలో చచ్చేవాళ్లు, యంత్రాలలో యంత్రాలలాగా మారిపోయి చెమటోడ్చి పనిచేసే కార్మికులు వీరికి కనిపించరా అని అడుగుతున్నాను·

శ్రీ డి· కిరణకుమార్ (అచ్చంపేట):- ఇది ఏ సినిమాలోనిది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, నో·

శ్రీ పి· నాగేశ్వరరావు:- వారికేమ్మైనా తెలిస్తే ఏ సినిమాలోనిదో చెప్పమనండి, మేము అర్థం చేసుకొనడానికి వీలవుతుంది·

Sri D. Kiran Kumar:- Sir, Sir....

(Interruptions)

Mr. Deputy Speaker:- No, no. No comments. Please resume your seats.

శ్రీ ఎన్·టి· రామారావు:- నేనూ రైతు బిడ్డనే, సినిమా నటుడిగా ఉన్నాను· నన్ను పైకి తెచ్చింది తెలుగు జాతి· నేను సినిమా నటుడినని వారికి తెలుసు· కళే సమాజానికి సేవ చేయాలి, ఈ కక్కుర్తి అవినీతి రాజకీయం కాదని ప్రజలు బాగా గుర్తించారు, అందుకే ఈనాడు మమ్ములను ఎం·ఎల్·ఏ·లుగా నిలబెట్టారు, ఎప్పటికైనా తిరిగి 'తెలుగుదేశమే' ఆశాజ్యోతి అని ఈనాడు ప్రజలు కన్నీళ్లు పెట్టుకొని చెపుతున్నారు, అది గుర్తించడం చాలా మంచిదని మీకు మనవిచేస్తున్నాను·

(తెలుగుదేశం, తదితర ప్రతిపక్షాల గౌరవ సభ్యులునుంచి చప్పట్లు)

శ్రీ పి· నాగేశ్వరరావు:- దీనిని కాదని చెప్పుకొనే హక్కు వారికి (కాంగ్రెస్ వారికి) ఉంది కదా? కాని ఎవరూ కాదనడంలేదు· ఇకపోతే మేము ఏర్పాటుచేసిన మండలాలు, 1·10 స్థానిక సంస్థలు ఏమి అయినాయి? మీరు మండల్ ప్రజాపరిషత్తు యొక్క అధికారాలు మ· తీసుకున్నారు· మీరు యీనాడు ప్రజాపరిషత్తులో ఉన్న అధ్యక్షులకు, సెక్రటరీలకు చెక్ డ్రాయింగ్ పవర్ లేకుండా చేసారు· తెలుగుదేశం ప్రభుత్వం అయితే ప్రజాపరిషత్తు జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను కాబినెట్ రాంకు యిచ్చింది· కాని యిపుడు మీరు ఏమిచేసారు? వారిమీద మీకు విశ్వాసము లేదా? ఇదేనా కాంగ్రెసు విధానము? ఇదేనా ప్రజాస్వామ్యము? ఇదేనా అధికార వికేంద్రీకరణ· ఇపుడు ప్రతి ఎం·ఎల్·ఏ·కు వారి నియోజకవర్గము అభివృద్ధి కొరకు 50 లక్షలు రూపాయలు యిస్తామంటున్నారు· ఈ విధంగా యీ శాసన సభ్యులకు

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారు. ఎవరికి వారు యీ 50 లక్షల రూపాయలు పంచుతారు? ఇంకా యీ విధానసభ సభ్యులకు వారి నియోజకవర్గములో ఎక్కువమందిని వ్యతిరేకులను చేస్తున్నారు. ఇది మంచి పద్ధతికాదని మనవిచేస్తున్నాను. మీకు 50 లక్షలు యిస్తాము ఎవరి ప్రాజెక్టులు వారు ఎవరి స్కీములు వారు తయారుచేసుకోమంటే what about the coordinative development of the State ? యీ విధంగా ఏ నియోజకవర్గమునకు ఆ నియోజకవర్గమువారికి నిధులు కేటాయించు కుంటూ పోతే సమగ్రమైన అభివృద్ధి ఎక్కడనుంచి జరుగుతుంది? ఇపుడు కొంతమంది సలహా యిస్తున్నారు. అదేమంటే మండలాలలో జిల్లాలలో కమిటీలు ఏర్పాటు చేయాలంటు న్నారు. మీరు కోఆపరేటివ్ సెక్టారును ఏ విధంగా నడుపుతున్నారు. అందరూ మిమ్మలను చూసి నవ్వుతున్నారు. ఎందుకంటే యీ కోపరేటివ్స్‌కు ఎన్నికలలో గెలువలేక ఆడువారిని కోఆప్ట్ చేసుకుంటున్నారని ఆ విధంగా ప్రభుత్వం సిగ్గులేకుండా ఆడవారిని అడ్డము పెట్టుకుని కోపరేటివ్ సొసైటీలను హస్తగతము చేసుకున్నారని అనుకుంటున్నారు. ఇదేనా మీరు ప్రజాస్వామ్యమును నడిపించే విధానము? మీరు అధికారంలోలేనపుడు సి.పి.ఐ., బి.జె.పి., సి.పి.ఎం. వారిని ఏ విధంగా ప్రతిపక్షంలో ఉండి విమర్శించారు. కాని యిపుడు యీ కోఆపరేటివ్ సొసైటీలకు ఆడువారిని యిద్దరిని నామినేట్ చేయడంద్వారా యీ ప్రజాస్వామ్యాన్ని నేలరాసే విధానాన్ని అవలంభిస్తున్నారు. ఇటువంటి సిగ్గుమాలిన పనులు చేసి లేడీ మెంబర్సును అడ్డం పెట్టుకొని మీరు బ్రతుకుతున్నారని ప్రజలు అనుకునేట్లు ఎందుకు చేసుకొంటారు? ఇకపోతే ప్రయివేటు సంస్థలకు ఇండస్ట్రీస్ అప్పుచెప్పడం విషయానికి వస్తే మీరు ఎందుకు వారికి అప్పగిస్తున్నారో తెలియడం లేదు. సహకార రంగాలను ఎందుకు ప్రోత్సహించరు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మీరు సహకార చక్కర ఫ్యాక్టరీల విషయంలో ఏమి చేసారు? మేము ఎపుడూ కార్మికుడికి నష్టంవచ్చే పనులు చేయలేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:- మీరు యిపుడు ఆల్విన్ ఫ్యాక్టరీ విషయంలో ఏమి నిర్ణయం తీసుకున్నారు? తమ్ముడూ నీకు తెలియదు. మీ ప్రభుత్వం వేలుంటే యికముందు నిన్నూ, నన్నూ కూడా అమ్మివేస్తారు. ఇదే మీ పార్టీ విధానం.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారు యిదివరకు అపోజిషన్‌లో ఉండి ఆల్విన్ నిస్సాన్‌ను అమ్మవద్దని ఫైట్ చేసినట్లే యిపుడు అపోజిషన్‌నుండి వారు ఫైట్ చేస్తున్నారు. ఇందులో తప్పు ఏముంది? ఎవరిని వారు సమర్థించుకొంటున్నారు. It is natural.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మేము కార్మికులకు మేలు చేయడానికే ఏమైనా నిర్ణయం తీసుకున్నాము.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఒక విద్యావిధానం విషయంలో గత ప్రభుత్వం ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిందో పరిశీలిస్తే తెలుస్తుంది. కాని యీ కాంగ్రెసు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి ఏమి చేస్తున్నారు? కాపిటేషన్ ఫీజు వసూలుచేసుకునే వీలు కల్పిస్తున్నారు. ఆ ఫీజులను పెంచుతున్నారు. విద్యను అమ్ముకునే బ్రతుకుతున్నారని

చెబుతున్నారు· ఈనాడు రెగ్యులర్‌గా ఎప్పాయింటు చేసుకోవడానికి వేలుగా 10 వేల ఖాళీలు ఉన్నాయి· అట్లాగే టీచర్ల నియామకాల విషయంలో కూడా ఏమీ జరగడంలేదు· ఈ విధంగా జరిగితే పిల్లలకు శిక్షణ ఎక్కడనుంచి వస్తుంది? వారు ఏ విధంగా పరీక్షలు ప్యాసు అవుతారు? యిపుడు యీ కాలేజీలు అంతాకూడా ప్రయివేటు ఇండివిడ్యువల్స్ చేతులలో పెడుతున్నారు· మేము మా ప్రభుత్వ హయాములో ఎవరైనా యీ పరీక్షలలో ప్యాస్ కాని పక్షంలో వారు ప్రయివేటుగా కట్టుకోవడానికిగాను శిక్షణను యివ్వడానికి గాను 100 ఎకరాల భూమిని మంజూరుచేసి బిల్డింగులకు కూడా డబ్బు శాంక్షన్ చేసాము· ఆ 100 ఎకరాలు ఏమి అయినాయి· ఆ లాండ్‌ను అంతాకూడా హౌసింగు కాలనీలుగా ఏర్పాటుచేసి మీరు భూములు అమ్ముకొని బ్రతుకుతున్నారు With regard to educational policy, the Government said that emphasis would be shifted from numbers to quality. ఒక్క ప్రక్కన క్వాలిఫైడ్ టీచర్లు ఉద్యోగాల కొరకు పొట్టలుపట్టుకొని తిరుగుతున్నారు· వారికి అధరువులు లేకుండా చేయాలని మీరు ఉద్యోగాలకు సంబంధించిన ఖాళీలు భర్తీ చేయడం లేదు· మీరు బాధ్యతగల వ్యక్తులు· మీరు బాధ్యతగా ఆలోచించండి· మీరు సరైన విధానాలు అవలంబించి యీ రాష్ట్రమును నడపాలని కోరుతున్నాను· అదే విధంగా సాంఘిక సంక్షేమం విషయంలో ఇళ్లస్థలాలకు గాను యీ సంవత్సరం ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు· వారికి ఇల్లు లేదు, వాకిలి 1·20 లేదు, నీడ లేదుప ఆశ్రయం లేదు· పెళ్ళాం బిడ్డలతో చెట్లుక్రింద, ఫుట్‌పాత్ మీదా బ్రతుకు మ· తున్నారు· ఇదీ ఈ నాడు ప్రభుత్వం వారికిచ్చిన కానుకగా తమ ద్వారా మనవిచేస్తున్నాను· కిలో రెండు రూపాయల బియ్యం పథకం ఏమవుతుందో? దేవుడికే తెలియాలి· రూ· 1·25 సబ్సిడీ అంటున్నారు· ఇదేమిటి? నాకు అర్థం కాలేదు· రేపు బియ్యం ధర కిలో రూ· 10 అయితే రూ· 1·25 సబ్సిడీ పోతే రూ· 8·75 కు ఏర్పాటు చేస్తారా? నేను స్ట్రెయిట్‌గా, ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను· సమాధానం చెప్పమనండి· ఎంత ధర అయినా దానిలో రూ· 1·25 సబ్సిడీ తీసేసి మిగతాది కిలో బియ్యం ధరగా నిర్ణయిస్తారా? ఇదేనా పేదలకు వారిచ్చే వరం? ఇదేనా ప్రజలను అమాయకులను చేసి, వారిని మోసం చేసే విధానం? వస్త్రాలు లేవు· పెన్షన్లు లేవు· అన్నీ స్వస్తి· లేవని అనడం మన ఆచారం అయింది ఈనాడు· లేవు అనడం మా జాతికి లక్షణం కాదు· సంస్కృతి కాదు· మనకు లేకపోయినా పొట్టలోది తీసిపెట్టాం· అటువంటిది కేవలం ఎవరయితే ఆశ్రయం లేకుండా ఉన్నారో, ఎవరయితే పేదలున్నారో, వారి నోళ్ళు కొట్టే విధానానికి, వారి నెత్తురు తాగే విధానానికి ఈనాడు ఈ ప్రభుత్వ విధానాలు ఉన్నాయంటే నా తీవ్ర బాధను, పరితాపాన్ని వ్యక్తం చేస్తున్నాను· ఒక మాట అన్నారు· విద్యా విధానంలో emphasis will be shifted from numbers to quality అన్నారు· క్వాలిటీ అంటూ ఉన్న స్కాలర్ షిప్స్‌ను తగ్గిస్తారా? క్వాలిటీ పేరుతో విద్యార్థులకు ఇచ్చే ఆశ్రయాన్ని కూడా తగ్గిస్తారా? ఈ పేరుతో నెంబర్‌ను తగ్గిస్తారా? క్వాలిటీ ఎట్లా ఉంటుందండీ? మనమంతే ఎలక్ట్రిక్ దీపాల ముందు కూర్చున్నాము· వారికి గతిలేక దీపం బుడ్లు పెట్టుకుని చదువుకుంటున్నారు బిడ్డలు· ఒకసారి ఒక జడ్జిగారు చెప్పారు· మనం ఫ్యాన్స్ క్రింద ఉన్నాం, వారికి ఫ్యానులు లేవు· మనకు బట్టలున్నాయి· వారికి బట్టలు లేవు· ఈ పద్ధతిలో చదువుకుంటున్నారు· వారి విజ్ఞానాన్ని ఎట్లా పెంపొందించాలి? ఈ విధంగానా? ఈ విధంగా క్వాలిటీ అంటే, క్వాలిటీ లేని వారు మన ముందు ఎట్లా నిలబడతారు? ఆ మాత్రం ఇంగితం ఉండనక్కరలేదా? ఆ మాత్రం కన్సిడరేషన్ ఉండనక్కరలేదా? మొన్న అడిగితే రిజర్వేషన్స్ సంగతి ధైర్యంగా చెప్పలేకపోయారే? ఎందుకండీ మాట్లాడతారు? ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· ల రిజర్వేషన్.

గురించి అడిగితే 'మేము ఇస్తాము' అని చెప్పే గుండెనిబ్బరం లేకపోయిందే. పేదల పట్ల అంకిత భావం లేకపోయిందే. తెలివి ఉందని వారి ఇష్టంవచ్చినట్లు మాట్లాడతారా? కొటేషన్స్ ఇస్తారా? వారి విద్యా విజ్ఞానానికి నమస్కారం. వారి మోసానికి వారిని తెగనాడు తున్నాం.

పురపాలక సంఘాల రాబడి. ఇది మిస్‌మేచ్‌ట. అంటే ఆదాయానికి, ఖర్చుకు సరి పోవడం లేదు కనుక ఖర్చుకు సరిపడా ఆదాయం పెంచడానికి ఆస్తుల మీదా, ఇళ్ళ మీదా పన్నులు పెంచుతారా? వారు చేసే దుర్వ్యాపారాలకు, దురఖర్చులకు ప్రజలు బలి కావాలా? పేదలు పూరి పాకలో ఉంటున్నారు. మన సంస్కృతి అది. మన మమకారం అది. అది ఆచారం. నీడ కలిగించండి అని దిక్కులేక వారు కోరితే, అటువంటి నీడను ఏర్పాటుచేసుకున్న వారి మీద ఈ విధమైన నిరంకుశత్వంతో వారి ఆస్తుల మీద పన్నులు పెంచుతారా? ఇదేనా ఈ ప్రభుత్వ విధానం? ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం కొనసాగిస్తామన్నారు. వారు చెప్పిన మాటే. ప్రజలను వంచించడం, దగా చేయడం, ఏరు దాటాక తెప్ప తగలబెట్టడం అవుతుందని ఈ సందర్భంగా వారికి నేను గుర్తు చేస్తున్నాను. రాజకీయంగా నీతి ఉండాలి. అన్న మాట నిలబెట్టుకోవాలి. పేదల సంక్షేమం చూడాలి. కేవలం అధికారంలోకి వచ్చాం కదా, మెజారిటీ ఉంది కదా అని వారి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడడం కాదు. తప్పుడు నిర్ణయాలు చేయడం కాదు అని మనవిచేస్తున్నాను.

జంటనగరాలకు నీరు. మీరందరూ ఉన్నారే. అల్పసంఖ్యాక వర్గాలవారు ఉన్నారు. ఏవండ రూ. 10 కోట్లతో జంటనగరాలకు పర్మనెంట్‌గా వాటర్ వస్తుందా? తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో అక్కంపల్లి రిజర్వాయరు దగ్గర నుంచి మూడు అంచెల మీద నీరు తెద్దాం అని ఏర్పాటుచేసి శంకుస్థాపన కూడా చేయడం జరిగింది. రికార్డులు ఉన్నాయి.

(ఇంటరప్షన్స్)

కేవలం మసి పూసి మారేడు కాయచేసే విధంగా, బుజిబుచ్చకం మాటలు చెబితే నమ్ముతారు అనే విధంగా రూ. 10 కోట్లు పెట్టారు. కృష్ణా నదీ జలాల వివాదం 2000 ఎ.డి.తో అయిపోతుంది. రూ. 10 కోట్ల ప్రకారంగా చేసే అన్ని సంవత్సరాలు దీనిని నిర్వహిస్తారు? రూ. 7 నుండి రూ. 8 వందల కోట్లు అవుతుందని వారే చెప్పారే. రూ. 10 కోట్ల చొప్పున కేటాయిస్తే 80 సంవత్సరాలవుతుంది. అంటే ఇన్ని సంవత్సరాలా? పర్మనెంట్ వాటర్ తేవడానికి ఇదా పద్ధతి? ఇదేనా వారు ప్రజలకు చెప్పేది? చెప్పవలసిన విధానం ఇదా? దయచేసి వారినే ఆలోచించమనండి. వారు కూడా బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులు. రేపు వారిని అడిగితే ఎట్లా సమాధానం ఇస్తారు? మంత్రిగారు, జనార్ధనరెడ్డిగారు ఉన్నారు. వారికి ఓట్లు ఇచ్చిన ప్రజలు వారిని అడిగితే ఏం సమాధానం చెబుతారు? మంచినీరు ఏదంటే 80 సంవత్సరాల తరువాత ఇస్తానని చెబుతారా? అదే వారి రీతి అయితే చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— వారు అధికారంలో ఉండగా ఎంత డబ్బు ప్రొవైడ్ చేశారో చెప్పమనండి. రామారావుగారి ఇంటి ముందు స్త్రీలంతా కుండలు తీసుకెళ్ళారు. అప్పుడు వారు కృష్ణా నదీజలాలు తెస్తామని ఒప్పుకున్నారు.

(ఇంటరప్షన్స్)

నా పేరు తెచ్చారు కనుక చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మిమ్మల్ని ఏమీ అనలేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:— కుండల వారు ఆ నాడు నమ్మి నీటి కోసం వచ్చారు. 'నీరు లేదు, మీ బొంద' అని కుండలు పగలకొట్టారు వీళ్ళు.

రెవిన్యూ పరిపాలన: ఇదెంత అస్తవ్యస్థంగా ఉందో మనవిచేస్తాను. అధికార వికేంద్రీకరణ జరగాలి అని 330 సమితులు ఉన్న స్థానంలో 1104 మండలాలను ఏర్పాటు చేయడం జరిగింది. అధికారం అన్నది హైదరాబాదులో కాదు. పేద వాడి ఇంటి ముందు నిలవాలి. పేదవాడి తలుపు తట్టాలి. వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కరించాలనే భావంతో, ఇటువంటి ఆదర్శభావంతో ఏర్పాటుచేసిన మండలాలను ఈనాడు 500 బ్లాకులు చేస్తామని ఒకరు, ఇంకొకరు సగం చేస్తామని, మరొకరు తరువాత ఆలోచిద్దాము, నిర్ణయం చేద్దాము అనే అంటున్నారు. ఏమిటీ అనిశ్చిత విషయాలు? ఆల్ఎడీ ఆ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. అధికారులను నియమించడం జరిగింది. పనిచేస్తున్నాయి. ఈనాడు ఇతమిద్ధంగా చెప్పి, గౌరవం దక్కించుకోలేక పోతున్నారు అంటే ఏ విధంగా వారి భావనలో, స్ఫూర్తితో, నిర్ణయాలలో నిశ్చితాభిప్రాయంతో లేరో, సిద్ధాంత బద్ధులు కాలేక పోతున్నారో, ఏ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారో తమ్ముళ్ళూ మీరే ఆలోచించండి అని మనవిచేస్తున్నాను. ఆలోచిస్తే వారికే తెలుస్తుంది. ఆనాడు ప్రజాప్రతినిధులను మేము గౌరవించాం. అధికారాలు ఇచ్చాము. పూర్తిగా వారు పర్యవేక్షించారు. డి.ఎస్.సి. లు ఉన్నాయి. కలెక్టరు, జడ్.పి. ఛైర్మన్, వ్యవసాయాధికారులను ఏర్పాటు చేశాము. ఈనాడు ఒకరికి కూడా ఉద్యోగాలు ఇచ్చి, ఏర్పాటుచేసే విధానం లేదే. తమ్ముళ్ళూ ఎందుకు? టి.డి.పి. వారు జిల్లా పరషత్ ఛైర్మన్లుగా ఉన్నారని కోపమా? చెప్పమనండి. తెలుగుదేశం వద్దు కాంగ్రెస్ పాలిస్తుంది రాష్ట్రాన్ని అంటే అది కూడా చెబితే బాగుంటుంది. ప్రజలున్నారు. వారు నిర్ణయిస్తారు. ఈ విధమైన స్వయం నిర్ణయాలతో, స్వార్థపూరిత నియంతృత్వ నిర్ణయాలతో ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తామంటే ప్రజలు వారిని హర్షించరు. ప్రజాప్రతినిధులు గౌరవించండి. గుర్తించండి. అధికారులకు మనం తొత్తులం కాదు. ప్రజలకు దాసులం. సేవకులం. ఆ ప్రజాప్రతినిధులను గౌరవించడం ఉండాలి. అప్పుడూ మాకూ, వారికీ అందరికీ గౌరవం వస్తుంది. కేవలం బుటిబుచ్చకం మాటలు చెప్పడం విధానమా? ఈ అధికారులే మాకు ఆనాడు సలహాలు చెప్పారు. ఇప్పుడు వీరికి చెబుతున్నారు. ఆనాడు మండలాలు కావాలన్నారు వారే. జిల్లా ప్రజాపరిషత్తులకు అధికారాలు ఇవ్వాలని చెప్పింది వారే. ఆ బ్యూరోక్రేట్స్. ఆ సెక్రటరీలే. ఈనాడు వారే వీరికి చెబుతున్నారు. ఏది మంచో ఆలోచించమనండి. మంచిపని చెయ్యమనండి. మనకంటే ఎక్కువ పొద్దుపొడిచిందా వారి ముఖాన? ఈ ప్రభుత్వం వారి విధానాలకు, వారి సిద్ధాంతాలకు, కాంగ్రెస్ పద్ధతులకు తిలోదకాలు ఇవ్వకూడదని సవినయంగా వారికి మనవిచేస్తున్నాను.

కమీషనరేట్ ఆఫ్ టెండర్స్: ఎందుకు పెట్టాం ఇది? అక్కడక్కడే కుంభకోణాలు ఏర్పాటయి, ప్రభుత్వాన్ని దోచుకుని తింటున్నారు. 80 శాతం వరకూ పెంపుదలతో టెండర్లు వేయడం. ఎవరయినా వేస్తే, వారిని తంతాం, చంపుతాం అని బెదిరించడం. చివరకు వారే తమ స్వంత సొత్తు అన్నట్లుగా దేశాన్ని పంచుకుని తినడం. ప్రజల కోసం ఏర్పాటు చేయబడిన కాలువల త్రవ్వకం, రోడ్లు వేయడం వంటి కార్యక్రమాలలో కూడా తప్పుడు విధానాలు ఈ విధంగా ఉంటే హైదరాబాదులో కమీషనరేట్ ఆఫ్ టెండర్స్ అని

పెట్టడం జరిగింది. టెండర్లు అన్నీ ఇక్కడకు రావాలి. ఇక్కడ నిర్ణయించాలి. ఏది సబబు అనేది చిత్తశుద్ధితో చూడాలి. మీకు తెలుసు అధ్యక్షా, మొన్న టెండర్లలో సుమారు 30 శాతం నుండి 35 శాతం తక్కువకు కొన్ని టెండర్లు వచ్చాయి. వాటిలోనే 80 శాతం నుండి 85 శాతం వరకూ పెంపుదలతో కొన్ని టెండర్లు వచ్చాయి. ఎందుకు వచ్చాయి? వారిదే ప్రభుత్వం. వారే చూశారు ఈ మతలబు? ఎందుకు 30 శాతం నుండి 80 శాతానికి పెంపు జరిగింది? ఎవరు దీనిలో కుమ్మక్కు అయినారు? ఎవరు బాధ్యులు? దయచేసి ఆలోచించాలి. ప్రజల సొమ్ము రక్షించాలి. ప్రజలు అధికారం ఇచ్చారు. వారు పదవిలో ఉన్నారు. పూర్తిగా బాధ్యత వహించి పేదప్రజలకు న్యాయం చేస్తారా? కాంట్రాక్టర్ల కడుపు కొట్టము. అని మొన్న ముఖ్యమంత్రిగారు అన్నారు. అంటే పేదల కడుపులు కొడతారా? ఏమిటిది? ఈ స్టేట్‌మెంట్ నాకు అర్థం కాలేదు.

کنٹراکٹ کا پیٹ نہیں مارنا۔ وہ غریب آدمیوں کا پیٹ نہیں مارنا چاہئے۔

అదే అడుగుతున్నాను. పేదల కడుపులు కొడతారా? ఇదేనా వారి విధానం? ఇదేనా గాంధీజీ చెప్పింది? ఇదేనా నీతి? వారు అలవరచుకున్న నీతి ఇదేనా అని తమ్ముళ్ళను అడుగుతున్నాను. ఇదేనా వారు చెప్పే విధానం అని వారిని నేను సవినయంగా అడుగుతున్నాను. అసలు బడ్జెటులో బాధ్యత కలిగిన వాటి గురించి ఏమీ చెప్పలేదు. లా అండ్ ఆర్డర్ గురించి ఏమిటి? పొద్దున పేపర్ చూస్తే రక్తపాతం. నెత్తుటి మడుగులు. పేపర్ నిండా ఎర్ర రంగుతో చూస్తున్నాము. ఎక్కడ చూసినా మానభంగాలు. ఎక్కడ చూసినా హత్యలు. ఎక్కడ చూసినా
1.30 దోపిడీలు. ఈ మధ్యన పోలీసులు పోలీసులనే చంపుకుంటున్నారట. ఈ విషయం మాకు
మ. అర్థం కాలేదు. ఇదేమిటి? ఈ విషయం మాకు అర్థం కావడం లేదు.

(చప్పట్లు)

వాళ్ళలో. వాళ్ళకే ఏమిటి? ఎందుకు తగువులాట వచ్చిందో మాకు తెలియడం లేదు. ఈ విధమయిన అసంతృప్తి, అరాచకత్వం మన రాష్ట్రంలో అట్టుడికినట్లు ఉడికిపోతుంటే తమకేమీ పట్టినట్లు లేదు. కనీసం శాంతిభద్రతల విషయం ఒక్క మాట కూడ వ్రాయలేదు. ఈ ఓటాన్ ఎక్కౌంట్.... it is the Government's property. It is the Government's obligation to give law and order to the State. అటువంటిది విస్మరించి తమ బాధ్యత కలిగిన విషయం ఒక మాట చెప్పి సామాన్య మానవుడికి రక్షణ కలిగించలేకపోయింది ఈ ప్రభుత్వం అంటే ఏ విధమయిన దురహంకారంతో, ఏ విధమయిన దౌర్జన్యంతో, అధికార దర్పంతో వ్యవహరిస్తున్నదో ఈ ప్రభుత్వం అన్నది అందరూ గుర్తించాలి. ప్రజలంతా కూడా గుర్తించాలని తమరిద్వారా మనవిచేస్తున్నాను.

మైనారిటీ సోదరులున్నారు. ఇప్పటికే వారు భయపడుతున్నారు. ఇక్కడ ఏదయినా సరే మాకు రక్షణలేదు అంటున్నారు. తెలుగుదేశం పార్టీ పరిపాలన చేసిన 7 సంవత్సరాల కాలంలో ఒక్క దురదృష్టకరమయిన సంఘటన జరగలేదు. ఈనాడు ఎన్ని చావులున్నాయో మీకు తెలుసు. ఎంత మంది ముస్లిం సోదరులు, హైందవ సోదరులు చనిపోయారో. దాని విషయంలో ఏమీ లేదు. వారికి మేము చేసిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి. 100 ఉర్దూ మీడియం స్కూల్స్ తెరిపించాము. వక్ఫ్ ఆస్తులకు రూ. 25 లక్షలు నేను ఇచ్చాను మా ప్రభుత్వం ఉన్నప్పుడు. 20 లక్షల రూపాయలు ఖబర్‌స్థాన్ మరమత్తులకు నేను ఇచ్చాను. వారికి పూర్తిగా చదువుకునే అవకాశాలు కల్పించబడ్డాయి; ఎన్నో విధాలుగా. అదే విధంగా కర్నూలు, గుంటూరు, నిజామాబాదు, హైదరాబాదులో ఆశ్రమ పాఠశాలలు

తెరిపించాము ప్రత్యేకంగా ఉర్దూ చదువుకునే మైనారిటీ సోదరుల కోసం. మీరు వారికి ఏమి ఇవ్వదలచుకున్నారు? వారిని ఏ విధంగా రక్షించదలచుకున్నారు? ఏ విధంగా వారికి రక్షణ కల్పించదలచారు? ఏ విధమయిన మత ప్రసక్తి లేకుండా మానవత్వంతో, సోదరత్వంతో వాళ్లను లాలించగలుగుతారు? ఏ విధంగా నమ్మకం కలిగిస్తారని కూడా చెప్పే ఔదార్యానికి ఈ ప్రభుత్వం నోచుకోలేదా? ఈ విధమయిన సవితి తల్లి ప్రేమతో సమాజం పట్ల ప్రవర్తిస్తున్నారో ఒకసారి గుర్తించుకోవాలని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ సభలో కూడా ఏ విధంగా వ్యవహరిస్తున్నారో మీకు తెలుసు. ఏమయ్యా నీవు అభివృద్ధి లోకి రావలసిన వాడివి సీతారాం అంటే మరి ముఖ్యమంత్రిగారి అభిప్రాయం అయన్ను కూడా కాంగ్రెసు పార్టీలో జాయిన్ కమ్మన్నా అని అడుగుతున్నాను. పైకి రావలసిన వాడివి మాలో చేరితే నీకు మంచి ఛాన్స్ ఇస్తాను అని ఆయనను ఆశపెట్టడమా? లేకపోతే ముందర ఉంది ముసళ్ల పండగ అట. ఎన్నో పండగలు మేమూ చూస్తూనే వస్తున్నాము. నాకు 69 నిండి 70 వ సంవత్సరం రాబోతోంది. ఈ పండగలన్నీ నేనూ చూసాను. చూద్దామనే నేనూ వచ్చాను రాజకీయానికి. ఈ విధమయిన బరితెగింపు మాటలతో మనుషులను రెచ్చగొట్టడం, తమకున్న అధికారాన్ని దుర్వినియోగం చేయడం కానీ మంచిది కాదు. ఇది అభివృద్ధికి, ప్రజల విశ్వాసానికి కూడా ఏమాత్రం మంచిది కాదు. ఏ విధమయిన అభ్యుదయం ఉండ బోదని, మీకు నేను మనవిచేస్తున్నాను.

తథాగతుడు మునిగిపోయాడు. బుద్ధుడు ఊపిరాడక నీళ్లలో చనిపోతున్నాడు. నమ్మమంటారా? ఎన్నోసార్లు ఎప్పటికప్పుడు చెబుతున్నారు. ఎన్నోసార్లు వాయిదా వేసారు. అయ్యా, మిమ్మలను అడుగుతున్నాను. చెప్పండి. మేము ఏవో బోట్లు తెస్తున్నాము. పైకి లేపుతాము అంటున్నారు. ఏమిటండి? అసలు అసమర్థత్వాన్ని కప్పిపుచ్చుకోవడానికి చెప్పే దగాకోరు మాటలా ఇవి? ఇంకా నమ్ముతున్నారా? ఇంకా ఆశ ఉందా? ప్రజలలో కాంగ్రెసు ప్రభుత్వానికి పలుకుబడి ఉందని మీరు అనుకుంటున్నారు? ఒక్కసారి దయచేసి వారిని చెప్పమని కోరుతున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్:– కంట్రాక్టుకు ఇచ్చింది మీరు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చిత్తరంజన్ దాస్. ప్లీజ్.... నో. నో. ప్లీజ్.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, ఇదీ ఈనాడు మన రాష్ట్రంలో తీరు తెన్ను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో క్రాస్‌టాక్ ప్లీజ్.

శ్రీ ఎన్.టి. రామారావు:– ఇన్ని విధాలుగా అన్ని వర్గాల వారు అసంతృప్తిలో చావలేక బ్రతుకుతున్నారు. ఏమాత్రం పట్టించుకోవడం లేదు. బడ్జెటు కూడా పూర్తిగా ఇచ్చే ధైర్యం లేదు. ఓట్ ఆన్ ఎకౌంట్ మూడుసార్లు ఇచ్చారు. వన్స్ ఇటీజ్ ఎక్స్‌క్యూజ బుల్. సెకండ్ ఈజ్ ఫాల్ట్. థర్డ్ ఈజ్ మోసం అని దానిని పూర్తిగా ఆపాదిస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– మీరు 4 సార్లు ఇచ్చారు.

(అంతరాయం)

శ్రీ ఎన్.టి. రామారావు:- ఈనాడు ప్రజలు కాంగ్రెసు పార్టీని గెలిపించిందంటే వారికి ఆ పార్టీ మీద ఉన్న నమ్మకంతో, విశ్వాసంతో వారికి ఓట్లు వేసి గెలిపించారు. ప్రజలకు తగిన విధంగా వీరు బుద్ధి చెబుతున్నారు. దీనిని ప్రజలు గుర్తించాలని నేను ప్రజల మనిషిగా చెబుతున్నాను. This is the trend of the Government. They are neglecting the public issues. వారికి కావలసింది మాత్రం వారు జరుపుకుంటున్నారు. వేసుకుంటున్నారు. సభ కూడా వారి ఇష్టం వచ్చినట్లు వారు నడుపుకుంటున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అవసరమైన వర్గాల వారికి, వారి సంక్షేమం కోసం పాటుపడడం లేదు. విలువయిన కాలాన్ని మనం ఆ విధంగా ఉపయోగించడం లేదు. నిన్న ఎన్నిగంటలు గడిపించి? ఎందుకామాట అన్నారు తూలనాడి? నన్ను నోరు మూసుకోమంటాడా ఒక సభా నాయకుడు? కనీసం మానవత్వం ఉన్నవారయితే - నేను ఉన్నాను. నేను అంటాను మిమ్మల్ని ఏదయినా తూలనాడితే ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మి సర్ అంటాను ఒక నమస్కారం పెట్టి. ఆ మాత్రం మానవత్వం లేకుండా రెండు గంటల సేపు పూర్తిగా సభను..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది అయిపోయింది. వదిలేయండి.

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రజల సొమ్ము ఎంత దుర్వినియోగం చేసామండి. సక్రమంగా నడిపితే మన బాధ్యత నిర్వహించిన వాళ్ళమవుతామని మీకు సవినయంగా మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది అయిపోయింది లెండి. క్లోజయింది.

(అంతరాయం)

శ్రీ ఎన్.టి. రామారావు:- తమ్ముళ్లూ, తమ్ముళ్లూ, ఒకసారి గుర్తుచేసాను. చాలా ఉన్నాయి. కానీ నేను చెప్పను. అధ్యక్షుల వారు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, మీరంతా ఔదార్యంతో విన్నందుకు ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సభను తిరిగి సాయంత్రం 4.00 గంటలకు సమావేశమగుటకు వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1.37 p.m. to meet again at 4.00 p.m.)

సభ తిరిగి సాయంత్రం 4.08 గం.లకు సమావేశమైనది

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

**1992-93 సం.నికి బడ్జెట్ (ఓట్ ఆన్ ఎకౌంట్)**

డాక్టర్ జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు, గౌరవనీయ సంతోష్‌రెడ్డిగారు ప్రవేశపెట్టిన 1992-93 సంవత్సరపు ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్‌ను పూర్తిగా సమర్థిస్తూ, శ్రీ సంతోష్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ అందరినీ సంతోషపరిచే విధంగా వున్నదని మనవిచేస్తున్నాను. అక్కడక్కడా అసంతోషకరంగా వున్నా, విషయం

ఏమింటే రు॥ 217 కోట్లు బడ్జెట్ లోటు ఏర్పైతే వుందో దానిని భర్తీచేయడానికి ఏ విధమయిన చర్యలు తీసుకుంటే బాగుంటుందో తమద్వారా మనవి చేస్తాను॥ 1992–93 వార్షిక ప్రణాళిక చూస్తే మనం రేపు ఏప్రిల్ 1వ తేదీ నుండి 8వ పంచవర్ష ప్రణాళికలో అడుగిడ బోతున్నాము॥ 8వ పంచవర్ష ప్రణాళికలో మొదటి ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక ప్రణాళిక చూస్తే, మన ఆంధ్రప్రదేశ్ జనాభాప్రకారం భారతదేశంలో 5వ స్థానం ఆక్రమిస్తున్నది గానీ, మనకు ఈ ప్లాన్డ్ ఎలొకేషన్ చూస్తే 8వ స్థానంలో వున్నాము అని మీకు మనవిచేస్తున్నాను॥

మనకన్నా చిన్న రాష్ట్రాలు అయిన కర్నాటక, కేరళ రాష్ట్రాలు మనకన్నా ముందు వున్నాయి॥ మనకన్నా పది, ఇరవై లక్షలు ఎక్కువ జనాభా వున్న మహారాష్ట్ర ఈనాడు రెండవస్థానంలో ఉంది॥ దానికి కారణం ఇక్కడ మన రాష్ట్రంలో నాన్‌ప్లాన్డ్ ఎక్స్‌పెండిచర్ పెరిగిపోయింది॥ సబ్సిడీ విధానం వలన ఈ లోటు ఇంకా పెరిగిపోయింది॥ ఇందుకు మొట్టమొదట ప్లానింగ్ కమీషన్ వారు ఈ సంవత్సరం వార్షిక బడ్జెట్ కేవలం 11 వందల కోట్ల రూపాయలుగా ఒప్పుకుంటామని చెప్పడం జరిగింది॥ అయితే ఇంకో నిబంధన వారు పెట్టారు॥ ఈ రాష్ట్రంలో వుండే సబ్సిడీ బియ్యం ధర పెంచకపోతే ఈ 11 వందల కోట్ల రూపాయలు కుదిస్తామని చెప్పడం జరిగింది॥ తప్పనిసరి పరిస్థితి అయి ఈనాడు బియ్యంధర పెంచవలసి వచ్చిందని మనవిచేస్తున్నాను॥ అదే పోయిన సంవత్సరం యొక్క ఆర్థిక పెట్టుబడి చూస్తే, పోయిన సంవత్సరం మనం నిబంధన చేసుకున్నాము, 15 వందల కోట్లకు చేసుకొని ఈ ప్లానింగ్ కమీషన్ నిబంధన ప్రకారం 11 వందల కోట్ల రూపాయలు కనుక కేటాయించి ఉంటే మనం ఈనాడు విద్యుచ్ఛక్తి, నీటిపారుదల, తరువాత సాంఘిక సంక్షేమ శాఖకు ఎక్కువ పద్దు కేటాయించడం అనుకొన్న విధంగా సాధ్యం అయింది కాబట్టి బియ్యం ధర పెంచవలసి వచ్చింది అని మనవిచేస్తున్నాను॥ మన రాష్ట్రంలో నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తెలుగుదేశం హయాములో, తెలుగుదేశం ప్రభుత్వం ఉన్న 8 సంవత్సరాలలో చాలా ఎక్కువగా పెరిగిందని మనవిచేస్తున్నాను॥ ఉదాహరణకు ఈనాడు మెడికల్ డిపార్ట్‌మెంట్ ఏదయితే వుందో అది ఒకనాడు మనం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ అనేవారం॥ ఈనాడు మెడికల్ ఎడ్యుకేషన్ అని ఒకటి, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అని ఒకటి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్, వైద్యవిధాన పరిషత్ అని ఈ మొత్తాన్ని విభజించడం వలన నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ విపరీతంగా పెరిగిపోయిందని మనవిచేస్తున్నాను పొద్దున్న గౌరవనీయ ప్రతిపక్షనాయకులు, వారు మాట్లాడుతూ చెబుతున్నారు॥ మేము మండల విధానం ప్రవేశపెట్టి ప్రజల ముంగిటికి న్యాయం, ప్రజా పరిపాలన తీసుకు వెళ్లామని॥ ఈ పరిపాలన తీసుకుపోవడం కాకుండా మండల వ్యవస్థకు కావలసిన వనరులు సమకూర్చకుండా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెంచడం వలన మనకు ఈనాడు ఇటువంటి గడ్డు పరిస్థితి ఏర్పడిందని మనవిచేస్తున్నాను॥ మన సంవత్సరం యొక్క వార్షిక ప్రణాళిక రు॥ 1660 కోట్లుగా నిర్ధారించబడిందని మనవిచేస్తున్నాను॥ అదేవిధంగా 1992–93 సంవత్సరంలో ఉన్న రు॥ 1660 కోట్ల బడ్జెట్‌లో ఇంచుమించు 40 శాతం డబ్బు ఉత్పాదనా రంగం అయిన విద్యుచ్ఛక్తి, నీటిపారుదల పైన మనం ఖర్చు పెడుతున్నాము॥

ఒక్కసారి మనం వెనుకకు తిరిగిచూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 82–83కు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన చేసినప్పుడు ప్రధాన రంగం అయిన నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగానికి అప్పుడు కూడా 50 శాతం కన్నా తక్కువ నిధులు కేటాయించబడలేదని

మనవిచేస్తున్నాను. అదే 83-84లో తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత నాటి వార్షిక బడ్జెట్ రు. 770 కోట్లు అయితే రు. 316 కోట్లు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు కేటాయించింది. ఇది కేవలం 35 శాతం మాత్రమే అని మనవిచేస్తున్నాను. 35 శాతం నిధులు కేటాయించి 25 శాతం నిధులు ఖర్చుపెట్టడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఆఖరు సంవత్సరం అయిన 88-89లో కూడా వార్షిక బడ్జెట్ రు. 1347 కోట్లు అయితే నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు కేవలం 40 శాతం నిధులు కేటాయించారు ఖర్చుపెట్టింది, 40 శాతం నిధులు కేటాయిస్తే, కేటాయించిన దాంట్లో 60 శాతం నిధులు మాత్రమే ఖర్చుపెట్టారని మనవిచేస్తున్నాను. అందుకే 82-83 వరకు మనం విద్యుత్‌రంగంలో సర్‌ప్లస్ ఉండిన రాష్ట్రం అవసరపడితే ఎండా కాలంలో కూడా తమిళనాడు, కేరళ, కర్నాటక రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసిన రాష్ట్రం ఈనాడు అంధకారం అయిందని మనవిచేస్తున్నాను. కాంగ్రెస్ 89లో అధికారంలోకి వచ్చిన తరువాత 90-91 వార్షిక బడ్జెట్‌లో రు. 1724 వార్షిక ప్రణాళిక బడ్జెట్ కేటాయించి 47 శాతం నిధులు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి రంగాలకు మనం కేటాయించాము. 92-93 సంవత్సరంలో కూడా 49 శాతం ఈ రంగాలకు మనం కేటాయించడం జరిగిందని మనవిచేస్తున్నాను.

ఈనాడు ప్రతిపక్ష నాయకులు ఎలక్షన్ మానిఫెస్టో గురించి చెబుతూ, ఈ రెండు
4.10 సా. రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని కొనసాగించుతామని చెప్పారు. అవసరం పడితే తక్కువచేసి కూడా అమ్ముతామని చెబుతున్నారు అని చెప్పారు. కానీ ఈనాడు తప్పనిసరి పరిస్థితి అయి, పేదప్రజల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రేమ లేదని కాదు. వాస్తవాలను చూస్తే, మీకు కూడా తెలుస్తుంది అని మనవిచేస్తున్నాను. అదే 82-83 లో ఈ పథకాన్ని అప్పటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డిగారు ప్రవేశపెట్టినప్పుడు కేవలం రు.4 కోట్లు సబ్సిడీ ప్రభుత్వంపైన భారం పడింది. ఆనాడు కేవలం 4.95 లక్షల టన్నుల బియ్యం మాత్రమే మన రాష్ట్రంలో సరఫరా చేస్తున్నాము. 83-84లో చూస్తే తెలుగుదేశం మొదటి సంవత్సరంలో 78.69 కోట్ల రూపాయల భారం ప్రభుత్వం పైన పడింది. 18.14 లక్షల టన్నుల బియ్యం ఆనాడు మనం సరఫరా చేశాము. 92-93 సంవత్సరానికి వస్తే ధర కనుక పెంచకపోతే, రు. 860 కోట్ల రూపాయల వరకు పోతుంది. ఈనాడు 24 లక్షల టన్నుల బియ్యం పేదప్రజలకు సరఫరా చేయవలసి వస్తుంది కాబట్టి తప్పనిసరి పరిస్థితి అయి ఈ బియ్యం ధర పెంచవలసివచ్చిన అవసరం వచ్చిందని మనవిచేస్తున్నాను. 83-84 సంవత్సరంలో రాష్ట్ర ఆదాయం రు. 965 కోట్ల రూపాయలు ఉంటే, కేవలం ఈ బియ్యం సబ్సిడీ మీద 10 శాతం మాత్రమే మనం ఖర్చు పెట్టేవారం. 92-93కు ఏద్దైతే మనం రు. 800 కోట్లు ఖర్చుపెట్టాలని అంటున్నామో, రాష్ట్ర ఆదాయం 32 వందల 58 కోట్ల రూపాయలు అనుకొంటే 8 వందల కోట్లు బియ్యం సబ్సిడి మీద ఖర్చుపెట్టాలి అంటే 25 శాతం ఈ సబ్సిడీమీద ఖర్చుపెట్టాల్సిన అవసరం వస్తుంది కాబట్టి దీనిని ఈ విధంగా పెంచాల్సివచ్చిందని తమద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఇదే కాకుండా ఈ పథకం క్రింద దారిద్ర్యరేఖ క్రింద వున్న వాళ్ళు కేవలం 40 శాతం మందిని మనం ఈ రాష్ట్రంలో లెక్కకు తీసుకుంటే కేవలం 2 కోట్ల 70 లక్షల మందికి ఈ పథకం వలన లాభం జరుగుతుంది. తెలుగుదేశం హయాంలో చాలామంది డీలర్లు, లీడర్లు, అధికారులు కుమ్మక్కయి 1 కోటి ఆరు లక్షల గ్రీన్ కార్డులు ఈ రాష్ట్రంలో పంపిణీ చేయడం జరిగింది. దీనివలన 4 కోట్ల 58 లక్షలమంది పేద వారిగా చూపించడం వలన సుమారు

70 శాతం మందికి ఈ బియ్యం పొందే అవకాశం కల్పించినారు· అర్హతలేనివారు ఈ బియ్యం పొందుతున్నందున ప్రభుత్వం మీద భారం పడుతున్నది· ఇంచుమించు 1 కోటి 86 లక్షల మంది అర్హత లేనివారు దీనివలన లాభం పొందుతున్నారు· డీలర్స్ గానీ, ఆఫీసర్స్ గానీ, లీడర్స్ గానీ లాభపడుతున్నారు అనే ఉద్దేశ్యంతో బోగస్‌కార్డులను తీసి వేయడం జరిగింది· ఇది బీదవాడి నోటిముందు కూడును తీసివేయడం కాదని మనవి చేస్తున్నాను· అదే విధంగా ...

శ్రీ ఎం· రఘుమారెడ్డి:- గత సంవత్సరం 17 వందలు అన్నారు· 16 వందల కోట్లు రివైజ్డ్ ఎస్టిమేట్ వచ్చింది అని వారు చూసుకుంటే మంచిది అని మనవి చేస్తున్నాను·

డా· జి· చిన్నారెడ్డి:- 1660 కోట్ల రూపాయలు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 50 పర్సెంట్ దాటింది కాబట్టి 17 వేశారు·

డా· జి· చిన్నారెడ్డి:- రాష్ట్రంలో చాలా ప్రముఖమయిన విద్యుచ్ఛక్తి రంగానికి వచ్చినప్పుడు, చాలా గర్వంగా చెబుతున్నాను· మన దేశంలో అతి తక్కువ రాష్ట్రాలు 500 ఎం·వి· ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకుంటే, అందులో మన ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి కాబోతోందని తమద్వారా సభ్యులందరికీ మనవిచేస్తున్నాను· ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక పెద్ద ప్రాజెక్టులు తీసుకోవడం జరిగింది· చాలా వరకు ప్లాన్ ఎలోకేషన్ డబ్బు విద్యుచ్ఛక్తిరంగంపైన కేటాయించడం జరిగినా కూడా మనకు వేసవికాలంలో అగ్రికల్చర్ పంప్‌సెట్లకు, ఇండస్ట్రీస్‌కు కరంటు యివ్వాలి· అందు వలన కొత్తవిధానం ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడింది·

ఇక అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి వస్తే మా వరంగల్ జిల్లా, నల్గొండ, మహబూబ్‌నగర్ వంటి జిల్లాలు వర్షపీడిత ప్రాంతం· ఇరిగేషన్ ప్రాజెక్టులు లేవు· బావుల యొక్క నీటిపైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు· ఇంచుమించు 30 వేల అప్లికేషన్లు ఒక్కొక్కజిల్లాలో పెండింగ్‌లో వున్నాయని తమద్వారా తెలియచేస్తున్నాను· ఏవయితే అగ్రికల్చర్ కనెక్షన్లు యివ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందో, అది స్లాబ్ సిస్టం పైన కాకుండా అన్ని జిల్లాలకు సమానంగా కాకుండా ఎక్కువ అప్లికేషన్లు ఏ జిల్లాలో పెండింగులో వున్నాయో, చాలా డిమాండ్ వుందో దానికి ఇన్‌వర్స్ ప్రపోర్షన్ మనం ప్రపోజ్ చేసుకుంటే చాలా బాగుంటుంది అని తమద్వారా ఆర్థికమంత్రిగారికి మనవి చేస్తున్నాను·

సేద్యపునీరు విషయానికి వస్తే చాలా ప్రధానమయినరంగం· దీనిని అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాములో నీరుకార్చారు· ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాకు వస్తే, మనకు రాష్ట్రంలో మొత్తం సాగుబడిలో వున్న పొలాలలో 42 శాతం పొలానికి నీరు అందిస్తున్నాము· మహబూబ్‌నగర్‌లో కేవలం 17 శాతం మాత్రమే సాగుబడి - వుండే పొలానికి నీరు అందిస్తున్నాము· ఈనాడు జూరాల ప్రాజెక్టు వుంది· 5 సంవత్సరాలు అయినా పూర్తికాని పరిస్థితి చూస్తున్నాము· భీమా, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్, మూల చింతలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ గాని మన వూహకందని అన్ని ప్రాజెక్టులు పూర్తిచేసినా గానీ 30 శాతం దాటలేదని మనవిచేస్తున్నాను· ఈ తెలంగాణా ప్రాంత జిల్లాల్లో

1.20 p.m. ఎక్కడైతే అవకాశం ఉంటే అక్కడ చిన్న తరహా మధ్యతరహా భారీ నీటిపారుదల శాఖవారు అధిక నిధులు కేటాయించి యిక్కడ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం యివ్వాలని కోరు తున్నాను. ఈ మధ్య గ్రౌండు వాటర్ డిపార్టుమెంటు మంత్రివర్యులు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ చెప్పినారు. ఈ జిల్లాలో గ్రౌండు వాటర్ డిప్లీట్ అయిపోతున్నది తగ్గిపోతున్నది ప్రతి సంవత్సరము కూడా అని చెబుతున్నారు. ఈనాడు దానికి కావలసినటు వంటి చెక్ డ్యామ్‌లు కాని సర్క్యులేషన్ ట్యాక్స్ కట్టుకొంటేనే గ్రౌండు వాటర్ పెంచుకోగలుగు తాము అని మీద్వారా ఆర్థిక శాఖ మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ జిల్లాలో వర్షపీడిత ప్రాంతాలు ఏవి అయితే ముఖ్యంగా తెలంగాణా రాయలసీమ ప్రాంతాలలో చిన్ననీటి తరహా శాఖకే ఎక్కువ నిధులు కేటాయించాలని పర్క్యులేషన్ ట్యాంక్స్ చెక్ డామ్స్ ద్వారా ఎక్కువగా తీసుకోవాలని నేను మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో పారిశ్రామికరంగం చాలా చక్కగా నడుస్తున్నది. ఈ మధ్య ఆల్విన్ కంపెనీని ప్రైవేటయిజేషన్ చేయడాన్ని కొంత మంది సభ్యులు తమ ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఏవైతే పరిశ్రమలు నడుస్తున్నాయో అన్నీ కూడా ఓవర్‌స్టాఫ్‌తోనే నడుస్తున్నాయి. వంద మంది సరిపోతారు అనుకొంటే అనేక ప్రెజర్సు తట్టుకోలేక అక్కడ 150 మందిని రిక్రూట్ చేయడం జరుగు తున్నది. సంఖ్య పెరిగినా కూడా ఉత్పాదన పెరగకుండా చాలా నష్టాలు ఉన్నాయి. కాబట్టి ఈ నాడు మనం యివి అన్నీ స్ట్రీమ్‌లైన్ చేసుకోవలసిన అవసరం ఏంతైనా ఉంది. అదే విధంగా లోకల్‌గా ఏది అయితే రా మెటీరియల్ దొరుకుతుందో అక్కడనే పరిశ్రమలు స్థాపించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో మినరల్స్ బాగా ఎక్కువగా ఉన్నాయి. అక్కడ దొరికేటటువంటి రా మెటీరియల్స్ మనము ఎక్స్‌పోర్టు చేయకుండా అక్కడ పరిశ్రమ స్థాపించి ఈ చదువుకొన్న నిరుద్యోగ యువకులు ఎవరు అయితే ఉన్నరో వారికి కూడా చాలా ఉపయోగంగా ఉంటుంది. అదే విధంగా తెలంగాణా ప్రాంతానికి వస్తే నాలుగింట మూడు వంతులు ఫారెస్టు ఏరియా ఉన్నది. ఈ ఫారెస్టు బేసిస్ పరిశ్రమలు ఎక్కువగా తెలంగాణా ప్రాంతంలో ఏర్పాటుచేస్తే ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని కూడా నేను మనవిచేస్తున్నాను. ఈనాడు కోస్తా ఏరియాకు వస్తే ఈ ఏరియాలో ప్యాడీ చాలా ఎక్కువగా పండుతుంది. ఈనాడు ప్యాడి బేస్డ్ ఇండస్ట్రీస్, ప్యాడీ ఇండస్ట్రీస్ అదే మాదిరిగా మనం నార్తు సర్కార్సుకు వస్తే అక్కడ కాష్యనట్టు ఎక్కువగా పండుతుంది. ఈ మాదిరిగా లోకల్‌గా ఎవైలబుల్‌గా ఉన్న రమెటీరియల్సు తీసుకొనేటటువంటి పథకం ఏర్పాటుచేసి పరిశ్రమలను యింకా ఎక్కువ డెవలప్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈనాడు మన ప్రక్క రాష్ట్రం అయినటువంటి మహారాష్ట్రలో కంపేరుచేస్తే మహారాష్ట్రలో ఇండస్ట్రియల్ క్లయిమెటు చాలా చక్కగా ఉంది. మనం ఏ జిల్లా చూసినా కూడా ఇండస్ట్రీసు చాలా ఎక్కువగా వస్తున్నాయి. కాని మన రాష్ట్రంలో ఎక్కువగా తిరుపతి, విజయవాడ, విశాఖపట్టణం, హైదరాబాదు సికింద్రాబాదు తప్ప వేరే చిన్న చిన్న జిల్లాలలో ఎక్కడకూడా పరిశ్రమలు రావడంలేదు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తగినటువంటి శ్రద్ధ తీసుకొని ప్రతి జిల్లాలో కూడా ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్సు ఓపన్ చేయాలి. అక్కడ లోకల్‌గా ఎవైల్‌బుల్‌గా ఉన్నటువంటి రా మెటీరియల్సు అంతా కూడా వాడుకోవాలి. ఆ జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగ యువకులకు చక్కటి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయి. ఈనాడు పరిశ్రమలలో చేనేత పరిశ్రమ చాలా ముఖ్యమైనటువంటిది. ఈ సంవత్సరం చేనేత పరిశ్రమ చాలా సంక్షోభాన్ని చవిచూసింది. ఈనాడు పనికట్టుకొని ఒక దిన పత్రిక ఎవర్నైనా చేనేత కార్మికుడు ఆయన నేచురల్‌గా చనిపోయినా కూడా ఆకలిచావులు అని చిత్రీకరిస్తున్నది. ఈనాడు ఒక ఉదాహరణ నేను చెపుతున్నాను. నేను వ్యవసాయ కుటుంబములో పుట్టినటు వంటివాడిని. నేను వ్యవసాయం చేసుకొంటూ ఉంటే ఆ సంవత్సరం కరువు వస్తే పంటలు

అన్ని ఎండిపోయినా కూడా నేను ఆకలి చావులు చేయవలసిన అవసరంలేదు· ఎక్కడైనా అవసరం పడితే పంటచేతికి రాకపోతే కూలి చేసుకొని బతుకుతాను కాని ఈ నాగరిక ప్రపంచములో స్వాతంత్ర్యం వచ్చి 45 సంవత్సరములు అయినా యింకా ఆకలి చావులతో చస్తా ఉన్నారంటే నేను నమ్మను· ఏది ఏమైనా సరే చేనేత పరిశ్రమ సంక్షభాన్ని చవిచూసింది· ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా చక్కగా ఈ సమస్యను పరిష్కరించడానికి చాలా పెద్దఎత్తున నిధులు కేటాయించి ఈ సంవత్సరం యించుమించు 17 కోట్ల రూపాయలు ఈ చేనేత కార్మికులను ఆదుకోవడానికి నిర్ణయించింది· అందుకనే ఎక్కడైనా అవకాశం వచ్చి నప్పుడు నేను చెబుతూ ఉంటాను· ఈ వ్యవసాయదారుడు దేశానికి వెన్నెముకు వ్యవసాయదారున్ని ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని· వ్యవసాయదారుడు వ్యవసాయాన్ని ఈ నాడు కమర్షియల్ బేసిస్‌లో ఆలోచన చేయకపోతే వారు ఎక్కడ వేసిన గొంగళి నీవు ఎక్కడ వున్నవంటే నీవు వేసిన చోటనే మాదిరిగా ఉంది పరిస్థితి· ఎవరో వచ్చి ఆదుకొంటారంటే తప్పు· ఒక వేళ వ్యవసాయం గిట్టుబాటు కాకపోతే వ్యవసాయం వదలివేసి యింకా ఏదైనా వ్యాపారం చేసుకోవడమే యింకా ఏదైనా ప్రొఫెషనల్ షిఫ్ట్ చేయడమో చేయవలసిన అవసరం ఉంది కాని వ్యవసాయం మీద ఆధారపడటం జరగదు అని కూడా మనవిచేస్తున్నాను· అదే మాదిరిగా వ్యవసాయకరంగంలో ఈనాడు ఈ సంవత్సరం మనం పండించిన తిండిగింజలు పోయిన సంవత్సరం కంటే కొంచెము తక్కువగా ఉన్నాయి· దానికి కారణం ఒక జిల్లాలో వరి పండించే టుంగ్రోవైరస్ రావడం అంతే కాకుండా పోయిన సంవత్సరం పెద్ద తుఫాను రావడంవల్ల ఈ పంట దిగుబడి కొంత తగ్గిపోయింది తప్ప ఈనాడు వ్యవసాయక శాఖాపరంగా ఎలాంటి లోపంలేదని నేను మనవిచేస్తున్నాను· అదే విధంగా ఎడిబుల్ ఆయిల్స్‌లో చాలా లోటు చవిచూస్తున్నాము· కాబట్టి మన ప్రాంతంలో ఎక్కువగా ఈ పామోలిన్ తోటలు పెంచవలసిన అవసరం ఎంతో ఉంది· ఈనాడు మనకు యించుమించు 1000 మైళ్ళ ఉన్నటువంటి కోస్తాలైను మనకు ఉంది· ఈ కోస్తాలైనులో ఈ పామొలిన్ బాగావస్తుంది· మనకు ఉన్నటువంటి వ్యవసాయం విశ్వవిద్యాలయం తరఫున ఒక రీసర్చి స్టేషన్ ఏర్పాటుచేసి ఏ ప్రాంతాలు అనువుగా ఉంటాయి ఎక్కడెక్కడ పామొలిన్‌కి ఎక్కువగా పండిచగలుగుతాము యివన్నీ కూడా మనం సర్వేచేయించి ఈ ఆయిల్ ప్లాన్‌టేషన్ ఎక్కువగా పోవనికూడా మనవిచేస్తున్నాను· నేను మలేషియాలో చదువుకొనే అవకాశం నాకు వచ్చింది· మలేషియా ప్రాంతం ఈనాడు ప్రపంచంలో అన్ని దేశాలలోకన్నా కూడా ఈ పామొలిన్ పండిస్తున్న దేశం· అక్కడ నుంచి ఇండియా చాలా ఎక్కువగా యింపోర్టుచేసు కొంటుంది· ఈ పామోలిన్ అనేది మలేషియా దేశంలో పుట్టినటువంటి పంటనుకాదు· యిది వెష్టరన్ కోస్టు ఆఫ్రికాకు చెందినటువంటి పంట· అక్కడ పంను తీసుకువచ్చి అది మలేషియాలో వెస్టరన్‌కోస్టు ఆఫ్రికా కన్నా కూడా ఎక్కువ దిగుబడిని యిస్తుంది· గ్రౌండు నట్ ఆయిల్ కన్నా పామోలిన్ ఆయిల్ హెక్టారు ఒక్కంటికి యించుమించు 4·5 మెట్రిక్ టన్నులు వస్తుంది· గ్రౌండునట్టు కేవలం 0·2 టన్నులు దాటటంలేదు· మనం ఆయిల్ ఫారం గ్రౌండునట్‌తో కంపేరు చేస్తే గ్రౌండునట్టు ఎక్కడ నిలబడలేకపోతున్నది· మనం చాలా పెద్ద ఎత్తున అవసరమయితే మలేషియా దేశంనుంచి చాలా మంచి జనటిక్ మెటీరియల్ ఉంది మన స్సైంటిస్టుల కొంతమందిని ఆదేశానికి పంపించి వాళ్ళకి అక్కడ ట్రైనింగ్ యిప్పించి ఆ జనటిక్ మెటీరియల్‌ను తెప్పించి అందులో పామొలిన్ ఆయిల్ తోటలు పెంచు కోవాలి· మనం సెల్ఫ్ సఫిషియన్‌టు కావడమే కాకుండా దేశానికి పూర్తిగా మనం సప్లయి చేసే స్థితిలో మన రాష్ట్రం ఉంటుంది· అనంతపూర్ జిల్లాలో సెరికల్చర్ డెవలప్ అయిందో తెలంగాణా జిల్లాలో ఎక్కడ కూడా సెరికల్చర్ డెవలప్ కాలేదు· ఈ సెరికల్చర్ డ్రైన్ ఎక్కువగా

మనం త్రోష్టు యివ్వవలసిన అవసరం ఉంది. సిమిలర్ క్లయిమెటిక్ కండిషన్సు వున్నా ఈ తెలంగాణా రాయలసీమ జిల్లాలలో అనంతపురం జిల్లాతోపాటుగా ఏ జిల్లాకూడా ముందుకు రాలేకపోతున్నాయి. కాబట్టి సెరికల్చరుకు తగినటువంటి ప్రాధాన్యత యివ్వాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అదే విధంగా గృహ నిర్మాణ విషయానికి వస్తే గృహ నిర్మాణం విషయంలో నాకన్నా ముందు మాట్లాడిన సభ్యులు అందరితోను నేను ఏకీభవిస్తున్నాను. అయితే 8 వేలు ఒక్కొక్క యూనిట్‌కి యిస్తున్నామో అవి సరిపోవడంలేదు. పెరిగినటువంటి సిమెంటు ధరకాని పెరిగినటువంటి లేబర్ ఛార్జెసు వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని కనీసం 10 వేల రూపాయలు యూనిట్‌కి యిస్తేనే సరిపోతుంది. లేకపోతే ఇళ్ళు అన్నీ అసంపూర్తిగా మిగిలిపోతాయి. పురపాలక పట్టణాభివృద్ధి విషయానికి వస్తే ఈనాడు పురపాలన స్వయంపాలన వాళ్ళకు కల్పించాలనే ఉద్దేశ్యంతో ట్యాక్సులన్నీ పెంచుతున్నారు. పెంచేటటు వంటివేవి కూడా గవర్నమెంటుకు రావు. ఈ పెంచేటటువంటి ట్యాక్సులు వాళ్ళు చిత్తశుద్ధితో కలెక్టు చేసుకొంటే వాళ్ళ కాళ్ళపై వాళ్ళు నిలబడతారు అని నేను మనవి చేస్తున్నాను. ఈనాడు పట్టణాలలో నీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉన్నది. ఉదాహరణకు మహబూబ్‌నగర్ పట్టణానికి వచ్చినా వనపర్తి పట్టణానికి వచ్చినా వేసవి కాలంలో ఒక 3, 4 కుండలు నీళ్ళు పట్టుకొంటే ఒక 3 రోజులు త్రాగేటటువంటి పరిస్థితి ఉన్నది. ఇవి అన్నీ దృష్టిలో పెట్టుకొని అధిక శాతం నిధులు ఈనాడు మంచినీటి సరఫరాకు కేటాయించాలని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఈనాడు శ్రీ సంతోషరెడ్డిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్టులో చాలా చక్కటి విషయాలు ఉన్నాయి. అయితే ఒకటి రెండు సూచనలు చేసాను. వారు మనస్ఫూర్తిగా అంగీకరించి వారు బడ్జెట్టు రిప్లయిలో కొన్ని విషయాలు క్రోడీకరించి చెబితే చాలా బాగుంటుందని మనవిచేస్తూ మీకు ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకొంటున్నాను.

4.30 సా. శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, మన గౌరవనీయ ఆర్థిక మంత్రిగారు అధికంగా శ్రమపడి, ఎన్నో యిబ్బందులకు గురి అయి నిధులులేని అంకెలతో ఓట్ ఆన్ ఎకౌంట్‌ను ప్రవేశ పెట్టారు. ఒక సామెత వుంది. తిరుపతిలో మంగలివాడు 50, 60 మందిని కూర్చోబెట్టి........

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- నాయీ బ్రాహ్మడు అనండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు తిరుపతిలో ఎలా జరుగుతుందో కర్నాకరిగా విని మాట్లాడుతున్నారా? ప్రముఖ కమ్యూనిష్టు నాయకులు విఠల్ రెడ్డిగారికి తిరుపతి మీద నమ్మకం వుండి అక్కడికి వెళ్లి వస్తూ వుంటారా? అట్లా వారికి నమ్మకం వుందా?

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి:- నాకు అవసరం లేదు. కాని బడ్జెటు అంకెలు చూచినా, వివరాలు చూచినా తిరుపతిలోని నాయీ బ్రాహ్మడు జ్ఞాపకానికి వస్తాడు. 50, 60 మందిని తలా యింత గొరికి - వారందరిని - తన ఆధీనములోకి తీసుకుంటాడు. అదే విధంగా మన ఆర్థిక మంత్రిగారు అన్నింటిని కాస్త కవర్‌చేసి అందరిని తన పరిధిలోకి తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు - ఈ ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెటు ద్వారా - ఎందుకు చెబుతున్నా నంటే మంత్రిగారి దృష్టికి తెస్తాను. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికలో మీరు 13 వేల 186 కోట్ల బడ్జెటును ప్రతిపాదించారు. ప్రతిపాదిస్తే ప్రణాళికా సంఘంవారు ఖరారు చేసింది మాత్రము 1660 కోట్లు. ఏడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం అయిన నాటి నుండి

దేశములో పెరిగిన ద్రవ్యోల్బణం దృష్ట్యా ధరలు విపరీతంగా పెరిగిపోవడం మనము చూస్తున్నాము· ద్రవ్యోల్బణం తీవ్ర స్థాయికి చేరిన తరువాత 5 వేల కోట్లతో ఏడవ ప్రణాళిక ప్రారంభం అయితే యిప్పుడు ఎనిమిదవ ప్రణాళికకు 13 వేల 186 కోట్లు ప్రతిపాదన చేశారు· ఇది ఆచరణ యోగ్యమైనది కాదు· ఎందుకంటే మీ లక్ష్యం, మీ ధ్యేయం యీ ఎనిమిదవ ప్రణాళికలో నెరవేరాలంటే ప్రతి సంవత్సరం 2 వేల 600 కోట్లు మన ప్రణాళికలో వుండాలి· అప్పుడే మనము అయిదు సంవత్సరాలలో అనుకున్నవి పూర్తి చేయగలుగుతాము· ఆ పరిస్థితి వుందా యీనాడు అని అడుగుతున్నాను· ద్రవ్యోల్బణం ఒకవైపు, ధరలు పెరగడం ఒక వైపు, వనరులు లేక బాధపడడం మరొకవైపు – యివి యీనాడున్న పరిస్థితులు· అందుకని యీ ఫిగర్స్ సరైనవి కావనీ, ఆర్థిక మంత్రిగారు యిప్పటికైనా దూరదృష్టితో పరిశీలన చేసి ప్రణాళికను రూపొందించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను· అంకెల గారడీతో ప్రజలను మోసపుచ్చాలంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు మోసపోరని స్పష్టంగా చెప్పదలచుకున్నాను·

అదే విధంగా మన రాష్ట్ర వార్షిక ప్రణాళిక 91-92 లో 1410 కోట్లు· ఇప్పుడు 1992-93 లో మీరు ప్రణాళికా సంఘానికి పంపించింది 1968 కోట్లు· దానికి ప్రణాళికా సంఘం ఖరారు చేసింది 1660 కోట్లు· మొన్న మీరు బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడు మీ శాసన సభ్యులు యీ సభలో హర్షధ్వానాలు చేశారు· నేను ప్రతి నియోజకవర్గానికి 50 లక్షలు యిస్తున్నాను పేద వర్గాల అభ్యున్నతికి అని మీరు చెప్పారు· సోదరులందరు హర్షధ్వానాలు చేశారు· మిమ్మల్ని అడిగేది ఒక్కటే· 1660 కోట్లు వున్నవి· ఈ 1660 కోట్లు కాక యింకా 308 కోట్లు మీరు ప్రోగు చేసి బడ్జెటులో పెడితే ప్రతి నియోజక వర్గానికి 50 లక్షలు యివ్వగలుగుతారు· మీరు ఎక్కడి నుండి తెస్తారు? మీరు ఎందుకు శాసనసభ్యులను మభ్యపరుస్తున్నారు? ప్రజలను ఎందుకు మభ్యపరుస్తున్నారు? ఎక్కడి నుండి యీ 308 కోట్లు తీసుకువస్తారని అడుగుతున్నాను· ఇది కూడ అంకెల గారడీ· ప్రజలను మోసం చేస్తే అది వేరు గాని శాసన సభ్యులను కూడ మోసం చేయడానికి కూర్చుంటే యీ రాష్ట్ర అభ్యున్నతి ఎట్లా జరుగుతుంది? ఏ పరిస్థితుల్లో జరుగుతుందనేది అర్థం చేసుకోవాలి· కాబట్టి యిది అంకెల గారడీ అనడానికి ఏ మాత్రము సందేహం లేదు·

ఇకపోతే సేద్యపు నీరు గురించి చెప్పాలి· నేను వివరాలు చెప్పవలసి వుంటుంది· మీరు భారీ ప్రాజెక్టుల కొరకు 285 కోట్ల 66 లక్షలు కేటాయించారు; యీ ఓట్·ఆన్ ఎకౌంటు బడ్జెటులో – శ్రీశైలం స్టేజి 1, 2 లకు 5 వేల 151 లక్షలు, సాగర్ ప్రాజెక్టు కొరకు 2 వేల లక్షలు, శ్రీశైలం రైట్ కెనాల్‌కు 5 వేల 150 లక్షలు పెట్టారు· ఈ రైట్ కెనాల్ చాలా ప్రాముఖ్యత కలది· మేము ఎస్టిమేట్స్ కమిటీతో పోయినప్పుడు ఆ ప్రాంతం అంతా తిరిగాము· ఏమి పరిస్థితి వుంది? ఇంతకన్నా గతములో ఏదైతే ఎలాట్ చేశారో రైట్ కెనాల్‌కు, అది పూర్తిగా ఖర్చు కాలేదు· ఎస్టిమేట్సు చేశారు, టెండర్సు పిలిచారు· టెండర్సు తీసుకున్నవారు కూడ పని చేయడం లేదు· 1991-92 లో పెట్టిన బడ్జెటు పూర్తిగా ఖర్చు పెట్టలేదు· కరువుకాటకాలకు గురి అయిన ప్రాంతాలకు నీరు యిచ్చేది రైట్ కెనాల్· ఇప్పుడే వార్త వచ్చింది· ఈ రైట్ కెనాల్‌ను పూర్తి చేయాలని అక్కడ పెద్ద ఆందోళన జరుగుతున్నది· కమ్యూనిష్టు పార్టీ కార్యకర్తలను యీ రోజు ఉదయం అరెస్టు చేసి తీసుకువెళ్లి జైలులో పెట్టారని· ఈ రైట్ కెనాల్‌కు చాలా ప్రాముఖ్యత వుంది· ఇది రాయలసీమ కరువు ప్రాంతాలకు నీరు యిచ్చే కెనాల్· కానీ యిప్పటికి అక్కడ పని

ప్రారంభం కాలేదు. ఇక లెఫ్ట్ కెనాల్ పరిస్థితి మీ అందరికి తెలుసు. 400 లక్షలు కేటాయించారు బడ్జెటులో – ఎందుకు? డివిజన్స్ ఎత్తి వేశారు అక్కడ. ఇంజనీర్లు లేరు, ఎస్టిమేట్సు చేసే వారు లేరు. అలాంటప్పుడు 400 లక్షలు ఎందుకు ఎలాట్ చేశారో ఆర్థిక
4.40 మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ఇక తెలుగుగంగ పరిస్థితి తెలియ
సా. చేస్తాను. దానికి 50 కోట్లు పెట్టారు. 1995వ సంవత్సరానికి పూర్తి చేయాలని మన లక్ష్యం, ధ్యేయం. మీరు కేటాయించే కేటాయింపులతో 1995కు మీ వాగ్దానం ప్రకారంగా పూర్తి చేయగలుగుతారా అని అడుగుతున్నాను. అది సాధ్యం అవుతుందా అని అడుగు తున్నాను. మీరు ప్రజలను ఎందుకు మభ్య పెడతారు? శాసనసభ్యులను ఎందుకు మభ్య పెడతారు? మీరు స్పష్టంగా ఎందుకు చెప్పరు అని మేద్వారా ఆర్థిక శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను. సోమశిల ప్రాజెక్టు గురించి మనవిచేస్తాను. మేము ఎస్టిమేట్సు కమిటీలో ఉంది స్వయంగా పోయి చూసివచ్చాము. ప్రాజక్టు తయారైంది. శ్రీ వెంగళ రావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభోత్సవం చేసారు. కాని కెనాల్సు లేవు, నీళ్ళు ప్రవహించడం లేదు. 2 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం లేదు, ప్రాజెక్టు కట్టారు. ఆ ప్రాజెక్టు కొన్ని రోజుల తరువాత ఉంటుందో, పోతుందో ఎవరికీ తెలియదు. మీరు దానికి 10 కోట్లు మాత్రమే కేటాయించారు. పోయిన సంవత్సరం బడ్జెటులో మీరు కేటాయించింది 5 కోట్లు మాత్రమే. అది కూడా పూర్తిగా ఖర్చు చేయలేదు. ఇప్పుడు 10 కోట్లు కేటాయించారు. 2 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలి. నీరు ఇవ్వడానికి మీకు చిత్తశుద్ధి ఉందా? ఎంత నష్టం జరుగుతున్నది? అదేవిధంగా తుంగభద్ర ప్రాజెక్టు రైట్ కెనాల్. ఇది చాలా ప్రాముఖ్యత గలది. మేము స్వయంగా పోయి చూసాము. అనంతపురం జిల్లాకు హై లెవెల్ కెనాల్ వస్తేనే నీరు వస్తుంది. ఇది చాలా ప్రాముఖ్యతగల కెనాల్. కరువు కాటకాలతో బాధపడుతున్న అనంతపురం జిల్లాకు ఈ హై లెవెల్ కెనాల్‌వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. కాని మీరు దీనికి కేటాయించింది 14 కోట్లు మాత్రమే. దీనిని గురించి ఏమి అనాలి. దీనిని ఎప్పటికి పూర్తి చేయగలుగుతారు, ఏవిధంగా కెనాల్సు త్రవ్వ గలుగుతారు? రాయలసీమకు ఎట్లాగ నీరు ఇవ్వగలుగుతారు? దీనిని గురించి మన ఆర్థిక మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. అలాగే జూరాల ప్రాజెక్టు గురించి మనవిచేస్తాను. జూరాల ప్రాజెక్టును మేము స్వయంగా పోయి చూసాము. అక్కడ చీఫ్ ఇంజనీరు లేరు, ఎస్.ఇ. లేరు. అక్కడికి మేమంతా ఎస్టిమేట్సు కమిటీలో పోతే మా వెంబడి ఒక ఇంజనీరుగారు వచ్చారు. మేము ఆ ప్రాజెక్టు స్పైటుకు పోయి చూస్తే ఎక్కడిది అక్కడే పడి ఉంది. ఇనుము కొని అక్కడ ఉంచారు. సిమెంటు కొని పెట్టారు. ఆ సిమెంటు గడ్డలు కట్టుకొనిపోయింది. అసలు ఆ ప్రాజెక్టు ఎట్లాగ పూర్తి అవుతుందని అడుగు తున్నాను. ఇది తీవ్రమైన కరవుకాటకాలకు గురి అవుతున్న మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది. దీనికి మీరు కేవలం 30 లక్షలు మాత్రమే కేటాయించారు. పోయిన సంవత్సరం డబ్బులు ఖర్చు కాలేదు. ఇప్పుడు 30 లక్షలు ఖర్చు చేస్తామని అంటున్నారు. కనుక ఇది మీరు గమనించవలసిన విషయం. శ్రీరామసాగర్ ప్రాజెక్టు స్టేజ్ 2 గురించి మనవిచేస్తాను. ఇది ఖమ్మంవరకు పోయే కెనాల్. దానికి 10 లక్షలు ఎలాట్ చేసారు. 10 లక్షలతో ఏమి చేస్తారు? ఆ డబ్బులు జీతాలకు, ఎస్టాబ్లిష్‌మెంటుకు ఇచ్చారా? లేకపోతే అది భూములకు ఇస్తారా? శ్రీరామసాగర్ ఎడమ కాలువ ఉంది. శ్రీమతి ఇందిరా గాంధీగారు వచ్చి ఆ ప్రాంతంలో పెద్ద బహిరంగ సభ పెట్టి వాగ్దానం చేసారు. నల్గొండ, కరీంనగర్, వరంగల్ లోని మెట్ట ప్రాంతాలకు నీరు ఇస్తామని వాగ్దానం చేసారు. కాని ఇప్పటికి అది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది. ఎక్కడా పని కూడా ప్రారంభం కాలేదు. మీ

కార్యక్రమం ఈవిధంగా ఉంది· జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టు సంగతి
ఏమిటి? దానిని గురించి ఈ బడ్జెటులో ఏమీ లేదు· దాని పేరు కూడా లేదు· ఈ ప్రాజెక్టుల
యొక్క వ్యయం, ఎస్టిమేట్సు ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నాయి· ఒక ప్రాజెక్టుకు ఈ
సంవత్సరం ఎస్టిమేటు వెయ్యి కోట్లు అయితే ద్రవ్యోల్బణంవల్ల, ధరలు పెరుగుదలవల్ల
నెక్స్టు ఇయర్‌కు రెండు వేల కోట్లకు పోతున్నది· సుమారు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి 30
వేల కోట్ల రూపాయలు వస్తే ఈ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేయగలుగుతాము· అది
అయినా కష్టమే· పూర్తి కాకపోయినా మధ్య మార్గంలో ఉంటాము· ఈ ప్రాజెక్టులు
పూర్తి చేయాలంటే మీనుంచి అయ్యే పని కాదు· ఈ ప్రాజెక్టులకు అవసరమైన నిధులు
సేకరించడానికి మీకు ధైర్యసాహసాలు లేవు· అమలుచేయడానికి మీకు శక్తి లేదు, స్థోమత
లేదు· మీరు ఈ బడ్జెటులో కొత్త ప్రాజెక్టులు ప్రారంభించారు· పాతవి అట్లాగ ఉంచి
కొత్తవి ప్రారంభించారు· ప్రారంభించవద్దని మా అభిప్రాయం కాదు· చిత్రావతి, హంద్రీ-
నీవా, సుజల స్రవంతి, వేలుకొండ, గాలేరు – నగరి మొదలైన ప్రాజెక్టులు
ప్రారంభించారు· ఇవన్నీ మీరు ఫౌండేషన్సు వేయడానికా లేకపోతే ఏదోవిధంగా ప్రజలను
మభ్యపెట్టి మళ్లీ తిరిగి అధికారంలోకి రావడానికా? కనుక దయచేసి ఆర్థిక శాఖ
మంత్రిగారు అంకెల గారడి చూపించడానికి ప్రయత్నం చేయకండి· వాస్తవంగా మన
బడ్జెటును అమలుచేయాలని మనవిచేస్తున్నాను· మన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు
ఏమన్నారంటే – ఈ ప్రాజెక్టుల నిర్వహణ, చెకప్ జాయింటు కలెక్టరుతో చేయిస్తానని
అన్నారు· ప్రతి ఒక సమావేశం చేసి ఈ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యత జాయింటు
కలెక్టరుకు అప్పగిస్తామని చెప్పారు· ఇది సాధ్యం అయ్యే పనా? ప్రాజక్టుల పరిధిలో
ఉన్నటువంటి శాసన సభ్యులను మీరు ఇన్‌వాల్వు చేయాలి· ప్రజలయొక్క ఇన్‌వాల్వమెంటు
చేయవలసి ఉంటుంది· ప్రాజెక్టు ప్రాంతంలో ఉన్న సి·ఇ·, ఎస్·ఇ· లను, కలెక్టర్లను –
వీరందరినీ ఇన్‌వాల్వుచేసి ఒక కమిటీవేసి ఈ ప్రాజెక్టుల యొక్క నిర్వహణ కార్యక్రమం
చేస్తే కొంచెము తొందరగా నడిచే అవకాశం ఉంటుంది· మీరు అట్లాగ చేయకుండా ప్రజా
ప్రతినిధులను దూరంగా ఉంచి మీరు కలెక్టరుతో రెవ్యూ చేయించి ఈ ప్రాజక్టుల నిర్వహణ
చేస్తామంటే సాధ్యం కాదు· ఈ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదిక మీద జరగవలసిన
అవసరం ఉంది· మేము ఆ ప్రాజెక్టు చూడడానికి పోతే సి·ఇ·గారు, ఎస్·ఇ·గారు
హైదరాబాద్ రాజధాని నుంచి మా వెంబడి వస్తారు లంచ్, డిన్నరు ఇవ్వడానికి···· అక్కడ 4·50
ప్రాజెక్టు విషయంలో ఇంజనీర్లకు సంబంధం ఉన్నదా అంటే లేనట్లుగానే వారు సా·
ఉంటున్నారు అక్కడ· ప్రాజెక్టుల నిర్మాణ స్థలములో సూపరెంటెండింగు యింజనీర్లు, చీఫ్
ఇంజనీర్లు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్లు, స్టాఫ్ అందరూ అక్కడనే ఉండి పనులు చేపడితే
ప్రాజెక్టులు తొందరగా పూర్తి అవుతాయి· హైదరాబాదు రాజధాని నగరంలో ఉండి పనులు
పూర్తి కావాలంటే కావు· టెండర్లు ఉండవు, ఎస్టిమేట్సు ఉండవు· ఊరికినే మెటీరియల్
తీసుకుని వచ్చి అక్కడ పెడతారు· మార్చి 31 నాటికి ఎమౌంట్స్ లాప్స్ అవుతుంది అని చెప్పి
మెటీరియల్, స్టీల్, సిమెంటు తీసుకుని వచ్చి అక్కడ స్టాకు చేస్తారు· మార్చి 31 తేదీ
నాటికి ఎమౌంట్ ఖర్చు అయిపోయిందని వ్రాసేస్తారు· ఈ పద్ధతిలో ప్రాజెక్టులు ఎప్పటికి
పూర్తి అవుతాయి? సూపరింటెండింగు యింజనీర్లను, ఎక్జిక్యూటివ్ యింజనీర్లను
ప్రాజెక్టు ఏరియాలోనే ఉండేటట్లు చూడాలి· కమిటీలు ఏర్పాటుచేయాలి· ఆ కమిటీలలో
ప్రజాప్రతినిధులను, కలెక్టర్సును ఇన్‌వాల్వ్ చేయాలి· కమిటీలను ఏర్పాటుచేసి వీరితో రెవ్యూ
చేయించండి· యుద్ధ ప్రాతిపదిక మీద కార్యక్రమాలు చేపట్టండి· అప్పుడు కేటాయించిన
నిధులు విడుదల చేసినప్పుడు ఖర్చు అయ్యే అవకాశం ఉంటుంది· ఈ విధంగా పాటించాలని

మనవిచేస్తున్నాను. విద్యుచ్ఛక్తిరంగము మీద కేటాయించిన ఎమౌంట్ 180 కోట్ల, 34 లక్షల 24 వేల రూపాయలు. విద్యుత్ ఉత్పత్తి 4972 మెగావాట్లు. విద్యుత్ పుష్కలంగా వర్షాకాలంలో లభిస్తుంది. వర్షాకాలం పూర్తికాగానే నీరు అడుగుకు తగ్గిపోతుంది. అప్పుడు తీవ్రమైన పవరు కొరత ఏర్పడుతుంది. వ్యవసాయరంగంలో ఉత్పత్తి తీవ్రంగా తగ్గిపోవడమే కాకుండా పరిశ్రమల ఉత్పత్తి కూడా తగ్గిపోతుంది. దాని పర్యవసానంగా వ్యవసాయరంగములో 30,000 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గిపోతుంది. యిది రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం కాదు. వ్యవసాయదారుల ఉత్పత్తి చేసే ఉత్పత్తి తగ్గిపోవడం వలన తగ్గిపోయే ఆదాయం 30,000 కోట్ల రూపాయలు. ఈ అంచనా తక్కువ వేశారు. యింకా ఎక్కువే ఉండవచ్చును. పరిశ్రమరంగములో 60 కోట్ల రూపాయలు ఉత్పత్తి పడిపోతుంది. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో తక్కువలో తక్కువవేసుకున్నా 20 కోట్ల రూపాయలు ఆదాయం పడిపోతున్నది. ఆ 20 కోట్ల రూపాయలు ఆదాయం సంపాదించుకుంటే అనుకున్న ప్రాజెక్టులు కొంతవరకు పూర్తి చేసుకోవచ్చు. బహ్వాత్ ప్రణాళికలు కూడా చేపట్టవచ్చునని మనవిచేస్తున్నాను. బడ్జెట్‌లో విశాఖపట్టణం థర్మల్ విద్యుత్ కేంద్ర పథకాన్ని కేంద్ర విద్యుచ్ఛక్తి సంస్థ ఆమోదించిందని, జపాన్ దేశమునుంచి ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కోరడం జరుగుతోందని, నెల్లూరు జిల్లా కృష్ణపట్టణంలో తీర సమీపాన నెలకొల్పదలచిన థర్మల్ విద్యుత్ కేంద్రానికి చెందిన ఈ ప్రాజెక్టుకు అవసరమైన సాధ్యాసాధ్య నివేదికను కేంద్ర విద్యుచ్ఛక్తి సంస్థ సాంకేతిక – ఆర్థిక ఆమోదం కోసం సమర్పించడం జరిగిందని, కృష్ణపట్టణం అనువైన ప్రదేశంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్థల నిర్ణాయక సంఘం నిర్ణయించిందని మంత్రిగారు చెప్పారు. యింకా కేంద్ర ప్రభుత్వంలో సంప్రదించాలి, వారు అనుమతించాలి, జపాను ప్రభుత్వంతో సంప్రతించాలి; వారు ఆర్థిక సహాయం చేయాలి అంటే యివన్నీ జరిగేప్పటికి 10 సంవత్సరాలు పడుతుంది. యిది తొందరగా పూర్తిచేయడానికి సాధ్యపడుతుందా? శ్రీశైలం ప్రాజెక్టు సొరంగం ద్వారా నీరు ప్రవహింపచేసి విద్యుత్ ఉత్పత్తి కొరకు జపాను దేశ సహాయంతో ప్లాను చేశారు. ఆ జల సొరంగం మేము కూడా అక్కడకు పోయి స్వయంగా చూశాము. అక్కడ కార్యక్రమాలు చాలా జాప్యంగా నడుస్తున్నవి. యింకా తొందరగా జరగాలి. వర్క్సు స్పీడ్ అప్ చేయాలి. నేను విద్యుత్ ఉత్పత్తి విషయంలో రెండు మూడు సూచనలు చేస్తున్నాను. రాష్ట్రములో ఏమైనా ప్రాజెక్టులు చేపట్టినప్పుడు మేజరు, మధ్యతరగతి ప్రాజెక్టులు నిర్మాణము చేసినప్పుడు జలవిద్యుత్ కేంద్రాల గురించి కేంద్ర ప్రభుత్వానికి ప్లాను చేయడం లేదు. జల విద్యుత్ స్టేషన్సు ప్రారంభించాలి. ఎక్కడ ప్రాజెక్టులు ప్రారంభించితే అక్కడ జల విద్యుత్ కేంద్రాలు స్థాపించారు. ప్రారంభించాలి. సైమల్‌టేనియస్‌గా రెండూకూడా ప్రారంభించితే అప్పుడు పైకి వచ్చే అవకాశం ఉంటుంది. మనం చాలా ప్రాజెక్టులు ప్రారంభించినా జల విద్యుత్ కేంద్రాలు ప్రారంభించలేదు. ఏదైనా ప్రాజెక్టు ప్రారంభిస్తే ఆ ప్రాజెక్టు అయిదు సంవత్సరాలలో పూర్తికావాలి. మన రాష్ట్రములో పుష్కలంగా నేచురల్‌గా గ్యాస్ లభ్యమవుతున్నది. దానిని ఉపయోగించుకోవలసిన అవసరం, బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కాని దానిని ఉపయోగించుకోవడం లేదు. నాగార్జునసాగరులో ప్రధానమైన అటమిక్ విద్యుత్ కేంద్రము పెట్టినట్లయితే విద్యుత్ కొరత తీరుతుంది. సబ్ స్టేషన్సు పెట్టవలసిన అవసరం ఉంది. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం, రాష్ట్రములో కాంగ్రెసు ప్రభుత్వము ఉంది. సులువుగా చేసుకోవచ్చు. పూర్వము అటమిక్ సబ్ స్టేషను వచ్చింది. దీని మీద కొంతమంది ఆందోళన లేవదీశారు. ఇది యింకో చోటకు వెళ్ళిపోయింది. దానిని కనుక సాధించినట్లయితే మనకు

ఉత్పత్తి పెరుగుతుంది· మనకు ఉన్న పరిస్థితులలో 10,000 మెగావాట్ల ఉత్పత్తి జరిగితే మన ఆదాయం వ్యవసాయరంగము మీద, పారిశ్రామికరంగము మీద 30 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుంది· ఈ విషయాన్ని ఈ ప్రభుత్వము గుర్తించు కోవలసిన అవసరం ఉంది· పరిశ్రమల విషయంలో నూతన పారిశ్రామిక విధానం కేంద్ర ప్రభుత్వము ప్రకటించింది· నూతన పారిశ్రామిక విధానాన్ని మనం అందరం అర్థము చేసుకోవలసిన అవసరం ఉంది· అందులో భేధాభిప్రాయాలు ఉండవలసిన అవసరం లేదు· అంతర్జాతీయ ద్రవ్య నిధి వలన వచ్చిన వత్తిడుల వలన ఎరువుల ధరలు పెరిగినవి, పెట్రోలు, కిరోసనాయిలు, డీసలు ధరలు పెరిగినవి సబ్సిడీలు తగ్గినవి; రూపాయి విలువ తగ్గించారు· విదేశీ స్థాయిలో ఎగుమతులు ధరలు తగ్గిపోయినవి· దిగుమతులు ధరలు పెరిగినవి· ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విదేశాలలో తయారవుతున్న వస్తువుల పోటీకి మన దేశంలోని పెద్ద పరిశ్రమలు చిన్న పరిశ్రమలు తట్టుకోలేకపోతున్నవి· వాటన్నింటిని మనం విచక్షణారహితంగా ఆహ్వానిస్తున్నాం· రూపాయి విలువ తగ్గిపోవడంలో విదేశీ మరక ద్రవ్యం కూడా తగ్గిపోతున్నది· విదేశీ అప్పులు పెరిగినవి· ఇప్పుడున్నది కాస్త తగ్గిపోతుంది· అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి మీరు అప్పు తీసుకోవలెను· 5·00 తీసుకోవద్దని నేను చెప్పడం లేదు· మోయలేని భారము తీసుకొని వేల కోట్లు తీసుకొని సా· ఇక్కడ పెట్టుబడి పెట్టి దానికి వడ్డీ తగ్గించకుండా తిరిగి డబ్బులు చెల్లించాలంటే మరల అంతర్జాతీయ సంస్థకు పోయి అప్పు చెల్లించవలసిన గతి పట్టింది· ఇది నూతన పారిశ్రామిక విధానము· ఇది మీరు అర్థము చేసుకోవలెను· మన రాష్ట్రములోని పరిశ్రమలు అధికంగా మూల పడుతున్నాయి· గత బడ్జెటు సమావేశములో పరిశ్రమల శాఖ మంత్రిగారు 65 పరిశ్రమలు మూత పడ్డాయని అన్నారు· వారు మేము ఓపెన్ చేస్తామని వాగ్ధానము చేశారు· 54,894 మంది కార్మికులు – భారీ పరిశ్రమల శాఖామంత్రిగారు ఎక్కడున్నారో తెలియడం లేదు· వారు····

(ఇంటరప్షన్స్)

ఈ రాష్ట్ర ప్రభుత్వము పరిధిలో-వున్న సర్‌సిల్కు ఫ్యాక్టరీని ఓపెన్ చేస్తామని అన్నారు· హైదరాబాదు ఆల్విన్ సంస్థను ప్రయివేటుపరం చేస్తామని అన్నారు· ఇది ఘోరమైన విషయం· ప్రయివేటు వారికి అమ్మడానికి తయారుగా వున్నారు· చక్కెర పరిశ్రమలను కూడా ఇవ్వడానికి తయారుగావున్నారు· రాష్ట్రాన్ని 5 సంవత్సరాలు పరిపాలనచేస్తే మొత్తం పరిశ్రమలను అమ్మి దివాలా తీస్తారని మనవిచేస్తున్నాను·

వ్యవసాయరంగము ప్రధానమైంది· ఇది చాలాముఖ్యమైన సమస్య· మీకు కూడా తెలుసు· మీరు ప్రతిపక్షములో వున్నప్పుడు వ్యవసాయ సంస్థలు కావలెనని అనేవారు· ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే ఈనాడు ముఖ్యమంత్రిగారు గవర్నరుగారి సందేశములో స్పష్టంగా వివరాలు ఇచ్చారు· 47,437 ఎకరాల భూమిని ఫిబ్రవరి లాస్టువరకు పంపిణీ చేశామని అన్నారు· చాలా విచిత్రంగా వుంది· దీనిలో 35 వేల ఎకరాల భూమిని భూస్వాములు గుత్తకు ఇచ్చారు; సేద్యముకాని భూమి· ఫిబ్రవరికే 47 వేల ఎకరాల భూమిని ఇస్తే, ఇక మార్చిలో మిగిలింది ఏమిటో తెలియదు· భూసంస్కరణలు బుట్టదాకలు చేయడానికి పూనుకొన్నారనేది స్పష్టంగా తెలుస్తున్నది· చిత్తశుద్ధి వుంటే గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఆయన ముఖ్యమంత్రి కాగానే, నేను నమ్మినాను· వారు భూసంస్కరణల విషయంలో నేను సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా సవరణ తీసుకొని

వస్తానని అన్నారు. అప్పుడు రెవిన్యూ మంత్రిగా వుండి, ఇప్పుడు ముఖ్యమంత్రిగా వచ్చారు. ఇప్పటికీ సవరణ తీసుకొని రాలేదు. ఒకవేళ సవరణ తెస్తే ఎంతో మంది భూస్వాములు అన్యాక్రాంతము చేసిన భూములు బయటికి వస్తాయి. వాటిని తీసుకొనడానికి అవకాశముంటుంది; పెద్ద పెద్ద భూస్వాముల క్రింద లక్షల ఎకరాల భూమి న్యాయస్థానాల లిటిగేషన్స్‌లో పడి వుంది. దాన్ని బయటికి తీసుకొని రావలెను. దీనికి సవరణ తీసుకొని రమ్మని నేను సలహా ఇస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి భయం వుండవచ్చు. కాంగ్రెసు వారిలో భూసంస్కరణలు తీసుకొని వస్తే వ్యతిరేకించే వారూ వున్నారు. దానికి భయపడకుండా నిర్భయంగా మీకు అన్ని విధాల తోడ్పడుతామని చిత్తశుద్ధితో ముందుకు రమ్మని విజ్ఞప్తి చేస్తున్నాను. కానీ మీకు చిత్తశుద్ధి లేదని తెలిసింది. చాలా విచిత్రం ఏమిటంటే, భూసంస్కరణలు అమలుకావాలని చిత్తశుద్ధి వుంటే ఎస్సైన్‌మెంట్ కమిటీస్‌లో మా పార్టీ సభ్యులకు చేర్చలేదు. అంతా మీ పార్టీ వారినే తీసుకొని వచ్చారు. మేము ఎంతో త్యాగము చేసి 4 వేల మంది ప్రాణాలు వద్దాము భూసంస్కరణల విషయంలో. వెంటనే ఆర్థిక మంత్రిగారు ఇపుడు ప్రకటించాలి వారి రిప్లయిలో. భూమిలేని వ్యవసాయ కార్మికులను కాపాడాలి.

సాంఘిక సంక్షేమ శాఖకు తగినన్ని నిధులు కేటాయించలేదు. మరి సంక్షేమ కార్యక్రమాలు ఏవిధంగా సత్ఫలితాలిస్తాయి? నిధులు ఎక్కువ చేయాలని కోరుతున్నాను.

రెసిడెన్షియల్ స్కూల్సు ప్రారంభించారు. మా నియోజకవర్గములో పెద్ద రెసిడెన్షియల్ స్కూలును శాంక్షన్ చేశారు, ఎన్.టి. రామారావుగారు. రెసిడెన్షియల్ కాలేజీలు ప్రారంభించారు. భూమి ఉచితంగా లభించింది. ఈ బడ్జెటులో కేటాయించిన ఎమౌంటు ఏవిధంగా కేటాయించారో తెలపాలని మనవిచేస్తున్నాను. నిధులు ఏమాత్రం సరిపోవు.

డాక్టర్ అంబేడ్కర్ పేరున మూడు జూనియర్ కాలేజీలను ఏర్పాటుచేసారు. వాటికి నిధులు వెంటనే ఇవ్వాలి. విద్యా విధానము లోపభూయిష్టంగా వుంది. దీన్ని మార్పు చేయకుండా నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడంవల్ల దేశములో, రాష్ట్రములో
5·10 సా· లోపభూయిష్టంగా వుంది దీన్ని గమనించాలి. ప్రాంతీయ తత్వాలు విజృంభిస్తున్నాయి. మత ఘర్షణ పెరుగుతున్నది. కుల తత్వాలు పెరిగినాయి. అందుచేతనే నూతన విద్యా విధానం ప్రవేశపెడితేనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయి. మన నూతన విద్యా విధానంలో స్పైంటిఫిక్ సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న నూతన విద్యా విధానం కావలసివస్తున్నది. ఈనాడు మత ఘర్షణలు ఎందుకు వస్తున్నాయి అధ్యక్షా, మనం చూస్తున్నాము, వేల మంది చస్తున్నారు మన విద్యావిధానం లోపం వల్లనే. ప్రాంతీయ తత్వం వల్లనే ఈనాడు ఇవి జరుగుతున్నాయి. తిరుపతిలో జరిగే కాంగ్రెస్ ప్లీనరీ సమావేశం అధ్యక్షా, అక్కడ అధికార దుర్వినియోగం జరుగుతూ ఉంది. ఈ రోజు అధ్యక్షా, ఈ తిరుపతిలో కాంగ్రెసు ప్లీనరీ సమావేశం గురించి క్యాబినెట్ సమావేశం చేస్తారా? అది అధికార దుర్వినియోగం కాదా అని అడుగుతున్నాను. ఇక రెండోది, ముఖ్యమంత్రిగారు పోయిన శాసనసభలో వాగ్దానం చేశారు. అది ఏమి వాగ్దానం. అంబేద్కర్ సెంటినరీ సందర్భంలో పది సంవత్సరాల జీవిత ఖైదు అనుభవిస్తున్న రాజకీయ ఖైదీలను విడుదల చేస్తాము అని వాగ్దానము చేసారు. 65 ఏళ్ళ 70 ఏళ్ళ ముసలివాళ్ళను కూడ విడుదల చేస్తామని వాగ్దానము చేశారు. ఆ వాగ్దానము ఏమయింది. ఇప్పుడైనా ఆర్థిక మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో

మాట్లాడి వారు వాగ్దానమును ఉల్లంఘించకుండా జరిగేందుకు వారు అది చేస్తారా చేయరా సభకు మీరు రిప్లయిలో చెప్పవలసినదని కోరుతూ నాకు ఈ అవకాశం కలిగించినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ చూసిన తరువాత ఆంధ్ర దేశము అభివృద్ధి వైపు పోతున్నదో లేకపోతే అధః పాతాళానికి పోతున్నదో అర్థము కాకుండా ఉంది. ఎందుకంటే గవర్నరుగారి ఉపన్యాసములో నూతన ఆర్థిక విధానాలు పారిశ్రామిక విధానాలు వ్యాపార విధానాలు మన దేశాన్ని అభివృద్ధి మార్గంవైపు తీసుకు పోతున్నాయని చెప్పారు. అట్లాగే సాంఘిక న్యాయం సమానత్వం సాధించడం కోసం దోహద పడుతున్నాయి అని కూడ చెప్పారు. మరి ఈ విషయం ఆంధ్రదేశంలో గాని భారతదేశంలో గాని ఏ ఆర్థికవేత్త ఇప్పటివరకు మన నూతన విధానాలు ముందుకు తీసుకుపోతున్నాయి అని చెప్పిన సాధుడు కనబడలేదు. కాని గవర్నరుగారి ప్రసంగంలో చెప్పబడ్డది. ఆర్థిక మంత్రిగారు మాటలే చెప్పకుండా చేతల్లో లెక్క చెప్పారు. అది నిజంగా మనలను అధః పాతాళానికి తీసుకుపోతున్నా అని. ఎందుకంటే తమ స్పీచ్‌లో కూడొక మాట చెప్పారు. దాని బరువు మా నెత్తిన పడుతూనే ఉంది అని. దయచేసి చూడండి. ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణ ధోరణిని ఎదుర్కొడానికి దిగుమతులు వల్ల, రుణాల పై వున్న ఆంక్షలవల్ల పారిశ్రామిక ఉత్పత్తి దెబ్బ తింటుంది, ఈ కేంద్ర ఆర్థిక మంత్రి అన్నట్టు అవి ఇవి అన్ని ఎందుకు జరుగుతున్నాయి అంటే నూతన ఆర్థిక విధానంవల్ల అనేది చెబుతున్నాడు. అదే విధంగా ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణ ప్రభావం ఎంత ఉంటుందో మీరు బడ్జెట్‌లో చెప్పాలి. అసలు ద్రవ్యోల్బణం అనే దాని ప్రభావం ఎంత ఉన్నది అనే భాగము మీరు చెప్పాలేదు. అట్లాగే అధ్యక్షా, వ్యవసాయ ఉత్పత్తి ఖరీఫ్ సీజనులో ఇంతకు ముందు 85.9 లక్షలు ఉంటే 1991-92లో 83 లక్షలకు పడిపోయింది అంటున్నారు. వాస్తవంగా 1989-90 లో 88.3 లక్షలు ఉన్నది, 5 లక్షలు టన్నులు తగ్గింది. అసలు ఇది ఎందుకు అని అంటే వారు కారణం చెప్పినారు. ఉత్పత్తి తగ్గడానికి ఆగస్టు సెప్టెంబరు నెలలలో వర్షాలు కురవలేదు అని వారు చెప్పినారు. వర్షాలు ఎక్కువ అయినాయని క్రాప్ అండ్ సీజనలో రిపోర్టులో ఉంది, ఆగస్టు సెప్టెంబరు నెలలలో ఈ ఎకనామిక్ ట్రెండు ఆన్ సర్వే అని ఏద్నైతే రిపోర్టు ఇచ్చినారో దాంట్లో అసలు ఈ ఆగస్టు సెప్టెంబరు నెలలలో వర్షాలు ఎక్కువ అయినాయి అని చెప్పినారు. అసలు ఏది నిజమో చెప్పలేని పరిస్థితిలో పడ్డారు. అదే విధంగా ఈ లోటు 5 లక్షల టన్నులు ఆహారధాన్యాలు పంట తగ్గడానికి ప్రభుత్వ విధానాలు ప్రధాన కారణం. సీజను మీద పెట్టడం సరి కాదు. ఎందుకని? ఒకవైపు ఎరువుల, ఖరీఫ్ సీజనులో ఎరువులు ఏ ఇబ్బంది అయింది తమరికి తెలుసు. దానివల్ల కొంత పంట నష్టము అయింది. రెండో విషయం కూడ ఎరువులే కాకుండా అసలు ఈ ధరలు పెరగడం ఈ పురుగు మందుల ధర కాడినుంచి ప్రతీది పెరగడం మీకు తెలుసు అధ్యక్షా. నాగార్జునసాగరు కుడి, ఎడమకాలువలు మూడు నాలుగుసార్లు తెగితే లక్షలాది. ఎకరాలు అసలు వెనకకు నాట్లు పడడమో ఎండిపోవడమే నష్టము జరగడం ప్రతి ప్రాజెక్టు క్రింద జరగడం ఇది ప్రభుత్వ విధానాలవల్ల మానవ కల్పితంవల్ల ఈ ఐదు లక్షల టన్నులు ఉత్పత్తి రాష్ట్రం కోల్పోయింది. దానియొక్క ఆదాయాన్ని ప్రభుత్వం అక్కడ ప్రజలు కూడ కోల్పోయినారు అనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తేవలసినటువంటి అవసరం ఉందని నేను చెబుతూ ఉన్నాను. పోతే ఇంకొకటి నూనె గింజల ఉత్పత్తి కూడ తగ్గింది 14 శాతము అని కనబడుతూ ఉంది మన రిపోర్టులో ఈ నూనె గింజలు ఉత్పత్తి కూడ తగ్గడానికి ఇదే

ప్రధాన కారణం. అది గుర్తించవలసినటువంటి అవసరం ఉందని మనవిచేస్తున్నాను. అధ్యక్షా, రాష్ట్రములో ఈ ధరలకు హద్దు అదుపు లేకుండా పోయింది. అది ఆల్ ఇండియా ఏవరేజి కంటే మనం పెరుగుతున్నాము అనే విషయం నేను ఆర్థిక మంత్రిగారికి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఎందుకంటే హోల్ సేల్ ప్రయిసు ఇండెక్సు రాష్ట్రంలో 29 శాతం పెరిగితే అఖిల భారత స్థాయిలో 15 శాతమే పెరిగింది. మనము ఎందుకు ఒక్కసారి చెరి సగానికి ఉన్నామంటే ఇది ఏమిటి, అది ఎందుకు మనకు ఎబ్‌నార్మల్‌గా పెరిగింది అనే విషయాన్ని గుర్తు చేసుకోమని అడుతుతున్నాను. అట్లాగే పోనీ పెరిగినవి ఉత్పత్తి దారుడు అయిన రైతుకి అందినాయా? వారికి రాలేదు. అంటే కుండలో ఉన్నటుకాదు కుక్క తిన్నట్టుకాదు అన్నట్లు ఉన్నది మనవ్యవస్థ. మరి ఎక్కడకు పోయింది? మధ్య దాళారీల పాలు అయింది. ప్రభుత్వ విధానాలు మధ్య దళారీలను మేపడానికి ఉపయోగపడుతున్నాయి తప్ప అటు ఉత్పత్తి దారులకుగానీ ఇటు వాడకం దారులకుగానీ ఎవరికి కూడ ఉపయోగపడలేదు అనేది దీనిని బట్టి మనకు అర్థము అవుతూ ఉన్నది. అట్లాగే ధరలు మరొక విధంగా చూద్దాము. ఇదే సందర్భంలో పారిశ్రామిక కార్మికుల జీవన వ్యయ సూచిక 15.1 శాతము మన దగ్గర పెరిగింది. ఆల్ ఇండియా ఏవరేజి 11.9 శాతము. అంటే పారిశ్రామిక కార్మికులకు కూడ జీవన వ్యయ సూచిక పెరిగింది. అట్లాగే వ్యవసాయ కార్మికుల జీవన వ్యయ సూచిక 20.4 మనది. మీరు ఇచ్చిన లెక్కలే నేను చెబుతున్నాను, ఇంక ఎక్కడ నుంచి కాదు. అఖిల భారత స్థాయిలో 16.4. వ్యవసాయ కార్మికుల జీవన వ్యయ సూచిక పెరిగింది. అంటే పేదవాడు మరింత పేదవాడు అయ్యే విధంగా ఈ బడ్జెట్ దారి తీస్తున్నది అని చెప్పడానికి దీనికన్న నిదర్శనం ఏమికావాలో నాకు చెప్పండి. ప్రణాళికలను తీసుకుంటే అంకెల గారడి లాగ కనిపిస్తూ ఉంది. ఎందుకంటే 92–93 వార్షిక ప్రణాళిక స్కైజు 1660 కోట్లు అని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. అది కేంద్రం అప్రూవ్ చేసింది. ప్లానింగు కమిషన్ 1660 కోట్లు అప్రూవ్ చేసింది. కాని మీరు ఇంకో 300 కోట్లు కలుపుతున్నారు దీంట్లో మొత్తం 1960 కోట్లు మేము చేస్తాము అని చెప్పినారు. నేను అడుతున్నది దీంట్లో మీరు ఆ మూడు వందలు ఎక్కడనుండి తెస్తారు అన్నది అక్కడ పెట్టండి. ఈ 1600 కోట్లలో 489 కోట్లు ఎలక్ట్రిసిటీ బోర్డు తన ఆదాయంలో మిగిల్చి పట్టుబడి పెట్టేది చూపించినారు. అదే విధంగా 91 కోట్లు ఇప్పుడు రోజూ దివాళా తీస్తున్నది అని మనం చెప్పుతున్నటువంటి ఆర్.టి.సి. తన నిధులలోనుంచి పెట్టే పెట్టుబడిని చెప్పారు. అంటే ఒక 600 కోట్లు ఈ రకముగా ఈ రెండు సంస్థలనుంచే పెట్టుబడి పెట్టబోతున్నారు. ఇక ప్రభుత్వం ఇచ్చేది మిగతాది. దాన్ని నుంచి చూస్తే అసలు మనం తెచ్చే అప్పు ఎంత, కట్టే వడ్డీ ఎంత అని లెక్కచేస్తే మనం మనదగ్గర మోట సామెత ఒకటుందిగానీ చెబితే అంటే వెనకటికి అది రాస్తుంటే ఇది తుడుచుకుంటూ పోయింది అన్నట్లు పోయింది. అది మనంఉన్న వ్యవస్థ. అందుకని ఇదీ మీరు చేసింది. అది కాదు. ప్రణాళికలో చూపించిన భాగములో మొత్తము ఖర్చు చేస్తున్నారా? పోయిన సంవత్సరం 125 కోట్లు రూపాయలు ఖర్చు చేయకుండా వదిలేశారు. నడుస్తున్న సంవత్సరం. మరి ఈ
5.20 సంవత్సరం ఇది ఖర్చు పెడతారు అనే గ్యారంటీ ఏమీ లేదు దీంట్లో వారు చెబుతున్నది
సా. ఏమిటి? ఈ సబ్సిడీ బియ్యము సప్లయి విషయంలో ఇపుడు 25 కిలోలు కార్డుమీద సప్లయి చేస్తూ ఉంటే 16 కిలోలకు తగ్గించారు. అంటే 9 కిలోలు తగ్గించారు. పోనీ రేటు తగ్గిందా అంటే అదికూడా లేదు. కిలోకు 1–60 పైసలు పెంచారు. ఇపుడు కిలో 6–00 రూపాయలకు బయట బియ్యం అమ్ముతుంటే మీరు 3–00 రూపాయలకు కొంటున్నారు. ఆ ప్రకారంగా సబ్సిడీ రూపంలో మీకు + సంవత్సరానికి 500 కోట్లు రూపాయలు ఖర్చు

అవుతున్నది. సభ్యులు అడుగుతారని మీరు ఏవో లెక్కలు చెబుతున్నారు. రెండవది అప్పుల విషయం. ఈ బడ్జటు మొత్తం పరిశీలన చేస్తే మనము కేటాయించినది డెవలప్‌మెంటుకు ఎంతోలేదు. కేవలం నెదర్‌లాండునుంచి, బ్రిటిష్‌వారినుంచి, ప్రపంచబ్యాంకునుంచి యింత అప్పు మరికివాడలు బాగు గురించి, ప్రాజెక్టుల కొరకు అప్పుగా అడుగుతున్నామని చెబుతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపుల సంగతి ఏమీలేదు. తెమ్చుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించడం జరుగుతోంది. మనం చెల్లించిన డబ్బు వడ్డీల రూపంలో చూస్తే అసలును మించి పోతున్నది. ఈ పద్ధతిలో అప్పులు చేస్తూ వడ్డీలు కట్టుకుంటూ పోతే 3, 4 సంవత్సరాలు తరువాత ప్రభుత్వం తన భారానికి తానే కృంగిపోయే పరిస్థితిలో ఉంది. ఈ అప్పుల కొరకు పోతూ ఉంటే మనం యీ విధంగా విదేశాలమీద డబ్బుకొరకు ఆధారపడి ఉంటే మనగతి ఏమి అవుతుంది. అందువల్ల యీ రాష్ట్రప్రభుత్వము రాష్ట్ర ఆదాయ వనరులను పెంచాలి. ఇపుడు సివిల్‌సప్లయిస్ మినిష్టరు పి. వెంకట్రావుగారు మాట్లాడుతూ యిప్పటికే టాక్సులు ఎక్కువ అయి మునిసిపాలిటీలో అవి కట్టలేకపోతున్నారు. సేల్సు టాకు కట్టలేక పోతున్నారు అన్నారు. కానీ వారిని నాతో రమ్మని చెప్పండి. ఎంతమంది వస్తువులు అమ్మి దానికి బిల్లులు యిస్తున్నారు? బిల్లులు యివ్వకుండా టాక్సులు ఎగవేస్తున్నారు. అది ఎంతో మంత్రిగారికి నాతో వస్తే స్వయంగా తెలుస్తుందని మనవిచేస్తున్నాను. రెండవది యీ ప్రభుత్వమునకు నల్లడబ్బు బయటకు తీసే బీదలకు ఆ డబ్బును పంచే ఆలోచన ఏమీ చేయడంలేదు. బీదవారిమీద టాక్సులు వేస్తామంటున్నారు. వారి జీవన భారం పెంచుతున్నారు. పెద్దవారికి ఎన్నో రాయితీలు యిస్తున్నారు. కాబట్టి మన ప్రభుత్వ విధానాలు మారవలసి ఉన్నది. ఇపుడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు యితరదేశములనుంచి అప్పులు తీసుకువచ్చి దివాళాకోరు విధానాలు అవలం భిస్తున్నారు. ఈ విధంగా చేయడంవల్ల రాష్ట్ర ఆదాయమునకు 300 కోట్ల రూపాయలు నష్టము వస్తున్నది. ఇపుడు మీ బడ్జటులో రూపాయి విలువ తగ్గించడంవల్ల యీ రాష్ట్ర ప్రభుత్వమునకు ఎంత నష్టము వస్తున్నది చెప్పలేదు. అట్లాగే కేంద్ర ప్రభుత్వ విధానాలవల్ల మనము ఎంత కోల్పోయాము అనేది కూడా లెక్కలు చూపించలేదు. మన రాష్ట్రముయొక్క ప్రధాన ఆదాయము వ్యవసాయము మీద వస్తుంది. అటువంటి ప్రధాన రంగం వ్యవసాయం మీద మనం ఎంత పెట్టుబడి పెడుతున్నాము? వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత యిస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు? వారి బడ్జటు లెక్కలలో ఎక్కడ ఆ విధంగా ప్రధాన రంగం వ్యవసాయానికి పెట్టుబడులు చూపించారు? ఇపుడు దానిమీద పెట్టుబడిని 8 కోట్ల రూపాయాలు పోయిన సంవత్సరం కంటే తగ్గించారు. ఇపుడు చాలామంది రైతులు వారి పంటపొలాలలో పెట్టుబడి పెట్టి పండించుకోలేక వ్యవసాయకూలీలుగా మారుతున్నారు. ఇదివరకు రైతులు 32.7 శాతం ఉండేవారు. ఈరోజు 91 శాతం రైతులు వ్యవసాయకూలీలుగా మారినారు. వారు తమ భూమిని కోల్పోవడం జరిగింది. పోనీ వ్యవసాయదారులకు రైతులకు ధాన్యము ధరలు గిట్టుబాటుగా యిస్తున్నారా అంటే ఏమీ యివ్వడంలేదు. ధాన్యము ధరలు పెంచుతున్నా, మధ్యదళారీలు, భూస్వాములు దాని లబ్ధిని పొందుతున్నారు. యిపుడు యీ పేదవారికి భూములు పంచడానికి భూసంస్కరణలు ఏమీ యీ ప్రభుత్వం చేపట్టలేకపోతున్నది. యిపుడు భూసంస్కరణల చట్టానికి సంబంధించి భూస్వాముల ఆస్తుల పరిమితి చట్టానికి సీలింగులో మినహాయింపు ఒకటి పెట్టారు. కొన్నివారు ఎవరైనా లీగల్‌గా ప్రొసీడ్ కావడానికి వీలుగా ఒక హోల్డింగు లీగల్‌గా లిటిగేషన్స్ పరిష్కారానికిగాను వదలిపెట్టాలన్నారు. దానిని మేము వ్యతిరేకించడము జరిగింది. దానికి యాక్టుచేసినా ప్రెసిడెంటు సంతకం చేయలేదు. ఏమైనా

మేము ఆ చట్టాన్ని అమలులోనికి తెస్తామంటున్నారు. ఈ విధంగా భూసంస్కరణలు చేపట్టి భూములు పంచుతామనే మాటలు వింటున్నాము కాని చేతలలో ఏమీ కపడడంలేదు. 1951 సంవత్సరం నుంచి కూడా యీ విధంగా నినాదాలు వింటూనే ఉన్నాము. ఎక్కడ ప్రభుత్వ భూమి ఉన్నాకాని అది ప్రజల చేతులలోకి రావడంలేదు. ఏమైనా భూములు ప్రజలకు యిచ్చినా అవి సాగుకు పనికిరాని భూములను పంచుతున్నారు. ఇపుడు నేను మంత్రిగారికి చెబుతున్నది ఏమిటంటే యీ భూములను భూస్వాములనుంచి తీసుకోవడానికి మినహాంపులు లేకుండా కాంప్రెహెన్సివ్‌గా ఒక చట్టాన్ని తీసుకురావాలని కోరుతున్నాను. మరి ఈవేళ
5·30 వారిని వారి ఖర్మకు వారిని వదిలేశాము. ఒక 32 శాతం జనాభాను పట్టిగా వదలేస్తున్నాము
సా. అన్న సంగతి గుర్తించండి. ఇవన్నీ ఏమి చెపుతున్నాయి అంటే – ఇంకా పోగా వాడికి ఉన్న బియ్యం రద్దు చేశారు. వాడికి దొరకే ఆ ఒక్క సౌకర్యాన్ని తీసిపారేశారు. అంటే ఇది పేదల నోళ్ళు కొట్టి పెద్దోళ్ళకు పెట్టడం కాదా. పేదలను మరింత పేదలు చేసి ధనవంతులను పెంచే విధానం కాదా? వారికి కావలసిన కన్సెషన్స్ ఇస్తారు. వారికే కాదు ఇంకా విదేశస్థులకుకూడా ఇస్తున్నారు. మరి ఈడకి వచ్చేసరికి ఇది. ఇక పారిశ్రామిక కార్మికుల కాడికి వస్తే ఇప్పుడే మన విఠల్‌రెడ్డిగారు చెప్పారు. నేను చర్వితచరణంగా నాటిని చెప్పడం లేదు. ఈ పారిశ్రామిక కార్మికులకు – 80 పెద్ద పరిశ్రమలు దివాళా ఎత్తినవి, 20 వేల చిన్న పరిశ్రమలు దివాళా ఎత్తినవి ఉన్నాయి. ఈవేళ మనము సిక్ అంటున్నాము. సిక్ అంటే ఇది ఒక తంతు. అసలు వీరి పెట్టుబడి 5 శాతమో 10 శాతమో ఉంటుంది. మేము పోయి ఆ సర్‌సిల్క్‌ను పరిశీలిస్తే 3 శాతం ఆయన పెట్టుబడి – ఎవరైతే ఆధిపత్యం వహించి 30 ఏళ్ళు నడిపాడో ఆయన పెట్టుబడి 3 శాతం. తతిమాది ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ నుంచి, ప్రజలది. వీరి డబ్బులు దోచిపెట్టి ఆయన ఒకింతకు మూడింతలు వెళ్ళదీసుకొని ఆ పరిశ్రమను ఆపిపారేసి కార్మికుల మానాన కార్మికులను వదలిపెట్టి పోతూ ఉంటూ – ఒక్కరి మీదయినా చర్య తీసుకున్నది ఉంటూ ఉదాహరణకు చూపించండి. ఇంక కార్మికుల పరిస్థితి అట్లా ఉంది. వారి జీవనవ్యయం పెరిగిపోతూ ఉంది. వారికి ఉన్న పని ఊడిపోతూ ఉంది. వ్యవసాయ కార్మికుల పరిస్థితి అది. పారిశ్రామిక కార్మికుల పరిస్థితి ఇది. ఇదీ ఉన్న[illegible]టి తీవ్రమైన సమస్య.

ఇకపోతే నీటిపారుదల విషయంలోకి వస్తే నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలవలు ఈ సంవత్సరం మూడు సార్లు తెగినవి. ఒక్క ఎడమ కాలవ మూడు సార్లు తెగింది, కుడి కాలవ మూడు నాలుగు సార్లు తెగింది. దీనివల్ల లక్షల ఎకరాలలో పంట నష్టపోయాము, రైతులు నష్టపోయారు. మరి నేను అడుగుతున్నాను. గత సంవత్సరం మీరు కేటాయించి నది ఎంత, ఖర్చు పెట్టినది ఎంత? దయచేసి మంత్రిగారిని చెప్పమని కోరుతున్నాను. కేటాయించినది మీరు ఖర్చుపెట్టక పోవడానికి కారణం ఏమిటి? పోతే మీరు వరల్డ్ బ్యాంకు నుంచి అప్పు తెచ్చి లైనింగు చేస్తున్నామని చెపితే ఆ లైనింగు మూడు ఏళ్ళకే కుప్పకూలి పోయింది. అప్పు వడ్డీ మిగిలె కాని ఇది మాత్రం కుప్పకూలిపోయింది. ఈవేళ ఎక్కడికి అక్కడే కాలవ మరమ్మత్తులు ఉంటే ఏ ప్రభుత్వానికి పట్టకపోయె. దీనికి మీరు కేటాయించ లేకపోతిరి, ఉన్న ఇంజనీర్స్‌ను ఊడపీకితిరి దాని పని అయిపోయిందని, ఆ రైతాంగము అంతా ఎంత బాధాకరంగా ఉందో చెప్పడానికి వీలులేదు. అట్లాగ మిగతా ప్రాజెక్టుల పరిస్థితి కూడా. కట్టిన వాటి పరిస్థితి అది. కట్టని ప్రాజెక్టుల విషయం వస్తే – విఠల్ రెడ్డిగారు చెప్పారు. జూరాల ప్రాజెక్టు అవతం ఇవతల మట్టికప్పి పూర్తిచేసి నదిలో మాత్రం వదిలేసి ఉన్నది. ఏదీ కృష్ణా నదిలో వదిలేసి ఉన్నది. అదా ప్రాజెక్టు పూర్తిచేసే

విధానం. అట్లాగే సిమెంటు అన్నారు. ఏమయ్యా కంట్రాక్టరు పనిచేస్తున్నాడా, పని ఎందుకు మొదలు కాలేదంటే మాకు ఆయన సమాధానం – కంట్రాక్టరు బలవంతుడండి మేము ఏమి చేస్తామన్నాడు. ఇంజనీర్స్‌ను మించిన కంట్రాక్టర్స్‌ను మీరు పెట్టి అక్కడ వారిని అదుపుచేయమంటే అవుతుందా? దీనివల్ల మనకు ఏమి వస్తున్నది – తెలంగాణా ప్రాంతములో ఒక విధముగా మమ్మలను చిన్న చూపు చూస్తున్నారు అనేటటువంటి అభిప్రాయం శ్రీశైలం ఎడమకాలవ కాని ఇటు జూరాల పరిస్థితి కాని, శ్రీరామసాగర్ సెకండ్ ఫేజ్ మీరు మొదలు పెట్టకపోవడం కాని ఈ ప్రాంతములో తిరిగి మళ్లీ, నేను అనుకుంటాను, మీరు ఎందుకు ఉంచుతారు, ఏమైనా అక్కరపడ్డప్పుడు తెలంగానా వాదం లేవకొట్టవచ్చు అని. మాకు మంత్రిపదవి రాకపోతే కాసేపు కులతత్వం రెచ్చగొడతాము, కాసేపు ప్రాంతీయతత్వం రేగ్గొడతాము ఎట్లా వీలుంటే అట్లా కొడతాము అనేటట్లు కావలసిన ఆధారాలు దాచి పెట్టుకుంటారు అన్న మాట అనుకోవలసి వస్తుంది. లేకపోతే ఇతర ప్రాజెక్టులకు దీనికి మీరు చేస్తున్నటువంటి విధానం ఏమిటో నాకు చెప్పండి. అట్లాగే ఒక్క ఇదే కాదు వంశధార ఎంత కాలం అయింది? హైలెవల్ ఎంత కాలం అయింది. ఏమీ జరుగుతున్నది. ఎందుకు జరగడం లేదు. అంటే దాని కింత, దాని కింత పెడతారు ఏదీ పూర్తికాదు. కనీసం ప్రజలనుంచి డిబెంచర్స్ రూపములో అయినా కొన్ని ప్రాజక్టులను మీరు ప్రియారిటీగా పెట్టి కొద్ది డబ్బుతో పూర్తి అయ్యేవి పూర్తిచేయండి. మీరు అట్లాంటి పని ఏమీ చేయకుండా ఎంతసేపు వరల్డ్ బ్యాంకు ఇస్తాడా – ఇచ్చిన వరల్డ్ బ్యాంకుది కూడా శ్రీరామసాగర్, శ్రీశైలం కుడికాలవకు ఖర్చుపెట్ట లేకపోతిరి. ఏమిటి ఇది, ఈ ప్రభుత్వ యంత్రాంగము. ఇది అంతా చెప్పి, ఇచ్చినది కూడా ఖర్చుపెట్టలేనటువంటి ఒక నికృష్టపు స్థితిలో మనము ఉండవలసిన పరిస్థితి ఎందుకు వచ్చిందని నేను అడుగుతున్నాను. మీడియమ్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ సంగతి చెప్పడానికి వీలులేదు. మీడియమ్ ఇరిగేషన్‌కి మా దగ్గర మూసీ ప్రాజెక్టు ఉంది. దిండి ప్రాజక్టు, మూసి ప్రాజెక్టు – వీటికి కూడా వరల్డ్ బ్యాంకు సహాయం కావాలా? ఆ వరల్డ్ బ్యాంకు సహాయంతో ఉన్నది ఎందుకయ్యా అంటే కాలవలకు లైనింగు చేయడానికి ఫీల్డ్ ఛానల్స్ త్రవ్వడానికి. అంటే కంట్రాక్టర్స్‌కి డబ్బు కావాలి అనే అర్థం తప్ప వాస్తవానికి కాదన్నట్లుగా కనపడుతోంది. మీరు కనక దీనిని రెగ్యులేట్ చేసి నడపగలిగితే తక్కువ డబ్బుతో ఎక్కువ పనులు చేయడానికి అవకాశం ఉంది. కంట్రాక్టర్స్‌కి కావాలి, దాని ద్వారా మాకు కావాలి. అవినీతి హద్దులు మీరిపోతూ ఉంది. రాష్ట్రములో దినదినానికి ఈ అవినీతికి ఇంతా అంతా అని ఏవిధమైనటు వంటి హద్దూపద్దూ లేకుండా పోతున్నది. దానికి కావలసినన్ని నిదర్శనాలు మన శాసనసభ ముందుకి వస్తున్నాయి, నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. అంతేకాదు, మీరు కనుక నిజముగా చూస్తే ఒక మైనింగుకి మీరు బహిరంగ వేలం పెట్టండి ఈ పద్ధతి అయినా కనీసం. మొత్తం ఒక్క మైనింగు మీద రెండువేల కోట్ల రూపాయలు సంపాదించ డానికి అవకాశం ఉందని మేము చెపుతున్నాము. మీరు పెట్టండి. ఈవేళ గ్రానయిట్ రాళ్లకు చాలా విలువ ఉంది, ఫారిన్ ఎక్స్‌చేంజ్ రావడానికి అవకాశం ఉంది. అట్లాగే మాంగనీసు, ఇనుము ఎన్నో రకాలుగా ఖనిజాలు ఉన్నాయి మనకు. రాగి, సీసం ఇట్లాంటి నిక్షేపాలు ఉన్నాయి. మనకు ఉన్న నిక్షేపాలను మనము సేకరించుకొని ఉపయోగించి నట్లయితే ఒక రెండువేల కోట్ల రూపాయల ఆదాయం దాని ద్వారా సమకూర్చుకోవచ్చు. ఏదైనా మనస్సు ఉంటే మార్గం ఉంటుంది. ఇక కరంటు విషయములో మేము వస్తే బ్రహ్మాండముగా చేస్తామని చెప్పారు. నిజమేనని మేము అనుకున్నాము. ఇప్పుడు చిన్నారెడ్డిగారు చెపుతున్నారు – మేము ఉండగా కర్నాటకకు, తమిళనాడుకి ఇచ్చేది ఈవేళ

అసలు లోటు అయింది ఎందుకంటున్నారు. అయ్యా మీరు ఉండగా రైతులకు ఇవ్వకుండా కర్నాటకకు, తమిళనాడుకు ఇస్తే ఇది ఎట్లా ఉంది అంటే దూడ మూతిని బిర్రుగా కట్టి పాలను నేను మందికి అమ్ముతున్నానని చెప్పినట్లుగా ఉంది. మీరు 5 లక్షల కనక్షన్స్ ఇస్తే వారు ఇంకో 6 లక్షలు ఇచ్చారు. వ్యవసాయానికి 6 లక్షలు ఇచ్చేవరకు లోపలికి వచ్చింది వ్యవసాయానికి. మీరు మళ్ళా వచ్చి ఏమి చేశారు. మళ్లీ మూతికట్టి మొదలు పెట్టారు ఇప్పుడు. లక్షన్నర ఏభైవేలకు వచ్చింది. లక్షన్నర, లక్ష, 50 వేలకు వచ్చేవరకు ఇప్పుడు మనం ఏమయ్యారు? ఏమైనా కాని నేను బ్రతకాలి ఇలా అయింది ఏమి చేస్తాము అంతే కదా అనే కాడికి వచ్చింది. దానివల్ల లా అండ్ ఆర్డర్‌కు కూడా చర్యలు గైకొనేటటు వంటి పరిస్థితి వచ్చింది. అది గమనించండని మనవిచేస్తున్నాను. రూ. 11 వేల పెట్టు బడితో ఒక కుటుంబము – ఒక కనక్షన్ మీరు ఇస్తే శాశ్వతంగా ఒక కుటుంబమునకు ఉపాధి కలుగుతుంది. ఇంత కంటె మంచి కార్యక్రమం ఏమి చేస్తున్నారో నాకు చెప్పమని అడుగుతున్నాను. అందుకని అటువంటి వాటిని మీరు చేయాలి. వీటి యెడల పంపకములో మీరు చాలా అన్యాయం చేస్తున్నారని చెప్పకతప్పదు. పోతే దానిలో కూడా పరిశ్రమలను, వ్యవసాయాన్ని – పరిశ్రమలకు స్వంత తల్లిగా, వ్యవసాయానికి సవతితల్లిగా వ్యవహా రిస్తున్నారు. ఇదీ పరిస్థితి.

ఇక సాంఘిక సంక్షేమం. ఇందులో కూడా తగ్గింది. 1990-91లో రూ. 154 కోట్లు, 1991-92లో రూ. 142 కోట్లు, 1992-93లో రూ. 124 కోట్లు అంటే
5·40 సా. పెరిగినట్లా? సంక్షేమం బ్రహ్మాండముగా పెరుగుతోందని చెపుతున్నారు. నేను ఇన్‌ఫ్లేషన్‌ను లెక్కకట్టలేదు, పెరిగిన ధరలను లెక్కకట్టలేదు, ఇది మీ కేటాయింపుల లెక్కే. ఇవన్నీ కలిపితే అప్పటికీ ఇప్పటికీ చాలా తగ్గుతుంది. మేము హరిజనులను, గిరిజనులను, వెనుకబడిన తరగతులవారికి బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామని ఒకవైపు చెపుతున్నారు, రెండవ వైపు మీరు ఇచ్చే ఈ 124 కోట్లు కూడా పందికొక్కులు, ఎలుకలు – ఇలాంటివి చాలా ఉన్నాయి క్రింద. నిజంగా ప్రభుత్వం నిజాయితీ కలిగివుంటే ఒక హౌస్ కమిటీని వేయండి, మీరు హాస్పటల్స్‌కు ఇచ్చే డబ్బులో, విద్యార్థులకొరకు ఇచ్చే స్కాలర్‌షిప్స్‌లో ఎంత దుర్మార్గం జరుగుతున్నదో నేను చూపిస్తాను. ఇలాంటివి కావలసినన్ని జరుగుతున్నాయి. ఇకపోతే బి.సి.లకు దోభీఘాట్స్ నిర్మిస్తామన్నారు. ఒక రజక సంఘాన్ని ఏర్పాటుచేసి దానికి ఒక అధ్యక్షుడిని వేసి వదలిపెట్టారు, ఆయన వందాన ఆయన తిరిగివస్తున్నాడు. కాని ఆయన ఎన్ని దోభీఘాట్స్ కట్టారని అడుగుతున్నాను. అట్లాగే మీరుచేసే కార్యక్రమా ల్లో జనానికి కనపడేవి, నాలుగుకాలాలపాటు ఉండేవి ఇళ్ళు మాత్రమే. ఆ ఇళ్లను కూడా మార్చిలోనే మంజూరుచేయాలని ఏముంది? ఇది కంటిన్యూస్ ప్రాసెస్ అని ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు అన్నారు. మార్చిలోకాకుండా మీరు జూన్‌లో ఇళ్ళు సాంక్షన్‌చేస్తే అవి కట్టడం ప్రారంభించేసరికి మళ్లీ జనవరి వస్తుంది, ఎందుకంటే వర్షాలు ప్రారంభమైతే ఇళ్ళు కట్టలేరు. అంటే ఈ స్కీముకూడా అంతే, ఈ సంవత్సరం ఏదో మాటలతో గడిపి వచ్చే సంవత్సరం కొంతచేసి అంతటితో ముగిస్తామనే పద్ధతి కనపడుతోంది. మీరు ఇచ్చే కొద్దో గొప్పో సౌకర్యాలనుకూడా ఈవిధంగా తీసివేస్తున్నారు. అట్లాగే చేనేత కార్మికుల విషయానికి వస్తే ఇంతకుముందు చిన్నారెడ్డిగారు ఒక మాట చెప్పారు. 'ఆకలి తోటి చస్తాడట, ఎవడు చస్తాడయ్యా, నాకు పంటలు పండకపోతే నేను చస్తానా?' అని అన్నాడు. అయ్యా నీకు ఆస్తి ఉంది, భూమి ఉంది, అవి అమ్ముకొని ఐదేళ్ళయినా తింటావు, అందులో అనుమానంలేదు, కాని చేనేత కార్మికుడి దగ్గర మగ్గం కట్టెలు తప్ప

అమ్ముకొనేందుకు ఇంకేమీ లేదు. ఆ మగ్గం కట్టులుకూడా పోతున్నాయి, అమ్ముకొనేందుకు ఏమీలేదు. మీరు ప్రకాశం, నెల్లూరు, నల్లగొండ వంటి జిల్లాలకు పోయి చూడండి, ఆ కుటుంబాలు ఎట్లా బ్రతుకుతున్నాయో నేను చూపిస్తాను; మీకు అర్థమవుతుంది. ఇది "వెతలేని అమ్మకు వెత చెపితే కథ అనుకొని విన్నదట" – అట్లా ఉంది. నేను ఆర్థిక మంత్రిగారిని అడిగేది 70 కుటుంబాలవారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు, తక్కిన 70 కుటుంబాల వారికి కూడా ఇవ్వండి. ఇందులో వివక్షత చూపడం మంచిదికాదు. అట్లాగే బ్యాంకులనుంచి తలా 5 వేల రూపాయలవరకు అప్పు ఇప్పించండి, వాడు నూలు, రంగులు రసాయినాలు తెచ్చుకొని బ్రతుకుతాడు, కనీసం ఒక నెల గ్రాసానికి అయినా పనికివస్తుంది. సబ్సిడీమీద నూలు సప్లయిచేయండి. కేంద్రం ఏన్నైతే 22 రకాల బట్టలను చేనేత పరిశ్రమకు కేటాయించింది వాటిని కోర్టు పేరు చెప్పి అడ్డుకొంటున్నారు. దానిగురించి కోర్టుకు పోకుండా 9వ షెడ్యూల్‌లో చేర్చాలని మనవిచేస్తున్నాను.

ఇక విద్యకాడికివస్తే అఖిల భారత స్థాయిలో అక్షరాస్యుల శాతం 52 వుంటే మన రాష్ట్రంలో 45 శాతం ఉంది, ఇందులో కూడా మనమే ఆఖరు. ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలో మాత్రమే ముందుంది తప్ప మిగిలిన అన్నింటిలోనూ వెనకే. ఒకవైపు 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సుకలిగిన పిల్లలకు నిర్బంధ విద్య బోధించాలని రాజ్యాంగంలో ఉంది. కాని మనకు బడి ఉన్నచోట పంతులు లేడు, పంతులు ఉంటే బడిలేదు; పంతులూ, బడి వున్నచోట బ్లాక్‌బోర్డ్ లేదు అనేకాడ ఉంది. విద్యాశాఖా మంత్రిగారు చెప్పారు, మా ప్రభుత్వం దయదలచి 20 కోట్లు ఇచ్చిందని అన్నారు. 20 కోట్లతో ఆరువేల రూమ్స్ కడతామన్నారు. అయితే నేను అడుగుతున్నది ఏమిటంటే ఈరోజు 44 శాతం మండలాలలో బ్లాక్ బోర్డ్ పథకం ప్రకటించలేదు కనుక అక్కడ ఉన్న పంతుల్ని అంటే స్పెషల్ టీచర్‌ను రెగ్యులర్‌చేసి బ్లాక్‌బోర్డ్ పథకం వచ్చినకాడ పడవేశారు. అక్కడ ఒక్క పంతులే ఉండి ఆయన సెలవుపెడితే పిల్లలు మూడు రోజులపాటు బడికిరాకుండా అలవాటుపడిన తరువాత నాలుగవరోజు అసలు వచ్చే పంచాయతే లేదు. అక్కడ ఇంకో పంతులులేడు కనుక ఆయన ఇష్టారాజ్యం. ఆయన బడికి వచ్చి సంతకంపెడతాడో లేక ఊరుకొంటాడో లేక 8 రోజులు రాక 8వ నాడు వచ్చి 8 రోజుల సంతకాలు ఒకేసారి పెడతాడో అక్కడ చూసే నాథుడు కూడా లేడు. అదీ మన బళ్ల చక్కదనం, చదువుల చక్కదనం. ఇక అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్ విషయం ఉంది. హైస్కూల్స్‌లో అడగ్గా అడగ్గా 10, 12 సంవత్సరాల తరువాత గ్రాంట్–ఇన్–ఎయిడ్ పోస్టులు ఇచ్చారు, కాని అపాయింట్‌మెంట్స్ ఏమీ ఇవ్వరైతిరి. అజాగళస్థనంలా వేళాడుతూ కనపడడం తప్ప దీనివల్ల ఉపయోగం ఏమిటి? ఇక ప్రైమరీ స్కూల్స్‌ను అప్పర్‌ప్రైమరీ స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేసి 8, 10 సంవత్సరాలైంది. అక్కడ స్పెషల్ టీచర్స్‌గా ఉన్న హిందీ పండితుడిని, తెలుగు పండితుడిని ఊడబీకారు, పి.ఇ.టి.ని తీసివేశారు, ఇక మిగిలిన ఇద్దరు, ముగ్గురు పంతుళ్లతో ఏడు తరగతులు నడపమంటే ఎట్లా నడుపుతారు? పైగా ఈ సంవత్సరం నుంచి కొత్తగా ఐదవ తరగతినుంచే హిందీ సబ్జక్టును పెడతారట. అసలే పంతుళ్లు లేకుంటే హిందీని ప్రవేశపెడతారట, అంటే చదువు చక్కదనం ఎట్లా ఉందో, చదువు ఎంత బ్రహ్మాండంగా వస్తుందో చూడండి.

ఇక మండలాల విషయానికి వస్తే మీరు ఎన్నికలు జరుపుతారా లేదా అని అడుగుతున్నారు. ఇప్పటికే మీరు జరిపివుండాలి, మీకు ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉంటే జరిపించండి. లేకపోతే స్థానిక సంస్థలకు మీరు అన్యాయం చేస్తున్నారని చెప్పకతప్పదు.

మీరు స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనను కొనసాగిస్తున్నారంటే మీకు ప్రజాస్వామ్యం మీద నమ్మకంలేదనడానికి ఇంతకన్నా వేరే ఉదాహరణ అక్కరలేదని మనవిచేస్తున్నాను.

ఇక లా అండ్ ఆర్డర్‌గురించి ఒక్క మాట చెప్పిముగిస్తాను. రేపులు, హత్యలు, దోపిడీల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం సఫలం కావడంలేదు. ఇంతకుపూర్వం ఏవేవో కథలు చెప్పారు. ఇదే మైసూరారెడ్డిగారు ఇటువైపు అంటే ప్రతిపక్షంలో ఉండగా ఒంటికాలుమీద లేచి ఎగిరాడు, కాని ఈవేళ నేరాలు ఎందుకు తగ్గడంలేదని అడుగుతున్నాను. వారు ఎందుకు పట్టించుకోవడంలేదని మైసూరారెడ్డిగారిని అడుగుతున్నాను. అసలు ఒక్కొక్క చోట ఒక్కొక్క కథ వింటుంటే చాలా విచిత్రంగా కనపడు తుంది. ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించే ఒక సబ్-ఇన్స్పెక్టర్‌ను అదుపులో పెట్టే నాథుడు లేడు. ఈరోజు ఉన్నతాధికారులు తమ క్రింది అధికారులను కంట్రోలులో పెట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే ప్రతివాడికీ వెనకాల ఒక నాయకుడు అయినాక ఆయన చెప్పేదే వింటాడు, ఆ అధికారి అక్కడినుంచి మారకుండా ఆ నాయకుడు చూస్తాడు. పరిస్థితి ఈవిధంగా ఉంది తప్ప ఎస్.పి. చెప్పినా వినేవాడులేడు, డి.ఎస్.పి. చెప్పినా వినేవాడు లేడు. ఈ పరిస్థితిలో మార్పురాకపోతే మనకే ప్రమాదం, లా అండ్ ఆర్డర్ భస్మాసురుడి హస్తంగా మారిపోయి మీకే ఇబ్బంది కలుగుతుందని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్య వాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, 1992-93 సంవత్సరానికిగాను ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటను హృదయపూర్వకంగా సమర్థిస్తూ, గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం దాదాపు 350 కోట్ల రూపాయలు అదనంగా కేటాయించి నందుకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. గత సంవత్సరం ప్రణాళికా సంఘం 1410 కోట్లు ఆమోదిస్తే దానికి అదనంగా 250 కోట్లు ఖర్చుపెట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అదేవిధంగా ఈ సంవత్సరం 1660 కోట్ల రూపాయలకు ప్రణాళిక సంఘం ఆమోదిస్తే ఇప్పుడు ఉన్న పరిస్థితులను దృష్టిలోపెట్టుకొని, అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలోపెట్టుకొని, ప్రణాళికా వికేంద్రీకరణ కార్యక్రమాలు దృష్టిలోపెట్టుకొని దానిని 1968 కోట్లకు పెంచుతూ ఈరోజున ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఎంతో ముదావహమైన విషయం. ఈ బడ్జెట్‌లో ప్రణాళికా వికేంద్రీకరణ క్రింద ఒక బృహత్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ముఖ్యంగా ఇంతకుముందు గ్రామాలలో ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి. వంటి పథకాలు ఉండేవి. ఆ పథకాల క్రింద పనులను చేపట్టేందుకు గ్రామ పంచాయతీలకు డబ్బు కేటాయించడం, వారు రోడ్ల నిర్మాణం మొదలైన కార్యక్రమాలు చేపట్టడం జరిగేది. అయితే ఇవి కుంటుపడిన కారణం మూలంగా ప్రతి నియోజకవర్గానికి 50 లక్షల చొప్పున ఇస్తూ మొత్తం 147.50 కోట్ల రూపాయలను ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగిందంటే నిజంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక విప్లవాత్మకమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదని మనవిచేస్తున్నాను.

ఇక విద్యుచ్ఛక్తిలేదని రాష్ట్రాభివృద్ధి జరగదన్న విషయం అందరికీ తెలుసు. పరిశ్రమలు స్థాపించబడాలన్నా, వ్యవసాయోత్పత్తులు పెరగాలన్నా, ఇళ్లలో వెలుతురు కావాలన్నా, దేశాభివృద్ధికి తోడ్పడే ఏ కార్యక్రమానికైనా విద్యుచ్ఛక్తి చాలా అవసరం. గత తెలుగుదేశం ప్రభుత్వం విద్యుచ్ఛక్తి మరియు నీటిపారుదలరంగాలను పూర్తిగా విస్మరించి

వాటికి ఎక్కువ నిధులు కేటాయించకపోవడంవల్ల ఈనాడు ఎక్కడ చూసినా కరెంట్ కొరత, లోఓల్టేజ్ సమస్య, రైతులకు అదనంగా కరెంట్‌కావాలంటే ఇవ్వలేని పరిస్థితి ఉండడం – దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం విద్యుచ్ఛక్తిరంగానికి అదనంగా నిధులను కేటాయించడమే కాక విశాఖపట్టణంలో వెయ్యి మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని స్థాపించడానికి ఆమోదంకోసం కేంద్రానికి పంపడం, అలాగే నెల్లూరులో ఒక్కొక్కటి 500 మెగావాట్ల కెపాసిటీతో రెండు థర్మల్ విద్యుత్ యూనిట్లను స్థాపించాలని ప్రతిపాదించడం – ఇలా అనేక విద్యుత్ కేంద్రాలు ఏర్పాటుచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళాలన్న ఆలోచనతో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు ఆర్థికశాఖా మంత్రిగారిని అభినందించకుండా ఉండలేకపోతున్నాను· ఈ సంవత్సరం ముఖ్యంగా విద్యుచ్ఛక్తిరంగానికి, నీటిపారుదల 5·50
రంగానికి అధికమైన నిధులు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమైన సా·
విషయం· ముఖ్యంగా నీటి పారుదల విషయంలో 5 కార్యక్రమాలను తీసుకోవడం జరిగింది· ముఖ్యంగా వరంగల్లు జిల్లా, కరీంనగర్ జిల్లా మెట్ట ప్రాంతాలు 1991–92 సంవత్సరంలో దానికి నిధులు కేటాయించామని చెప్పారు· అందుకు ఆర్థిక మంత్రిగారికి మీద్వారా మనవిచేసేది ఏమిటంటె, నిర్దుష్టంగా ఎంత డబ్బు కేటాయిస్తున్నారో, ఎన్ని నిధులు ఇస్తున్నామో చూపించలేదు· అది చూపిస్తే బాగుండేది· అదేవిధంగా, ముఖ్యంగా వరంగల్లు జిల్లాలో నర్సంపేట, వర్దన్నపేట, చెన్నూరు, డోర్నకల్ నియోజకవర్గాలు చలా వెనుకబడిన ప్రాంతాలు· గిరిజన జనాభా ఎక్కువగా వున్న ప్రాంతాలు· అది మెట్ట ప్రాంతం· అటువంటి ప్రాంతానికి సేద్యపు నీరు కల్పించాలి· పోచంపాడు కలువను మరిపెడ, డోర్నకల్ నియోజక వర్గం వరకు తీసుకుపోయి వున్నట్లయితే వరంగల్ వరకు 40 కి·మీ వరకు పొడిగించ డానికి నిధులు యిస్తే 5 లక్షల ఎకరాలు అదనంగా సాగు అయ్యే అవకాశం వున్నది· ఆ ప్రాంతం, కాకతీయ కాలువ గురించి బడ్జెట్‌లో ఏమాత్రం నిధులు కేటాయించకపోవడం కనీసం ఒక మాట అయినా కాకతీయ కాలువ పని సాగిస్తామని చెప్పకపోవడం బాగా లేదు· ఫైనాన్స్ మినిస్టరుగారికి చెప్పితే బాగుంటుందని మనవిచేస్తున్నాను· ఎంతో నిర్లక్ష్యానికి గుర్యైన ప్రాంతం; తెలంగాణాలో వరంగల్లు చాలా ముఖ్యమైన పట్టణము· అటువంటి జిల్లాకు నిధులు ఇవ్వకపోవడం నిజంగా శోచనీయము· మిగతా కార్యక్రమాలు, కాకతీయ కాలువకు నిధులు కేటాయిస్తే బాగుండేది· ఆర్థిక శాఖామాత్యులు ఓటాన్ ఎక్కౌంటు బడ్జెట్‌లో దానికి ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని మనవిచేస్తున్నాను· గృహనిర్మాణ కార్యక్రమం తెలుగుదేశం ప్రభుత్వం అధికారం పోయినా తరువాత, కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 74 వేల ఇళ్ళు కట్టడంజరిగింది· మిగతా రద్దుచేసినా ఇండ్లను పూర్తిచేస్తే బాగుండేది· లక్షా 70 వేల ఇళ్ళు ప్రారంభం చేశామన్నారు· అందుకు ఆర్థిక మంత్రిగారికి హృదయపూర్వకంగా నా అభినందనలు తెలియచేస్తున్నాను· ముఖ్యంగా,·ఈ సంవత్సరం ఒక లక్షా 20 వేల ఇళ్ళు అంటే, 97 కోట్లు కేటాయించి వీకర్ సెక్షన్స్ హౌసింగు ప్రోగ్రామ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది· నిజంగా వీకర్ సెక్షన్స్, హరిజన, గిరిజనుల మీద యీ ప్రభుత్వానికి ఎంతో నమ్మకం వున్నదో; ఎంత ప్రేమ వున్నదో తెలుస్తున్నది· అదేవిధంగా, ఇంకొకటి ముఖ్యమంత్రిగారు విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారు· గతంలో తెలుగుదేశం ప్రభుత్వం వున్నకాలంలో గ్రామాల్లో వుండె పటేల్దార్ వ్యవస్థను పూర్తిగా వారి మీద వున్న కోపంతో, ఏ ఉద్దేశ్యం వుండెనో పూర్తిగా ఆ వ్యవస్థను రద్దుచేసి ప్రత్యామ్నాయ మార్గాన్ని పెట్టకుండా పరిపాలన నిర్లక్ష్యం చేయడం జరిగింది· జనన మరణాలు రిజిష్టరు వ్రాసే వారు లేరు· ఏ సంఘటన, కార్యక్రమాలు జరుగుతున్నాయో ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేవారు లేరు· అటువంటి

పరిస్థితుల్లో ఎక్కడ ఏ పంట వేస్తున్నారు, ఎక్కడ ఏమి జరుగుతున్నది, అన్ని పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి రాకుండా వున్నది. నిజంగా గ్రామాల్లో వుండె పరిస్థితులు, అభివృద్ధి ఎంతో కుంటుపడ్డాయి. అటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గారు యీసంవత్సరంలో 20 వేల మంది గ్రామపరిపాలనా అధికారుల పోస్టులలో నియమించారు. 7వ తరగతి పాసు అయిన వారికి తీసుకోవడానికి నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషకరమైన విషయం. తద్వారా గ్రామాలలో ప్రభుత్వానికి, ప్రజానీకానికి సన్మార్గం ఏర్పడింది. అక్కడ జరిగే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, భూమి విషయాలు, రికార్డు విషయాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి వచ్చే అవకాశం కలగడం సంతోషకరమైన విషయం. కానీ, అందులో రూలు ఆఫ్ రిజర్వేషన్ను పాటించలేదు. ఎడ్మినిస్ట్రేషన్ వారు తప్పనిసరిగా రూలు ఆఫ్ రిజర్వేషన్ పాటించవలసిన అవసరం వున్నదని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యీ విధంగా యీ సంవత్సరం నిజంగా బడ్జెట్ను చూస్తే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళే విధంగా వున్నదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా యీ రోజు సమాజంలో వెనుకబడిన వర్గం ముఖ్యంగా, హరిజనులు, గిరిజనులు వారందరూ కూడా అభివృద్ధి చెంది, ప్రక్కవాడితో సమానంగా వచ్చిన నాడే యీ రాష్ట్రం ముందుకు వెళ్ళినట్లుగా భావించాలి. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు ఇతోధికంగా నిధులు యిచ్చి బడ్జెట్లో ప్రతిపాదించడం నిజంగా సంతోషకరమైన విషయం. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. సోషల్వెల్ఫేర్ కొరకు 1450 కోట్ల ప్రణాళికతో ఒక కార్యక్రమాన్ని తీసుకుని వెళ్ళడం జరిగింది. దాన్ని దాదాపు ఒప్పించడం జరిగింది. అది కనుక వస్తే, నిజంగా వీకర్ సెక్షన్స్ వారిని అభివృద్ధి చేసే అవకాశం వున్నదని చెప్పడం నిజంగా సంతోషకరమైన విషయం. ఈరోజు మనం అక్షరాస్యత విషయంలో వెనుకబడి వున్నాం. అందులో ముఖ్యంగా హరిజనులు, గిరిజనులు చాలా వెనుకబడి వున్నారు. 1981 లెక్కల ప్రకారం మన యొక్క అక్షరాస్యత 38 శాతం వుంది. అందులో గిరిజనులు 8 శాతం వుంది. అది నేషనల్ లెవెల్లో 16.335 శాతం. అటువంటప్పుడు, నిజంగా మన రాష్ట్రం ఎంత వెనుకబడివుందో, అందులో గిరిజనులు ఎంత వెనుకబడి వున్నారో అర్థమవుతున్నది. ప్రభుత్వపరంగా ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నారు. హాస్టల్స్, స్కూల్సు కాని, రెసిడెన్షియల్ స్కూల్సు కాని, కాలేజీలుగానీ, పలిటెక్నిక్స్గానీ, ట్రెయింగు సెంటర్స్కాని అక్షరాస్యత విషయంలో ముందుకు వెళ్ళడంలేదు. ఎందుకంటె, ముఖ్యంగా రెసిడెన్షియల్ స్కూల్సులో చదివే పిల్లలు ఎక్కువ శాతం ఉత్తీర్ణులు అవుతున్నారు. నూటికి 90 శాతం ఉత్తీర్ణులు అవుతున్నారు. హాస్టల్స్లో 76 శాతం మాత్రమే ఉత్తీర్ణులు అవుతున్నారు. 10వ తరగతివరకు డ్రాప్ అవుట్స్గా మిగిలిపోతున్నారు. ముందుకు వెళ్ళలేకపోతున్నారు. జనాభా నిష్పత్తిలో స్కూల్సు గానీ, ఆశ్రమ స్కూల్సుగానీ, నెలకొల్పడంలేదు. ఎప్పుడు అయితే విద్య అభివృద్ధి చెందుతుందో అక్షరాస్యత పూర్తిగా వస్తుంది అప్పుడే అభివృద్ధి చెందుతుంది. అందుకే విద్య విషయంలో ఎన్నో మౌలికమైన మార్పులు కార్యక్రమాలు తీసుకోవాలి. మొత్తం హాస్టల్స్ను కూడా మార్చి వాటిని ఆశ్రమ పాఠశాలలుగా చేస్తే చక్కటి విద్య వారికి అందుతుంది. పైకి వచ్చే అవకాశం వుంటుందని మీద్వారా మనవిచేస్తున్నాను. స్కాలర్షిప్ విషయంలో 40, 50 లక్షలు అవసరం వుంటే 10 లక్షలు, 15 లక్షలు కేటాయిస్తున్నారు. ఆర్థికమంత్రిగారికి చెప్పుతున్నాను, ఎస్టి పిల్లలకి కూడా స్కాలర్షిప్లు అందేవిధంగా డబ్బులు కేటాయించవలసిన అవసరం వున్నది. ఐ.ఆర్.డి.పి, ఐ.టి.డి.ఎ, కూడా కార్యక్రమాలు వాటికి మార్జిన్ మనీ లేకుండా బ్యాంకులు ముందుకు

వచ్చి గ్రౌండ్ చేసే పరిస్థితి ఉంది· అందుకు నేను ట్రైసమ్ ప్రోగ్రామ్‌కు మార్జిన్ మనీ కేటాయించవలసి యున్నదని అందరికి తెలియచేస్తున్నాను· ముఖ్యంగా గిరిజనుల విషయంలో మన రాష్ట్రంలో రెండు విధాలుగా గిరిజనులు వున్నారు· ఇది చాలా ముఖ్యమైన విషయం· పెక్కు సందర్భాలలో చర్చల్లో వచ్చింది· మైదాన ప్రాంతంలోని గిరిజనులు, ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులుగా విభజించండి· మైదాన ప్రాంతంలో నివసించే వారిలో లంబాడాలు, ఎరుకలు, చెంచులు, యానాదివారు వుంటారని, ఏజెన్సీ ప్రాంతంలో కోయలు, గోండ్లు, కొండదొరలు, సవరలు, తోటీలు మొదలగు ఎన్నో కులాలవారు నివసిస్తున్నారు· ప్రభుత్వం 1976లో మైన ప్రాంతంలో నివశించే గిరిజనులను ఎప్పుడు అయితే ఎస్·టి· లిస్టులో చేర్చారో అప్పటినుంచి గుర్తింపు ఇస్తున్నారు· ఏజెన్సీ ఏరియాలో ఎన్నో నిధులు ఇచ్చి అభివృద్ధి చేయవలసిన అవసరం వున్నది· కాని మైదాన ప్రాంతాలలో 6·00 నివసించే గిరిజనులకు ప్రత్యేకంగా ఎలాంటి డబ్బూ ఇవ్వడం లేదు· ఏదో 'మాడా' పాకెట్స్ సా· అని రాష్ట్రంలో 41 పాకెట్స్‌ను మాత్రం తీసుకోవడం జరిగింది· 10 వేల జనాభా ఉన్న ప్రాంతంలో 5 వేల మంది గిరిజనులు ఉంటేనే పాకెట్‌ను ఐడింటిఫైచేస్తారు· అదేవిధంగా చెంచువాళ్ళకు ప్రత్యేకమైన కార్యక్రమం తీసుకొన్నారు, దానివల్ల కొంతమందికి మాత్రమే లాభం కలుగుతుంది· అదేవిధంగా డిస్టర్బ్‌డ్ ట్రియిబ్స్ గ్రూప్స్ అని రాష్ట్రం మొత్తంమీద 5 కోట్లు మాత్రమే ఇస్తున్నారు; దీనివల్ల వాళ్ళ అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలు అంతగా చేయలేకపోతున్నారు· 1981వ సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 32 లక్షల మంది గిరిజనులు ఉంటే అందులో 60 శాతం మంది మైదాన ప్రాంతాలలో నివసిస్తున్నారు· కాని వారిని అభివృద్ధిలోకి తీసుకురావడానికి మనం ఎలాంటి కార్యక్రమాలను చేపట్టలేకపోతున్నాం· మనం ఆలోచించవలసింది ఏమిటంటే మైదాన ప్రాంతంలోని గిరిజనులకూ, ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకూ మధ్య పెద్ద తేడా ఏమీలేదు· ఎందుకంటే మైదాన ప్రాంతాలలోని గిరిజనులు గ్రామాలకు 4, 5 కిలో మీటర్ల దూరంలో నివసిస్తున్నారు· ఏజెన్సీ ఏరియాలలో అంటే అడవులలో నివసించే గిరిజనులకు రోడ్లు లేవు· వారికి, వీరికీ మధ్య పెద్ద తేడా లేదని ఎందుకు చెపుతున్నానంటే మైదాన ప్రాంతాలలోని గిరిజనులు కూడా గ్రామాలకు 4, 5 కిలోమీటర్ల దూరంలోగల శివారు పల్లెలలో నివసిస్తున్నారు, వారికి రోడ్డువసతి లేదు, విద్యుదీకరణ వసతి లేదు, మంచి నీటి వసతి లేదు· వారు గ్రామానికి దూరంగా ఉన్నారు, ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది గ్రామాలవరకే వచ్చింది తప్ప గిరిజన శివారు పల్లెలవరకు వెళ్ళలేదు· అక్కడ రోడ్ల వసతి కల్పించవలసిన అవసరం ఉంది, మంచినీటి వసతి కల్పించవలసిన అవసరం ఉంది, అలాగే పాఠశాలలను నెలకొల్పవలసిన అవసరం ఉంది· వాళ్ళు ముఖ్యంగా వ్యవసాయంమీదనే ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి వాళ్ళకు ఇరిగేషన్ సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది· ముఖ్యంగా వారికి బావులు త్రవ్వుకొనడానికి కావలసిన నిధులు ఇవ్వవలసిన అవసరం ఉంది· అదేవిధంగా కొత్తగా కుంటలుగాని, చెరువులుగాని త్రవ్వవలసిన అవసరం ఉంది· ముఖ్యంగా మీకు మనవిచేసేది మైదాన ప్రాంతాలలో గిరిజనుల జనాభా ఎంత నిష్పత్తిలో ఉందోఆ నిష్పత్తి ప్రకారం వారికి నిధులు కేటాయించి వారికి అభివృద్ధిలోకి తీసుకురావలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలోని గిరిజనులు వ్యవసాయంకోసం బావులమీద ఆధారపడుతున్నారు తప్ప వారికి ఇతర సౌకర్యాలు లేవు· కాని వారికి బావులు త్రవ్వుకొనే శక్తి లేదు· అందుకు ఇప్పుడు "జీవనధార" పథకం క్రింద నిధులు ఇస్తున్నారు· కాని అవి సరిపోవడంలేదు· ఉదాహరణకు కర్నూలు జిల్లాలో ప్రభుత్వపరంగా ఎస్·టి·లకు 6 వేల ఎకరాల భూమి ఇస్తే ఆ జిల్లాలో కేటాయించిన

జీవన్ధార బావుల సంఖ్య 60 మాత్రమే. అదేవిధంగా అనంతపురం జిల్లాలో లక్ష గిరిజన జనాభా వుంటే అక్కడ ఇచ్చిన బావులు 90 మాత్రమే. అలాగే వరంగల్ జిల్లాలో దాదాపు మూడు లక్షల జనాభా వుంది, అందులో జీవన్ధార బావుల కోసం వేలాదిమంది దరఖాస్తులు పెట్టుకున్నారు, కాని అక్కడ ఇచ్చింది 350 బావులు మాత్రమే. ఈ సంవత్సరం వరంగల్ జిల్లాలో 4 వేల దరఖాస్తులు పెట్టుకొన్నారు. అందులో 2 వేల మంది దరఖాస్తుదారులకు సంబంధించిన భూములను గ్రౌండ్‌వాటర్ డిపార్ట్‌మెంటువారు సర్వేచేసి అక్కడ త్రవ్వే బావులు సక్సెస్ అవుతాయని ఫీజిబిలిటీ రిపోర్టుకూడా ఇచ్చారు. కాని నిధులు లేక ఆ అప్లికేషన్స్ అన్నీ పెండింగులో ఉన్నాయి. అందువల్ల వారికి ఇతోధిక నిధులు ఇవ్వాలి. పోతే రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు విషయానికివస్తే డాక్టర్ అంబేడ్కర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ శాఖలలో హరిజనులు, గిరిజనులకు కేటాయించిన పోస్టులన్నింటినీ ఆరు నెలలలోగా భర్తీచేయాలని గత సంవత్సరం మార్చిలో ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం. 234 ను జారీ చేసింది. అట్లాగే మన ప్రియతమ ప్రధానమంత్రి ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేసి మార్చిలోగా ఖాళీలను భర్తీచేయాలని చెప్పడం జరిగింది. కాని పరిస్థితిచూస్తే ఆ వేకెన్సీలను భర్తీచేయడానికి అధికారులకు ఇబ్బంది ఉంది. జిల్లాలలో డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలు లేక పోవడంవల్ల వందలాది ఉద్యోగాలను అధికారులు భర్తీచేయలేని పరిస్థితిలో ఉన్నారు. అదే విధంగా వివిధ శాఖలవారు ఖాళీలను ఏ.పి.పి.ఎస్.సి.కి నోటిఫైచేస్తే సకాలంలో పి.ఎస్.సి. వారు అభ్యర్థులను ఎంపికచేసి పంపించలేకపోతున్నారు. ఇలాంటి కారణాలవల్ల ఎస్.సి., ఎస్.టి. లకు కేటాయించిన పోస్టులలో 25 పర్సెంటుకూడా ఈనాటికి భర్తీకాని పరిస్థితి ఉంది. టెక్నికల్‌వంటి పోస్టులకు ఎస్.టి. అభ్యర్థులు లేరంటున్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలను ఏర్పాటుచేసినట్లయితే అనేక ఖాళీలను భర్తీచేసే అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా అభ్యర్థులను వెంటనే ఎంపిక చేసేందుకు ఏ.పి.పి.ఎస్.సి.కి కూడా ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇప్పుడు అటెండర్‌వంటి పోస్టులలో బేక్‌లాగ్ వుంటే భర్తీచేస్తున్నారు తప్ప డెప్యూటీ తహసిల్దార్ మొదలైన కేటగిరీల పోస్టులను భర్తీచేయడంలేదు ప్రస్తుతం రాష్ట్రంలో 100 డెప్యూటీ తహసిల్దార్ పోస్టులు, 100 ఎం.డి.ఓ. పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ప్రమోషన్‌ద్వారా భర్తీ చేయాలని అట్లాగే పెట్టారు. అట్లాకాకుండా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌ద్వారా పోస్టులను భర్తీచేయాలని ఆదేశాలిస్తే త్వరలో అవి భర్తీ అయ్యే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా నేను రాష్ట్ర ప్రభుత్వానికి మనవిచేసేది ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వ్ చేయబడిన ఖాళీలను భర్తీ చేయాలంటే ఒక స్పెషల్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటుచేస్తే తప్ప ఈ ఖాళీలు భర్తీకావు. ఎందువల్లనంటే డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలు లేవనో, ఏ.పి.పి.ఎస్.సి. వారు కేండిడేట్స్‌ను ఎలాట్‌చేయలేదనో, లేక ఎలిజిబుల్ కేండిడేట్స్ లేరనో – ఇలా వివిధ కారణాలవల్ల దాదాపు 70 శాతం పోస్టులు భర్తీకాబడకుండా ఉన్నాయి. అందువల్ల స్పెషల్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటుచేస్తే తప్ప డాక్టర్ అంబేడ్కర్ శతజయంతి సందర్భంలో ఈ పోస్టులను భర్తీచేసే అవకాశం లేదని మీద్వారా మనవిచేస్తున్నాను. ఇక ట్రైబల్ వెల్ఫేర్‌ను సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి వేరుచేయాలని లోగడ మేము ముఖ్యమంత్రిగారిని, గిరిజన సంక్షేమ శాఖా మంత్రిగారిని అడగడం జరిగింది. ఈ విషయమై వారు ఈ సభలో హామీ కూడా ఇచ్చారు కాని ఇప్పటివరకూ ఆ పని జరగలేదు. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌నుంచి ట్రైబల్ వెల్ఫేర్‌ను వేరుచేస్తే అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిని జరిగే అవకాశం వుంది కాబట్టి ఇప్పటికైనా ఆ పని చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మైక్ కట్‌చేయడం బాగుండదని ఇంతసేపూ చూసాను· You are seeking my indulgence.

శ్రీ డి·ఎస్· రెడ్యానాయక్:- వేరే డిపార్ట్మెంట్ అధికారులు ఉండడం మూలంగా ఎక్కువ అభివృద్ధి జరగడంలేదు· అందువల్ల ట్రయిబల్ వాళ్లను నియమిస్తే బాగుంటుందని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను·

Mr. Deputy Speaker:- The House is adjourned to meet again at 8.30 a.m. on 26.3.1992.

(The House then adjourned at 6.08 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 26th March, 1992).